ఈనాడు హైదరాబాద్

HMDA

మంగళవారం 2 జనవరి 2018 | 24 పేజీలు

నవ వసంతం ఆధ్యాత్మిక పరిమళం



కొత్త సంవత్సరాది తొలిపొద్దు పొడుపు నుంచే... నగరంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బిర్లామందిర్, జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి, చిలుకూరు బాలాజీ టెంపుల్, బంజారాహిల్స్ పూరీ జగన్నాథుని మందిరాల్లో రద్దీ నెలకొంది.

ఉన్నా లేనట్లే!



- న్యాయ వివాదాల్లో హెచ్ఎండీఏ భూమి
- అప్పటి అధికారుల నిర్లక్ష్యం.. నేడు శాపం
- విస్తుపోయే అంశాలు వెలుగు చూసిన వైనం

ఈనాడు, హైదరాబాద్

కళ్ల ముందే రూ.వేల కోట్ల విలువైన భూనిధి కనిపిస్తున్నా.. అధిక శాతం భూముల్లో అధికారికంగా జెండా పాతలేని పరిస్థితి హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ)ది. 4,374 ఎకరాల్లో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 3,179 ఎకరాలు న్యాయ వివాదాల్లో చిక్కుకున్నాయి. తాజాగా అధికారులు తేల్చిన లెక్క ఇది.

● హెచ్ఎండీఏకు రూ.వేల కోట్ల విలువైన ల్యాండ్ ఉండేది.. హైదరాబాద్, పాత రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో 8260.36 ఎకరాలను ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించింది. ఇదంతా ఒకప్పుడు.. ఇప్పటి పరిస్థితి చూస్తే ఆందోళన తలెత్తడం ఖాయం. అప్పటి అధికారులు పెద్దగా పట్టించుకోలేదు.. గాలికొదిలేశారు. అడుగు ప్రభుత్వ భూమి కనిపిస్తే కబ్జాకోరులు రెచ్చిపోతారు.. ఇక పర్యవేక్షణ లేకపోతే ఊరుకుంటారా చెప్పండి.. ఇక్కడా అదే జరిగింది. ఎక్కడికక్కడ కబ్జాలు చేసేశారు.. రాత్రికి రాత్రే నకిలీ పత్రాలు సృష్టించి మావేనంటూ న్యాయస్థానాలను ఆశ్రయించారు. కేటాయింపులు, విక్రయాలు పోనూ ఎంత భూమి మిగిలింది.. కబ్జాకు గురైనదెంత.. ఏయే న్యాయస్థానాల్లో కేసులు నడుస్తున్నాయనే పక్కా సమాచారం లేదంటే వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

● ఎప్పుడో అప్రమత్తం కావాల్సిన అధికారులు ఎట్టకేలకు మేల్కొన్నారు... క్షేత్రస్థాయిలో పర్యటించి హెచ్ఎండీఏ భూములకు సంబంధించిన లెక్కల్ని పక్కాగా తేల్చారు. అప్పుడు తెలిసింది.. అసలు విషయం. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లో 8,260.36 ఎకరాల్లో ఇతర సంస్థలకు కేటాయించిన, విక్రయించిన 3,886.36 ఎకరాలను గుర్తించారు. మిగిలినది 4,374.19 ఎకరాలన్న మాట. ఇందులో

...మిగతా 4లో

న్యాయ వివాదాలు ఇలా..

కోర్టు	కేసులు	ఎకరాల్లో భూములు
సుప్రీంకోర్టు	15	445.17
హైకోర్టు	140	2,305.35
దిగువ కోర్టులు	95	429

అందాల రాశి



అందమైన వస్త్రాభరణాలు ధరించిన భామలు ర్యాంపు నడకలతో హొయలొలికించారు. నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అదరహో అనిపించారు.

మళ్లీ అవస్థలు తప్పవా!



- 1,000 కి.మీ. మేర రోడ్ల తవ్వకాలకు రంగం సిద్ధం
- జీహెచ్ఎంసీని అనుమతి కోరిన సంస్థలు
- నిషేధం ఉన్నందున సర్కారుకు బల్దియా లేఖ

ఈనాడు, హైదరాబాద్

అసలే నగరంలోని అనేక రహదారులు గుంతలతో ప్రయాణికులకు ఇక్కట్లు తెచ్చిపెడుతుంటాయి. వీటికి తవ్వకాలు తోడైతే ఆ కష్టాలు రెట్టింపయినట్లే. వివిధ పనుల నిమిత్తం ప్రస్తుతం రెండు వేలకు పైగా ప్రాంతాల్లో 1,000 కి.మీ. మేర రోడ్ల తవ్వకాలకు రంగం సిద్ధమవుతోంది. రెండు ప్రైవేటు సంస్థలు, ఓ ప్రభుత్వ సంస్థ జీహెచ్ఎంసీని ఇప్పటికే అనుమతి కోరాయి. దీనిపై సర్కారుకు జీహెచ్ఎంసీ లేఖ రాసింది. త్వరలోనే అనుమతి వచ్చే అవకాశం కనిపిస్తోంది.

హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ(జీహెచ్ఎంసీ) పరిధిలో ఏ కాలమైనా సరే రోడ్లను తవ్వే పనులు ఆగట్లేదు. ఏటా ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. గత వర్షాకాలం ముందు తాగునీటి పైపులైన్లు, భూగర్భ విద్యుత్తు పైపులైన్లు, సేఫ్‌సిటీ ప్రాజెక్టు కింద రోడ్ల వెంట లక్ష సీసీ కెమెరాల ఏర్పాటుకు దాదాపు రెండు వేల కిలోమీటర్ల మేర తవ్వకాలు జరిగాయి. మల్కాజిగిరి, శ్రీనగర్‌కాలనీ, తదితర

...మిగతా 4లో

తవ్వకాలు ఇలా...

- జలమండలి పనులు.. 3.6 కి.మీ.
- రిలయన్స్ జియో.. 947 కి.మీ. (2 వేల ప్రాంతాల్లో)
- ఎల్అండ్‌టీ పనులు.. 50 కి.మీ.



తెగ తాగేశారు..!

- రికార్డు స్థాయిలో అమ్మకాలు
- ఒక్కరోజులోనే రూ.60 కోట్ల మద్యం గుటుక్కు

ఈనాడు, హైదరాబాద్

నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా మందుబాబులు రికార్డుస్థాయిలో తాగేశారు. 2017 డిసెంబరు 31న ఒక్కరోజులోనే గ్రేటర్ పరిధిలో రూ.60 కోట్లు వరకు మద్యం అమ్మకాలు సాగినట్లు సమాచారం. గతంలో ఎప్పుడూ ఒక్కరోజులో ఈ స్థాయిలో అమ్మకాలు జరగలేదని ఆబ్కారీశాఖ అధికారి ఒకరు వెల్లడించారు. ఈ అమ్మకాలను అధికారికంగా ప్రకటించాలంటే మరో రెండురోజుల సమయం పడుతుందని ఆయన వివరించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మద్యం అమ్మకాలు గ్రేటర్ పరిధిలో జోరుగా సాగాయి. 2015 డిసెంబరు 31 కంటే 2016 డిసెంబరు 31నాటి అమ్మకాలు బాగా తగ్గిపోయాయి. సాధారణంగా ఏటా మద్యం అమ్మకాలు

...మిగతా 4లో



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

ఫలించిన తనిఖీలు..

మద్యం మైనర్లకు అమ్మకుండా ఉండేందుకు ఆబ్కారీశాఖ అధికారులతో సుమారు 12 బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు నాలుగైదు రోజుల నుంచి విస్తృతంగా తనిఖీలు చేశాయి. దీంతో బార్లు, మద్యం దుకాణదారులు మైనర్లకు అమ్మకాలు చేయలేదు. చాలాచోట్ల గుర్తింపు కార్డు ఉన్నవారికే మద్యం అమ్మకాలు నిర్వహించారు. డ్రగ్స్ దిగుమతి, వినియోగం లేకుండా చేయడంలో ఈ బృందాలు విశేషంగా కృషి చేశాయని హైదరాబాద్ జిల్లా ఆబ్కారీ డిప్యూటీ కమిషనర్ వివేకానంద చెప్పారు.


బహదూర్‌పురాలో సోమవారం తెల్లవారుజామున తనిఖీలు


గోషామహల్ టీటీఐలో చలానాలు చెల్లిస్తున్న వాహనదారులు


ఇకపై తన కొడుకు తాగడని ఒట్టేస్తున్న తల్లి

‘మత్తు’ వదిలించేశారు!

కొత్తఏడాది తొలిరోజే పోలీసుల కౌన్సెలింగ్ ● కుటుంబ సభ్యులతో వచ్చిన మందుబాబులు


మందుబాబులు, కుటుంబసభ్యులకు కౌన్సిలింగ్ ఇస్తున్న పోలీసులు

ఈనాడు, హైదరాబాద్: కొత్త సంవత్సర వేడుకలలో పూటుగా మద్యం తాగి వాహనాలపై రయ్యి రయ్యిన ప్రయాణించినవారిపై ముందుగా హెచ్చరించినట్లుగానే పోలీసులు చర్యలు తీసుకున్నారు. శుభాకాంక్షలు తెలుపుకొని వేడుకలలో హుషారుగా గడిపి కార్లు, బైకులు నడుపుకొంటూ ఇళ్లకు బయలుదేరిన మందుబాబులు ఒకటి రెండు కిలోమీటర్లు వెళ్లారో లేదో ట్రాఫిక్ పోలీసులు అడ్డుకున్నారు. ఒక్కసారి ‘ఉఫ్’ అనాలంటూ నోటి వద్ద శ్వాస విశ్లేషణ పరికరాలు(బ్రీత్ అనలైజర్లు) ఉంచి వారు ఏ స్థాయిలో మద్యం తీసుకున్నదీ ఇట్టే పట్టేశారు. అంతే వారి నుంచి వాహనాలను స్వాధీనం చేసుకున్నారు... ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారేసరికి 1477 మందిపై కేసులు నమోదయ్యాయి. కుటుంబ సభ్యులతో కలిసి కౌన్సెలింగ్‌కు రావాలంటూ పోలీసులు మందుబాబులకు సూచించి పంపించారు. మొత్తం 22,500 వాహనాలను తనిఖీలు చేశారు.

ఇదీ అక్కడ పరిస్థితి

సోమవారం ఉదయం.. బేగంపేట... గోషామహల్ ట్రాఫిక్ శిక్షణ కేంద్రాలకు అనేకమంది మందుబాబులు కుటుంబసభ్యులతో హాజరై కనిపించారు. ఇక్కడకు వచ్చేముందు కొందరు వారి జీవిత భాగస్వాములకు ‘మరోసారి మద్యం ముట్టం.. ఇదిగో ఒట్టు’ అంటూ చెప్పి మరీ హాజరయ్యారు. సోమవారం సాయంత్రం 5.30గంటల వరకూ 550 మంది కౌన్సెలింగ్‌కు వచ్చారని ఇన్‌స్పెక్టర్ హరీశ్ తెలిపారు. వందల సంఖ్యలో కేసులు నమోదైన దృష్ట్యా కౌన్సెలింగ్‌కు మరో రెండు రోజులు పడుతుందని వివరించారు.

తొలుత శుభాకాంక్షలు చెప్పి..

నయాసాల్‌కు ముందు రాత్రి కిక్కిచ్చిన అనుభవానికి భిన్నంగా మందుబాబులు సోమవారం విచిత్ర అనుభవం చవిచూశారు. తొలుత పోలీసులు వీరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక గదిలో వారందరిని కూర్చోబెట్టారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వచ్చే దుష్ఫలితాలను వివరించారు. ‘మీరు ఎందుకు తాగాలి? మమ్మల్ని ఇక్కడికి ఎందుకు తీసుకురావాలి’ అంటూ కొందరు మహిళలు భర్తలను నిలదీశారు. ఇక యువకులు, విద్యార్థులది వేరే పరిస్థితి. పోలీసుల సమక్షంలోనే తల్లిదండ్రులు వారిని కొట్టేందుకు యత్నించారు. దీంతో పోలీసులు వారించారు.

మందుబాబులు.. మారువేషాలు

● పూటుగా తాగేసి.. డ్రైవర్‌ను పెట్టుకుని ఇంటికి చేరిన వైనం

● డ్రంకెన్ డ్రైవ్‌లో పదనిసలెన్నో..!

ఈనాడు, హైదరాబాద్: కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా పూటుగా మద్యం తాగేసి.. రయ్యిమంటూ వాహనాలతో దూసుకెళ్లే వారిని పట్టుకుంటాం... అంటూ పోలీస్ ఉన్నతాధికారులు పదే పదే ప్రకటించారు. కొందరు మందుబాబులు ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. మందు సీసాలు.. తాగేసి వాహనాన్ని నడపకుండా తమ వాహనాలకు డ్రైవర్లను నియమించుకున్నారు. వీరిలో కొందరు సురక్షితంగా ఇళ్లకు వెళ్లగా.. ఓ నటుడు డ్రైవర్‌ను మాట్లాడుకున్నా... ఆ డ్రైవర్ మోతాదుకు మించి మద్యం తాగడంతో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో దొరికిపోయాడు. నిబంధనల ప్రకారం పోలీసులు వాహనం స్వాధీనం చేసుకోవడంతో సదరు నటుడు తన వాహనాన్ని పోలీసులకు అప్పగించి అప్పటికప్పుడు మరో వాహనాన్ని మాట్లాడుకుని వెళ్లిపోయాడు. బంజారాహిల్స్‌లో సోమవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. ఈ సంఘటనే కాదు.. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులు పట్టుకుంటే చూద్దాం... అనుకుని బయటకు వచ్చిన మందుబాబులు పూర్తి స్థాయిలో పోలీసులు సిద్ధంగా ఉండడంతో వారిని తప్పించుకునే క్రమంలో వాహనాలను వదిలేసి పారిపోయారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఇలాంటి పదనిసలు చోటుచేసుకున్నాయి.

స్నేహితురాలితో ఉత్సాహంగా వెళ్లి..

అంబర్‌పేటలో ఉండే ఓ ప్రైవేటు ఉద్యోగి కొత్త సంవత్సరాన్ని తన స్నేహితురాలితో జరుపుకొనేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. కారులో ఇద్దరూ కలిసి శివారులోని ఓ రిసార్ట్‌కు వెళ్లారు. అక్కడ కొత్త వేడుకలు ఘనంగా చేసుకున్నారు. స్నేహితురాలు పక్కనే ఉండడంతో సదరు ఉద్యోగి ఉత్సాహంగా మోతాదుకు మించి మద్యం తాగాడు. పోలీసులు పట్టుకుంటారని స్నేహితురాలు వారించినా... ‘ఫ్యామిలీ’తో వెళ్తుంటే పట్టుకోరు అంటూ ధైర్యం ఇచ్చాడు. జూబ్లీహిల్స్ పరిసర ప్రాంతాలకు రాగానే ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఫ్యామిలీతో వెళ్తున్నాం... వదిలేయండి అంటూ పోలీసులకు చెప్పగా... అందరినీ తనిఖీలు చేస్తున్నామని పోలీసులు చెప్పి బ్రీత్ అనలైజర్‌తో ఆయనకు పరీక్షలు నిర్వహించారు. మోతాదుకు మించి మద్యం తాగాడని తేలడంతో వాహనం స్వాధీనం చేసుకున్నారు. తెల్లవారు జామున ఇంటికి ఎలా వెళ్లాలో అర్థం కాక సదరు ఉద్యోగి స్నేహితురాలు పోలీసుల ముందే తిట్లదండకం అందుకున్నారు. మీరు భార్యాభర్తలే కదా.. అని ఓ పోలీస్ అధికారి అనగా... అసలు విషయాన్ని ఆమె వెల్లడించింది. దీంతో పోలీసులు ఆశ్చర్యపోయారు.. తేరుకున్న తర్వాత అతడిపై కేసు నమోదు చేశారు.





‘మలుపు’ తిరగని విస్తరణ సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద రేతిఫైల్ బస్టాండు నుంచి బస్సులు మలుపు తిరిగేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. రహదారి విస్తరించకపోవడంతోపాటు ఫుట్‌పాత్‌ను ఆక్రమించి చిరువ్యాపారులు తోపుడు బండ్లు పెట్టడంతో సమస్య తలెత్తుతోంది.

ఖాళీ పెట్టెల కింద గుట్కా బస్తాలు

● పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు

శంషాబాద్ గ్రామీణ, న్యూస్‌టుడే: టమాటాలను తీసుకెళ్లే పెట్టెల మాటున గుట్కా తరలిస్తున్న గుట్టును శంషాబాద్ జోన్ ఎస్‌ఓటీ పోలీసులు సోమవారం రట్టు చేశారు. రూ.కోటి విలువ చేసే 200లకు పైగా గుట్కా బస్తాలు స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటక నుంచి కొంతకాలంగా గుట్కా వ్యాపారులు గుట్టుచప్పుడు కాకుండా నగరంలోకి అక్రమంగా తరలిస్తూ.. సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వ్యవహారంపై శంషాబాద్ జోన్ ఎస్‌ఓటీ పోలీసులకు పక్కా సమాచారం అందడంతో జాతీయ రహదారిపై నిఘా పెట్టారు. సోమవారం కర్ణాటక నుంచి ఏపీ02టీసీ6933 నెంబర్ డీసీఎం వాహనంలో పైభాగంలో టమాటాలు వేసే ఖాళీ పెట్టెలు.. అడుగుభాగంలో గుట్కా బస్తాలను నింపుకొని నగరానికి వస్తుండగా.. తొండుపల్లి వద్ద జాతీయ రహదారిపై ఎస్‌ఓటీ పోలీసులు డీసీఎంను ఆపి తనిఖీ చేశారు. పైభాగంలో ఉన్న ఖాళీ టమాట పెట్టెలను తొలగించి చూడగా వాటి కింద 200లకు పైగా నిషేధిత గుట్కా బస్తాలు ఉండడంతో అవాక్కయ్యారు. గుట్కా బస్తాలతోపాటు వాహనాన్ని స్వాధీనం చేసుకొన్నారు. డ్రైవర్‌తో పాటు మరోవ్యక్తిని అదుపులోకి తీసుకొని శంషాబాద్ గ్రామీణ ఠాణా పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

ధోబీ దారుణహత్య

శేరిలింగంపల్లి, న్యూస్‌టుడే: అపార్టుమెంట్‌లో దుస్తులు ఇస్త్రీచేసే ధోబీ హత్యకు గురైన ఘటన చందానగర్ ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. సీఐ తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం... మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన జగదీశ్ ప్రసాద్(40) శేరిలింగంపల్లి గోపన్‌పల్లి ప్రాంతంలో నివాసముంటున్నారు. భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నల్లగండ్ల అపర్ణా గ్రాండీ ఆపార్టుమెంట్‌లో దుస్తులు ఇస్త్రీ చేస్తుంటాడు. ఇతరడి భార్య ఇళ్లల్లో పనిచేస్తోంది. నల్లగండ్ల హుడా లేవుట్ ప్రాంతంలోని నిర్జన ప్రదేశంలో ఆదివారం రాత్రి ఓ మృతదేహం ఉందని స్థానికుల దృష్టికి రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి పరిశీలించగా మృతుని తలభాగం కుక్కల దాడికి గురైఉంది. ఒంటిపై డ్రాయరు, టీషర్టు ఉన్నాయి. ప్యాంటు, చెప్పులు, అతడి క్యాప్ మరోచోట పడి ఉన్నాయి. అతని జేబులో చిన్న పాకెట్ పుస్తకం లభించింది. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. రంగంలోకి దిగి ఆరా తీసిన పోలీసులు మృతుడు జగదీశ్‌ప్రసాద్‌గా గుర్తించారు. హత్యకు దారి తీసిన కారణాలను వెలికితీసే పనిలో పడ్డారు. భార్య, స్థానికులనుంచి వివరాలు సేకరిస్తున్నారు. కొద్దిరోజుల కిందట కొందరు వ్యక్తులు.. ‘నువ్వు ఇస్త్రీ తక్కువ ధరకు చేస్తున్నావు... అందుకే నీకు గిరాకీ ఎక్కువ ఉంటోంది, మేము నష్టపోతున్నాం’ అంటూ గొడవకు దిగినట్లు తెలిసింది. పోలీసు అధికారులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

స్టీమర్ పేలి ఏడుగురికి గాయాలు

చైతన్యపురి: హోటల్ వంటగదిలో స్టీమర్ పేలిన ఘటనలో ఏడుగురు గాయపడ్డారు. చైతన్యపురి ఠాణా పరిధిలో సోమవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కొత్తపేట కిలామైసమ్మ ఆలయం సమీపంలో ఉన్న సురభి ఎలైట్ హోటల్‌లో ఉత్తరాఖండ్‌కు చెందిన వారు పని చేస్తున్నారు. వంటగదిలో అన్నం వండుతుండగా అకస్మాత్తుగా స్టీమర్ పేలింది. దాంతో వంటగదిలో ఉన్న రాహుల్(26), సోనుచౌహాన్(19), సతీష్(24), ఉద్దదేవ్(30), సోని(24), దిల్‌బర్(26), చేతన్(28)లకు గాయాలయ్యాయి. వెంటనే వారిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం సమాచారం అందుకున్న పోలీసులు హోటల్‌కు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. బాధితులు ప్రాణాపాయం నుంచి బయటపడినప్పటికీ వంటికి తీవ్రంగా వేడితగలడంతో బాధపడుతున్నారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

పేలిన వంటగ్యాస్ సిలిండర్

ఇంట్లో వస్తువులన్నీ దగ్ధం

ఆల్విన్‌కాలనీ, న్యూస్‌టుడే: ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలిన ఘటన ఆల్విన్‌కాలనీ సమీపంలోని రాజీవ్‌కాలనీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఆల్విన్‌కాలనీ డివిజన్ శివానగర్ సమీపంలోని రాజీవ్‌కాలనీలో గణేష్, గంగమణి దంపతులు ఇద్దరు కుమారులతో కలిసి నివాసముంటున్నారు. కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. రోజు మాదిరిగానే గణేష్, ఇద్దరు పిల్లలు పనుల నిమిత్తం బయటకు వెళ్లారు. వారికి భోజనం సిద్ధంచేద్దామని గంగమణి సాయంత్రం 5గంటల సమయంలో వంటకు ఉపక్రమించారు. ఈ క్రమంలో గ్యాస్ పొయ్యిపై అన్నంపెట్టి వంట సామగ్రి కడిగేందుకు ఆరు బయటకు వచ్చారామె. ఒక్కసారిగా భారీ శబ్దంతో గ్యాస్‌సిలిండర్ పేలింది. గంగమణి కొన్ని క్షణాలముందు ఇంటి బయటకు రావడంతో పెనుప్రమాదం తప్పింది. సిలిండర్ పేలుడు దాటికి ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు, దుస్తులు, సైకిల్, అయ్యప్ప దీక్ష తీసుకున్న ఇద్దరు కొడుకులు శబరిమల యాత్రకు వెళ్లేందుకని అప్పుగా తెచ్చిన రూ.20వేలు మంటల్లో బూడిదయ్యాయి. దీంతో ఆ


ఇంట్లో కాలిబూడిదైన వస్తువులు, సైకిల్

రీఫిల్లింగ్ చేయించుకున్నట్లు బాధితుడు గణేష్ తెలిపారు. స్థానికులు సమాచారం మేరకు విషయం తెలుసుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

తిరిగి వెళ్లిపోతున్నారు!



గాంధీ ఆస్పత్రిలో ఎక్స్‌రే గది వద్ద బారులు తీరిన రోగులు

ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల తాకిడి ఇలా
(గత ఆరు నెలల సరాసరి)

దవాఖానా పేరు	రోజూ రోగుల సంఖ్య	నెలలో రోగుల సంఖ్య
ఉస్మానియా	1200	28800
గాంధీ	1000	24000
నిమ్స్	2000	48000
ఎంఎన్‌జే కేన్సర్ ఇన్‌స్టిట్యూట్	500	12000
నిలోఫర్	600	14400
చెస్ట్ ఆసుపత్రి	250	6000
కోఠి ఈఎన్‌టీ	1200	28800
పేట్లబుర్జు ప్రసూతి ఆసుపత్రి	450	10800
సుల్తాన్‌బజార్ ప్రసూతి ఆసుపత్రి	200	4800
ఫీవర్ ఆసుపత్రి	1000	24000
కింగ్‌కోఠి జిల్లా ఆసుపత్రి	700	16800
ప్రాంతీయ ఆసుపత్రులు:		
మలక్‌పేట	700	16800
నాంపల్లి	600	14400
బార్కాస్	400	9600
గోల్కొండ	300	7200
మొత్తం సంఖ్య	**11600**	**278400**

● నిత్యం 15-20 శాతం రోగుల దుస్థితి

● క్యూలో ఉండగానే ఓపీ మూసివేత

● ప్రాథమిక సేవలకు పెద్దాసుపత్రులకే

ఈనాడు, హైదరాబాద్

నగరంలో ప్రాథమిక స్థాయిలో వైద్య సేవలు మృగ్యమవుతున్నాయి. ప్రతి చిన్న రోగానికి ఏకంగా ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులకు క్యూ కడుతుండటంతో ఆ ప్రభావం ఆయా దవాఖానాలపై తీవ్రస్థాయిలో పడుతోంది. దీంతో చాలామందికి సకాలంలో సేవలు అందడం లేదు. నిత్యం 15-20 శాతం మంది ఎలాంటి సేవలు పొందకుండానే వెనుతిరుగుతున్నారు. గత ఆరు నెలల్లో వివిధ ఆసుపత్రుల్లో ఓ స్వచ్ఛంద సంస్థ చేసిన అధ్యయనంలో ఈ విషయం తేటతెల్లమైంది. నగరంలో దాదాపు 85 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. ఇక్కడకు వచ్చే దాదాపు 850 రోగులను ప్రశ్నించగా... 55 శాతం మంది డాక్టర్లు అందుబాటులో ఉండటం లేదని తేల్చారు. మరో 60 శాతం మంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు తీసికట్టుగా ఉన్నాయని చెప్పారు. చాలా కేంద్రాల్లో ఏఎన్ఎంలు, నర్సులే పెద్ద దిక్కు. హైదరాబాద్‌లో పోస్టు కోసం పైరవీలు చేసి దక్కించుకున్న పలువురు వైద్యులు అసలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముఖమే చూడటం లేదు. వారానికి ఒకటి రెండు సార్లు అలా ముఖం చూపించి వెళుతున్నారు. ఫలితంగా జలుబు, దగ్గు, జ్వరానికే ప్రజలు పెద్దాసుపత్రుల బాట పడుతున్నారు. అక్కడ విపరీతమైన రద్దీ పెరుగుతోంది. నగరంలోని పలు ప్రాంతీయ ఆసుపత్రుల వద్ద కూడా విపరీతమైన రద్దీ కనిపిస్తోంది. ఓపీ నిర్వహణ సక్రమంగా లేక ఇక్కడ కూడా దాదాపు 20 శాతం మంది రోగులు వెనుతిరుగుతున్నారు. మరుసటి రోజు మళ్లీ ఎదురు చూడాల్సి వస్తోందని వాపోతున్నారు. హెల్ప్ డెస్క్‌లు లాంటివి లేనందున కొందరికి ఎక్కడ ఏ సేవలు అందుబాటులో ఉంటాయో కూడా తెలియడం లేదు.

రోగుల రాకతో భారీగా ఒత్తిడి...

ప్రాథమిక స్థాయిలో సేవలు అందించడంలో జరుగుతున్న నిర్లక్ష్యం పెద్దాసుపత్రులపై పడుతోంది. దీంతో ఉస్మానియా, గాంధీ, నిమ్స్ లాంటి ఆసుపత్రుల ముందు భారీగా క్యూలు పెరుగుతున్నాయి. ఉస్మానియాలో రెండు ఓపీ కౌంటర్లున్నాయి. రెండూ కిటకిటలాడుతున్నాయి. ఇక గాంధీలో ఆరు కౌంటర్లు ఉన్నా చాలడం లేదు. నిమ్స్‌లో 20-25 కౌంటర్లు ఉన్నప్పటికీ గంటల తరబడి క్యూలు కట్టాల్సిందే. ప్రస్తుతం అన్ని ఆసుపత్రుల వద్ద ఉదయం 8.30 గంటలకే ఓపీలు ప్రారంభమవుతాయి. కొన్ని ఆసుపత్రుల్లో వైద్యులు ఉదయం 9.30 గంటల వరకు విధులకి రావడం లేదు. మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగాల్సి ఉండగా... 12.30 గంటలకే ముగిస్తున్నారు. జిల్లాల నుంచి ఉదయం 10, 11 గంటలకు వచ్చే రోగుల్లో చాలామందికి సేవలు అందడం లేదు. దీంతో కొందరు ఉసూరుమంటూ వెనుతిరుగుతున్నారు. మరికొందరు ఆసుపత్రి ఆవరణలో పడుకొని రెండో రోజు చూపించుకుంటున్నారు. ప్రస్తుతం చలికాలం కావడంతో చలికి గజగజ వణికిపోతూ చలిలో పడుకోవాల్సిన దుస్థితి పలు ఆసుపత్రుల వద్ద నెలకొంది. రోగులకు అనుగుణంగా గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో వైద్యులు, పారామెడికల్ సిబ్బంది లేరు. రెండు ఆసుపత్రులు కలిపి మొత్తం 500 మంది పారామెడికల్, నాలుగో తరగతి సిబ్బంది సేవలు అదనంగా అవసరం ఉంది. మరో 150-200 మంది వరకు వైద్యులు కూడా అదనంగా కావాలి. రోగులు పెరుగుతున్నా సరే... ఉన్నవారితో నెట్టుకురావడంతో వారిపై కూడా భారీగా భారం పెరుగుతోంది. వివిధ వ్యాధి నిర్ధరణ పరీక్షల్లో మితిమీరి జాప్యం చోటు చేసుకుంటోందని అధ్యయనంలో గుర్తించారు. ఎంఆర్ఐ, సీటీస్కాన్, అల్ట్రాసౌండ్, ఎక్స్‌రే తదితర పరీక్షల్లో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. గాంధీ, ఉస్మానియాలో సిటీ స్కాన్, ఎమ్మారైకి 15-20 రోజులు ఆగాల్సిందే. రోగుల భద్రతపై కూడా నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

వైద్య మంత్రి దృష్టికి సమస్యలు

- హసన్ అక్సారీ, అధ్యక్షుడు, హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్

నగరంలో ప్రభుత్వ ఆసుపత్రులపై అధ్యయనం చేయగా.. పలు సమస్యలు మా దృష్టికి వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలకు పెద్ద పీట వేస్తోంది. కేసీఆర్ కిట్, కొత్త పరికరాలు అందించడం మంచిదే. అదే సమయంలో సిబ్బంది, వైద్యుల కొరత ఉంది. ప్రాథమిక వైద్యం విషయంలో పూర్తి నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఓపీ సమయాలు పెంచడంతోపాటు రోగుల రద్దీ ఉన్న అన్ని ఆసుపత్రుల వద్ద ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి. మా దృష్టికి వచ్చిన రోగుల ఇబ్బందులపై నివేదికను వైద్య మంత్రికి అందిస్తాం.

కళాంజలిలో 'మ్యారీగోల్డ్' వస్త్రశ్రేణి



ఈనాడు, హైదరాబాద్: చేనేతలకు, అల్లికలకు సరికొత్త డిజైన్లకు చిరునామాగా నిలుస్తున్న కళాంజలిలో ఇప్పుడు సంప్రదాయ మ్యారీగోల్డ్ డిజైన్లు అందుబాటులోకి వచ్చాయి. కార్యాలయాలకు వెళ్లేటప్పుడు, ఇంట్లో వేసుకునేందుకు అనువుగా.. కాటన్, సిల్క్ దుస్తులు ఆకట్టుకుంటున్నాయి. మంగళగిరి కుర్తీపైన నలుపు రంగు ముద్రలతో... కాలర్ దగ్గర పూల అల్లికలు మరింత ఆకర్షణగా కనిపిస్తున్నాయి. మంగళగిరి బాటమ్, కాటన్ దుప్పట్టాలు ఆకర్షణీయమైన రంగుల్లో ఉన్నాయి.

వివరాలకు www.kalanjali.com, www.facebook.com/kalanjali.com సందర్శించండి.

తలాక్ బిల్లుతో ముస్లిం మహిళలకు అన్యాయం: అసదుద్దీన్ ఒవైసీ

గోషామహల్: ముమ్మారు తలాక్ బిల్లు ఆర్టికల్ 14కు విరుద్ధమని ఎంఐఎం పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. ఈ బిల్లు ముస్లిం మహిళలకు తీవ్ర అన్యాయం కలిగిస్తుందన్నారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ముస్లిం మహిళల సంక్షేమంపై కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విద్యా, ఉద్యోగావకాశాల్లో ఏడు శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మతపరమైన అంశాలు, షరియత్‌లో జోక్యం కల్పించుకునేందుకే కేంద్ర ప్రభుత్వం ముమ్మారు తలాక్ బిల్లును తీసుకువచ్చిందని ధ్వజమెత్తారు. దీంతో విడాకులు తీసుకోకుండానే భర్తలు, భార్యలను వదిలివేసే పరిస్థితులు కల్పిస్తున్నారని కేంద్రాన్ని విమర్శించారు. వరకట్నంపై నిషేధం ఉన్నా.. మంత్రులు సైతం తమ కూతుళ్లకు కట్నాలు ఇచ్చి పెళ్లిళ్లు జరిపిస్తున్నారంటూ ఆరోపించారు. ఒకరికి ఒక చట్టం, మరొకరి ఇంకో చట్టమా..? అని ప్రశ్నించారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తూ వచ్చినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా తలాక్ బిల్లును ఏకపక్షంగా ప్రవేశపెట్టిందని విమర్శించారు.

సైనికుల పిల్లల సందడి



పతంగులు ప్రదర్శిస్తున్న యువతులు

అమీర్‌పేట, న్యూస్‌టుడే: దేశ రక్షణ కోసం సైనికులు కవాతు చేస్తే... వారి పిల్లలు క్యాట్‌వాక్‌తో సందడి చేశారు. అందమైన వస్త్రాభరణాలు ధరించి అలరించారు. పేద విద్యార్థులకు చేయూతనివ్వడం కోసం వచ్చే నెల 4 నుంచి 6వ తేదీ వరకు నగరంలోని తాజ్ కృష్ణా హోటల్‌లో ఏర్పాటు చేసే క్వాయిష్ సంక్రాంతి ప్రదర్శన సన్నాహక కార్యక్రమాన్ని సోమవారం అమీర్‌పేటలోని గ్రీన్‌పార్క్ మ్యారీగోల్డ్ హోటల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో సైన్యంలో పనిచేస్తున్న కుటుంబాలకు చెందిన యువతులు పాల్గొని ఫ్యాషన్ షో నిర్వహించారు. మోడలింగ్‌లో శిక్షణ పొందుతున్న ఆ యువతులు విభిన్న డిజైన్ల దుస్తులు, ఆభరణాలు ధరించి క్యాట్ వాక్ చేశారు. క్వాయిష్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. నిర్వాహకులు అర్చన దాల్మియా, రీతూ దాల్మియా, సవిత బన్సాల్, నమితా కనోడియా, వనిత కనోడియాలు మాట్లాడుతూ ప్రదర్శన ద్వారా లభించే ఆదాయాన్ని పేద విద్యార్థులకు విద్యనందించడం కోసం ఖర్చు చేస్తామన్నారు.



కదలదు చిన్నా.. ఈ కారు.. చెయ్యలేం షికారు

వినియోగదారులను ఆకట్టుకొనేందుకు షాపింగ్ మాల్స్ రకరకాల ప్రయోగాలు చేస్తున్నాయి. పంజాగుట్టలోని ఓ మాల్ నిర్వాహకులు ఇనుప చువ్వలతో కారు ఆకారాన్ని రూపొందించి విద్యుద్దీపాలతో అలంకరించారు.

రూ.కోటి కోసం.. సమీప బంధువు అపహరణ

- పెద్ద నోట్ల రద్దుతో డబ్బులిచ్చేందుకు గడువు
- తిరిగి ఇవ్వకపోవడంతో కారు అపహరణ
- పదహారు నెలల తర్వాత ముఠా గుట్టురట్టు
- పరారీలో ప్రధాన నిందితుడు.. అతడి ఇద్దరు భార్యలు


స్వాధీనం చేసుకున్న కార్లు


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ ఉమామహేశ్వరశర్మ, అధికారులు

ఈనాడు, హైదరాబాద్- న్యూస్‌టుడే, మేడిపల్లి

పెద్దగా చదువుకోలేదు కానీ సాఫ్ట్‌వేర్ సంస్థను నడుపుతుంటాడతను. అందులో పెద్దగా లాభాలు లేకపోవడంతో సమీప బంధువును కిడ్నాప్ చేయాలని అనుచరుల్ని ఆదేశించాడు... అనుకున్నట్లుగానే అనుచరులు విజయవంతంగా కిడ్నాప్ చేసి రూ.కోటి డిమాండ్ చేశారు. పెద్ద నోట్ల రద్దు వల్ల అంత మొత్తం ఇచ్చుకునేందుకు బాధితుడు గడువు అడగడంతో గట్టిగా బెదిరించి వదిలేశారు. గడువులోపు డబ్బు ఇవ్వకపోవడంతో బాధితుడి కారును అపహరించి బెంగళూరులో దాచారు. ఇదంతా జరిగి పదహారు నెలలు గడిచాక బండారం బహిర్గతం కావడంతో పోలీసులు ముఠా గుట్టును రట్టు చేశారు. అచ్చం సినీఫక్కీని తలపిస్తున్న ఈ ఉదంతం రాచకొండ కమిషనరేట్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌వోటీ అదనపు డీసీపీ సయ్యద్ రఫీక్, ఇన్‌స్పెక్టర్లు నవీన్‌కుమార్, జగన్నాథ్‌రెడ్డితో కలిసి మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వరశర్మ ఈ ఘటన పూర్వాపరాల్ని సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

కింగ్ పిన్ గడ్డి సదానంద్

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం కిష్టంపల్లికి చెందిన గడ్డి సదానంద్ అలియాస్ నందు(38) కొన్నేళ్లుగా హైదరాబాద్ హబ్సిగూడలో 'గ్రాఫ్ టెక్నాలజీ' కన్సల్టెన్సీ సంస్థను నిర్వహిస్తున్నాడు. సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తుంటాడు. అందులో నష్టాలు రావడంతో అడ్డదారి తొక్కాలని నిర్ణయించుకున్నాడు. తనకు సమీప బంధువు, మేడిపల్లి బోడుప్పల్‌లోని పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ సుశీల్‌ను కిడ్నాప్ చేసేందుకు కుట్ర పన్నాడు. ఆ బాధ్యతను తన చిన్ననాటి స్నేహితుడు, రామగిరి మండలం సెంటినరీకాలనీ ఎస్‌టీ2-906లో ఉండే చల్లగోని సంతోష్ అలియాస్ సంతు(42)కు అప్పగించాడు. ఈ విషయాన్ని నందు తన డ్రైవర్, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గాంధీనగర్‌కు చెందిన కావేటి రాజ్‌కుమార్ అలియాస్ సన్నీ(26)కు తెలిపాడు. పథకంలో భాగంగా బెల్లంపల్లికి చెందిన అల్గోటి రాహుల్(27), ఎండీ యూనిస్ ఖాన్(27), ఏలూరి నరేశ్(26), పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఎరుకల నరేశ్(26)లను కలుపుకొని ముఠా కట్టారు. సదానంద్ వీరందరిని హబ్సిగూడలోని తన ఇంటికి పిలిచి కిడ్నాప్ పథకం వివరించాడు. పథకంలో భాగంగా ముఠా ముందుగా కీసర ఆర్‌ఎల్‌ఎన్ కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుంది. సుశీల్‌ను కిడ్నాప్ చేశాక ఆ ఇంటిలో బంధించాలని పన్నాగం పన్నారు. సుశీల్‌ను కిడ్నాప్ చేసి తరలించేందుకు కరీంనగర్ నుంచి ఇండికా కారును అద్దెకు తీసుకున్నారు. దారి గుర్తించకుండా ఉండేందుకు సుశీల్ మొహానికి ముసుగు కోసం మంకీక్యాప్, పోలీసులమని నమ్మించేందుకు బ్యాటన్‌లైట్‌ను కొనుగోలు చేశారు.

పథకం తారుమారు

2016 సెప్టెంబరులో పథకం అమలుకు వ్యూహం వేసి, పలుమార్లు రెక్కీ నిర్వహించారు. సుశీల్ స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో కిడ్నాప్ చేయాలని నిర్ణయించుకున్నారు. డిసెంబరు 14న రాత్రి ఏడు గంటల సమయాన్ని ముహూర్తంగా నిర్ణయించుకున్నారు. స్కూల్ వద్దకు వెళ్లి సుశీల్ బయలుదేరుతున్న సమాచారాన్ని సంతోష్‌కు యూనిస్‌ఖాన్ చేరవేశాడు. సంతోష్, రాహుల్, కిరణ్, నరేశ్ ముందుగానే నాచారం సమీపంలోని చిలకానగర్ క్రాస్‌రోడ్డు వద్ద కాపు కాశారు. సుశీల్ ప్రయాణిస్తున్న కారును సంతోష్ ఆపాడు. తనను తాను పోలీస్‌గా నమ్మించేందుకు చేతిలో బ్యాటన్‌లైట్‌ను పట్టుకున్నాడు. ఇండికా కారులో పోలీస్ అధికారి కూర్చుని రమ్మంటున్నారని సుశీల్‌ను తీసుకొచ్చాడు. కారు వెనక సీటులో అధికారిగా కూర్చున్న కిరణ్.. మాట్లాడే పని ఉందంటూ సుశీల్‌ను కారులోకి రమ్మన్నాడు. అందుకు సుశీల్ అభ్యంతరం తెలపడంతో వెనక నిల్చున్న సంతోష్ గట్టిగా లోపలికి తోశాడు. అనంతరం రాహుల్ కారును ముందుకురించాడు. దీన్నంతటినీ కొద్ది దూరం నుంచి సదానంద్, రాజ్‌కుమార్ గమనిస్తూ ఉండిపోయారు. దారి గుర్తు పట్టకుండా ఉండేందుకు కారులో సుశీల్‌కు మంకీక్యాప్ తొడిగిన ముఠాసభ్యులు.. అతడిని చితకబాది తీవ్రంగా భయపెట్టారు. అనంతరం కీసరలోని గదికి తీసుకెళ్లి బంధించారు. తనను చంపుతారని భయపడిన సుశీల్.. దుండగులు అడిగిన రూ.కోటి ఇచ్చేందుకు అంగీకరించాడు. అదే సమయంలో పెద్ద నోట్లు రద్దు కావడంతో వారం గడువు కావాలని సుశీల్ ప్రాధేయపడ్డాడు. మరోవైపు కొడుకు కనిపించడం లేదని సుశీల్ తండ్రి రాజమౌళి మేడిపల్లి ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ ఉదంతంపై మీడియాలో ప్రసారం కావడంతోపాటు సుశీల్ వారం గడువు కోరడంతో నిందితులు అతడిని వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు. సుశీల్ వద్ద నుంచి చరవాణి, బంగారు గొలుసు, ఉంగరం, టిస్సాట్ గడియారం, డెబిట్‌కార్డు, కారు తాళాలు తీసుకొని వదిలివేశారు. పోలీసులు చెబితే తీవ్ర పరిణామాలు తప్పవని బెదిరించారు.

అపహరించిన కారు బెంగళూరుకు..

వారం గడిచినా సుశీల్ డబ్బులివ్వకపోవడం.. తమ ఫోన్లకు స్పందించక పోవడంతో ఈసారి దుండగులు మరో పథకమేశారు. 2017 జనవరి 31న మధ్యాహ్నం సుశీల్ ఇంటికి వెళ్లారు. అప్పటికే సుశీల్‌కు చెందిన వోక్స్‌వ్యాగన్ కారు తాళాలు వారి దగ్గరున్నాయి. వాటిలో ఇంటి బయట ఉన్న కారును అపహరించుకుపోయారు. అనంతరం నందు సూచన మేరకు సంతోష్ కారును నేరుగా బెంగళూరుకు తీసుకెళ్లి అక్కడి విమానాశ్రయంలో పార్క్ చేశాడు. తర్వాత నందు విమానంలో బెంగళూరుకు చేరుకుని కారును తన భార్య శిరీషకు చెందిన అపార్ట్‌మెంట్‌లో భద్రపరిచాడు. కారు నామఫలకం మార్చేసి బెంగళూరుకు వెళ్లినప్పుడు వినియోగించేవాడు. ఈ వ్యవహారాల గురించి బయట ఎక్కడా మాట్లాడొద్దని నందు.. మిగతా సభ్యులకు రూ.లక్ష ఇచ్చాడు. ఆ డబ్బు అయిపోవడంతో సంతోష్ మరికొంత డబ్బు ఇవ్వాలని ఒత్తిడి పెంచాడు. అప్పటికే వ్యాపారంలో నష్టపోవడంతో సుశీల్ కారును అమ్మాలంటూ నందు.. సంతోష్‌ను పురమాయించాడు. ఆ కారును హైదరాబాద్ తీసుకొచ్చిన సంతోష్ అమ్మేందుకు ప్రయత్నిస్తున్న సమాచారం మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులకు అందింది. ముఠా కదలికలపై నిఘా ఉంచడంతో నందు మినహా మిగిలిన నిందితులు సోమవారం ఘట్‌కేసర్ ఓఆర్‌ఆర్ దగ్గర చిక్కారు. వారి వద్ద నుంచి .32 పిస్టల్, ఆరు తూటాలు, వోక్స్‌వ్యాగన్, ఇండికా(ఏపీ 15బీజీ 4563), సుశీల్‌కు చెందిన గొలుసు స్వాధీనం చేసుకున్నారు. సంతోష్ ఇచ్చిన సమాచారంతో హబ్సిగూడలోని నందు ఇంటికి వెళ్లిన పోలీసులు తాళం వేసి ఉండటంతో కారును సీజ్ చేశారు. దర్యాప్తులో నందు తన లైసెన్స్‌డ్ పిస్టల్‌ను సంతోష్‌కు ఇచ్చినట్లు గుర్తించారు.

తప్పుడు ధ్రువపత్రాలతో...

పోలీసుల దర్యాప్తులో నందు గురించి విస్మయకర వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. తప్పుడు పత్రాలతో పలు బ్యాంకుల నుంచి రుణాలు పొందినట్లు తేలింది. తన కన్సల్టెన్సీ సంస్థలో పలువురిని ఉద్యోగులుగా సృష్టించి.. వారి వేతన ధ్రువీకరణ పత్రాలతో ఈ రుణాలు తీసుకున్నట్లు గుర్తించారు. నందు చేస్తున్న అక్రమాల గురించి అతడి భార్యలు శిరీష, స్వప్నలకు తెలుసని, వారూ సహకారం అందించినట్లు డీసీపీ తెలిపారు. పరారీలో ఉన్న సదానంద్‌తోపాటు వారిద్దరి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

మద్యంలో యాసిడ్ కలుపుకొని తాగి వ్యక్తి ఆత్మహత్య

రాజేంద్రనగర్: నోటి క్యాన్సర్ బారిన పడిన ఓ వ్యక్తి బాధ భరించలేక మద్యంలో యాసిడ్ కలుపుకొని తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాజేంద్రనగర్ ఠాణాలో జరిగింది. ఎస్సై మల్లిఖార్జున్ తెలిపిన వివరాల మేరకు.. అత్తాపూర్ తేజస్వినినగర్‌కు చెందిన బాబురావు(45)కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాపలాదారుగా పనిచేస్తున్న బాబురావు గత రెండు నెలల క్రితం నోటి క్యాన్సర్ బారినపడ్డాడు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. అయితే వ్యాధితో ఇబ్బందిపడుతున్న బాబురావు ఆదివారం మద్యంలో యాసిడ్ కలుపుకొని తాగాడు. కడుపులో మంటతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు.



నింగిన చందమామను పలకరించి వడివడిగా పక్షులు సాగిపోతున్నట్లుగా లేదూ ఈ దృశ్యం. సోమవారం సాయంత్రం శివార్లలో ఇలా కనిపించాయి.

మళ్లీ అవస్థలు తప్పవా!

(మొదటి పేజీ తరువాయి) ప్రాంతాల్లో ప్రజలు అవస్థలు చవిచూశారు. దాంతో రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ వర్షాకాలం వరకు రోడ్ల తవ్వకాలను నిలిపేయాలని ఆయా సంస్థలకు సూచించారు. అలా రెండు నెలలపాటు జలమండలి శివారులో తవ్వకాలను నిలిపేసింది. సీసీకెమెరాల ఏర్పాటుకు చేపట్టిన తవ్వకాలు సైతం కొంతకాలం ఆగాయి. అయినప్పటికీ పరిస్థితి మెరుగుపడలేదు. దాంతో పురపాలకశాఖ రోడ్లను తవ్వడంపై నిషేధం విధించింది. జలమండలి, విద్యుత్తుశాఖ, బీఎస్‌ఎన్‌ఎల్ తదితర శాఖలకు అందులో మినహాయింపు ఉంది.

కీలకమార్గంలో జలమండలి..

బంజారాహిల్స్‌లోని బసవతారకం ఆసుపత్రి నుంచి ప్రశాసన్‌నగర్ వరకు 3.6కి.మీల పైపులైను వేసేందుకు జలమండలి బల్దియాకు లేఖ రాసింది. త్వరలోనే అనుమతి జారీ కానుందని సమాచారం. బసవతారకం ఆసుపత్రి వద్ద ఉన్న రిజర్వాయర్ నుంచి కిందిస్థాయిలో ఉన్న కాలనీలకు విద్యుత్తుతో అవసరం లేకుండా తాగునీరు సరఫరా చేయడం ఈ పైపులైను లక్ష్యమని అధికారులు తెలిపారు. దీని వల్ల జలమండలిపై ఆర్థికభారం తగ్గనుందన్నారు. ఇప్పటికే పైపులైను ఉన్నప్పటికీ కొత్త మార్గానికి అనుమతి ఇస్తున్నామన్నారు. తవ్వకాలు ప్రధాన మార్గంలో జరగనున్నందున ప్రయాణికులకు రెండు నెలలపాటు అవస్థలు తప్పేటట్లు లేవు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు..

సేఫ్‌సిటీ ప్రాజెక్టులో పోలీసుశాఖ నగరవ్యాప్తంగా లక్ష సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పనుల్లో రిలయన్స్ జియో, ఎల్‌అండ్‌టీ పని చేస్తున్నాయి. గతయేడాది వర్షాకాలానికి ముందు వెయ్యి కిలోమీటర్లకు పైగా తవ్వకాలు జరిగాయి. మిగిలిన పనులు పూర్తిచేసేందుకు ఈ సంస్థలు జీహెచ్ఎంసీని అనుమతి కోరాయి. పోలీసు అధికారులు సైతం తవ్వకాలకు అనుమతి ఇవ్వాలని ఇంజినీరింగ్ విభాగాన్ని కోరారు. ప్రస్తుతం రోడ్ల తవ్వకాలకు నిషేధం ఉన్నందున సర్కారు నిర్ణయం మేరకు అనుమతిపై స్పందిస్తామని జీహెచ్ఎంసీ తెలిపింది.

తెగ తాగేశారు..!

(మొదటి పేజీ తరువాయి) కనీసం 15-20 శాతం పెరుగుతున్నట్లు ఆబ్కారీశాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2016 డిసెంబరు 31 వేడుకలపై అంతకుముందు కొద్ది రోజుల ముందే పెద్దనోట్ల రద్దు జరిగిన నేపథ్యంలో ఆ ప్రభావం మద్యం అమ్మకాలపై పడింది. 2015 డిసెంబరు 31తో పోల్చితే 2016 డిసెంబరు 31 నాటి అమ్మకాలు తగ్గినా.. తర్వాతి కాలంలో మద్యం అమ్మకాలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. 2017 డిసెంబరు 31వతేదీ అమ్మకాలు మాత్రం రికార్డు స్థాయిలో జరిగాయి. గ్రేటర్ పరిధిలో సుమారు రూ.60కోట్లు వరకు అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీశాఖ లెక్కలు తెలుపుతున్నాయి. మద్యం దుకాణదారులు డిసెంబరు 25 నుంచి భారీస్థాయిలో నిల్వలు పెట్టుకున్నారు. డిసెంబరు 1 నుంచి 25వతేదీ వరకు మద్యం డిపోలనుంచి మద్యం దుకాణదారులు కొనుగోళ్లు చేసిన మొత్తం మద్యంతో పోలిస్తే డిసెంబరు 26 నుంచి 30 వరకు కొన్నదే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం.

గుడుంబా వాసనే లేదు..

డిసెంబరు 31 వేడుకల్లో కొన్నేళ్ల నుంచి అక్కడక్కడా గుడుంబా అమ్మకాలు జరిగేవి. ఈ ఏడాది ఆ పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. దీనికి ఆబ్కారీశాఖ అధికారుల నిఘానే చెప్పుకోవచ్చు. ధూల్‌పేటతోపాటు నగరంలో ఇతర ప్రాంతాల్లో ఆ ఛాయలు లేకుండా అధికారులు చేశారు. గుడుంబానే నమ్ముకొని జీవిస్తున్న వందల కుటుంబాలకు ప్రభుత్వ సహకారంతో ఆబ్కారీశాఖ అధికారులు పునరావాసం కల్పించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక శిక్షణ శిబిరాలు నిర్వహించారు. వివిధ వృత్తుల్లో శిక్షణ ఇప్పించి ఉపాధి చూపే కార్యక్రమాలు ఫలించాయి. గుడుంబా వృత్తిని సాగించే సుమారు 1300కుటుంబాలవారు ఇతర ఉపాధి మార్గాల్లోకి వెళ్లారు. దీంతో ఆయా ప్రాంతాల్లో గుడుంబా వాసనే లేదు.

ఉన్నా... లేనట్లే!

(మొదటి పేజీ తరువాయి) ఒక్క పాత రంగారెడ్డి జిల్లాలోనే 3,899.11 ఎకరాలు ఉండటం గమనార్హం.

- కనీసం 4,374.19 ఎకరాలైనా మిగిలాయి కదా అంటూ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.. వాటి పరిస్థితేంటంటూ ఆరా తీస్తే కళ్లు బైర్లు కమ్మే వాస్తవాలు వెలుగు చూశాయి. ఆ 4,374.19 ఎకరాల్లో 3,179 ఎకరాలు న్యాయ వివాదాల్లోనే చిక్కుకున్నాయి.. అధికారికంగా జెండా పాతలేని పరిస్థితి. సుప్రీంకోర్టులో(ఎస్ఎల్‌పీ) 445 ఎకరాలకు సంబంధించి కేసులు నడుస్తున్నాయి. ఇక హైకోర్టులోనేమో 2,305 ఎకరాలు.. కింది కోర్టులోనేమో 429 ఎకరాలు వివాదంలో ఉన్నట్లుగా గుర్తించారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఉన్నవి 571.17 ఎకరాలుగా తేల్చారు. ఈ జాబితాలో తాజాగా సుప్రీంకోర్టులో కోకాపేట్ కేసు గెలవడంతో 623 ఎకరాలు కలిశాయి. సాంకేతికంగా మొత్తం 1,194.17 ఎకరాలు అన్న మాట. అయితే.. కోకాపేట్‌లో వేలం ద్వారా విక్రయించినది. ఇతర సంస్థలకు కేటాయించిన భూమి సుమారుగా 300 ఎకరాల వరకు ఉంది అవి పోనూ మిగిలినదే హెచ్ఎండీఏది.
- గతంతో పోలిస్తే హెచ్ఎండీఏ అధికారుల్లో మార్పు వచ్చింది.. ఒక్క గజమూ కబ్జాదారుల పరం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. కోర్టు కేసులపై కమిషనర్ చిరంజీవులు ప్రత్యేక చొరవ తీసుకొని.. స్వయంగా పర్యవేక్షిస్తున్నారు..స్టాండింగ్ కౌన్సిల్, స్పెషల్ స్టాండింగ్ కౌన్సిల్‌ను బలోపేతం చేశారు. ఫలితమే రూ.16 వేల కోట్ల విలువైన 623 ఎకరాల కోకాపేట్ భూములు కేసులో హెచ్ఎండీఏకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఒకప్పటిలా కేసు ఓడిపోతే.. అక్కడితోనే వదిలేయడం లేదు.. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లేందుకూ వెనుకడుగేయడం లేదు. అధికారులు మారుతుండటంతో కోర్టు కేసులకు సంబంధించి సమాచారం అందుబాటులో ఉండటం లేదు. ఈ నేపథ్యంలోనే ఒకే క్లిక్‌తో 1,470 భూ వివాదాలకు సంబంధించిన వివరాలను తెలుసుకునేలా 'లీగల్ మానిటరీ సిస్టం అప్లికేషన్'కు అధికారులు శ్రీకారం చుట్టారు.

జిల్లా(ఉమ్మడి)	కేటాయింపులు	వినియోగంలో	వినియోగంలో లేనివి
రంగారెడ్డి	7,452.30	3,553.19	3,899.11
హైదరాబాద్	249.22	211.24	37.38
మెదక్	558.24	121.14	437.10


అడికిమెట్ ప్రధానరహదారిపై చలిలో రోడ్డు శుభ్రపరుస్తున్న బల్దియా కార్మికురాలు


ఓయూ మహిళా వసతిగృహం వద్ద పొగమంచులో వడివడిగా


ఎముకలు కొరికే వేళ పరుగు సాధన

వణికించినా ముందుకే

ఓవైపు పొగమంచు పెరిగి మార్గాలు కనిపించకపోయినా, శీతలగాలులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నా కొంతమంది అదే సమయంలో తమ తమ దైనందిన పనుల్లో తదేకంగా నిమగ్నమవుతున్నారు. ఆ దృశ్యాలివి.

- రూ.50 కోట్లు హుస్సేన్‌సాగర్‌లో పోశారు
- కూకట్‌పల్లి నాలా వ్యర్థాలన్నీ తటాకంలోకే

హుస్సేన్‌సాగర్‌లో మురుగు కలవకుండా జలమండలి చేపట్టిన మళ్లింపు పనులు విఫలమయ్యాయి. దాదాపు రూ.50 కోట్లు వెచ్చించి భారీ పైపులైన్ నిర్మించినా దమ్మిడి ప్రయోజనం లేకుండా పోయింది. ప్రస్తుతం కూకట్‌పల్లి నాలా నుంచి వస్తున్న రసాయన వ్యర్థాలన్నీ నేరుగా సాగర్‌లో కలిసి పోతున్నాయి. కమీషన్లు దండుకోవడానికే ఎలాంటి ప్రణాళిక లేకుండా ఈ పనులు చేపట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి...


కూకట్‌పల్లి నాలా ద్వారా సాగర్‌లోకి నేరుగా కలుస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు

మురుగు మళ్లింపు విఫలం నిధుల వెచ్చింపు సఫలం!

ఈనాడు, హైదరాబాద్

హుస్సేన్‌సాగర్‌లో బంజారా, బల్కాపూర్, పికెట్, కూకట్‌పల్లి నాలాలు కలుస్తున్నాయి. వీటిని మళ్లించడానికి గతంలో రూ.370 కోట్లతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పనులకు హెచ్ఎండీఏ శ్రీకారం చుట్టింది. సాగర్‌ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దడం ఈ పథకం లక్ష్యం. ఇందుకోసం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ(జైకా) రూ.310 కోట్ల రుణం ఇచ్చింది. మరో రూ.60 కోట్లను అప్పట్లో ప్రభుత్వం సమకూర్చింది. ఐఅండ్‌డీ నిర్మాణాలు, భూగర్భ డ్రైనేజీతో మురుగునీరు, రసాయన వ్యర్థాలు సాగర్‌లో చేరకుండా దారి మళ్లించడంతోపాటు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మించారు. మరో రూ.47 కోట్లతో నాలుగు నాలాల్లో పూడిక తీత చేపట్టి పూర్తి చేశారు. ఎంత మేరకు పూడిక తొలగించారనేది అంతుచిక్కని ప్రశ్న. తెలంగాణ సిద్ధించాక సీఎం కేసీఆర్ హుస్సేన్‌సాగర్‌ను సందర్శించారు. కూకట్‌పల్లి నాలా నుంచి వ్యర్థాలు నేరుగా సాగర్‌లో కలుస్తుండటాన్ని పరిశీలించిన ఆయన వెంటనే వాటిని మళ్లించాలని అధికారులను ఆదేశించారు. ఆ పనులను జలమండలికి అప్పగించారు. మాజీ ప్రధాని పీవీ ఘాట్‌పై నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వరకు దాదాపు 10 కిలోమీటర్ల భారీ పైపును నిర్మించి, తద్వారా కూకట్‌పల్లి నాలా మురుగు మొత్తాన్ని తరలించాలని ప్రణాళిక సిద్ధం చేశారు. అందుకు అనుగుణంగా రూ.50 కోట్లతో భారీ పైపులైన్ వేశారు. ఈ పనులకు ఏడాది వరకు సమయం పట్టింది. పనులు పూర్తి చేశామని ఘనంగా జలమండలి అధికారులు చెప్పుకొని చేతులు దులుపుకొన్నారు.

మళ్లింపు ఎక్కడ

పనుల్లో ప్రణాళిక లోపించడం వల్ల ఈ ప్రాజెక్టు దారుణంగా విఫలమైంది. అరకొర తప్ప అసలు మిగతా రసాయన, పారిశ్రామిక వ్యర్థాలు ప్లాస్టిక్ అంతా సాగర్‌లోనే కలిసిపోతోంది. ఈ వ్యర్థాల్లో కాడ్మియం, క్రోమియం, నికెల్, కాపర్ లాంటి ప్రమాదకర రసాయనాలు ఉన్నట్లు పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. ఇవి నేరుగా హుస్సేన్‌సాగర్‌లోకి చేరి పోతున్నాయి. ఫలితంగా నీళ్లు కలుషితమై జీవాలు బతకలేని పరిస్థితి నెలకొంది. దీనివల్ల గతంలో రూ.370 కోట్లు పెట్టి చేసిన ప్రక్షాళన పనులు వృథా ప్రయాసగా మారాయని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రణాళిక ప్రకారం కూకట్‌పల్లి నాలాలో ప్రకాశ్‌నగర్ దగ్గర ఒక ఇంట్రెప్షన్ అండ్ డైవర్షన్(ఐఅండ్‌డీ) నిర్మాణం చేపట్టాలి. అక్కడ నుంచి ఈ భారీ పైపులైన్‌కు అనుసంధానించాలి. దీనివల్ల నాలాలోని ప్లాస్టిక్ వ్యర్థాలన్నీ ఈ ఐఅండ్‌డీ నిర్మాణం ద్వారా బయటకు వచ్చేస్తాయి. మురుగు నీరు పైపులైన్ ద్వారా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని నాలాలోకి సులువుగా పంపించ వచ్చునని భావించారు. ఐఅండ్‌డీ నిర్మాణం చేయకుండానే నేరుగా నాలాలోని మ్యాన్‌హోల్‌కు అనుసంధానించారు. దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండటం లేదు. కూకట్‌పల్లి వ్యర్థాలన్నీ ప్రస్తుతం నేరుగా సాగర్‌లోకి చేరుతున్నాయి. రూ.కోట్లు మంచినీళ్లలా ఖర్చయి పోయాయి. ఎంతో సదుద్దేశంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ఇలా నిరుపయోగంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని పర్యావరణ నిపుణులు కోరుతున్నారు.



శిల్పారామం.. సకుటుంబ సమేతం

రాయదుర్గం, న్యూస్‌టుడే: కొత్త ఏడాది తొలిరోజు సోమవారం మాదాపూర్‌లోని శిల్పారామం సందర్శకులతో కిటకిటలాడింది. నగరవాసులు కుటుంబ సమేతంగా కలిసి రావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రద్దీ కనిపించింది. ఎక్కువ మంది ఎద్దుల బండిపై విహరించడంతో పాటు కొలనులో బోటింగ్ చేసి, బ్యాటరీ కారులో శిల్పారామాన్ని చుట్టి ఆనందాలను పంచుకున్నారు. చేనేత, హస్త కళా ఉత్పత్తులను సందర్శించారు. వాటి కొనుగోళ్లతో స్టాళ్లు కళకళలాడాయి. సెలవు ఉండటంతో వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు భారీగా వచ్చి ఆటపాటలతో సందడి చేశారు. చిత్రకళాకారులు సందర్శకుల చిత్రాలను నిమిషాల్లోనే గీసి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. శ్రీహరి మంగళంపల్లి, నేహాసింగ్ భరతనాట్య ప్రదర్శన ఆహుతులను కట్టిపడేసింది. దిల్లీకి చెందిన రిచాగుప్త కథక్ నృత్యం, వాణి రమణ శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఆకట్టుకున్నాయి.


బోట్లలో విహారం


విద్యార్థుల ఆటపాటలు


సందర్శకుల చిత్రాలను గీస్తూ..


సీఎంను కలిసిన పోలీస్ అధికారులు: కొత్త సంవత్సర వేళ సోమవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అలానే గవర్నర్ నరసింహన్, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని కూడా పోలీస్ అధికారులు కలిశారు.

కొత్త ఏడాదైనా నిబంధనలు పాటించండి

ఖైరతాబాద్: పాత సంవత్సరం గతించింది.. రహదారి నిబంధనలు ఉల్లంఘించి ప్రాణాల మీదకు తెచ్చుకున్న ఘటనలు నమోదయ్యాయి. ఇప్పటికీ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారుంటే ఈ రోజునుంచైనా తీరు మార్చుకోవాలని తెలంగాణ ఫోర్ వీలర్ డ్రైవర్స్ అసోసియేషన్ అవగాహన కల్పించింది. సోమవారం సచివాలయం సమీపంలోని తెలుగుతల్లి కూడలిలో సంఘ ప్రతినిధులు ప్లకార్డులు ప్రదర్శించారు. కొత్త ఆలోచనలతో కొత్తగా మారుదామని పిలుపునిచ్చారు. యూనియన్ నేతలు సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


నిబంధనలు వివరిస్తూ..



స్వచ్ఛ ప్రతిజ్ఞతో పాలన మొదలు

ఈనాడు, హైదరాబాద్: నూతన సంవత్సరం పాలన వ్యవహారాలను జీహెచ్ఎంసీ కమిషనర్ డాక్టర్ బి.జనార్దన్‌రెడ్డి స్వచ్ఛ ప్రతిజ్ఞతో ప్రారంభించారు. అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారుల నుంచి సోమవారం శుభాకాంక్షలు స్వీకరించిన అనంతరం నూతన ఏడాది లక్ష్యాలను వివరించారు. చిత్తశుద్ధితో పౌరసేవల్ని మెరుగుపరచాలన్నారు. అదనపు కమిషనర్ రవికిరణ్, కెనడీ, జోనల్ కమిషనర్లు హరిచందన, శంకరయ్య, ముఖ్య ఇంజినీరు సురేష్‌కుమార్, ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగనాథుడి సేవలో తరించిన భక్తజనం

జియాగూడ: 2018 నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో జియాగూడలోని చారిత్రాత్మక రంగనాథస్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సర వేళ పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారి సేవలో తరించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా దేవస్థానంలో ఈనెల 2వ తేదీన నమ్మాళ్వార్ పరమపద ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ట్రస్టీలు ఎస్.టి.చారి, శేషాచార్యులు, అర్చకులు రాజగోపాలాచార్యులు, బద్రీచార్యులు తెలిపారు.

మహిళలకు గ్రీటింగ్ కార్డుల పంపిణీ

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఐద్వా హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జంగమ్మెట్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాళ్లు మహిళలకు గ్రీటింగ్ కార్డులను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నూతనోత్సాహం

● ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు



సిద్ధులగుట్ట వద్ద పూజల్లో యువతులు



మంత్రి జూపల్లికి మొక్కలు అందజేస్తున్న తెరాస నేతలు



మంత్రి మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎస్‌యూటీఎఫ్ ప్రతినిధులు



శంషాబాద్‌లో ఓ ఇంటి ముందు ముగ్గులు

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే:

నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో సోమవారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని అన్ని బస్తీలలోను ప్రజలు వేడుకలలో పాల్గొని సందడి చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొంటూ సందడిగా గడిపారు. మహిళలు తెల్లవారుజామునే ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. సర్కిల్ పరిధిలోని ప్రధాన ఆలయాలు భక్తులతో నిండిపోయాయి. సర్కిల్లోని చిన్నఅనంతగిరి శివాలయం, పద్మశాలిపురం కేదారేశ్వరాలయం, ఎర్రబోడ వేంకటేశ్వరాలయం, గగన్‌పహాడ్ శివాలయం, శివరాంపల్లిలోని సాయిబాబా ఆలయం, రాజేంద్రనగర్ వేంకటేశ్వరాలయం ఇలా అన్ని ప్రధాన ఆలయాలు భక్తులతో సందడిగా కనిపించాయి. పలు చర్చిలలోనూ క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అత్తాపూర్‌కు చెందిన తెరాస నాయకులు మిద్దెల సురేందర్‌రెడ్డి, వార్డు కమిటీ సభ్యులు ఎం.సురేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అత్తాపూర్ అంబుయెన్స్‌ఫోర్టు కాలనీలోని మంత్రి జూపల్లి ఇంటికి తెరాస నేతలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. అత్తాపూర్ తెరాస అధ్యక్షులు వనం శ్రీరాంరెడ్డి మంత్రికి మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్కిల్ కాంగ్రెస్ నాయకులు కె.బాల్‌రాజ్, కె.సుభాష్‌రెడ్డి, ధనుంజయ్ తదితరులు మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇంటికి వెళ్లి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.



హిమాయత్‌సాగర్ వద్ద సందర్శకులు

సుఖ సంతోషాలతో జీవించాలి

కాటేదాన్: సుఖసంతోషాలతో కొత్త సంవత్సరాన్ని ఆహ్వానించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. కొత్త సంవత్సరం సందర్భంగా సోమవారం మైలార్‌దేవుపల్లిలోని ఆయన నివాసం అభిమానులతో కిక్కిరిసిపోయింది. ప్రతి ఒక్కరు కేక్‌లతో కోయించి.. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మనలోని ఈర్ష్యా ద్వేషాలను వదిలేసి ప్రేమతో జీవించాలని అన్నారు. అనంతరం చిన్నారులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్, గట్టయ్య, సరికొండ వెంకటేష్ పాల్గొన్నారు.



కేక్ కోస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

● మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డికి పలువురు బస్తీవాసులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భూషణ్, బుచ్చిరెడ్డి, అడికె మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

● మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లిన మైలార్‌దేవుపల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌ముదిరాజ్, రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షులు కొలను సుభాష్‌రెడ్డి, ఇంద్రపాల్‌రెడ్డి తదితరులు ఆమెకు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నార్సింగి: శివారు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అర్ధరాత్రి నుంచి ఉత్సాహంగా సాగాయి. మహిళలు అర్ధరాత్రి నుంచే ఇళ్లముందు ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. గోల్కొండ రిసార్ట్‌లో ఓ ఐటీ కంపెనీ తమ ఉద్యోగులు వేడుకలు నిర్వహించుకోగా, ట్రెజరీ ఐలాండ్‌లో ఈఐపీఎల్ కంపెనీ తమ ఉద్యోగులతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సినీ కళాకారులు శివారెడ్డి, కారుణ్య, సింధు, కిరణ్, గోవిందు డ్యాన్స్ ట్రూపు కార్యక్రమాలు అలరించాయి. ఓఆర్ఓ స్పోర్ట్స్ విలేజ్‌లో, ఫిషర్‌మెన్ హోటల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

మంత్రి మహేందర్‌రెడ్డికి..

నార్సింగి: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్)కు చెందిన నాయకులు సోమవారం రవాణా మంత్రి పి.మహేందర్‌రెడ్డిని సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. అనంతరం జడ్పీఛైర్‌పర్సన్ సునీతామహేందర్‌రెడ్డిని కలిసిశుభాకాంక్షలు తెలిపారు. పి.మాణిక్‌రెడ్డి, ఆంజనేయులు, గాలయ్య, శ్రీధర్, రాజశేఖర్, భీంరెడ్డి, టెలీశ్వరయ్య, భూపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

☛ గండిపేట మండలానికి చెందిన తెరాస నేతలు, ప్రజాప్రతినిధులు సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఎంపీపీ తలారి మల్లేష్, ఆర్.నర్సింహ, చంద్రశేఖర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి పాల్గొన్నారు.

కిక్కిరిసిన ఆలయాలు

శంషాబాద్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆలయాలు కిక్కిరిసిపోయాయి. శంషాబాద్‌లోని పలు ఆలయాల వద్ద సోమవారం భక్తులు బారులు తీరారు. మండల కేంద్రంలో వెండికొండ సిద్ధేశ్వర ఆలయం, ధర్మగిరి, వేంకటేశ్వర తదితర ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. నూతన సంవత్సరంలో అంతా సవ్యంగా సాగాలని కోరుకున్నారు. మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఇళ్ల ముందు చక్కని రంగు రంగుల ముగ్గులతో వీధులన్నీ నింపేశారు.



సిద్ధులగుట్ట వద్ద భక్తుల రద్దీ

శబరిమలైలో బుద్వేల్ స్వాముల అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న స్వాములు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ బుద్వేల్‌కు చెందిన పలువురు అయ్యప్ప స్వాములు సోమవారం శబరిమలై వద్ద స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత కొన్నేళ్లుగా శబరిమలైకి వెళ్తున్న భాస్కర్‌గౌడ్ గురుస్వామి, పెండ్యాల శ్రీధర్‌గురుస్వామి, అభిలాష్‌గౌడ్ గురుస్వామి, కేవీరంగారావు, సంతోష్, వెంకటేష్ తదితర స్వాములు అక్కడ భిక్ష వండుకునేందుకు స్వాములు పడుతున్న ఇబ్బందులు పరిశీలించేవారు. అయితే ఇలా వెళ్లిన ప్రతిసారి రెండు రోజుల పాటు స్వాములకు అన్నదానం చేయడం వలన కొందరికి ఇబ్బందులు లేకుండా చూడొచ్చని స్వాములు నిర్ణయించుకున్నారు. ఆదివారం శబరికి చేరుకున్న స్వాములు సోమవారం అక్కడ అన్నదానం నిర్వహించారు. పలువురు గురుస్వాములు పాల్గొన్నారు.

నర్కుడలో నత్తనడకన పనులు

● రోడ్డు తవ్వి మట్టి వదిలేసిన అధికారులు

శంషాబాద్ గ్రామీణ: నర్కుడ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఒక్క అడుగు ముందుకు ఆరడుగులు వెనక్కు అన్న చందంగా కొనసాగుతున్నాయి. కోట గోడల్లో వెలిసిన నూతన కాలనీలో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తున్నారు. ఈ మురుగు లోతట్టు ప్రాంతాలకు వెళ్లాలంటే గ్రామ నడిబొడ్డున ఉన్న ఆర్‌ఆండ్‌బీ రహదారి దాటాల్సి ఉంది. హైదరాబాద్-బెంగళూర్ జాతీయ రహదారికి షాద్‌నగర్-పటాన్‌చెరు రాష్ట్రీయ రహదారి మీదుగా ముంబయి జాతీయ రహదారికి అనుసంధానం ఉంది. రెండు వరుసలతో విశాలంగా ఉన్న ఈ రహదారిపై రాత్రిపగలు వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇంత ప్రాధాన్యం ఉన్న ఈ ఆర్‌అండ్‌బీ రహదారిని నర్కుడలో ఇరుకుగా ఉన్న శివాలయం వద్ద తవ్వేశారు. భద్రత చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కనీసం ప్రమాద హెచ్చరిక ఫలకలు, సూచిక బోర్డులు లేకపోవడంతో వాహన చోదకుల పాలిట శాపంగా మారింది. రాత్రి సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. రోడ్డును తవ్వి రెండు వారాలు గడుస్తున్నా గోతులు, మట్టికుప్పలను రహదారిపై నిర్లక్ష్యంగా వదిలేయడంతో వాహనచోదకులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు పనులను పునరుద్ధరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ పనులపై గ్రామ కార్యదర్శి శివ ప్రసాద్‌ను వివరణ కోరగా... తనకు ఈ విషయం తెలియదని, తెలుసుకొని మట్టికుప్పలను తొలగిస్తామని పేర్కొన్నారు.



రహదారిని తవ్వి మట్టిని వదిలేసిన దృశ్యం

పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు



రాజశేఖర్‌ను సన్మానిస్తున్న భాజపా నాయకులు

రాజేంద్రనగర్: పనిచేసే వారికి భాజపాలో తగిన గుర్తింపు ఉంటుందని ఆపార్టీ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ కొమ్రయ్య అన్నారు. హైదర్‌గూడకు చెందిన రాజశేఖర్‌కు పార్టీ రాష్ట్ర ప్రొటోకాల్ కన్వీనర్‌గా బాధ్యతలు ఇస్తూ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హైదర్‌గూడలోని పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో రాజశేఖర్‌ను నాయకులు సన్మానించారు. కొమ్రయ్య మాట్లాడుతూ.. పార్టీలో పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. మల్లారెడ్డి, ఎస్.వెంకటేష్, ఎస్.విజయ్, ఎస్‌బీ హరినాథ్, జగన్నాథ్‌రెడ్డి, కె.శ్రీనివాస్, కె.రాజు, నరేష్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్

గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్‌తోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సోమవారం గవర్నర్ దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.రాజ్‌నారాయణ ముదిరాజ్, పర్యావరణ వేత్త అజ్మా అన్సారి, కవి రమేశ్ గైక్వాడ్,తెలంగాణ యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శివ కుమార్, ఎస్‌ఎంఎస్ ఛారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు జూపల్లి మంజుల తదితరులు గవర్నర్ దంపతులను రాజ్‌భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



రంగుమారిన నీళ్లే దిక్కు..

సాయిబాబానగర్‌లో కలుషిత జలాలు



కలుషిత నీటిని చూపుతున్న స్థానిక మహిళ

కాటేదాన్, న్యూస్‌టుడే: కలుషిత జలాల సరఫరాతో ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారు. మైలార్‌దేవుపల్లి డివిజన్‌లో కలుషిత నీటి సరఫరా కొనసాగుతున్నా జలమండలి అధికారులకు పట్టింపులేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వచ్చేదే అరకొర నీటి సరఫరా.. అదీకూడా కలుషిత నీరే వస్తుండడంతో కాటేదాన్ సాయిబాబానగర్ ప్రజలు లబోదిబోమంటున్నారు. నెలరోజులుగా ఇదే తంతు. జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని బస్తీవాసులు శ్రీనివాస్, భూషణ్ తదితరులు ఆరోపించారు. సాయిబాబానగర్, నేతాజీనగర్, శ్రీరామనగర్, బుద్వేల్‌రైల్వేస్టేషన్ తదితర బస్తీల్లో కలుషిత జలాలే సరఫరా అవుతున్నాయి. దీంతో స్థానికులు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నివాసానికి వెళ్లి మొరపెట్టుకున్నారు. తాగునీటి పైపులైన్లు పగిలి ఆ లీకేజీల్లోంచి మురుగు నీరు సరఫరా అవుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. బిల్లుల కోసం హడావిడి చేసే జలమండలి అధికారులు కలుషిత జలాల సమస్యను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం సరఫరా అయిన కలుషిత జలాలను 'న్యూస్‌టుడే'కు చూపించారు. నిత్యం జలమండలి సిబ్బందికి సమస్యలు చెబుతున్నా కనికరించడంలేదన్నారు. ఇలాంటి నీటిని తాగి రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్య పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే

కాటేదాన్ పరిసరాల్లో సరఫరా అవుతున్న కలుషిత జలాలపై ఫిర్యాదులు వస్తున్నాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు. కాటేదాన్ సాయిబాబానగర్ పరిసరాల్లో కలుషిత జలాల సరఫరాపై మరమ్మతులు చేపట్టాలని జలమండలి అధికారులకు ఆదేశిస్తామన్నారు.

ఆకట్టుకున్న విలంబ్ సంగీత విభావరి



సంగీత విభావరిలో కళాకారులు

నార్సింగి, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం సందర్భంగా గండిపేట సీబీఐటీ కళాశాల ప్రాంగణంలో సహజయోగ మెడిటేషన్ కేంద్రం వారి సహకారంతో ఏర్పాటు చేసిన విలంబ్ సంగీత విభావరి సోమవారం సాయంత్రం శ్రోతలను ఆకట్టుకుంది. సంగీతం ద్వారా సంతోషాన్ని అందించే ఉద్దేశంతో నూతన సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విదేశీ సంగీత కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. జంటనగరాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరయిన ప్రేక్షకులు సంగీత కార్యక్రమాన్ని ఆస్వాదించారు. సీబీఐటీ బోర్డు సభ్యురాలు సంధ్యాశ్రీ మాట్లాడుతూ సంగీతం మనసును ఒత్తిడి నుంచి తేలికపరుస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు మెడిటేషన్ చాలా అవసరమన్నారు. సహజయోగ సెంటర్ తెలంగాణ ఇన్‌ఛార్జి మల్లారెడ్డి, సీబీఐటీ అధ్యాపకులు శ్యాంమోహన్‌రెడ్డి, జీఎన్‌ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంగీత కార్యక్రమంలో ఫిన్‌బార్ అన్‌స్లో, ఎలిజబెత్ అన్‌స్లో, గ్వెన్‌డొలిన్ అన్‌స్లో, క్లౌడియొ మెరికొ, సిల్వియా బర్నెట్టి, లూకా తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు కూలీలు మృతి

నార్సింగి: నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో సోమవారం జరిగిన రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు కూలీలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. నార్సింగి పోలీసుల కథనం ప్రకారం.... మహబూబ్‌గర్ జిల్లా మద్దూరు మండలం భూనీడు గ్రామానికి చెందిన పిల్లి వెంకటప్ప(50) కొంత కాలం క్రితం వలసవచ్చి నార్సింగిలో గుడిసె వేసుకుని ఉంటూ నిర్మాణ కూలీగా పనిచేస్తున్నాడు. సోమవారం కూలిపనికి వెళ్లిన వెంకటప్ప మధ్యాహ్నం సున్నం సంచులు ఎత్తుతుండగా దమ్ము వచ్చి అకస్మాత్తుగా కింద పడిపోయాడు. గోల్కొండ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మరోఘటనలో...

మరోఘటనలో లంగర్‌హౌస్ హాశంనగర్‌కు చెందిన ఎండీ యూసుఫ్(35) హైదర్షాకోట్ శాంతినగర్‌లో ఓ నిర్మాణంలో ఉన్న భవనంలో కూలీ పనిచేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం భవనం రెండో అంతస్తు నుంచి ఇటుకలు తేవడానికి వెళ్లిన యూసుఫ్ ప్రమాదవశాత్తు కిందపడి మరణించాడు. నార్సింగి పోలీసులు ఈ రెండు సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను మార్చురీకి తరలించారు.

పల్లాడియంలో ఆకట్టుకున్న నృత్యాలు



కాటేదాన్, న్యూస్‌టుడే: ఉర్రూతలూగించే గీతాలతో మైలార్‌దేవుపల్లి డివిజన్‌లోని పల్లాడియం కన్వెన్షన్ సెంటర్ ఊగిపోయింది. ఆదివారం రాత్రి జరిగిన నూతన సంవత్సర సంగీత విభావరి అలరించింది. వివిధ ప్రాంతాల నుంచి కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్నారు. ప్రముఖ గాయకుడు రోహిత్‌తో కలిసి సినీ కళాకారులు ప్రత్యేక నృత్యాలతో అలరించారు. హిందీ తెలుగు పాటలకు అనుగుణంగా స్టెప్పులు వేసి సందడి చేశారు. నటి అర్చన అందరికీ స్వాగతం పలుకుతూ చేసిన నృత్యం అలరించింది.



నృత్యం చేస్తున్న నటి అర్చన

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ



పడి పూజలో పాల్గొన్న స్వాములు

శంషాబాద్, న్యూస్‌టుడే: శంషాబాద్‌లో సోమవారం గణేష్ గుప్త స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాపడి పూజకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, భాజపా జాతీయ కార్యదర్శి శంకర్‌జీ, స్థానిక సర్పంచి సిద్ధేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. పెద్దఎత్తున స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పోలీసులకు చిక్కిన 41 మంది మందుబాబులు

శంషాబాద్ గ్రామీణ: నూతన సంవత్సరం సందర్భంగా ఆర్జీఐఏ ఠాణా ట్రాఫిక్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి చేపట్టిన వాహనాల తనిఖీలో 41మంది మందుబాబులు పట్టుబడ్డారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.వి.రంగారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్-షాబాద్ రహదారిపై రాళ్లగూడ వద్ద, జాతీయ రహదారిపై శంషాబాద్ విద్యుత్ ఉపకేంద్రం, తొండుపల్లి టోల్‌ప్లాజా వద్ద వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 41 మందిని పట్టుకున్నారు. 21 కార్లు, 17 ద్విచక్రవాహనాలు, 3 డీసీఎంలను స్వాధీనం చేసుకొన్నారు. సదరు వాహనాల డ్రైవర్లను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. మందుబాబులను న్యాయస్థానంలో హాజరుపర్చనున్నారు. రహదారులపై నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ డి.వి.రంగారెడ్డి హెచ్చరించారు.

నివృత్తి చేసుకొని నిష్ణాతులుగా మారండి

నార్సింగి: బండ్లగూడ శారదాధామంలో రాష్ట్రవ్యాప్తంగా సరస్వతీ శిశుమందిర్ పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరం సోమవారం ప్రారంభమైంది. విద్యాభారతి దక్షిణమధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకరరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకరరెడ్డి మాట్లాడుతూ.. జీవితంలో క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు శిక్షణ పూర్తిచేసుకుని పరీక్షలు రాసే వరకు దీక్ష పూనాలన్నారు. మంచి ఫలితం సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. నిష్ణాతులు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏ విషయంలో అనుమానాలున్నా వెంటనే నివృత్తి చేసుకుని నిష్ణాతులుగా తయారు కావాలన్నారు. భాగ్యనగర్ విభాగ్ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి, పతకమూరి శ్రీనివాస్, కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో రౌడీషీటర్ అతని అనుచరులు అరెస్టు

మెహిదీపట్నం: దాడి కేసులో రౌడీషీటర్, అతని అనుచరులను లంగర్‌హౌస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడిలో పాల్గొన్న మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. లంగర్‌హౌస్ ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసిఫ్‌నగర్ ఏసీపీ అశోక చక్రవర్తి, ఇన్‌స్పెక్టర్ అంజయ్య వివరాలు వెల్లడించారు. లంగర్‌హౌస్, డిఫెన్స్‌నగర్‌కు చెందిన సయ్యద్ జమీన్ అలియాస్ అమ్మూ(56)పై 1993 నుంచి లంగర్‌హౌస్ ఠాణాలో రౌడీషీట్ నమోదై ఉంది. డిఫెన్స్ కాలనీకి చెందిన అబ్దుల్ హకీం ఖాన్ వద్ద అమ్మూ రూ.20 వేలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు తిరిగి చెల్లింపు విషయంలో ఇద్దరి మధ్య గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో డిసెంబరు 28న రౌడీషీటర్ అమ్మూ అతని అనుచరులు, బంధువులు సయ్యద్ ఇమ్రాన్(24), మహ్మద్ గౌస్(31), మహ్మద్ కరీం(19), జాహెద్ ఖాన్ అలియాస్ ఇలియాస్(19), మహ్మద్ అబ్దుల్ కరీం అలియాస్ జునేద్, షేక్ అల్తాఫ్‌తో కలిసి అబ్దుల్ హకీం ఇంటిపై దాడి చేశాడు. హాకీ స్టిక్స్, రాడ్స్, కర్రలతో ఇంట్లోకి చొరబడి బీభత్సం సృష్టించారు. ఇంట్లోని ఫర్నీచర్, గృహోపకరణాలు ధ్వంసం చేశారు. సీసీ కెమెరాలను పగులగొట్టారు. బీరువాలో దాచిపెట్టిన రూ.80 వేల నగదు, బంగారు ఆభరణాలు తస్కరించి పరారయ్యారు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు అమ్మూ, అతని అనుచరులు సయ్యద్ ఇమ్రాన్, మహ్మద్ గౌస్, మహ్మద్ కరీం, జాహెద్‌ఖాన్‌ను అరెస్టు చేశారు. మహ్మద్ అబ్దుల్ కరీం, షేక్ అల్తాఫ్‌లు పరారీలో ఉన్నారు.

EENADU CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURIERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIE

CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

BUSINESS SERVICES
FOR SALE

15 Lakh Monthly Business, National Brand Beauty Saloon for Sale in Hyderabad. Please Contact: 9985892844

BEAUTY PERSONAL CARE
BEAUTY PARLOUR

"Mirrors Academy" Ofers Career Oriencted Courses with Placement Hairdressing with "LOREAL" make up with "KRYOLAN" NailArt with "NUBAR" of USA & Beauty By MIRRORS. ✆ 9618991818.

HOME NEEDS
PEST CONTROL

Golden Pest Control Termit TRMT-2B/R 2,000/- 3B/R-2500/- 10 Yrs Guarantee. Cockroach Bite TRMT. Ph: 9618034224/ 9676211260

PROFESSIONAL SERVICES
ASTROLOGY

శ్రీహనుమాన్ జ్యోతిష్యాలయం శ్రీపండిత్ T.R.శాస్త్రిగారు ప్రఖ్యాత జ్యోతిష్యులు శ్రీ హనుమాన్ ఉపాసకులు గత 30సం॥గా హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. జన్మ పత్రిక, మీ రెండు హస్తరేఖలు, ఫోటో చూసి మీ జీవిత సంపూర్ణ భవిష్యత్తును శాస్త్రోక్తముగా తెలుపగలరు. విద్య, పరీక్ష, ఉద్యోగం, వ్యాపారంలో లాభనష్టాలు, వైవాహిక సమస్యలు, సంతానం, వశీకరణం, ఆరోగ్యం, ప్రేమ వివాహం, స్త్రీ, పురుషుల ఏ సమస్యలకైనా పరిష్కారము తెలుపగలరు. ఫ్లాట్ నెం॥ 203, కింగ్స్ రెసిడెన్సీ, Opp: వెంకటేశ్వర స్వామి గుడి, శ్రీనగర్ కాలనీ ✆ 040-48541004/ 8296664051

REAL ESTATE
PLOT FOR SALE

గ్రా॥ రుద్రారం (మం॥) పటాన్‌చెరు (జిల్లా) సంగారెడ్డిలో సాయినత్ గార్డెన్ (GPR) & సాయిపార్థ రుద్రారంలో ప్లాట్లు కొనబడును Ph: 9618833107, 8897616054

JOBS
WANTED JOB

శుభకార్యములు/ అపకార్యములు చేయుటకు పురోహితులు కావలెను. 7995506387.

AGRIBUSINESS
POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 361/- చిల్లర ధర రూ॥ 4.20 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 46/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

BUSINESS SERVICES
BUSINESS OFFER

హైడ్రాలిక్ పుల్లీ ఆటోమెటిక్ ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మెషిన్లు. రా మెటీరియల్ సప్లైచేసి తయారైన ప్రొడక్ట్ కొంటాం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, రో॥ అధిక ఆదాయం. సత్యదేవ ఎం॥ప్రై॥. ✆ 77994 19487.

ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మేన్యువల్ మెషిన్లు, రా మెటీరియల్ సప్లై చేసి తయారైన ప్రొడక్టు కొంటాం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, రో॥ అధిక ఆదాయం. సత్యదేవ ఎం॥ప్రై॥. ✆ 98854 36759.

ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మేన్యువల్ మెషిన్లు. రా మెటీరియల్ సప్లై చేసి తయారైన ప్రొడక్ట్ కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, నె॥ 20 వేలు పైగా ఆదాయం. (నో ఛార్జెస్), R.J. ఎం॥ప్రై॥ - 82978 55042.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). స్కై ఇంజినీరింగ్, ఉప్పల్, Hyd - 95738 47145.

SVS క్యాండిల్స్:- ఉచితంగా క్యాండిల్స్ తయారు చేయడం నేర్పించబడును. మీరు తయారు చేసిన క్యాండిల్స్‌కు బైబ్యాక్ కలదు. సంప్ర. అమీర్‌పేట్, Hyd. ✆ 91608 41909/ 91006 45254.

FOR SALE

మా దగ్గర అన్ని రకాల సైజుల, ఫౌండేషన్ గనేట్‌రాయి లభించును. ఎంత గనెట్ రాయి కావాలన్నా సప్లే చేయబడును. ఇంట్రస్ట్ ఉన్న వారు సంప్ర:7036630673

PACKERS & MOVERS

SAILAXMI PACKERS & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

BUILDING & CONSTRUCTION
BOREWELLS

Sri Sujala Borewells: 6 1/2, 2000 Ft, 4 1/2, 600 Ft Drilling, Flushing & Rebore with Latest Technology ✆ 9948318666/ 9948329666

BEAUTY PERSONAL CARE
WANTED

Beauticians (F) For Ladies Beauty Parlour, Exp: Min 4 Years, Posts: 10, Hair Dressers-2 no's, Working At KPHB, Sal: 10K- 20 K , ✆ 9912033339.

EDUCATION
HOME TUTIONS

Sri Chaitanya Academy Top No-1 In Hyd Home/ Class Room Tutions I-XII, Inter, EAMCET/ NEET, JEE, (Mains/ Adv) Deg, MBA, B.Tech ✆ 9885734904

JOB TRAINING

Solar Power Jobs on Job Training with Employment . ITI/ Diploma/ B.Tech- All Streams Elegible. ✆ 99593 89401, 92462 76674. Next Batch 4.1.18.

FINANCIAL SERVICES
SHARES

STOCK/ NIFTY Options Workshop. 07,Jan'18. at Hyderabad. Consistent Profits. 3 decades Exp. Banker & NSE Certification. ✆ 09632381903. www.optionsteaching.com

HEALTH CARE
AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలికల దివ్య ఔషధం నరాలకు శక్తి కలిగించి ధృడత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడినవారు సైతం వాడవచ్చును. 9989274075, 9030102200

WEIGHT LOSS CENTERS

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తోడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS
PEST CONTROL

Om Swasthik White Ants & Woodbores Tremt. 10 Yrs Guarantee. Cockroach Gel & Spray Tremt. Rs. 499/- ✆ 9542212700, 9542212800.

REAL ESTATE
FLAT FOR SALE

Brand New Flats Near Infosys Pocharam 1091 Sft, 2BHK, 36 Lacks, E/W Facing Can Getting Rent upto 15,000/- ✆ 9701357815

Flat for Sale in Singapore Township, Pocharam, 2227 Sft 3BHK Duplex House on 10th Floor- 48Lakhs, 1443 Sft 3BHK Flat 43 Lakhs, Both North Facing & Fully Furnishied Can Just Walk in with Clothes. Getting Rent of Rs: 20000/- Respectively High Demand Due to 12000 Employees of Infosys Company. Which is walkable. Ph: 9701357815

HOUSE FOR SALE

Indp 22,50,000/- Near Hayathnagar Gated Comm. with All Developments Loans HMDA, LRS R. Laxmareddy. ✆ 9290009902/ 9441091936/ 9000139851

Indp 30 Lack & Duplex Houses HMDA on Hayathnagar H/W Gated Comm with All Developments Loans B. Bheemreddy. ✆ 8885060742/ 9700974808

LAND FOR SALE

పాష మైలారం గ్రామం, పఠాన్‌చెరువు(మం) సంగారెడ్డి(జిల్లా) 1 ఎకరం, 20 గుంటలు అమ్మకానికి కలదు. ✆ 7032486801

PLOT FOR SALE

Krishnareddypet, sultanpur Commercial Plot Outer Ring Road face 1500/ 1000 (Sq.Yds) Prime Location for Malls/ Petrol Pumps/ Restaurants etc. ✆ 9030033207.

Appa Junction @ Chevella, Residential Zone Low Cost, Fruit Plantation, Malabar Trees, Model Farm House, Farm Plots. Ph: 9849096826.

Adibatla ITIR Zone HMDA Approved Plots close to TCS, CTS, ORR Junction. Fully developed. Spot Regd. Loans ✆ 9618882020.

DTCP Approved 147, 200, 267 (Sq.Yds) Sandalwood Plots @ Shad Nagar, Swarga Seema Sandal Wood Farm (P) Ltd., ✆ 9849012500

Nagole HMDA Plots S/F Near Thatiannaram with Devp Close to Metro Uppal & Indu Aranya LP No: 000080/ LO/ PLG/ HMDA/ 2017 ✆ 9949489777

సితార హోమ్స్ వారి వరంగల్ హైవే ఫేసింగ్ @ రాయగిరి, యాదాద్రిలో YTDA అప్రూవ్డ్ లేఅవుట్ & ముంబాయి హైవే ఫేసింగ్‌లో near జహీరాబాద్ NIMZ, ఎయిర్‌పోర్ట్, దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ అప్రూవ్డ్ ప్లాట్స్. ✆ 8897863297/ 9652443666.

Adibatla HMDA ప్లాట్లు సాగర్ హైవే TCS, వండర్‌లా పార్కు, BDL దగ్గరలో All Dev. రెడీ టు కన్‌స్ట్రక్షన్, స్పాట్ రిజి॥ లోన్స్ సౌకర్యం. ✆ 9866227875.

కేవలం రూ:2,99,000/-లకే 150 చ॥గ॥ ఇంటి స్థలం శ్రీగంధం, మలబార్, వేప, ఎర్రచందనం, ప్లాంటేషన్‌తో (రామోజీ ఫిల్మ్‌సిటి) చౌటుప్పల్ టౌన్‌లో 9948078062, 9989832727.

హయత్‌నగర్ మండలంలోని అబ్దుల్లాపూర్, బాట సింగారం, ఇనాంగూడ, లష్కర్‌గూడ, గుంటపల్లి, మజీదిపూర్, పిగ్లీపూర్ & గ్రీన్‌సిటీలో ప్లాట్స్ కొనబడును. 9393726545

"ఆదిభట్ల" అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ప్రాంతం TCS, ORR, WONDERLA RR Dist Near కలెక్టరేట్ Indo UK Hospital కు దగ్గరలో HMDA Open ప్లాట్స్ ✆ 9059336139

యాదగిరిగుట్ట వరంగల్‌హైవే @ వంగపల్లి J.S.R గ్రూప్ సన్‌సిటీలో హైవే ఫేసింగ్‌కు 8 వెంచర్‌లలో ప్లాట్లు కలవు. రిజి॥ + రిసార్ట్స్ మెంబర్‌షిప్ ఫ్రీ. సంప్ర॥ 9440697029

యాదాద్రి సురేంద్రపురి వెనక 1Km, యాదాద్రి టెంపుల్‌కి 2Km, యాదాద్రి MMTS కి 1Km & WGL హైవేకి 0.5Km గే॥కమ్యూ॥ ప్లాట్స్ గ॥ రూ॥ 3999/- ✆ 9949973873

రాజేంద్రనగర్ రింగురోడ్ (హిమయత్‌సాగర్)కు 24 మినిట్స్ డ్రైవ్‌లో మరియు శంషాబాద్ టౌన్ (బస్ స్టాండుకు) 20 మినిట్స్ డ్రైవ్‌లో లోకల్ బస్సుల సౌకర్యంతో ఇండ్లకు దగ్గరలో రెసిడెన్షియల్ Plots కలవు. 100 గజాలు 1,50,000/- (EMI కలదు) స్పాట్ రిజి॥ ★ సైట్ విజిట్ ఫ్రీ ★ డైరెక్ట్ కంపెనీ ఆఫర్ Maathru Bhoomi Housing Pvt Ltd. 8374445619

ఇల్లు కట్టుకోవడానికి 60గ॥ 69వేలకే Nr.ఎయిర్‌పోర్ట్ @ షాద్‌నగర్ Nr.సువర్ణభూమి 70% కే రిజి.& మిగితా లోన్ ఆఫర్ 9 కస్టమర్లకు ✆ 9542877779

న్యూ ఇయర్ ఆఫర్ విజయవాడ, వరంగల్, సాగర్ హైవేలలో కే॥2లక్షలకే 100గ॥ ప్లాటు & 20 లక్షలకే ఇండిపెండెంట్ ఇండ్లు & ట్విన్ సిటీస్‌లో ప్లాట్లు కొనబడును ✆ 9032000656

షాద్‌నగర్ టౌన్‌లో 100 గజాలు 1,50,000/- మాత్రమే (నెలకు 5 వేలు EMI) ★ ఫ్రీ రిజి॥ & సైట్ విజిట్ ఫ్రీ ★ Mathrubhoomi Housing Pvt. Ltd., ✆ 8185936389

వరంగల్‌హైవే ఫేసింగ్ LP.No: 96/2016 గేటెడ్ లే-అవుట్‌లో బ్యాంక్‌లోన్ సదుపాయంతో ఇండ్ల స్థలాలు సంప్ర॥ 7702113618.

ఆదిబట్ల @ బొంగ్లూరు విశ్వేశ్వరయ్య Eng. కాలేజ్ ఎదురుగా HMDA LP No. తో గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్లు 80% లోన్‌తో స్పాట్ రిజి॥ అన్ని Devp.తో ✆ 8885937555/ 8885837555

TO-LET
COMMERCIAL

7000 Sft Godown for Lease in Patancheru Industrial Area, Behind GVK Novopan, Contact 9849422357

JOBS

Part/Full Time Home Based On/Offline, DataEntry, Ad-Posting, Copy-Paste, SMS Send, Form Filling, Page Type Convert to Words, No Target, Earn:25-40K. 6Y.Old Govt.Reg. Co. AN ISO:9001-2015 Certified Co, Daily/Weekly Pay. Free Trng.& 9502750123/ 7095750123/ 040-42000192/ 94.

Required (Graduate - U.Graduate) Boys & Girls For Vacancies Of Supervisor, Checker, Loader Driver Position. Direct Joining, Good Salary Incentive. Stay Food Insurance. Call: 7550663199

Wanted Experienced B-Pharmacy/ D-Pharmacy Pharmacist & Pharma Assistants And Ware House Executives for Fast Growing Retail Pharmacy Chain Good Salary + Incentives. Ph: 7382314566

Subway Restaurant Requires Sandwich Artists (Team Members) for Their at Continental Hospital, Financial District Gachibowli Pl. Cont: 040- 23310455/ 9908016667.

Gachibowli wanted Sales Managers, Executives Good Looking Female for a Reputed Real Estate Company 15K Sal + Incentives ✆ 8519957172

Wanted Boys & Gents work for Pest Control Technician City' area Riding & Writing. Rs 9000/- + B.Pass. 9hrs Duty ✆ 9652702424, 9553600120

Wanted MBA Freshers, Coral Draw Designers, Marketing Executives for a Pvt. Ltd Company at Nacharam. Contact: 8008002265

Multi-Brand FMCG Distributor needs Sales Officers. Min. 3 Yrs. of FMCG Exp. in Hyd. Vehicle & Smartphone Compulsory. Sal & Incentives best in the Market. Freshers can apply for trainee positions. ✆ 9849472749/ mnnagesh20@gmail.com

Wanted Female Asst. Below 30yrs Qly: Inter to Look after an Innocent boy 24x7 Food + Acc + ₹ 8000 PM ✆ 9848031352 (10am - 5pm), 8790301945

Urgently Req M/F Tele Sales & Mktg Exe. for Out Bound Process 7,000 - 15,000/- + Inc., Abids, Hyd. ✆ 8317556898, E-Mail: ideaunicon@gmail.com

Wanted MIS & Field Exe. For Bank Collections Exp & Bike Must Req.Area's Khairatabad, Banjarahills, KPHB, Borabanda Office @ S.R.Nagar ✆ 9553178617 / 9010978886

Looks Hair Studio Required Experienced Technicians Beauticians & Managers with Good Communication Skills ✆ 8143666650

Wanted Telecallers (F), Marketing Exe (M) Computer Operators (M/F) Age & Quali No Bar. Salary + inc. ✆ 9100068580/ 9515734274

Wanted M/F SR & JR Accountants Exp In Tally & Office Administration, Qul: Any Degree with Computer Knowledge. Walk In: Jan 6th 2018, 9am-4pm, Chitrapuri Hills, Manikonda, 040- 65743106. Id: Chitrapuricolony@gmail.com

Wanted Sales and Service Manager for Electric Vehicles Company Throught Telangana. Cont: 9676384848, knoxinfratech@gmail.com

Wanted Female Hostel Incharge Qualification Inter/Degree Age 28 plus Salary will be Good Shall Stay Residential only. Cell. 92487 33357.

Management Trainees for e-commerce Co., Training Period: 8 months in e-commerce management. Call: 8008831019.

Wanted Young & Dynamic Female Counsellors Telecallers, Good Communication Skills. Pleasing Personality ✆ 8125150999/ 9390535556

Wanted Female Clerk with Computer Knowledge CMJD College Hayathnagar. Cont: ✆ 9010545690/ 9848121353

Wanted Exp. Quality Control Incharge for PVC & HDPE Manufacturing Unit to work at BHUMI Plastic Pipes Pvt.Ltd. Prk (Dt). mail Id: bhumiplasticpipes@gmail.com. ✆ 98488 35999.

UBER BIKE TAXI: మీ 2-వీలర్‌ని ట్యాక్సీగా నడుపుతూ గంటకి 100/- సంపాదించండి. వెంటనే 040-39560690 పై కాల్ చేయండి.

వెంటనే కావలెను. ఆఫీస్ బాయ్స్, ల్యాబ్ బాయ్స్ & హెల్పర్స్ జీతము: 10-17 వేలు, Qly: 5th - డిగ్రీ, Age: 18-45, ITI (All) రూం + మీల్స్ ఫ్రీ. Ph: 9705874656.

వనస్థలిపురం శ్రీ వెంకటసాయి స్వగృహ ఫుడ్స్ (స్వీట్ షాప్)లో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ కావలెను. అనుభవం ఉన్న వారికి 10 వేల నుండి/ లేనివారికి 8 వేల నుండి భోజనం + వసతి ✆ 9959766603

యాదాద్రి 4&6లైన్ రోడ్డు ఫేసింగు YTDA & HMDA వెంచర్లో మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి కమిషన్ +ఇన్సెంటివ్స్ కలదు. ✆ 8332933333.

హాస్టల్ డెవలప్‌మెంట్‌కై యంగ్ & డైనమిక్ లేడి, & లేడీవార్డెన్, క్యాషియర్ కం స్టోర్ ఇంఛార్జ్, అకౌంటెంట్ Tally నాలెడ్జి గల P/ టైం, రిసెప్షనిస్ట్ & కౌంటర్ బిల్లింగ్ M/F, కంప్యూటర్ ఆపరేటర్, టాటాఏస్ డ్రైవర్ కావలెను. కోఠి. 7702189110

5 & 3 స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ గర్ల్స్ కావలెను గర్ల్స్ 600-1200/- బాయ్స్ 600-800 P/F టైం రూం + మీల్స్ ✆ 9704834518/ 9642729342

వసుంధర ప్రాజెక్ట్ DSNRకు టీమ్‌లీడర్స్, టెలికాలర్స్ కావలెను. నోటార్గెట్, ఫిక్స్‌డ్ సాలరీ+ ఇన్సెంటివ్స్ ✆ 8008991228/ 9908096745

చదువున్నా, లేకున్నా వీక్లీ ఆఫ్‌తో 8 గం॥ స్త్రీ/పు 12 గం॥ సెక్యూరిటీగార్డ్, A.S.O., సూపర్‌వైజర్స్, హౌస్ కీపింగ్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, హెల్పర్స్, వెల్డర్లు, షాపింగ్ మాల్స్. రూం+మీల్స్ ఫ్రీ ✆ 7207806842.

డేటాఎంట్రీ ఆపరేటర్స్ కావలెను. టైపింగ్ స్పీడ్: 20wpm, జీతం: 6000/- + ఇన్సెంటివ్స్. బాలానగర్. ఫోన్: 9182054189 / 7793958716

ఖుత్బుల్లాపూర్: చింతల్‌లోని, శ్రీ షిర్డిసాయిరాం మందిరంలో క్లీనింగ్ పనిచేయడానికి భార్యాభర్తలు 2 జంటలు కావలెను. ఉచిత వసతి సౌకర్యం ఇవ్వబడును. జీతం నెలకు: 12000/- Ph: 9550706500.

ఉప్పల్‌లోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు యువతీ/ యువకులు కావలెను. జీతం + ఇన్‌సెంటివ్స్. Ph: 7995267365/ 9493601454.

రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్ చేయుటకు ఫ్రెషర్స్ జీ॥ 10 వేలు + కమీషన్, Exp AGM'S, GM'S, M/F జీ॥ 20వేలు + కమీషన్. ✆ 8374820060.

అర్జెంటుగా డైరెక్ట్ (తెలుగు) మాట్లాడే కా॥సే॥కై M/F స్టాఫ్, DSNR, ఉప్పల్, సి॥బాద్, అ॥పేట్, Ecil, KP, MP, B.హిల్స్, D/N జీ: 14-25K Q: 10th-P.G. ✆ 7032473870.

జూబ్లిహిల్స్, బేగంపేట్ మరియు తార్నాక ఏరియాలలోని ప్రముఖ ఆఫీసులలో పనిచేయుటకు అనుభవం కలిగిన హౌస్‌కీపింగ్ బాయ్స్/ ఆయాలు వెంటనే కావలెను. ✆ 9666111048.

EEE ఇంజనీర్స్ వెంటనే కావలెను. 3సం॥ Exp, కూకట్‌పల్లి ఏరియావారికి ప్రాధాన్యత. సూపర్‌వైజర్స్ 2సం॥ అనుభవం ఉన్నవారు కావలెను. ✆ 9966620387 / 9912122156

సెక్యూరిటీ మార్కెటింగ్‌లో 2 సం॥ల అనుభవం, జంట నగరాలలో పనిచేయాలి. ఏదైనా డిగ్రీ, స్వంత వాహనం, మంచి జీతం, అలవెన్సులు, మొబైల్ సౌకర్యం, ఇన్సెంటివ్‌లు పొందవచ్చు. సురభి సెక్యూరిటీ సర్వీసెస్, అమీర్‌పేట్. ✆ 7995599940

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

Hyderabadలో Master minds విద్యాసంస్థ నందు పనిచేయుటకు Male Marketing Executives కావలెను. Working Period Jan-18 to June-2018 Qualification Inter/Degree Two Wheeler Must . Salary 10000/- to 12000/-+Petrol Allowance. Cell. 92487 33323, 92487 33362.

KPHB బాలానగర్ ఏరియాలలో డెలవరీ చేయుటకు కొరియర్ స్టాఫ్ కావలెను. 2 వీలర్ Must Salary 10K+ పెట్రోల్ అలవెన్స్ Cont: 9030411877

పెద్దవారికి సేవచేయుటకు ఇంటిపని, వంట పనిచేయుటకు స్త్రీలు కావలెను. రూమ్+భోజనం+వసతి కల్పించబడును. జీతం 10-11 వేలు, Hyd. సంప్ర: 72860 26405, 94914 70610.

నర్సింగ్‌కేర్, పేషెంట్‌కేర్ కొరకు M/F హెల్త్‌కేర్ అసిస్టెంట్స్ కావలెను. ఉచిత ట్రైనింగ్ + ఫ్రీవసతి + భోజనం జీ: 8000-16500/- + బోనస్. 7799087387/ 9966310431

నాగోల్‌లోగల ప్రముఖ టిఫిన్ సెంటర్‌లో క్యాషియర్‌గా పనిచేయుటకు Male/ Female కావలెను. మంచి జీతం సంప్ర॥ ✆ 9989062030

MARKETING / SALES

MBA Freshers: Wanted MBA/ BBA (Marketing Freshers) Sal: 10K-15K. 2nd year MBA's for Part time. careers@bitetresearch.com, L.B.Nagar. 8309922724, 8309923773.

Jayalakshmi Motors. SML ISUZU Authorised Dealer Wanted Minimum 3 years Exp. "Marketing Executives" @ Hyderabad, Ranga Reddy & Medak Districts. Q: Any Degree & Above Send Your Resume to E-Mail: info@jayalakshmimotors.com ✆ 040-64586969

Wanted Marketing Executives for MNC Mobile Chip Company Qly: 10th - Above, Good Salary + Inc, at Yousufguda ✆ 9966416938

శివం ప్రాజెక్ట్ ప్రై లిమిటెడ్ నందు కమీషన్‌పై పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్, టీంలీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి: 10 AM to 6 PM, 040-23815688/ 23815677.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 3సం॥ అనుభవం, 2 wheeler, కూకట్‌పల్లి ఏరియావారికి ప్రాధాన్యత. ✆ 9966620387 / 9912122156

FACULTY / TEACHERS

Wanted Experienced/ Trained Candidate to teach 6th to 10th English (Sal: 18K to 25K), Hindi (Sal: 15K to 20K) Subjects. Wanted Experienced Primary Teachers also. Contact: Sri Sairam High School, Main Road, V.V. Nagar, Borabanda. 040 - 65354338/ 7337385622.

Wanted Teachers 1-5 all Subjects; 6, 7th Science & PPT Trained Teachers. # ST. Francis Grammar High School, Madannapet; Saidabad . Ph: 9393633193; 7981687203.

Walk-in Interview. Teachers for Primary (Female Only) D:02.01.2018, Shivappa High School, Nagaram, Keesara(M), Medchal.✆ 9290261151.

Pragna Vidhya Nikethan, Balapur, Rajendra Nagar required Experienced Teachers to teach from PP to X. Sly: 6,000 to 20,000.✆ 9100020758/9.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. Ola, Uber కార్లు నడుపుటకు అనుభవం & బ్యాడ్జినెంబర్ గల డ్రైవర్లు కావలెను. 12 గం॥లకు 15000/- టార్గెట్ లేదు. ✆ 9030016119/ 9030062222

DCM, BOLERO వెహికల్స్ నడుపుటకు బ్యాడ్జి నెం., హెవిలైసెన్స్ గల డ్రైవర్స్ కావలెను. SSB గ్యాస్వలైజింగ్, రోడ్‌నెం. 5, నాచారం. ✆ 7032999117

SECURITY GUARDS

అర్జంట్‌గా సెక్యూరిటీగార్డ్స్ స్త్రీలు/పురుషులు కావలెను. హఫీజ్‌పేట్‌లో పనిచేయుటకు మంచిజీతం 20-45 సం॥లోపు 12 గం॥ 69996992/ 7675980499/ 7675980498.

సెక్యూరిటీ ఏజెన్సీ ప్రైవేట్ లిమిటెడ్‌లో పనిచేయుటకు ఆపరేషన్ మేనేజర్ (Ex సర్వీస్‌మెన్), ఫీల్డ్ ఆఫీసర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ నాలెడ్జ్ అనుభవం గల రిసెప్షనిస్ట్. అశోక్‌నగర్ ✆ 9542536622/ 9849007407

TOURS & TRAVELS

మహారాష్ట్ర జ్యోతిర్లింగాల యాత్ర శిరిడి, త్రయంబకేశ్వర్, భీమశంకర్, ఘృష్ణేశ్వర్, ఔండానాగనాథ్, పర్లివైద్యనాథ్ + 21 క్షేత్రాలు 8 రో॥ జనవరి 30న. లక్ష్మీ టూర్స్. ✆ 98662 46466.

కర్నాటక టూర్ మైసూర్, శృంగేరి, కుక్కి, శ్రీరంగం, 8 రో॥ 6800/- 27-1, వా॥ భో ★ కాశి మినిటూర్, కాశి, ప్రయాగ, సీతామడి 3300/- వా॥భో॥ 31-1 & 22-2 సత్యసాయిటూరిజం 9618933189.

మహాశివరాత్రికి రామేశ్వరం యాత్ర, అరుణాచలగిరి ప్రదక్షణ, త్రివేండ్రం, మధురై, కన్యాకుమారి, తంజావూరు + 30 క్షేత్రాలు, 10 రో॥, ఫిబ్రవరి 7న లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

సాయిటూర్స్: TN: రామేశ్వరం, కన్యాకుమారి, మదురై, శ్రీరంగం Jan-19, రూ॥7200/- ★ GT: సోమనాథ్, నాగనాథ్, 3 ద్వారకలు, ఉజ్జయిని, ఓంకారేశ్వర్ 13,400/- Feb-5. 9848664831





రంగవల్లులు.. మెరిసిన వాకిళ్లు

నూతన సంవత్సరం ఆరంభ వేళ సోమవారం తెల్లవారుజామున నగరమంతటా ఇళ్లముందు రంగవల్లులు మెరిసిపోయాయి. యువతులు, మహిళలు తమ సృజనాత్మకతను రంగరించి ఆదివారం అర్ధరాత్రి నుంచే వీటిని తీర్చిదిద్దారు. సంప్రదాయం, దేశభక్తి, సందేశం ఇలా ఎన్నెన్నో మేళవించారు. సికింద్రాబాద్ వారాసిగూడ, సీతాఫల్‌మండి ప్రాంతాల్లో కనిపించిన దృశ్యాలివి.



పోలీస్ సిబ్బందిలో జోష్

విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో కలిసి రాచకొండ పోలీస్ కమిషనర్ మహేష్‌భగవత్ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఆదివారం అర్ధ రాత్రి 12గంటలకు ఎల్బీనగర్ ఠాణా పరిధిలోని అలకాపురి చౌరస్తాలో ఆయన కేకుకోసి శుభాకాంక్షలు తెలిపారు. సంయుక్త సీపీ తరుణ్‌జోషి, క్రైం డీసీపీ నాగ రాజు, ట్రాఫిక్ డీసీపీ రమేష్‌నాయుడు, ఎల్బీనగర్ డీసీపీ వెంకటేశ్వర్‌రావు, ఏసీపీ పృథ్వీధర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు. -నాగోలు, న్యూస్‌టుడే



కేకు కోసిన సైబరాబాద్ సీపీ

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ సందీప్‌శాండిల్య ఆదివారం రాత్రి మాదాపూర్ సైబర్ టవర్ పైవంతెన ట్రాఫిక్ బూత్ వద్ద నూతన సంవత్సర కేకు కోశారు. తోటి అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు సిబ్బంది సరికొత్త ఉత్సాహంతో సేవలందించి మన్ననలను అందుకోవాలని కమిషనర్ ఆకాంక్షిం చారు. సంయుక్త సీపీ షానవాజ్ ఖాసిం, డీసీపీలు విశ్వప్రసాద్, ఏఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. –రాయదుర్గం, న్యూస్‌టుడే


లుంబినీ పార్కు వద్ద జనసందోహం


కిక్కిరిసిన రోడ్డుపై వడివడిగా




ఎన్టీఆర్ మార్గ్ వద్ద వాహనాలు

మళ్లీ మళ్లీ ఇది రాని రోజు

నగరంలోని పర్యాటక ప్రాంతాలు సోమవారం కిక్కిరిసిపోయాయి. కుటుంబాలతో సహా వాహనాలతో ఆయా ప్రాంతాలకు చేరుకుని ఉత్సాహంగా గడిపారు.




సర్కస్ విన్యాసాలు అవసరమా?


కారెక్కేశారు





చలిపులిని తరిమేద్దాం

చలి వణికిస్తోంది. ఇంటినుంచి బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి. మల్కాజిగిరిలో ఇలా మంట వేసుకుని వెచ్చని సాంత్వన పొందారు.

మందుబాబులకు ఉస్మానియాలో పరీక్షలు

ఉస్మానియా ఆసుపత్రి, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మందుబాబులకు ఉస్మానియాలో వైద్య పరీక్షలు నిర్వహించారు. నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆదివారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకూ 'డ్రంకన్ డ్రైవ్' తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కిన వారు శ్వాస విశ్లేషణ పరీక్షలకు సహకరించకుండా హంగామా సృష్టించారు. దీంతో ట్రాఫిక్ పోలీసులు సుమారు 30 మంది మందుబాబులను ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజామున 4గంటల వరకూ ఉస్మానియాలోని అత్యవసర చికిత్సా విభాగానికి తరలించారు. మైకంలో మందుబాబులు అరుపులు, కేకలు వేస్తుండటంతో ఈ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులు ఆందోళనకు గురయ్యారు. ట్రాఫిక్ పోలీసుల సమక్షంలో మద్యం సేవించిన వారికి పరీక్షలు నిర్వహించినట్లు క్యాజువాల్టీ మెడికల్ అధికారి డాక్టర్ శంకర్ నాయక్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.



వేడుక సరే.. ప్రమాదం చూడరే!

2017 ముగిసింది.. 2018 వచ్చేసింది.. ఈ తరుణంలో నగరంలోని పలువురు కుర్రకారు ఇలాంటి ప్రమాదకర విన్యాసాలకు తెరతీశారు. నక్లెస్‌రోడ్డులో నిబంధనలు పట్టించుకోకుండా కార్లు, బైకులపై ఇష్టారీతిన ప్రయాణిస్తూ బెంబేలెత్తించారు.





సికింద్రాబాద్ సెయింట్ మేరీస్ చర్చి వద్ద శుభాకాంక్షలు తెలుపుకొంటున్న మహిళలు. భారీగా హాజరై ప్రార్థనలు చేస్తున్న భక్తులు





నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం భక్తజన సందోహంతో నిండిపోయిన బిర్లామందిర్ ప్రాంగణం

ఆలయాలు కిటకిట!

- దర్శనానికి రెండుమూడు గంటలపైనే
- ప్రత్యేక పూజలు, సేవలు రద్దు
- నూతన సంవత్సరం సందర్భంగా దైవ దర్శనానికి ప్రాధాన్యం

ఈనాడు, హైదరాబాద్: నూతన సంవత్సరం సందర్భంగా గ్రేటర్ పరిధిలోని పలు ఆలయాలు సోమవారం తెల్లవారుజాము నుంచి కిటకిటలాడాయి. కొన్ని ప్రాంతాల్లో సోమవారం రాత్రి ఆలయాలు మూసే వరకు ఇదే తీరు కొనసాగింది. ఈ ఒక్క రోజే లక్షలాది మంది పలు ఆలయాల్లో దైవ దర్శనాలు చేసుకున్నారు. కొత్త సంవత్సరం ఆరంభ సమయంలో ఆలయాల్లో ఉండేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపారు. ఆదివారం రాత్రి 11గంటల నుంచి సోమవారం తెల్లవారు జాము 2గంటల వరకు పలువురు భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా ఆలయాల వద్ద రద్దీ నేపథ్యంలో దర్శనం, అర్చనలకే ప్రాధాన్యం ఇచ్చారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు తీవ్ర రద్దీ ఏర్పడింది. కొత్తపేటలోని అష్టలక్ష్మి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. దర్శనానికి 2గంటలకు పైగా పట్టింది. బర్కత్‌పుర, సికింద్రాబాద్, జియాగూడ, ఫిలింనగర్, కర్మన్‌ఘాట్, నాంపల్లి తదితర ప్రాంతాల్లోని ఆలయాలు ఉదయం నుంచి కిటకిటలాడాయి. ఫిలింనగర్, జూబ్లీహిల్స్, సికింద్రాబాద్, దిల్‌సుఖ్‌నగర్, కొత్తపేట, వనస్థలిపురం, కర్మన్‌ఘాట్ తదితర ప్రాంతాల్లోని పలు ఆలయాల అలంకరణలు ఆకర్షణగా నిలిచాయి.

తితిదే బాలాజీమందిర్‌లో ..

హిమాయత్‌నగర్: హిమాయత్‌నగర్‌లోని తితిదే బాలాజీ మందిర్ భక్తులతో కిటకిటలాడింది. సోమవారం తెల్లవారుజాము నుంచే రద్దీ పెరిగింది. మధ్యాహ్నం వరకు అదే స్థాయి కొనసాగింది.





తితిదే బాలాజీమందిర్‌లో భక్తుల రద్దీ, చిత్రంలో బండారు దత్తాత్రేయ



యువతీ యువకులే అధికం

నారాయణగూడ: శ్రీవేంకటేశ్వరస్వామి, షిర్డీ సాయిబాబా, అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. యువతీయువకులే అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సోమవారం ఉదయం 6 గంటలకే బిర్లా మందిర్ ప్రధాన ద్వారాలు తెరుచుకున్నాయి. సోమవారం మధ్యాహ్నం వరకు దాదాపు 50 వేల మందికి పైగా దర్శించుకున్నారని బిర్లామందిర్ అధికారులు తెలిపారు.

● **పంజాగుట్ట, న్యూస్‌టుడే:** పంజాగుట్ట ద్వారకాపురి కాలనీలోని సాయిబాబా ఆలయంలో సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు రహదారిపై వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

● **చిలుకూరు బాలాజీ ఆలయం వద్ద..**

మొయినాబాద్: చిలుకూరు బాలాజీ ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. సోమవారంఉదయం 3 గంటలకే ఆలయాన్ని తెరిచారు. రాత్రి 7.50 వరకు లక్ష మందికిపై దర్శించుకున్నారని అంచనా. ప్రదక్షిణలను పూర్తిగా నిలిపివేశారు. ఎమ్మెల్యే డీకే అరుణ బాలాజీని దర్శించుకున్నారు. ఆంగ్ల సంవత్సరాదికి వ్యతిరేకం కాదని, శుభాకాంక్షలు మాత్రమే చెప్పుకోవాలని సూచించానని, దాన్ని కొందరు వక్రీకరించారని ఆలయ పూజారి రంగరాజన్ తెలిపారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తుల వాహనాలన్నీ చిలుకూరు వైపే రావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. 5 కి.మీ. ముందునుంచే భక్తులు వాహనాలను పార్కింగ్ స్థలాల్లో పెట్టి.. కాలిబాటన ఆలయానికి రావాల్సి వచ్చింది.





పంజాగుట్ట ద్వారకాపురి కాలనీలోని సాయిబాబా ఆలయంలో..







భువికి దిగి వచ్చిన 'నూతన' సభ్యులు

కొత్త సంవత్సరం తొలిరోజు సోమవారం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో సహజ ప్రసవం ద్వారా ఓ మహిళ నలుగురు శిశువులకు జన్మనిచ్చింది. మారేడ్‌పల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో మరో మహిళకు ఇద్దరు చిన్నారులు జన్మించారు.



చిలుకూరు బాలాజీ ఆలయంలో కిక్కిరిసిన భక్తులు



బంజారాహిల్స్‌లోని జగన్నాథ ఆలయంలో దైవ దర్శనానికి భారీగా వరుస కట్టిన భక్తులు



అలలపై సౌర ఫలకాలు!

- గండిపేట, హిమాయత్‌సాగర్‌లో అమర్చాలని యోచన
- స్థల సమస్య లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- విద్యుత్తు ఉత్పత్తికి ప్రణాళిక సిద్ధం చేస్తున్న జలమండలి

ఈనాడు, హైదరాబాద్

విద్యుత్తు బిల్లుల భారం తగ్గించుకొనేందుకు జలమండలి సౌర విద్యుత్తు వైపు అడుగులు వేస్తున్న సంగతి తెలిసిందే. తొలి విడతలో దాదాపు 100 మెగావాట్లు ఉత్పత్తి చేసేందుకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సౌర ఫలకాల ఏర్పాటుకు భారీ ఎత్తున భూమి అవసరం. దాదాపు 500 ఎకరాల వరకు కావాలని లెక్క తేల్చి స్థలాల అన్వేషణ ప్రారంభించారు. కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల్లో భాగంగా రిజర్వాయర్ల కోసం సేకరించిన భూముల్లో తొలుత ఈ ఫలకాలు ఏర్పాటు చేయాలని యోచించారు. అంత భూమి ఇందుకు కేటాయిస్తే... కొత్త ప్రాజెక్టులు చేపట్టే సమయంలో మళ్లీ స్థలాలు వెతుక్కోవాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని ప్రత్యామ్నాయంపై అధికారులు దృష్టి సారించారు.

వందల ఎకరాల్లో...

జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ నీటిపై సౌరఫలకాలు పెడితే ఎలా ఉంటుందనే కోణంలో యోచిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో స్థలం వృథా కాకుండా ఇలా నీటిపై ఏర్పాటు చేస్తున్నారు. మన వద్దా జలాశయాలను వాడుకోవాలని భావిస్తున్నారు. ఇవి వందల ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. ప్రస్తుతం రెండు జలాశయాల్లో నీళ్లు ఉన్నా ..వాడుకోవడం లేదు. వేసవిలో అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వినియోగించుకోవాలని ప్రణాళిక.



ఉస్మాన్‌సాగర్



హిమాయత్‌సాగర్

- గతంలో నీటి తరలింపు, సరఫరాకు విద్యుత్తు డిమాండ్: 120 మెగావాట్లు
- గోదావరి అందుబాటులోకి వచ్చిన తర్వాత వినియోగం: 150-180 మెగావాట్లు
- సౌర విద్యుత్తు ద్వారా ఉత్పత్తి అంచనా: కనీసం 100 మెగావాట్లు
- బోర్డుపై తగ్గే బిల్లుల భారం: నెలకు రూ. 40-50 కోట్లు

నెలకు రూ.80 కోట్లకు పైగానే..

నగరవాసుల తాగునీటి అవసరాలను తీర్చడానికి మంజీరా, సింగూరుల నుంచి నాలుగు దశలు, కృష్ణా నుంచి మూడు దశలు, గోదావరి నుంచి జలాలను తరలిస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు నెలకు రూ. 80-82 కోట్ల విద్యుత్తు ఛార్జీల భారం పడుతోంది. ఆదాయం కంటే ఈ బిల్లులే ఎక్కువగా ఉండటంతో జలమండలి ఖజానాపై భారీగా భారం పడుతోంది. ఆదాయం అంతా జీతాలు, విద్యుత్తు ఛార్జీలకే పోతుండటంతో అభివృద్ధి పనులకు అప్పులు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. సొంతంగా సోలార్ విద్యుత్తు ప్లాంట్ ఏర్పాటు చేసుకొంటే సగానికి సగం భారం తగ్గుతుందని అధికారుల చాలాకాలంగా ఆలోచిస్తున్నారు.

సాంకేతికత పెరిగిన తర్వాత...

సౌరఫలకాలు నేల, భవనాలపై, ఖాళీ ప్రదేశాల్లో ఏర్పాటు చేయడం సాధారణమే. సాంకేతికత అందుబాటులోకి వచ్చాక.. చెరువులు ఇతర జలాల ఉపరితలంపైనా అమరుస్తున్నారు. గుజరాత్‌లోని పలు ప్రాంతాల్లో ఇలా చేశారు. హిమాయత్‌సాగర్, గండిపేటల చెంత ఉన్న ఖాళీ భూముల్లో, జలాశయాల ఉపరితలంపైనా ఫలకాలు అమర్చవచ్చు.

నగరానికి దగ్గరలో ఉంటే మేలు..

సౌర విద్యుత్తు ఉత్పత్తికి తొలుత భారీగా పెట్టుబడి అవసరమైనప్పటికీ.. రానురాను బిల్లుల భారం తగ్గి మిగులు వస్తుందని చెబుతున్నారు. జలమండలి ఆధ్వర్యంలో కృష్ణా మూడు దశలు, గోదావరి ప్రాజెక్టుల నిర్మాణ సందర్భంగా రిజర్వాయర్లు, వాటర్ ట్రీట్ ప్లాంట్(డబ్ల్యూటీ)ల నిర్మాణానికి గతంలో భూసేకరణ చేపట్టారు. అది వేయి ఎకరాలు వరకు అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో ఈ భూములు ఉన్నాయి. నగరానికి దూరంగా ఎక్కడో సౌర పలకలు పెట్టడం వల్ల నిర్వహణలో ఇబ్బందులకు అవకాశం ఉంది. పక్కనే ఉన్న జంటజలాశయాల్లో అన్ని విధాలుగా సౌకర్యంగా ఉంటుందని, ఆ దిశగా ఆలోచిస్తున్నట్లు జలమండలి ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.

ఇంట్లోని కాలుష్యం

ఇంతింత కాదయా!



- రహదారులపై కంటే గృహాల్లోనే అధికం
- చిక్కుల్లో పడుతున్న ఆరోగ్యం
- మెట్రో నగరాల్లో పెరుగుతున్న సమస్య

ఈనాడు, హైదరాబాద్

సాధారణంగా కాలుష్యం అనగానే రోడ్లపై కనిపించే వాయు, శబ్ద కాలుష్యాలే గుర్తుకొస్తాయి. మన ఇళ్లలోనూ ఇదే తరహా సమస్య ఉందని నిపుణులు అంటున్నారు. హైదరాబాద్ వంటి మహానగరాల్లో బయట వెలువడే ఉద్గారాలతో పోలిస్తే లోపలి కాలుష్యం ఏకంగా 10 నుంచి 30 రెట్లు ఎక్కువ.. గాలి శుద్ధి పరికరాలను వినియోగించినంత మాత్రాన పరిష్కారం దొరకదు.. సమస్యను సహజ చర్యలతోనే ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు సూచిస్తున్నారు.

90 శాతం అక్కడే

చాలా మందికి లోపలి కాలుష్యంపై అవగాహన తక్కువ. మనం రోజులో 90 శాతం సమయాన్ని ఇళ్లు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు. . ఇలా లోపలే గడుపుతాం. బయటి నుంచి గాలి రాదు, లోపలిది బయటకు వెళ్లదు. మరుగుదొడ్లు, స్నానపు గదులను కడిగేందుకు.. దోమల్ని, బొద్దింకల్ని చంపేందుకు రసాయనాలు వాడుతుంటాం. ఇతర సౌందర్య సాధనాలు, గోడలకు వేసే రంగులు సరేసరి. వంట గది నుంచి వచ్చే పొగ, దుమ్ముతో నిండిపోయిన కార్పెట్లు, సోఫాలు, స్ప్రేలు, పరికరాలు, సిగరెట్ తాగడం, ఏసీలు, వాషింగ్ మెషీన్లు తదితరాల వల్ల కార్బన్‌మోనాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్, సల్ఫర్ తదితర ఉద్గారాలు విడుదలై అక్కడే స్థిరంగా ఉండిపోతాయి.

కొన్నింటినే శుద్ధి చేస్తాయి..

గాలి శుద్ధి పరికరాలు (ఎయిర్ ప్యూరిఫయర్స్) కొన్ని ఉద్గారాలను మాత్రమే శుద్ధి చేయగలవు. గోడలు, భూఉపరితలంపై పేరుకుపోయిన నైట్రోజన్ ఆక్సైడ్లు వంటివి అలాగే ఉండిపోతాయి. ఇక కొన్ని రకాల ఎయిర్ ఫ్రెషనర్స్ వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పారాడిక్లోరోబెంజీన్ వంటి రసాయనాలు వెలువడి గాలిని విషతుల్యం చేస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. శ్వాస పీల్చుకోవడంలో ఇబ్బంది, దమ్ము తదితర లక్షణాలు కనిపించినా మనం పెద్దగా పట్టించుకోం. ఈ తరహా కాలుష్యం ప్రభావం చిన్నారులు, వృద్ధులపై ఎక్కువ.

అధ్యయనంలో ఏం తేలిందంటే..

ఏటా దేశంలో కాలుష్యం వల్ల సంభవించే మరణాల్లో 28 శాతం లోపలి కాలుష్యం వల్లేనని ఎంవోఈఎఫ్, దిల్లీ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో తేలింది.

- శుభ్రం చేసేందుకు వినియోగించే ఉత్పత్తుల్లోని కార్సినోజెనిక్ రసాయనం వల్లే 80 శాతం క్యాన్సర్లు వస్తున్నట్లు 'ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ క్యాన్సర్', ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పష్టం చేస్తున్నాయి.
- ఇతర కాలాలతో పోలిస్తే శీతకాలంలోనే ఈ కాలుష్యం ఎక్కువ.
- ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపే వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్(వీవోసీ) తీవ్రత బయటితో పోలిస్తే లోపలే 2 రెట్ల నుంచి 5 రెట్లు అధికం.
- సిగరెట్‌ను కాల్చినప్పుడు 200 రకాల ప్రమాదకర రసాయనాలు గాల్లోకి విడుదలవుతాయి. ఆ పొగలో క్యాన్సర్‌కు కారణమయ్యే 43 రకాల వాయువులుంటాయి.
- కార్పెట్లలో పేరుకుపోయిన దుమ్ము నుంచి ప్రమాదకర రసాయన వాయువు గాల్లోకి వెలువడుతుంది.

ఇలా చేస్తే మేలు..



- లోపలి గాలి బయటకు వెళ్లేలా.. బయటి గాలి ఇంట్లోకి వచ్చేలా, సూర్యరశ్మి తగినంత పడేలా ఏర్పాట్లు అవసరం.
- నాన్ వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్(వీవోసీ) రంగులనే ఇంట్లో వేసేందుకు మొగ్గు చూపాలి.



- ఇంట్లో సిగరెట్ తాగొద్దు.
- సోఫాలు, కార్పెట్లు, కిటికీ, తలుపు తెరలు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు, ఫ్రిజ్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి.



- శుభ్రం చేసేందుకు, ఇతర అవసరాలకు రసాయనాల వాడకాన్ని తగ్గించాలి.
- స్పైడర్ ప్లాంట్, సాన్సెవీరియా, బోస్టన్ ఫెర్న్, ఇంగ్లీష్ ఐవీ, డ్రెసీనా మార్జినాటా, ఫైకస్ బెంజామినా, చామంతి తదితర కొన్ని ఇండోర్ మొక్కలను పెంచుకోవడం ఉత్తమం. అవి కార్బన్‌మోనాక్సైడ్, గ్జైలీన్, ఫార్మాల్‌డీహైడ్ తదితర ఉద్గారాలను పీల్చుకొని గాలిని స్వచ్ఛంగా మారుస్తాయి.

విద్యార్థులకు విజ్ఞానం.. విహారం..



కనీసం 50 మంది ఉంటే..

విజ్ఞానంతో పాటు.. ఆహ్లాదం అందించే విధంగా పర్యటనలు రూపొందిస్తాం. పూర్తిస్థాయి ఏర్పాటు..భద్రత కల్పిస్తాం. ఒక్కో విద్యార్థిపై ఎంత ఖర్చు పెట్టాలనుకొంటున్నారో చెబితే.. ఆ బడ్జెట్‌కు అనుగుణంగానూ యాత్రలను సిద్ధం చేస్తాం. కనీసం 50 మంది విద్యార్థులుంటే సరిపోతుంది. ఇంజినీరింగ్ విద్యార్థులకు పరిశ్రమలతో పాటు, భారీ నిర్మాణాలను పరిచయం చేస్తాం. బీహెచ్ఈఎల్ వంటివి పని చేస్తున్న తీరును విజ్ఞాన యాత్రలో వివరించేందుకు ఆయా సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొంటున్నాం.



\- నర్సింగరావు, ఐఆర్‌సీటీసీ గ్రూప్ జనరల్ మేనేజర్

- పర్యాటక ప్యాకేజీలు సిద్ధం చేసిన ఐఆర్‌సీటీసీ
- భద్రత.. ఏర్పాట్లు.. అన్నింటిపై భరోసా

ఈనాడు, హైదరాబాద్

ఎల్‌కేజీ మొదలు పీజీ వరకు ప్రస్తుతం ఒత్తిడితో కూడిన చదువులే.. ర్యాంకుల కోసం ఆరాటమే.. విహారం లేదు.. వినోదం అంతకంటే లేదు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థి వికాసం ఎలా సాధ్యం.. సమాజం ఎలా ఉంటుందో తెలిసేదెలా? ప్రపంచం గురించి తెలుసుకోలేకపోయినా.. కనీసం పొరుగు రాష్ట్రం గురించి.. దేశంలోని వివిధ ప్రాంతాల గురించైనా అవగాహన పెంచుకోవాలి కదా?.. గతంలో జరిగిన ఘటనలను బూచిగా చూపి విజ్ఞాన, వినోద యాత్రలను విద్యాలయాలు రద్దు చేశాయి. ప్రాథమిక స్థాయి నుంచి ఇంజినీరింగ్ కళాశాలల వరకు ఇదే పరిస్థితి ఉండటంతో విద్యార్థులకు క్షేత్ర స్థాయి అధ్యయనం లేకుండా పోయింది. ఈ పరిస్థితిని అధిగమించేలా... మేము భద్రంగా తీసుకెళ్తాం.. తీసుకువస్తామంటూ ఇండియన్ రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్(ఐఆర్‌సీటీసీ) చెబుతోంది. విద్యార్థుల తరగతులను, జిజ్ఞాసను దృష్టిలో పెట్టుకొని యాత్రలను సిద్ధం చేస్తామని భరోసా ఇస్తోంది.

అంతా వారే చూసుకొంటారు... విద్యాలయాలు సూచించిన యాత్రలతో పాటు..ఐఆర్‌సీటీసీ ఇప్పటికే కొన్ని ప్యాకేజీలను సిద్ధం చేసింది. సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాలల విద్యార్థులు ఈ నెలలో బయలుదేరుతున్నారు. రైలు టిక్కెట్లు మొదలు.. వసతి, భోజనం, రోడ్డు రవాణా, దర్శనీయ స్థలాల్లో ప్రవేశ ఏర్పాట్లు అన్నీ కార్పొరేషనే చూసుకొంటుంది. టూర్ మేనేజర్‌తోపాటు ఎక్కడ అవసరమైతే అక్కడ గైడ్ అందుబాటులో ఉంటారు.



ఇవి కొన్ని..

- కాచిగూడ - బెంగళూరు - మైసూర్ - ఊటీ - కాచిగూడ : 5 రోజులు
- సికింద్రాబాద్-విశాఖపట్నం-అరకు-సికింద్రాబాద్: 4 రోజులు
- సికింద్రాబాద్ - న్యూదిల్లీ - జయపుర- అజ్మీర్ - పుష్కర్ - ఆగ్రా - దిల్లీ - సికింద్రాబాద్ : 7 రోజులు
- సికింద్రాబాద్ - ఔరంగాబాద్ - షిరిడీ - సికింద్రాబాద్ : 5 రోజులు
- కాచిగూడ - చెన్నై - మహాబలిపురం - కాచిగూడ: 4 రోజులు
- జయపుర- బికనూర్ - జైసల్మార్, - జోద్‌పూర్ - జైపూర్ మొత్తం 11 రోజుల పాటు ఈ యాత్ర సాగిపోతుంది.

పూర్తి వివరాలను: 040-27702407, 9701360701, 9701360682, 9701360698, ఫోన్ నంబర్లతో పాటు. www.irctctourism.com వెబ్‌సైట్లో తెలుసుకోవచ్చు.





టైరును చీల్చి .. హంసగా మార్చి

సృజనాత్మక ఆలోచనలు ఉండాలేగానీ .. పనికి రావని పడేసిన వస్తువులనూ కళాత్మకంగా తీర్చిదిద్దవచ్చు. మాసబ్‌ట్యాంక్‌లోని ఫైన్‌ఆర్ట్స కళాశాల విద్యార్థులు ఆ పనే చేశారు. వృథాగా పడేసిన టైర్లకు కొత్త అందాలు అద్దారు. టైరును చీల్చి హంసగా మలిచారు. దానినే పూల కుండీగా ఉపయోగించుకొనేలా చేశారు. కొన్ని టైర్లకు రంగులద్ది గోడను అలంకరించారు.



డా.మమత రూపొందించిన దుస్తుల్లో ఓ మోడల్

సృజనకు ప్రాణం.. హస్తకళకు ప్రోత్సాహం

- చేనేత కుటుంబాలకు చేయూత
- ఫ్యాషన్ డిజైనింగ్‌లో రాణిస్తున్న వైద్యురాలు

ఈనాడు, హైదరాబాద్

పెద్దయ్యాక ఏమవుతావంటూ.. చిన్నప్పుడు ఎవరైనా ప్రశ్నిస్తే యాక్టర్.. డాక్టర్.. ఇంజినీర్ వంటి సమాధానాలు చెప్పేస్తారు. ఆశించిన మార్గంవైపు వెళ్లలేని వారు దొరికిన కొలువుతో సరిపెట్టుకొంటారు. వీరిలో కొందరు మాత్రం చుట్టూ ఉండే సానుకూల..ప్రతికూల అంశాలు ఏవైనా.. తమకు అనుగుణంగా మలచుకొంటారు. కలలుగన్న రంగంలో ఒడిదొడుకులను ఆనందంగా ఆస్వాదిస్తూ విజేతలుగా ఎదుగుతారు. ఇదే కోవలో ఓ వైద్యురాలు.. వృత్తిని వదిలి .. ఫ్యాషన్ డిజైనింగ్ చేపట్టారు. సంప్రదాయ హస్తకళలు, చేనేతలో యువత మెచ్చే సరికొత్త డిజైన్లకు రూపమిస్తున్నారు... మరమగ్గాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న కొన్ని కుటుంబాలకు ఆలంబనగా నిలుస్తున్నారు డాక్టర్ మమత తుళ్లూరి. నగరంలోని ఎస్.ఆర్.నగర్‌కు చెందిన ఈమె ఆరేళ్లకు పైగా దంతవైద్య సేవలందించారు. పండగలు.. వేడుకల సమయంలో తన దుస్తులకు తానే డిజైనింగ్ చేసుకుంటూ.. క్రమంగా ఆ వ్యాపకాన్నే.. వృత్తిగా మార్చుకున్నారు.



అమ్మ.. అమ్మమ్మల ప్రేరణతోనే...

ఖరీదైన దుస్తులు ధరించినా కొందరు పేలవంగా కనిపిస్తారు. మరికొందరు సాధారణ వస్త్రాల్లోనూ వావ్ అనిపిస్తారు. మనసుకు నచ్చే దుస్తులు కాకుండా.. శరీరానికి నప్పే వస్త్రాల్లోనే అందం దాగుంది అంటారు మమత. పసితనంలో పుట్టినరోజు, పండగల సమయాల్లో అమ్మ, అమ్మమ్మ స్వయంగా కుట్టిన గౌన్లు. వైవిధ్యమైన కుట్లు.. అల్లికల ప్రేరణతో తాను పెద్దయ్యాక డిజైనర్ కావాలనుకున్నారు. బాగా చదువుకుని పెద్ద డాక్టర్ కావాలంటూ నాన్న ఆదేశం.. వైద్యం ద్వారా ప్రజలకు సేవ చేయవచ్చనే భావనతో ఆ కోర్సు పూర్తిచేశారు. డాక్టర్ రవిచంద్ర జీవితభాగస్వామిగా మారారు.

పర్యావరణానికి హాని కలిగించని రంగులతో...

మార్కెట్‌లో లభించే దుస్తులకు డిజైన్లను సృష్టించటం పెద్దకష్టమేం కాదనేది ఆమె అభిప్రాయం. కానీ నలుగురు నడిచే దారిలో కాకుండా భిన్నంగా ఉండాలి... సంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందించాలి... చేనేత వస్త్రాలకు కొత్తవన్నెలు అద్దాలనే సంకల్పంతో నేత కార్మికులను సంప్రదించారు. మంగళగిరి, పోచంపల్లి, ఉప్పాడ తదితర ప్రాంతాల్లోని కార్మికులతో కలిసి పనిచేయటం ప్రారంభించారు. పండగలు, వివాహ, పుట్టినరోజు వేడుకలకు తగినట్లుగా వస్త్రాలను డిజైన్ చేసేవారు. అందుకు అనుగుణంగా కార్మికుల నుంచి వస్త్రాలు దిగుమతి చేసుకునే వారు. పర్యావరణానికి హాని కలిగించని రంగులను వినియోగిస్తున్నారు. మారుమూల పల్లెలు, గిరిజన తండాల్లో అద్దకాలు, అల్లికల నైపుణ్యం ఉన్న మహిళలను రప్పించి వారితోనే ఎంబ్రాయిడరీ వర్క్ చేయించటం ఇక్కడి ప్రత్యేకత. ఏడాది పొడవునా కొన్ని చేనేత కుటుంబాలకు పని కల్పించాలనే ఉద్దేశంతో తెలుగు రాష్ట్రాల్లో హస్త్రకళా ప్రదర్శనలు, ఫ్యాషన్‌షోలు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు.

స్వీయ శిక్షణతో ...

అటు వైద్యం.. ఇటు కుటుంబం. రెండింటినీ సమన్వయం చేసుకొంటూనే డిజైనింగ్‌పై దృష్టి సారించారు. మధ్యాహ్నం వరకు క్లినిక్‌లో పని చేస్తూ రోజూ నాలుగైదు గంటలు స్వయంగా ఫ్యాషన్ పాఠాలు నేర్చుకున్నారు. తొలుత తాను నచ్చే వస్త్రాలకు స్వయంగా డిజైన్లను అద్దేవారు. క్రమంగా స్నేహితులు, బంధువుల నుంచి బావున్నాయంటూ ప్రశంసలు రావటంతో ... వారి కుటుంబాల్లో వేడుకలకు వస్త్రాలు డిజైన్ చేస్తూ పనితీరును మెరుగుపరచుకున్నారు. మారుతున్న అభిరుచులు, నేటి తరం యువతకు నచ్చే హంగుల వస్త్రశ్రేణితో చిన్నపాటి బొటిక్ ప్రారంభించారు. రెండేళ్ల శ్రమకు ఫలితం దక్కటంతో వైద్యవృత్తిని వదిలేసి పూర్తిగా డిజైనింగ్ రంగంవైపు మళ్లారు.

ఆదాయం ఉంటేనే కళలకు మనుగడ

ఇష్టమైన రంగంలో రాణిస్తున్నాననే సంతోషం.. నా వంతుగా సమాజానికి ఎంతోకొంత మేలు చేస్తున్నాననే సంతృప్తి ఉన్నాయి. సంగీత్, వివాహ వేడుకలు, పండగలకు సంప్రదాయ దుస్తుల వైపు యువత మొగ్గు చూపుతున్నారు. చేనేతకు మరింత ప్రచారం కల్పించటం ద్వారా ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఉంది. కళంకారి, హస్తకళలు, పట్టుచీరెలు ఇవన్నీ మన సంప్రదాయాలు. వీటిని కాపాడుకొంటూనే కొత్తదనం చేర్చాలి. ఆధునికతకు అనుగుణంగా ఫ్యాషన్ ప్రపంచానికి పరిచయం చేయాలి. అప్పుడే గ్రామీణ కళలు కలకాలం ఉంటాయి. ఆదాయమార్గం చూపినప్పుడు మాత్రమే ఇది సాధ్యపడుతుందని నా అభిప్రాయం. వారికి నిత్యం పని కల్పించాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నా.

\- డాక్టర్ మమత తుళ్లూరి, డిజైనర్



నింగిని తాకే పతంగులు..

నోరూరించే మిఠాయిలు





● సంక్రాంతి వేళ పరేడ్ మైదానంలో ఎన్నెన్నో
● ఒకేచోట నాలుగు వేడుకలు

ఈనాడు, హైదరాబాద్: ఏ పర్వదినమైనా భాగ్యనగరంలో జరిగే తీరే వేరు. .ప్రపంచమంతా చూసేలా, కనులపండువగా ఇక్కడ జరుగుతుంటాయి. కొత్త సంవత్సరం వేడుకలు ఇలా ముగిసాయో లేదో ఈనెల 13, 14, 15 తేదీల్లో నగరవాసులు కావాల్సినంత ఆస్వాదించేలా వైవిధ్య కార్యక్రమాలు సందడి చేయనున్నాయి.. ఓవైపు రివ్వున ఎగిరే పతంగులు.. మరోవైపు వేయి రకాల మిఠాయిలు..చవులూరించే తెలంగాణ సంప్రదాయ వంటకాలు..కళ్లు తిప్పుకోనివ్వని సాంస్కృతిక ప్రదర్శనలు.. ఇలా వీటన్నింటికి వేదిక కానుంది సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానం. తెలంగాణ సాంస్కృతిక, పర్యాటక, యువజన సర్వీసుల శాఖలు ప్రజలకు సరికొత్త జోష్‌ను అందించడానికి సిద్ధమవుతున్నాయి.

మధురమే మధురం

ఆహార రాజధానిగా పేరున్న హైదరాబాద్‌లో అనేక రుచులు అందరినీ ఆకర్షిస్తుంటాయి. ఈ వైవిధ్యమైన జీవనశైలే అంతర్జాతీయ మిఠాయిల పండుగకు ప్రోత్సహించింది. ఇప్పటికే నగరంలో స్థిరపడిన వివిధ రాష్ట్రాలకు చెందిన సంఘాలతో చర్చలు జరిపిన తెలంగాణ సాంస్కృతిక శాఖ.. ఒక్కో రాష్ట్రం నుంచి 50 రకాల పేరెన్నిక గల మిఠాయిలను అందుబాటులో ఉంచేలా ఉత్సవాన్ని నిర్వహిస్తోంది. 20 రాష్ట్రాల నుంచి వెయ్యి రకాల మిఠాయిలను నగర వాసులకు రుచిచూపించనుంది. మొత్తం 50 దుకాణాలను ఏర్పాటు చేస్తారు. ఆయా తేదీల్లో మధ్యాహ్నం 1గంట నుంచి రాత్రి 9వరకు ఇవి ఉంటాయి. ఈ తరహాలో నిర్వహించే అంతర్జాతీయ ఉత్సవం ఇదే మొదటిది.

గాల్లో తేలినట్టుందే.. అంతర్జాతీయ పతంగుల పండగకు నగరం మూడోసారి వేదికవుతోంది. సాధారణంగా ఈ వేడుకకు అహ్మదాబాద్ పేరుగాంచింది. గతయేడాది నిర్వహించినప్పుడే అహ్మదాబాద్‌ను మించి ఇక్కడ ఎగిరాయి. ఇప్పుడు పతంగుల పండగ అంటే హైదరాబాద్ అనేట్టు పరిస్థితి మారిందని సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తెలిపారు. ఈ సారి నిర్వహించే ఉత్సవానికి 15 దేశాలకు చెందిన 45 మంది వస్తున్నారు. వీరంతా పతంగులు ఎగురవేయడంలో రికార్డులు నెలకొల్పిన దిట్టలు. ఆకాశంలో వీరు అద్భుతాలు సృష్టించడం ఖాయం.



మన సంప్రదాయ ఘుమఘుమలు.. తెలంగాణ వంటకాలు ఆహారప్రియులను ఆకట్టుకోనున్నాయి. పచ్చిపులుసు, సర్వపిండి, సకినాలు, గట్కా, తలకాయ కూర, బోటి, హైదరాబాద్ బిర్యానీ, భగారా అన్నం, కజ్జికాయలు ఇలా తెలంగాణ వంటకాలతో పాటు.. నగరంలో పేరుగాంచిన బిర్యానీలు, కబాబ్‌లు, చేపల వేపుళ్లు కొలువుదీరి జిహ్వ తీర్చనున్నాయి.దాదాపు 2 లక్షల మంది వరకూ వచ్చే అవకాశమున్నందున సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

మూడు చెరువుల వ్యథ..

● నాడు తాగునీటికి ఆధారం.. నేడు మురుగుకూపం
● గొలుసుకట్టు చెరువులపై మనసు పెట్టని పాలకులు
● దుర్గంధం కోరల్లో పెద్ద చెరువు, మంత్రాల, సంద చెరువులు

మీర్‌పేట న్యూస్‌టుడే

మన చెరువులే.. అయినా ఆదరణ కరవే.. ప్రయోజనకరమైన గొలుసుకట్టు.. అయినా ఇది పాలకులకు కనిపించలేదు ఒట్టు.. రాజధాని నగరంలో దుర్గంధం వెదజల్లుతున్న 20 చెరువులను సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది నగర ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే కేంద్రాలుగా అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం సిద్ధమైంది.. ఆయా చెరువుల అభివృద్ధికి ఆర్థికశాఖ రూ. 288కోట్లు వెచ్చించేందుకు ఆమోద ముద్ర వేసింది. ప్రభుత్వ అనుమతి రావడమే తరువాయి పర్యాటక కేంద్రాల స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారవుతున్నాయి. అయితే అభివృద్ధికి నోచుకోనున్న చెరువుల జాబితాలో మీర్‌పేట, జిల్లెలగూడ పురపాలికల పరిధిలోని పెద్ద చెరువు, మంత్రాల చెరువు, సందచెరువులకు స్థానం కల్పించలేదు. నగరంలోనే ఎన్నో ఏళ్లుగా నీటితో కళకళలాడుతున్న ఈ మూడు చెరువుల పరిధిలో మీర్‌పేట, జిల్లెలగూడ, బడంగ్‌పేట పురపాలికలు విస్తరించి ఉన్నాయి. ఆయా పురపాలికల పరిధిలో వందల సంఖ్యలో ఉన్న కాలనీల నుంచి వచ్చే మురుగు నేరుగా ఈ మూడు చెరువుల్లో కలుస్తోంది. ఫలితంగా ఈ జలసిరుల్లో నీరు రంగు మారి దుర్గంధం వెదజల్లుతోంది. చెరువుల నిండా పెరుగుతున్న గుర్రపుడెక్కను తొలగించడానికి రూ. లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోంది. చెరువుల చుట్టూ చెత్తాచెదారం, కోళ్ల వ్యర్థాలు కుప్పలుతెప్పలుగా పారవేస్తున్నారు. దీంతో భరించరాని దుర్వాసన వెదజల్లుతుండటంతో వాటి సమీపంలోకి వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి.



మీర్‌పేట పరిధిలోని పెద్ద చెరువు



జిల్లెలగూడ సందచెరువులో కలుస్తున్న మురుగు



మంత్రాల చెరువులోకి కలిపిన డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు

పెద్దచెరువు..

ఈ చెరువు మీర్‌పేట పరిధిలో ఉన్నప్పటికీ బడంగ్‌పేట పురపాలికలోని అన్ని కాలనీలు, అల్మాస్‌గూడ, మీర్‌పేట పురపాలికలోని పలు కాలనీల నుంచి వచ్చే మురుగంతా నేరుగా చెరువులోనే కలుస్తోంది. చుట్టూ ఎలాంటి కంచె ఏర్పాటు చేయకపోవడంతో ట్రాక్టర్ల కొద్ది వ్యర్థాలు, చెత్త చెరువు చుట్టూ పారవేస్తున్నారు. ఫలితంగా చెరువు నీరు కలుషితమై దుర్వాసన వెదజల్లుతుంది. చెరువు చుట్టూ ఉన్న నివాసాల్లోని ప్రజలు దుర్వాసన భరించలేక తలుపులు మూసుకొని బతుకుతున్నారు.

మంత్రాల చెరువు.. మీర్‌పేట పురపాలిక మధ్యలో ఉన్న ఈ చెరువు చుట్టూ అనేక కాలనీలు ఉన్నాయి. వందల సంఖ్యలో నివాసాల నుంచి మురుగు నేరుగా చెరువులోకి మళ్లించారు. ఫలితంగా చెరువు దగ్గరకు వెళ్లలేనంతగా దుర్వాసన వెదజల్లుతోంది. దాంతోపాటు ఇటీవల తొలగించిన గుర్రపుడెక్క మళ్లీ విస్తరిస్తోంది. వర్షాకాలంలో ఈ చెరువులో నుంచి వర్షపునీరు బయటకు వెళ్లే మార్గం సక్రమంగా లేనందున చెరువు కింది భాగంలో ఉన్న మిథిలానగర్, సత్యసాయినగర్ కాలనీలు రోజుల తరబడి మీటరు లోతు వర్షపునీటిలో మునిగిపోతున్నాయి. ఇక దోమల బెడద చెప్పలేనంతగా ఉంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంద చెరువు..

జిల్లెలగూడ పురపాలిక పరిధిలో ఉన్న ఈ చెరువు కూడా నగరం మధ్యలో ఉంది. ఒకవైపు మందమల్లమ్మ చౌరస్తా, కర్మన్‌ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయం, మరోవైపు గాయత్రినగర్, ఇంకోవైపు జిల్లెలగూడ, ఇంకోవైపు రక్షణశాఖ డి.ఆర్.డి.ఎల్ కాలనీలు ఉన్నాయి. పైభాగంలో ఉన్న రెండు చెరువుల నుంచి వచ్చే మురుగుతోపాటు బాలాపూర్ నుంచి వచ్చే మురుగు సైతం ఇందులో కలుస్తోంది. ఇటీవల మంత్రాల చెరువు, సంద చెరువుల చుట్టూ కంచె ఏర్పాటు చేస్తున్నారు. కంచె ఏర్పాటుతో చెరువుల చుట్టూ వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టారు. అయితే చెరువుల్లో మురుగు కలువకుండ పక్కకు మళ్ళిస్తే తప్ప దుర్గంధాన్ని నివారించే అవకాశం ఉండదు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి నగరం మధ్యలో ఉన్న ఈ ఈ మూడు చెరువులను అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

సోనోవిజన్ లక్కీ డ్రా విజేతకు కారు బహుమతి

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే : సోనో విజన్ క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా కొనుగోలుదారులకు 26 ఖరీదైన కార్లను బహుమతులుగా అందిస్తోంది. అందులో భాగంగా సోమవారం నగరంలోని సోమాజిగూడ, మలకపేట లలోని సోనో విజన్ షోరూంల కొనుగోలుదారులలో లక్కీ డ్రా ద్వారా విజేతను ఎంపిక చేసి ఫోర్డ్ అస్పైర్ కారును బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమానికి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, ముషీరాబాద్ ఎమ్మెల్యే డా. కె. లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వందలాది మంది కొనుగోలుదారుల మధ్య లక్కీ డ్రా తీశారు. ఈ లక్కీ డ్రాలో అమీర్‌పేటకు చెందిన డి.యాదవ్‌రెడ్డి(కూపన్ నం. 057010) విజేతగా నిలిచి కారు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సోనోవిజన్ మేనేజింగ్ పార్ట్‌నర్ పి.భాస్కరమూర్తి మాట్లాడుతూ.. అందరికంటే తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్ అందించే సోనో విజయ్ అతిపెద్ద ఎలక్ట్రానిక్ షోరూమని, గత సంవత్సరం 4.50లక్షల మంది కొనుగులోదారులతో రూ.1000 కోట్ల వ్యాపారం నిర్వహించామన్నారు. సోనో విజన్ కొత్త సంవత్సరం, సంక్రాంతి డిస్కౌంట్ సేల్‌లో అన్ని కంపెనీల ఎల్‌ఈడీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్లు, ఏసీలు వడ్డీలేని వాయిదాలతో చెల్లించే అవకాశంపై అందిస్తున్నామన్నారు. ఆకర్షణీయ బహుమతులతో పాటు బ్యాంకు కార్డుల చెల్లింపులపై అదనపు ఛార్జీలు లేవని తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



లక్కీ డ్రా తీస్తున్న డా.లక్ష్మణ్

టీ-సేవా కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

గోల్నాక, న్యూస్‌టుడే: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 150 కిపైగా ఐటీ ఆధారిత సేవలను ప్రజలకు చేరువ చేయడానికి నగరవ్యాప్తంగా టీ-సేవా కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బిల్లుల చెల్లింపు, బ్యాంకింగ్, మనీ ట్రాన్స్‌ఫర్, పాన్‌కార్డు, వస్తువుల క్రయ, విక్రయాలు, బస్సు, రైలు, విమాన టిక్కెట్ల కొనుగోలు తదితర సేవలను టీ-సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని వివరించారు. ఆసక్తి గలవారు ఈ నెల 11లోపు ఆన్‌లైన్ www.tsevacentre.com ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ నంబర్లు: 8801007277, 9100222132 ను సంప్రదించాలని సూచించారు.

అరుణ్‌సాగర్ అవార్డుల ప్రదానోత్సవం నేడు

నాంపల్లి, న్యూస్‌టుడే: సీనియర్ జర్నలిస్ట్ అరుణ్‌సాగర్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు విశ్వవిద్యాలయంలో సాయంత్రం 6 గంటలకు జరిగే కార్యక్రమానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ జర్నలిస్టులకు 'అరుణ్‌సాగర్ బెస్ట్ జర్నలిస్టు' అవార్డులను ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశిష్ట అతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, గాయకులు గోరటి వెంకన్నకు అరుణ్‌సాగర్ సాహితీ పురస్కారం ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.

● ఉస్మానియా అనుబంధ కళాశాలలో బీకాం చివరి ఏడాది చదువుతున్నాను. మొదటి, రెండో ఏడాదిలకు సంబంధించి కొన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణత కాలేదు. వాటికి సంబంధించిన సప్లిమెంటరీ పరీక్షలను గతయేడాది అక్టోబర్‌లో రాశాను. వీటి ఫలితాలు నిబంధనల ప్రకారం 45రోజుల్లో రావాల్సిఉంది. ఇప్పటివరకు వెల్లడికాలేదు. ఎప్పుడు వస్తాయో స్పష్టత లేదు.

-టి.రేఖ, బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని

● ఎంఫిల్, పీహెచ్‌డీల్లో ప్రవేశాల కోసం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆగస్టులో పరీక్ష నిర్వహించింది. అనివార్య కారణాలతో దీనిని వాయిదా వేసి మళ్లీ డిసెంబర్ వరకు నిర్వహించలేదు. సకాలంలో ఈ పరీక్ష జరిగి ఉంటే సీటు వస్తుందో లేదో డిసెంబర్‌లోనే నాకు తెలిసిపోయేది. జాప్యం కారణంగా లాసెట్‌లో మంచి ర్యాంకు వచ్చినా చేరకుండా ఉండిపోయాను.

- శ్రీనివాస్, విద్యానగర్

● జేఎన్‌ఏఎఫ్‌ఏయూలో ఫొటోగ్రఫీ, యానిమేషన్, అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్‌కు సంబంధించి సెమిస్టర్ పరీక్షల ఫలితాలు సకాలంలో రాలేదు. అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న కళాశాలల నుంచి ఫలితాలు రాకపోవడంతో ఈ జాప్యం జరిగిందని వర్సిటీలోని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

- కొందరు విద్యార్థుల ఆందోళన

పరీక్షలు పెట్టరు.. ఫలితాలు ఇవ్వరు!

● గాడితప్పుతున్న ప్రణాళిక

● నిబంధనలు సకాలంలో అమలుకాని వైనం

● విశ్వవిద్యాలయాల తీరుతో ఆవేదన



ఈనాడు, హైదరాబాద్

పరీక్షలను సకాలంలో నిర్వహించడంలో, ఫలితాలను వెల్లడించడంలో ఉస్మానియా, జేఎన్‌టీయూ, జేఎన్‌ఏఎఫ్‌ఏయూ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాలు తరచూ విఫలమవుతున్నాయి. సప్లిమెంటరీ పరీక్షల విషయంలోనూ ఇదే తీరు. దీంతో విద్యార్థులు విద్యా సంవత్సరాన్ని కోల్పోవాల్సి వస్తోంది. కొందరైతే ఇతర కోర్సులు చేసే అవకాశాలను వదులుకుంటున్నారు. సెమిస్టర్ విధానం అమలులోకి రావడంతో ఒక పరీక్ష ఆలస్యమైతే ఆ ప్రభావం తరువాత ప్రారంభం కావాల్సిన తరగతులపై పడుతోంది. వార్షిక పరీక్షలు పూర్తయిన 45రోజుల్లో ఫలితాలు ఇవ్వాలన్న నిబంధన ఉంది. దీనిని నెల రోజులకు కుదించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

యూజీసీ నిబంధనలు ఉన్నా..

పరీక్షల నిర్వహణకు సంబంధించి యూజీసీ కచ్చితమైన నిబంధనలను రూపొందించింది. వీటిని పలు విశ్వవిద్యాలయాలు పెద్దగా పట్టించుకోవట్లేదు. 2016లో జరగాల్సిన కొన్ని కోర్సులకు సంబంధించి పరీక్షలు 2017లో జరిగాయి. 2016లో ఇవ్వాల్సిన ఫలితాలు 2017లో విడుదలయ్యాయి. అదే ఇంటర్, పదో తరగతి పరీక్షల విషయంలో కచ్చితమైన ప్రణాళికలు అమలవుతుంటాయి. వీటికి అనుగుణంగా తర్వాతి కోర్సులకు ప్రవేశాలు ఉంటున్నాయి. యూజీ, పీజీ కోర్సులకు వచ్చేసరికి పరిస్థితి గాడి తప్పుతోంది. దీంతో విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవల్సివస్తోందని విద్యారంగ నిపుణులు వివరిస్తున్నారు.

కొలువులు, ఉద్యోగోన్నతిలోనూ నష్టం..

విశ్వవిద్యాలయాల్లో డిగ్రీ, పీజీలు చేసి ఆ ధ్రువపత్రాలతో కొలువుల్లో విద్యార్థులు చేరుతుంటారు. ఇదే రీతిలో ఆయా కోర్సులు పూర్తిచేసిన ఉద్యోగులు సంబంధిత విద్యార్హత పత్రాలతో ఉద్యోగోన్నతులు పొందుతుంటారు. మొత్తం ప్రక్రియ జాప్యం వల్ల వీరు నష్టపోవాల్సి వస్తోంది. ఇంజినీరింగ్, డిగ్రీ కోర్సులు చివరి ఏడాది చదువుతుండగానే కంపెనీలు నిర్వహిస్తున్న ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థులు కొలువులు దక్కించుకుంటున్నారు. ఏటా వీరిసంఖ్య వేలల్లో ఉంటోంది. చివరి ఏడాది పరీక్షలు సకాలంలో జరిగి ఫలితాలు వచ్చేస్తే వారు వెంటనే కొలువుల్లో చేరిపోయే అవకాశం ఉంటుంది. కానీ ఆ పరిస్థితి ఉండడంలేదు.

ఇదీ పరిస్థితి

ఆయా విశ్వవిద్యాలయాల్లోని పరీక్షల విభాగంలో ఉద్యోగుల కొరత ఉంది. ఉస్మానియాలో ఈ విభాగంలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బంది ఇటీవల సమ్మె చేయడంతో ఫలితాల వెల్లడిలో ఆలస్యం జరుగుతోంది. జేఎన్‌టీయూహెచ్‌లో పరీక్షల పత్రాలు దిద్దేందుకు సకాలంలో ఆయా కళాశాలల నుంచి నిపుణులు రావట్లేదని సమాచారం. అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న కళాశాలలు విద్యార్థులకు సంబంధించి ప్రాక్టికల్స్ మార్కులను వర్సిటీలకు పంపించడంలో ఆలస్యం చేస్తున్నాయి. ఈ మార్కులు వస్తేనే తుది ఫలితాలను విడుదల చేసేందుకు అవకాశం ఉంటుంది. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు వర్సిటీలు చేసుకున్నా ఏవో చిన్నచిన్న కారణాలతో కొందరు విద్యార్థులు వాయిదాలు కోరడం వల్ల ప్రణాళిక గాడి తప్పుతోందని ఓయూ పరీక్షల విభాగంలోని ఓ అధికారి వివరించారు.

సాహితీదిగ్గజం పానుగంటి లక్ష్మీనరసింహారావు వర్ధంతి



డా.ద్వా.నా.శాస్త్రిని సన్మానించిన అతిథులు

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: పానుగంటి లక్ష్మీనరసింహారావు విభిన్న సాహితీ ప్రక్రియల్లో ఉత్తమ రచనలు చేసి ఆధునిక తెలుగు సాహిత్య రంగంలో సమున్నత స్థానాన్ని సంపాదించిన గొప్ప కవి, వ్యాస రచయిత, నాటక కర్త అని వక్తలు కీర్తించారు. పానుగంటి కాళిదాసు, ఎడిషన్, షేక్స్‌పియర్ వంటి గొప్ప సాహిత్యకారులతో పోల్చదగిన మహోన్నత సాహితీవేత్తగా ప్రసిద్ధి పొందారని వారు కొనియాడారు. పానుగంటి రచించిన సాక్షి వ్యాసాలు సాటిలేనివని, వ్యంగ్య రచనలో ఆయన మేటి అని వారు జోహార్లు అర్పించారు. త్యాగరాయగానసభ, ద్వా.నా.సాహితీకుటీరం ఆధ్వర్యంలో సోమవారం కళాలలితకళావేదికలో నిర్వహించిన పానుగంటి లక్ష్మీనరసింహారావు వర్ధంతి సభలో వారు మాట్లాడారు. ఆయన ప్రతిభ, వ్యక్తిత్వ ఔన్నత్యాలను వివరించారు. సాహిత్య ప్రముఖులు డా.ద్వా.నా.శాస్త్రి, డా.ముక్తేవి భారతి అతిథి ప్రసంగాలు చేశారు. గానసభ అధ్యక్షుడు కళాజనార్దనమూర్తి అధ్యక్షత వహించారు. మొదట టీవీ రావు, లలిత, నండూరి లక్ష్మణ్‌రావు సినీ గీతాలు పాడారు. కార్యక్రమంలో జయజయశంకర్ టీవీ ఛానల్ సీఈవో ఓలేటి పార్వతీశం పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల పింఛన్‌ను ఆదాయ పరిమితి నుంచి మినహాయించాలని వినతి



కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు వినతి పత్రం ఇస్తున్న జయప్రసాద్ తదితరులు

బషీర్‌బాగ్, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వం ఇస్తున్న పింఛన్‌ను ఆదాయ పరిమితి నుంచి పూర్తిగా మినహాయించాలని అఖిల భారత ఓబీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘం జాతీయ కన్వీనర్ కస్తూరి జయప్రసాద్, కో-కన్వీనర్ డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ నేతృత్వంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, తావర్‌చంద్ గెహ్లాట్, డాక్టర్ జితేంద్రసింగ్‌లను దిల్లీలో కలిసి వినతిపత్రాలను సమర్పించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రైల్వేలో సీనియర్ సిటిజన్లకు ప్రయాణ ఖర్చులో పురుషులకు 40 శాతం, మహిళలకు 50 శాతం ఇస్తున్న రాయితీని పురుషులకు 50 శాతం, మహిళలకు 70 శాతానికి పెంచాలని కోరారు.

నిరభ్యంతరం.. మరింత కఠినం!

● అక్రమాలకు అడ్డుకట్ట వేసేలా.. పకడ్బందీగా

● ఏమేం పరిశీలించాలో ప్రత్యేక చెక్‌లిస్ట్‌కు రూపకల్పన

● కొంగొత్త విధానానికి శ్రీకారం చుట్టిన రెవెన్యూ యంత్రాంగం

ఈనాడు, హైదరాబాద్: నిరంభ్యంతర పత్రాల జారీని మరింత కఠినతరం చేసింది హైదరాబాద్ జిల్లా రెవెన్యూ యంత్రాంగం.. అక్రమాలకు అడ్డుకట్ట పడేలా.. పకడ్బందీగా జారీ చేసేలా కొంగొత్త విధానానికి శ్రీకారం చుట్టింది.. పరిశీలించాల్సిన జాబితాలో మరిన్ని అంశాలను చేరుస్తూ ప్రత్యేక చెక్‌లిస్ట్‌ను రూపొందించింది.

● హైదరాబాద్ జిల్లాలోని 16 మండలాల పరిధిలో ప్రభుత్వ.. వక్ఫ్.. రక్షణ.. దేవాదాయ.. సీలింగ్ భూములు భారీగా ఉన్నాయి.. ఆయా భూముల్లో అక్రమ నిర్మాణాలు వెలవకుండా ఉండేందుకు 'ఎన్‌వోసీ' నిబంధనను తీసుకొచ్చారు. ఇంటి నిర్మాణానికి అనుమతులు రావాలంటే ఎన్‌వోసీ ఉండాల్సిందే. కొన్ని సందర్భాల్లో కోర్టు కేసుల్లోనూ అవసరముంటుంది. ఎన్‌వోసీ కోసం మీసేవలో దరఖాస్తు చేసుకుంటే.. అది కలెక్టరేట్‌కు వస్తుంది. అన్ని వివరాలను పక్కాగా పరిశీలించిన తర్వాత కలెక్టరేట్ అధికారులు ఎన్‌వోసీలను జారీ చేస్తారు. సిటిజన్ ఛార్టర్ ప్రకారం 45 రోజుల్లో జారీ చేయాల్సి ఉన్నా.. అది కాగితాలకే పరిమితమైంది. ఈ ఏడాదిలో ఒక్కటీ జారీ కాలేదు. ఆ క్రమంలోనే కొందరు ఏకంగా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ ఎన్‌వోసీలను సృష్టించిన వైనం వెలుగు చూడటంతో రెవెన్యూ వర్గాల్లో కలకలం రేగింది.

● ఎన్‌వోసీల జారీలో జరుగుతున్న జాప్యంపై పలు ఫిర్యాదులు అందాయి. ఎందుకీ పరిస్థితి అంటూ కలెక్టర్ డాక్టర్ యోగితా రాణా క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. ఆ క్రమంలోనే ఫోర్జరీ ఎన్‌వోసీల వ్యవహారం ఆమె దృష్టికి వచ్చింది. అక్రమాలకు అడ్డుకట్ట పడేలా కొంగొత్త విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించారు. ఏయే రికార్డులను పరిశీలించాలనే అంశంపై భారీ కసరత్తు చేసి.. ప్రత్యేక చెక్‌లిస్ట్‌ను రూపొందించారు. గతంతో పోలిస్తే కొన్ని అంశాలను అదనంగా చేర్చారన్న మాట. ఈ చెక్‌లిస్ట్ ఆధారంగానే ఎన్‌వోసీలను జారీ చేయాలంటూ ఆదేశాలను జారీ చేశారు. రెవెన్యూ రికార్డులు, సర్వే నంబర్ నక్షా, రిజిస్టర్ డాక్యుమెంట్లు, లేఅవుట్ కాపీ, సరిహద్దులు, ఖాస్రా పహానీ, పహానీ 1967-68, పహానీ 1980-81, టౌన్ సర్వే రికార్డులు, కోర్టు కేసులు, సీలింగ్ ల్యాండ్ రికార్డులు, భూసేకకరణ రికార్డులు, ఎవాక్యు రికార్డులు, సేత్వార్ రికార్డులు, దేవాదాయ శాఖ రికార్డులు, వసూలు బాకీ రికార్డులు తదితరాలను పరిశీలించి తహశీల్దార్లు నివేదికను కలెక్టరేట్‌కు పంపిస్తారు. ఆ నివేదిక ఆధారంగా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ తదితర అధికారులతో కూడిన ఎన్‌వోసీ కమిటీ జారీ చేయాలా.. వద్దా అని నిర్ణయం తీసుకుంటుంది.



సంపుటాలను విడుదల చేస్తున్న విహారి, వాసా ప్రభావతి తదితరులు

భానుమతి కథల సంపుటాల ఆవిష్కరణ

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: గంటి భానుమతి ఉత్తమ కథ, నవల, వ్యాస రచయిత్రి, కవయిత్రి అని వక్తలు కొనియాడారు. యదార్థ జీవిత సంఘటనలు, వర్ధమాన సామాజిక స్థితిగతులు, సమస్యలను ఆధారం చేసుకొని పాఠకులను ఆసక్తితో చదివించే కథలు రాయడంలో ఆమె సిద్ధహస్తురాలని వారు పేర్కొన్నారు. ప్రముఖ రచయిత్రి గంటి భానుమతి రాసిన 16 కథలతో వెలువరించిన ఆమె ఏడో కథల సంపుటి అమ్మకో ఉత్తరం, ఆమె రాసిన మరో 16 కథలతో ప్రచురించిన ఎనిమిదో కథా సంపుటి ఎటుపోతోందీ బాల్యం ఆవిష్కరణ కార్యక్రమంలో వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమం లేఖిని మహిళా చైతన్య సాహితీ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభ సహకారంతో సోమవారం కళాసుబ్బారావు కళావేదికలో నిర్వహించారు. ముఖ్యఅతిథి ప్రముఖ రచయిత, విమర్శకులు విహారి సంపుటాలను ఆవిష్కరించారు. లేఖిని సంస్థ అధ్యక్షురాలు ప్రఖ్యాత కవయిత్రి,రచయిత్రి డా.వాసా ప్రభావతి అధ్యక్షత వహించారు. గ్రంథకర్త భానుమతిని సత్కరించారు. కార్యక్రమంలో ప్రముఖులు సుధామ డా.ఎస్ శరత్‌జ్యోత్స్నరాణి, టి.మురళీధర్, కళాజనార్దనమూర్తి పాల్గొన్నారు.



సంక్రాంతి సమీపిస్తుండటంతో పల్లె ప్రాంతాల నుంచి నగరానికి గంగిరెద్దుల వాళ్ల రాక మొదలైంది. ఈ పది..పదిహేను రోజుల్లో ఇక్కడ నాలుగు రూపాయలు సంపాదించుకోవచ్చనే ఆశతో వస్తున్నట్లు వారు చెబుతున్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి



విజయకుమార్‌ను సత్కరించిన రేణుక, త్రినాథరావు తదితరులు

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: ఆర్ఆర్ క్రియేషన్స్ నిర్వహణలో సోమవారం త్యాగరాయగానసభ సదనంలో హిందీ సినీ సంగీత విభావరి నిర్వహించారు. గాయకులు వైఎస్ రామకృష్ణ, బాబురావు, రమణారెడ్డి, మోహన్, రాధాకృష్ణ, శ్రీనివాసనాయుడు, దేవనందర్, సంజయ్‌భరద్వాజ్, రేణుక, శ్రీదేవి, వీణ పాల్గొన్నారు. వారు ఎంపిక చేసిన చిత్రగీతాలను ఆలపించారు. వ్యాఖ్యాతలుగా లలిత, సుధామయి వ్యవహరించారు. కళాపోషకులు విజయ్‌కుమార్‌కు ఆత్మీయ సత్కారం చేశారు. కార్యక్రమ నిర్వహణ, పర్యవేక్షణ గాయని రేణుక చేశారు. ప్రముఖులు వంశీ రామరాజు, యలవర్తి రాజేంద్రప్రసాద్, కళాజనార్దనమూర్తి, సీహెచ్ త్రినాథరావు, ఓంకార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంత 'శౌచ'నీయం!



● అందరికీ కమీషన్లపైనే ధ్యాస

● పాఠశాలల మరుగుదొడ్ల నిర్మాణాలకు గ్రహణం

ఈనాడు–హైదరాబాద్

శౌచాలయాల నిర్మాణాల్లోనూ కొందరు మాకేంటని ప్రశ్నిస్తున్నారు. తమకు ఎన్ని కాసులు రావచ్చో అని లెక్కలు వేసుకుంటున్నారు. కుదరకపోతే ఆ పనులు చేయనివ్వకుండా ఏదో ఒక వంకతో అడ్డు పడుతున్నారు. నగర శివారు సహా రంగారెడ్డి జిల్లాలో పలు పాఠశాలల్లో శౌచాలయాలను కొందరు దగ్గరుండి శ్రద్ధగా కట్టిస్తుండగా మరికొందరు మాత్రం కాసులకు కక్కుర్తి పడుతున్నారు. తమకు 5 నుంచి 10 శాతం వరకూ కమీషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. చిన్నచిన్న పనులకూ కమీషన్లు ఇస్తే పనులు చేయలేమని గుత్తేదారులు కూడా ముందుకు రావడం లేదు. కొన్ని గ్రామాల్లో అవగాహన లేకపోవడం.. నిర్లక్ష్యం కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. నిధులు ఉన్నా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికీ అనేక పాఠశాలల్లో విద్యార్థులు శౌచాలయాలు లేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

ఇదీ పరిస్థితి...

ఒక్కో పాఠశాలలో శౌచాలయం నిర్మాణానికి రూ. 2.10 లక్షలు కేటాయించారు. బాలికల పాఠశాలల్లో శౌచాలయాలు లేకపోతే మొదట వీటికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆ తరవాత బాలికల సంఖ్య ఎక్కువగా ఉండి పాఠశాలలో ఉన్న శౌచాలయాలు సరిపోకపోతే అలాంటి పాఠశాలలను రెండో ప్రాధాన్యం కింద ఎంపిక చేసి నిర్మించాలి. ఆ తరవాత బాలుర పాఠశాలలో నిర్మించాలి. రంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో శౌచాలయాలు లేనివి సమారు 283 పాఠశాలలు ఉన్నాయని గుర్తించారు. వీటిలో వెంటనే నిర్మాణాలు ప్రారంభించాలని నిర్ణయించారు. ఉపాధిహామీ పథకం నిధులతో వీటిని నిర్మించాలి. అక్టోబర్ వరకూ నిధులు విడుదలలో కొంత ఇబ్బందులు ఎదురవడం.. ఇతరత్రా పనులు కూడా ఉండటంతో పనులు ప్రారంభం కాలేదు. అయితే మొత్తం 283 పాఠశాలలకుగాను 137 పాఠశాలల్లో పనులు చేపట్టేందుకు అనుమతులు కూడా ఇచ్చారు. అయితే ఇప్పటి వరకూ చూస్తే కేవలం 27 పాఠశాలల్లో మాత్రమే పనులు ప్రారంభమయ్యాయి. ఇందులో కూడా కొందుర్గు మండలం లోనే 11 పనులు ప్రారంభమవడం గమనార్హం.

కారణం ఇదీ..

పాఠశాలల్లో శౌచాలయాల నిర్మాణాలు పూర్తికాకపోవడానికి ఇతరత్రా కారణాలతోపాటు కొందరు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం.. కమీషన్లకు ఆశపడుతుండటంలాంటి కారణాల వల్ల పనులు ముందుకు సాగడంలేదు. నిబంధనల మేరకు ఈ పనులను నామినేషన్ పద్ధతిపై ఇవ్వాలి. ఇందుకు పంచాయతీ పాలకవర్గం తీర్మానం చేయాలి. అయితే కొన్ని గ్రామాల్లో అక్కడి పాలకవర్గాలకు ఈ నిధులు వినియోగించుకొని పాఠశాలల్లో శౌచాలాయలు నిర్మించాల్సిన అవసరాన్ని గుర్తించడం లేదు. అలాగే మరోవైపు ఈ పనులు అప్పగించాలంటే కొందరు తమకు ఎంత ఇస్తావని ప్రశ్నిస్తున్నారు. ఇలా ఇవ్వడానికి ముందుకు రాకపోతే పనులు చేసేందుకు అడ్డుపడుతున్నారు. అలాగే మరికొన్ని చోట్ల స్థానిక విద్యాశాఖ అధికారులు కూడా సరైన సమచారం ఇవ్వలేదు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య విషయంలో తప్పుడు సమాచారం ఇచ్చారు. అలాగే కొన్ని పాఠశాలలను విలీనం చేస్తున్నారని అందువల్ల అక్కడ కట్టాల్సిన పని లేదని కూడా చెపుతుండటం గమనార్హం. అయితే కొందర్గులాంటి మండలాల్లో కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు ఆసక్తి ఎక్కువగా చూపుతున్నారు. తమ పదవీ కాలం త్వరలో ముగియనున్న నేపధ్యంలో ఈలోగా ఉన్న నిధులను వినియోగించుకొని గ్రామాల్లో ఏమేరకు అభివృద్ధిపనులు చేపట్టకలిగితే ఆ మేరకు తమకు మంచి పేరు వస్తుందని పనులు చేయిస్తున్నారు. ఇతరులు కూడా ఇలాంటి చొరవ చూపితే అనేక పాఠశాలల్లో వేలాది మంది పిల్లలు అవస్థలు పడాల్సిన అవసరం తప్పుతుంది.

2.10 లక్షలు ఇలా వాడుకోవచ్చు..

శౌచాలయ నిర్మాణం.

1000లీటర్ల నీటి ట్యాంకు ఏర్పాటు.

ట్యాంకుకు నీటి కనెక్షన్..

పిల్లలు కాళ్లు కడుక్కునేందుకు గది.

ఏ పాఠశాలల్లో కట్టుకోవచ్చు..

60 మంది కంటే పిల్లలు ఎక్కువగా ఉండాలి.

బాలికల పాఠశాలకు ప్రాధాన్యం.

బాలికలు ఎక్కువగా ఉండి శౌచాలయాలు సరిపోని పాఠశాలలు.

శౌచాలయాలు లేని బాలుర పాఠశాలలు..

శౌచాలాయలు ఉన్నా సరిపోని బాలుర పాఠశాలలు.




మన 'సీమ' కోళ్లు కాదండోయ్!

ఈ చిత్రంలో ఉన్నవాటిని గమనించారా.. సీమ కోళ్లు. కాకపోతే మన సీమకు చెందినవి కావు. ఉత్తర్‌ప్రదేశ్‌కి చెందినవి. అక్కడి నుంచి వాటిని రవాణా చేసి నగరానికి తీసుకొచ్చారు. రేతిబౌలి వద్ద వాటిని సంరక్షిస్తూ అమ్ముతున్నారు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి: మంత్రి మహేందర్‌రెడ్డి

రంగారెడ్డి గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం రంగారెడ్డి, వికారాబాద్ జిల్లా (ఇన్‌చార్జి) కలెక్టర్ రఘునందన్‌రావు, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, జడ్పీ సీఈవో రాజేశ్వర్‌రెడ్డి తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు, బీటీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధిహామీ కింద 10 శాతం మ్యాచింగ్ నిధులతో చేపడుతున్న పనులను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. రంగారెడ్డిలో రూ. 29 కోట్లు, వికారాబాద్‌లో రూ. 21 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. మొయినాబాద్, చేవెళ్ల కేంద్రాల్లో సీసీ రోడ్ల పనులను పూర్తి చేయాలన్నారు. సీడీపీ, జిల్లా, మండల పరిషత్, గ్రామ పంచాయతీల నిధులతో చేపట్టే పనులను అధికారులు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో పీఆర్, ఆర్ అండ్ బి ఎస్ఈలు హన్మంతరావు, రమేష్‌బాబు, ఈఈలు మోహన్‌రావు, సురేష్ చంద్రారెడ్డి, ఉపాధిహామీ పీడీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.లక్ష్మణ్. చిత్రంలో దత్తాత్రేయ, కిషన్‌రెడ్డి, రాంచందర్‌రావు

ప్రభుత్వ విధానాలపై విసిగిపోయిన ప్రజలు

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: తెరాస ప్రభుత్వ విధానాలపై ప్రజలు విసిగిపోయారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. అవినీతి, కుటుంబ వారసత్వంలో తెరాస, కాంగ్రెస్ పార్టీలకు ఏం తేడా లేదని ఆరోపించారు. మజ్లిస్‌ను పెంచి పోషించడంలో రెండు పార్టీలు ఒకటేనని స్పష్టం చేశారు. సోమవారం బర్కత్‌పురలోని గుజరాతి భవన్‌లో భాజపా గ్రేటర్ హైదరాబాదు వర్కింగ్ కమిటీ కార్యకర్తల సమావేశం జరిగింది. భాజపా శాసనమండలి పక్ష నేత, నగర పార్టీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మాజీ మంత్రి దత్తాత్రేయ మాట్లాడుతూ.. దేశంలో మహిళలపై అకృత్యాలు పెరిగిన రాష్ట్రాల్లో తెలంగాణ ఉండటం ఆందోళనకరమన్నారు. కేంద్రం హడ్కో నుంచి రూ. 15 వేల కోట్లు విడుదల చేసినా రెండు పడకల గదుల ఇళ్లను నిర్మించడంలో ప్రభుత్వం విఫలమవుతోందన్నారు. భాజపా రాష్ట్ర శాసనసభాపక్ష నేత, ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. తెరాస మళ్లీ గెలిస్తే రాష్ట్రాన్ని మజ్లిస్‌కు ధారాదత్తం చేస్తుందని, అందుకే తెరాసకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, జాతీయ బాల కార్మిక సలహా మండలి వైస్ ఛైర్మన్ బి.వెంకట్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎన్.ఇంద్రసేనారెడ్డి, బద్దం బాల్‌రెడ్డి, కాట్రగడ్డ ప్రసూన, మాజీ ఎమ్మెల్సీ కె.దిలీప్‌కుమార్, నగర ఉపాధ్యక్షుడు కన్నె రమేశ్‌యాదవ్, నగర ప్రధాన కార్యదర్శులు జి.రామన్‌గౌడ్, ఆలె జితేంద్ర, ఎ.రామకృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమంపై చర్చకు సిద్ధమా?

ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఇంద్రసేనారెడ్డి సవాల్



సమావేశంలో మాట్లాడుతున్న ఇంద్రసేనారెడ్డి

గన్‌ఫౌండ్రి: భాజపాపై విమర్శలు చేయడం పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి తగదని ఆ పార్టీ జాతీయ నాయకులు నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. ముస్లింల సంక్షేమం, అభ్యున్నతి ఎవరి హయాంలో జరిగిందనే విషయమై చర్చించేందుకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధులు ఎస్.ప్రకాశ్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి, మీడియా సమన్వయకర్త వి.సుధాకర్‌శర్మ తదితరులతో కలిసి మాట్లాడారు. 70 ఏళ్ల తర్వాత ఎవరిని ఎవరు వివాహం చేసుకోవాలి? ఏ బట్టలు కట్టాలి? అనే అంశాలను తెరపైకి తీసుకువచ్చి చిచ్చుపెట్టేందుకు భాజపా ప్రయత్నిస్తుందనే విమర్శలు సరి కాదని తెలియచేశారు. 80 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏ రోజు కూడా ముస్లిం మహిళలపై జరుగుతున్న వివక్షపై నోరు మెదపని విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వం ముస్లిం మహిళలపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా చట్టం తీసుకువస్తే తప్పు పట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.

పర్యావరణ రక్షణకు కృషి చేస్తేనే మానవ మనుగడ

విశ్రాంత జస్టిస్ ఈశ్వరయ్య



ర్యాలీలో పాల్గొన్న విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, కార్పొరేటర్లు

వెంగళ్‌రావునగర్, న్యూస్‌టుడే: కాలుష్యం వల్ల ప్రపంచం మొత్తం ప్రమాదం అంచున ఉందని, అందరూ బాధ్యతగా పర్యావరణ రక్షణకు కృషి చేసినప్పుడే మానవ మనుగడ సాధ్యమని హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య అన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వెంగళరావునగర్ డివిజన్ యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్కులో 'గ్రీన్ నూతన సంవత్సర వేడుకలు' ఘనంగా జరిగాయి. పారిశ్రామిక రంగం గాలిని, నీటిని విషతుల్యం చేస్తోందన్నారు. వ్యక్తిగత వాహనాల వల్ల కాలుష్యం పెరిగిపోతోందని, కాలుష్య నివారణకు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ శాస్త్రవేత్త పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణాన్ని సంపత్తిగా తయారు చేసుకోవాలన్నారు. కార్పొరేటర్ కిలారి మనోహర్ మాట్లాడుతూ.. పర్యావరణంపై తమ డివిజన్ పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయిస్తామన్నారు. వేడుకలకు హాజరైన జవహర్‌నగర్‌లోని ఎస్సీబాలుర వసతి గృహం విద్యార్థులు, కృష్ణకాంత్‌పార్కు వాకర్స్‌తో జస్టిస్ ఈశ్వరయ్య పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ సంస్థ అధ్యక్షులు సి.హెచ్.భద్ర, ఉపాధ్యక్షులు శిల్పిక కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. రహ్మత్‌నగర్ కార్పొరేటర్ ఎం.ఏ.షఫీ, ఆర్గనైజర్ రామకృష్ణ మిట్టపల్లి, పర్యావరణ సంస్థ కార్యదర్శి బి.కల్యాణి, ఎస్సీ బాలుర వసతి గృహ అధికారి ఎన్.సిద్ధిరాములు పాల్గొన్నారు.

నగరంలో ప్రణాళిక శివారులో మృత్యుకేక..

● హత్య నేరాలకు అడ్డాగా ఔటర్ సమీప గ్రామాలు

● బంధువులు, పరిచయస్థులే నిందితులు

● పోలీసులకు తలనొప్పిగా మారిన కేసుల ఛేదన

రాజేంద్రనగర్, న్యూస్‌టుడే



మదనపల్లిలో తగలబెట్టిన మృతదేహం వద్ద జాగిలం

ఇటీవల శంషాబాద్ పరిధిలోని తొండుపల్లిలో స్థానికులు ఉదయం పూట వెళుతుండగా రోడ్డు పక్కన సగం కాలిన మృతదేహం పడి ఉంది. హతాశయులైన వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆర్నెళ్ల క్రితం నగర శివారు సాతంరాయిలో ఓ ఆర్ఎంపీ వైద్యుడు మృతిచెందిన రోగిని పెట్రోల్ పోసి తగులబెడుతుండగా స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు.. ఏడాది క్రితం మదనపల్లిలో ఓ సంచిలో మహిళ మృతదేహం లభించింది.. ఇలా శివారు ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ శవాలు దర్శనమిస్తున్నాయి. ఎప్పుడు ఏ పొదమాటున మృతదేహం ఉందోనని ప్రజలు జంకుతున్నారు.

శివారు ప్రాంతాలు హత్యానేరాలకు కేంద్రంగా మారుతున్నాయి. నగరంలో హత్యకు ప్రణాళిక రచించి.. శివారు ప్రాంతాల్లో దానిని అమలు చేస్తున్నారు. దీంతో ఇక్కడి పోలీసులకు ఈ హత్య కేసులు తలనొప్పిగా మారుతున్నాయి. ఇటీవల శంషాబాద్ ఠాణా పరిధిలో ఓ యువకున్ని కారులోనే గొంతుకోసి హత్యచేసి శివారు ప్రాంతంలో తగలబెట్టారు. ఇలా హత్యకు గురైన పలు కేసుల్లో మృతులంతా నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. కొన్ని ఘటనల్లో మృతుల వివరాలు పూర్తిగా రాబట్టలేకపోయారు. నగరంలో చిన్న గదిలో పేకాట ఆడినా దొరికిపోయేంత నిఘా ఉంది. కానీ శివారు ప్రాంతాల్లో పెద్దగా పోలీసుల గస్తీ ఉండదు. దీంతో ఆయా ప్రాంతాలను తమ నేరాలకు కేంద్రం ఎంచుకుంటున్నారు. ఇలా హత్యలు వెలుగు చూసిన ఘటనలో పరిచయస్థులే నేరస్థులని పోలీసులు ఛేదించిన పలు కేసుల్లో తేలింది. బంధువులు, స్నేహితుల మధ్య విభేదాలు ఏర్పడటంతో వారిని ఎలాగైనా హత్యచేయాలని భావిస్తున్న వారు ఇతరుల సహాయంతో ప్రణాళికలు రచిస్తున్నారు. వారిని శివారు ప్రాంతాలకు తీసుకొచ్చి హత్య చేసి. . ఆధారాలు దొరక్కుండా మృతదేహాలను తగలబెడుతున్నారు. లేదా గుర్తుపట్టలేనంతగా నరికివేసి సంచుల్లో తెచ్చిపడేస్తున్నారు. ఇలాంటి ఘటనలు శంషాబాద్, రాజేంద్రనగర్, ఆర్జీఐఏ ఠాణాల పరిధిలో అనేకం చోటు చేసుకుంటున్నాయి.

పోలీసులపై అదనపు భారం

ఇలాంటి ఘటనలు తరుచూ వెలుగు చూస్తుండటంతో పోలీసులకు తలనొప్పిగా మారింది. ఇప్పటికే శివారు ప్రాంతాలలోని శంషాబాద్, ఆర్జీఐ, రాజేంద్రనగర్ ఠాణాలలో పోలీసులు వివిధ రకాలుగా బిజీగా ఉంటున్నారు. రాజేంద్రనగర్ ఠాణాలో రాష్ట్రంలో అత్యధిక కేసులు నమోదవుతుండటంతో ఇక్కడి పోలీసులు ఆయా కేసులతో సతమతమవుతున్నారు. ఇక ఆర్జీఐ, శంషాబాద్ ఠాణాల పోలీసులు ప్రతిరోజు బందోబస్తులతోనే హడావిడిగా ఉంటున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం ఉండటడంతో ఎప్పుడూ ఏదో ప్రాంతంలో వీఐపీల హడావిడి ఉంటుంది. దీంతో ఈ రెండు ఠాణాల పోలీసులు బందోబస్తులోనే అధికంగా గడపాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల రాష్ట్రపతి పర్యటన ఉండటంతో మూడు రోజుల ముందు నుంచే పోలీసులు బందోబస్తు విధుల్లో ఉన్నారు. ఇక వలస కార్మికులు హత్యకు గురైన ఘటనల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. వారికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో కొన్ని కేసుల్లో దర్యాప్తు ముందుకు సాగడం లేదని ఉన్నతస్థాయి పోలీసు అధికారి ఒకరు వాపోయారు.

వివిధ ఠాణాల పరిధిలో మచ్చుకు కొన్ని కేసులు..

- సంవత్సరం క్రితం కాంగో దేశస్థురాలిని గచ్చిబౌలిలోని ఓ ఇంట్లో భర్త ముక్కలుగా నరికి కారులో శంషాబాద్ ఠాణా పరిధిలోని మదన్‌పల్లి పరిధిలోని నిర్మానుష్య ప్రాంతంలో తెచ్చి పెట్రోల్ పోసి తగలబెడుతుండగా స్థానికులు చూసి నిందితున్ని పట్టుకున్నారు. హత్యకు గురైంది విదేశీ మహిళ కావడంతో ఈ ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.
- గ్యాంగ్‌స్టర్ నయీం ఆర్జీఐ పరిధిలో నివాసం ఉండే ఇంట్లోనే తన సొంత బావను హత్యచేసి పెద్దతూప్ర గ్రామ పరిధిలో పెట్రోల్ పోసి తగలబెట్టాడు. ఈ హత్యకేసును పోలీసులు ఛేదించలేకపోయారు. అయితే నయీం ఎన్‌కౌంటరైన తర్వాత పోలీసుల విచారణలో హత్య వెలుగు చూడటం విశేషం.
- నాలుగేళ్ల క్రితం సుమారు 30ఏళ్ల యువకుడిని హత్యచేసి పెద్దషాపూర్ గ్రామపరిధిలో మృతదేహాన్ని పడేసి దుండగులు పరారయ్యారు. ఇప్పటికీ ఇంకా పోలీసులు ఈ హత్యకేసును ఛేదించలేకపోయారు.
- ఐదు నెలల క్రితం ఓ మహిళలతో వివాహేతర సంబంధం పెట్టుకొన్న ఓ కారు డ్రైవర్ సదరు మహిళలను కారులో నగరమంతా తిప్పి హత్యచేసి ఓ సంచిలో కుక్కి రాజేంద్రనగర్ ఠాణా పరిధిలోని మూసికాలువలో పడేశాడు. ఈ కేసును ఛేదించడానికి పోలీసులు తీవ్రంగా కష్టపడాల్సి వచ్చింది.
- నార్సింగ్ ఠాణా పరిధిలో సంవత్సరం క్రితం ఓ మహిళను హత్యచేసి సూట్‌కేసులో కుక్కి బాహ్యావలయ రహదారి పక్కన పడేసి వెళ్లిపోయారు.

చెక్‌పోస్టులు ద్వారా నిఘాను పటిష్ఠం చేస్తాం

పద్మజారెడ్డి, డీసీపీ, శంషాబాద్ జోన్



శివారు ప్రాంతాలు ఎక్కువగా నిర్మానుష్యంగా ఉండటం.. ఔటర్‌కు, హైవేలకు పక్కనే ఉండటంతో ఇలాంటి ఘటనలు అప్పుడప్పుడు చోటు చేసుకుంటున్నాయి. అయితే శివారు ప్రాంతాలలో చెక్‌పోస్టు ఏర్పాటు చేసి తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నాం. అనుమానం వస్తే ముందస్తుగా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నాం. ఇలా విచారించి కొన్ని నేరఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇక్కడ జరిగిన చాలా ఘటనల్లోనూ కేసులు ఛేదిస్తున్నాం. తనిఖీలు మరింత విస్తృతంగా నిర్వహించి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం.



కల్యాణ్‌కుమార్ పాల్‌ను అభినందిస్తున్న ఉద్యోగ సంఘం ప్రతినిధులు

ఈఎస్ఐసీ ఆసుపత్రుల సూపరింటెండెంట్‌గా కల్యాణ్‌కుమార్ పాల్

సనత్‌నగర్, న్యూస్‌టుడే: సనత్‌నగర్‌లోని ఈఎస్ఐసీ వైద్య కళాశాల బోధనాసుపత్రి సూపరింటెండెంట్‌గా, ఈఎస్ఐసీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ కల్యాణ్‌కుమార్ పాల్ నియమితులయ్యారు. సోమవారం ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో ఈఎస్ఐసీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ఇండోర్‌లో స్టేట్ మెడికల్ కమిషనర్(ఎస్ఎంసీ)గా ఆయన పనిచేస్తున్నారు. ఈఎస్ఐసీ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్. పాపిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు అశోక్, ప్రసాద్, కరుణాకర్‌రెడ్డి, తదితరులు ఆయన్ను అభినందించారు.

సమాచార వాహిని

మార్గదర్శి చిట్టి గ్రూపుల వివరాలివీ

హైదరాబాద్: మార్గదర్శి చిట్‌ఫండ్ బషీర్‌బాగ్ బ్రాంచిలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న చిట్టి గ్రూపుల వివరాలు ఇలా ఉన్నాయి. అదనపు సమాచారం కోసం ఎ.రామకోటేశ్వర రావు, బ్రాంచి మేనేజరు, బషీర్‌బాగ్‌ను సంప్రదించవచ్చు. ఫోన్ నెంబర్లు: 040 - 23423950, 23442150/51/52 మొబైల్ నెంబర్లు: 9963993787, 8008771329.

చిట్టి గ్రూపు	నెలలు	నెలసరి చిట్టి	చిట్టి విలువ
LT V H	50	1,00,000	50,00,000
LT D H	50	50,000	25,00,000
LT X H	50	20,000	10,00,000
LT T H	50	10,000	5,00,000
LT B H	50	5,000	2,50,000
FT V H	40	1,00,000	40,00,000
FT Z H	40	25,000	10,00,000
FT N H	40	12,500	5,00,000
FT T H	40	10,000	4,00,000
FT W H	40	2,500	1,00,000
FT B H	40	5,000	2,00,000
TT X H	30	20,000	6,00,000
TT T H	30	10,000	3,00,000
TT B H	30	5,000	1,50,000
ST X H	25	20,000	5,00,000



కీసర: నూతన సంవత్సరం సందర్భంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ డా.ఎం.వి.రెడ్డి సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేశారు.

చికిత్సకని వచ్చి రోగి అదృశ్యం

ఉస్మానియా ఆసుపత్రి, న్యూస్‌టుడే: మూర్ఛ రోగి కనిపించకుండా పోయాడు. అఫ్జల్‌గంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వెంకటేశ్(45) గత కొంతకాలంగా మూర్ఛవ్యాధితో బాధపడుతున్నాడు. గత నెల 29న వరుసగా మూడు సార్లు మూర్ఛ రావడంతో వెంటనే భార్య భూమమ్మ అతన్ని ఉస్మానియాకు తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు మందులు ఇచ్చి మరుసటి రోజు రావాల్సిందిగా సూచించారు. సొంతూరుకు వెళ్లేందుకు అప్పటికే చీకటి పడటంతో మరుసటి రోజు వైద్యుడి వద్దకు వెళ్లేందుకు ఉస్మానియా ఆవరణలోనే నిద్రించారు. 30వ తేదీన ఓపీ భవనంలోని రోగ నిర్ధరణ కేంద్రం వరకూ వెళ్లి పలు వైద్య పరీక్షలకు సంబంధించిన నివేదికలు తీసుకుని వచ్చే సరికి భర్త కనిపించకుండా పోవడంతో భూమమ్మ పరిసర ప్రాంతాల్లో వాకబు చేసినా ఫలితం లేకుండా పోయింది. సొంతూరుకు వెళ్లి ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో సోమవారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధులకు రక్షణ కల్పించాలి

సనత్‌నగర్: ఇటీవల వృద్ధులపై దాడులు పెరిగిపోతున్నాయని, వారికి భద్రత కరవైందని తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్ల సంఘాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు పొదిల కనకరత్నం అన్నారు. వృద్ధులకు తగిన రక్షణ కల్పించడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సనత్‌నగర్‌లోని తులసీనగర్‌లో శనివారం అర్ధరాత్రి దోపిడీ దొంగల దాడిలో తీవ్రంగా గాయపడిన ఆంథోనమ్మను సోమవారం సమాఖ్య ప్రతినిధులు పరామర్శించారు. ఆమెపై దాడి చేసిన ఆగంతకులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పోలీసు కమిషనర్‌ను కోరతామన్నారు. సమాఖ్య ప్రతినిధులు వీరాస్వామి, విజయసాయి, శ్రీరామ్‌రెడ్డి, కృష్ణారావు తదితరులున్నారు.



ఆంథోనమ్మను పరామర్శిస్తున్న రాష్ట్ర సీనియర్ సిటిజన్ల సమాఖ్య ప్రతినిధులు



మాట్లాడుతున్న భారతలక్ష్మి

కక్ష సాధింపు చర్యలు సరికాదు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: సమాజానికి సేవలందిస్తున్న మ్యారేజ్‌బ్యూరోల నిర్వాహకులపై ప్రభుత్వం, పోలీసులు కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం సరికాదని తెలంగాణ మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్ నార్ల భారతలక్ష్మి అన్నారు. కొన్ని మ్యారేజ్‌బ్యూరోల నిర్వాహకులు రిజిస్ట్రేషన్ పేరిట డబ్బులు తీసుకుని సంబంధాలను కుదర్చడంలేదని ఫిర్యాదులు వస్తుండడంతో విచారకరమన్నారు. అందరూ అలా ఉండరని అన్నారు. సోమవారం సుందరయ్య కళానిలయంలో ఆ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎక్కడో ఏదో మ్యారేజ్ బ్యూరో వాళ్లు చేసిన అపకీర్తిని అందరికి ఆపాదించొద్దన్నారు. ఈ వృత్తిలో చిత్తశుద్ధితో పనిచేసే వారు ఉన్నారన్నారు. ప్రభుత్వం ఈ వృత్తిని గుర్తించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు వి.సుమన్‌కుమార్, ఉపాధ్యక్షులు ఆర్.కృష్ణంరాజు, చంద్రశేఖర్, ముఖ్య సలహాదారులు అబ్రహం, కోశిక శ్రీనివాసయాదవ్, రాష్ట్ర కార్యదర్శి గోలి జనార్దన్, కోశాధికారి గుప్తా, సంయుక్త కార్యదర్శి సత్యనారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు


	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	96–00	96–00
రిటైల్	111–00	116–00
డ్రెస్డ్	155–00	168–00
స్కిన్‌లెస్	183–00	197–00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121

సందేశాల గుంపులు వెళ్లెను... పూల గుత్తులు వాడెను!



సామాజిక మాధ్యమాలు లేని రోజుల్లో గ్రీటింగ్ కార్డులు, పూలగుత్తులతో శుభాకాంక్షలు తెలిపేవారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ తదితరాలు వచ్చాక వాటితో పెద్దగా పనిలేకుండా పోయింది. సోమవారం హిమాయత్‌నగర్‌లో నిలిచిపోయిన పూలగుత్తులు.




ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది. ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకపర్పాటు చేసుకుంటాయి.

■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.


■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.



అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?


జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలి కాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



– **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.



జర్మనీ రాజధాని?

స్కూల్ సవాల్

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

జవాబులు: జర్మనీ రాజధాని: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

కవిగా మారిన కష్టజీవి



పద్యరూపంలో ఉన్న శ్రీమద్భగవద్గీత పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ రమణాచారి

- భగవద్గీత శ్లోకాలు పద్య కావ్యంలోకి అనువాదం
- ప్రశంసలందుకుంటున్న మాజీ సైనికుడు బాలరాజ్‌యాదవ్

న్యూస్‌టుడే, సంజీవరెడ్డినగర్

సీఆర్పీఎఫ్‌లో జవాన్‌గా తొమ్మిదేళ్లు దేశానికి సేవలందించాడు. బంగ్లా యుద్ధంలో వీరోచితంగా పోరాడినందుకు పతకాలు అందుకున్నాడు. బహుళజాతి సంస్థలలో 34 సంవత్సరాలు కార్మికుడిగా పనిచేసి పదవీ విరమణ చేశారు. విశ్రాంత జీవితంలో సమాజోపయోగమైన పని ఏదైనా చేయాలనుకున్న ఆ కష్టజీవి డ్యాగ బాలరాజ్ యాదవ్ కవిగా మారాడు. ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక రచనలు చేయడంతో పాటు ఇటీవల భగవద్గీతను పద్య కావ్యంలోకి మార్చి పలువురి ప్రశంసలు పొందారు.

రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం హనుమద్దాసుపల్లికి చెందిన డ్యాగ బాల్‌రాజ్‌యాదవ్ 50 ఏళ్ల కిందట నగరానికి వచ్చారు. సనత్‌నగర్‌లోని సుభాష్‌నగర్‌లో స్థిరపడ్డారు. మెట్రిక్ చదివిన ఆయన సీఆర్‌పీఎఫ్‌లో చేరి తొమ్మిదేళ్లు జవాన్‌గా సేవలందించారు. బంగ్లా యుద్ధంలో ధైర్యసాహసాలు చూపినందుకు అప్పటి ప్రభుత్వం నుంచి ప్రశంసలు, ధృవసాహస, పూర్వాస్టార్ తదితర పతకాలు అందుకున్నారు. కవితలు అంటే ఎంతో ఆసక్తి ఉన్నా సమయాభావం వల్ల రచనలు చేయలేకపోయారు. సీఆర్‌పీఎఫ్ నుంచి బయటకు వచ్చిన తరువాత కోకకోలా కంపెనీలో కార్మికుడిగా చేరి సుమారు మూడున్నర దశాబ్దాలు ఉద్యోగిగా ఉన్నారు. పదవీ విరమణ అనంతరం తన కలానికి పదును పెట్టారు. సమాజానికి ఉపయోగపడే పలు రచనలు చేశారు. ఆధ్యాత్మిక, ధార్మిక, సామాజిక, సాంఘిక వ్యాసాలతో పాటు జ్ఞానసుధ, సూక్తిసుధ, నీతిసుధ, యోగసుధ వంటి పుస్తక రచనలు చేశారు. 'మద్య, మాంసం వద్దు.. శాఖాఫలములు ముద్దు' అనే పద్యకావ్యం రూపొందించి మెప్పు పొందారు. శ్లోకాల రూపంలో ఉన్న భగవద్గీతను అందరికీ అర్థమయ్యేలా ఆటవెలది పద్య రూపంలో ఏడు వందల పద్యాలుగా రచించారు. ఏడు నెలల్లో ఈ పుస్తకాన్ని రాశారు. ఇటీవల రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి చేతుల మీదుగా ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. బహుశా తెలంగాణ రాష్ట్రంలో భగవద్గీతను పద్య రూపంలో రచించింది బాలరాజ్ యాదవ్ ఒక్కరే అయిఉండవచ్చని రమణాచారితో పాటు పలువురు ప్రముఖులు ప్రశంసించారు.

సమాజోపయోగమైన రచనలకు కృషి

డ్యాగ బాల్‌రాజ్‌యాదవ్

సమాజానికి ఉపయోగపడే మనిషి ఇతివృత్తానికి దగ్గరగా ఉండే మరిన్ని రచనలు చేయడానికి తనవంతు కృషి చేస్తాను. యువతను సన్మార్గంలో నడిపేందుకు మంచి పుస్తకాలను చదివించాలి. పాఠశాల విద్య నుంచే తెలుగు పుస్తకాలు వారికి అందుబాటులో ఉంచాలి. రచనలకు తన ధర్మపత్ని భారతి, కుమార్తెలు తోటి వయోవృద్ధుల ప్రోత్సాహం ఎంతో ఉంది.





ప్రసంగిస్తున్న చాడ వెంకటరెడ్డి

తెలంగాణ ద్రోహులతో కేసీఆర్ పాలన

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శ

హిమాయత్‌నగర్, న్యూస్‌టుడే: ఏ ఆకాంక్షల కోసం తెలంగాణ సాధించుకున్నామో, దానికి విరుద్ధమైన పాలనను కేసీఆర్ సాగిస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. సీపీఐ నగర సమితి సమావేశం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవనంలో నిర్వహించారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ ద్రోహులతో పాలన సాగిస్తూ, ఇష్టానుసారంగా హామీలు ఇస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. ఇది కేవలం మాటలకే పరిమితమైన ప్రభుత్వమని ప్రజలు గుర్తించారని, అందుకే రాబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. అభివృద్ధి పేరిట రాష్ట్రాన్ని రూ.కోట్ల అప్పులపాలు చేశారని ఆరోపించారు. తెలంగాణ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోతారని ధ్వజమెత్తారు. సీపీఐ నగర కార్యదర్శి ఇ.టి.నర్సింహ మాట్లాడుతూ.. సమైక్యాంధ్ర కోరుకున్న మజ్లిస్‌తో కలిసి పరస్పర పొగడ్తలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. అసలైన ఉద్యమకారులను నమ్మించి మోసగించారని ఆరోపించారు. పార్టీ నాయకులు ఎస్.యాదయ్య, బి.వెంకటేశం, శంకర్‌నాయక్, సలీంఖాన్, చంద్రమోహన్‌గౌడ్, రాకేష్‌సింగ్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అనిల్‌కుమార్



అనిల్‌కుమార్‌కు నియామక పత్రం అందజేస్తున్న నర్సింహులు తదితరులు

కాచిగూడ, న్యూస్‌టుడే: తెలంగాణ మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పోతంశెట్టి అనిల్‌కుమార్ నియమితులయ్యారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, యాదాద్రి మున్నూరు కాపు అన్నదాన సత్రం ఆర్థిక కమిటీ ఛైర్మన్, ట్రస్టీ, వైద్య రంగంలో సేవలు అందిస్తున్న అనిల్‌కుమార్‌కు సోమవారం కాచిగూడలోని మున్నూరు కాపు మహాసభ రాష్ట్ర కార్యదర్శి సుతారి నర్సింహులు, కార్యవర్గ సభ్యులు చామకూర ప్రదీప్‌కుమార్, మాణిక్ ప్రభు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆకుల లలిత, రఘు, ఎ.శ్రీనివాస్, కొండూరు వినోద్‌కుమార్, దేవేశ్‌కుమార్, జంగన్న తదితరులు పాల్గొన్నారు.

నృత్య కళాకారులకు పురస్కారాలు

వివేక్‌నగర్, న్యూస్‌టుడే: శివశక్తి కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం త్యాగరాయగానసభలో కూచిపూడి నృత్య కళాకారులకు ప్రోత్సాహంగా పురస్కారాలు ప్రదానం చేశారు. ముఖ్య అతిథి యక్షగాన కంఠీరవ అవార్డు గ్రహీత డా.పసుమర్తి శేషుబాబు ఎంపిక చేసిన బాల,యువ నృత్యకళాకారులకు పురస్కారాలు అందజేశారు. అకాడమీ వ్యవస్థాపకులు జి.శ్రీనివాస్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళాజనార్దనమూర్తి, సినీ,టీవీ కళాకారుడు వీఎస్ అరవింద్, నృత్య గురువులు వి.రాధికాశ్రీనివాస్, విజయలక్ష్మి, జ్యోత్స్న పాల్గొన్నారు.

వేడుకల్లో అనాథలకు దుప్పట్ల పంపిణీ



అనాథలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, సంస్థ ప్రతినిధులు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సేవా భావంతో తమ సంస్థ అనాథలకు సేవలందిస్తోందని ప్రజ్ఞ ప్రయాస ప్రశంస ఫౌండేషన్ ప్రతినిధి అమ్రిత తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్ మదర్ థెరిస్సా సంస్థ ప్రాంతంలో కాలిబాటపై ఆశ్రయం పొందిన యాచకులకు, అనాథలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చలిలో కాలిబాటలపై ఉంటూ ఇబ్బంది పడుతున్న అనాథలకు సేవలందించేందుకు దుప్పట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. హైదరాబాద్ మహానగరంలో అనాథల కోసం పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. 200 దుప్పట్లను సికింద్రాబాద్‌లోని కాలిబాటలపై ఉంటున్న వారికి గోపాలపురం ఇన్‌స్పెక్టర్ సి.హెచ్ శ్రీధర్ చేతుల మీదుగా పంపిణీ చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు యుగంధర్‌రెడ్డి, గంగాధర్‌రెడ్డి, నాగర్జున, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ

- 30 తులాల నగలు చోరీ

నార్సింగి, న్యూస్‌టుడే: ఓ ఇంట్లోకి వెనుక ద్వారం నుంచి లోనికి ప్రవేశించిన దొంగలు సుమారు 30 తులాల బంగారు నగలను దోచుకుపోయిన సంఘటన పుప్పాలగూడ తులిప్‌గార్డెన్‌లో వెలుగు చూసింది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ రమణాగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... తులిప్‌గార్డెన్‌లో నివసించే శివకాంత్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తుంటారు. ఆదివారం రాత్రి ఇరుగుపొరుగు వారంతా నయాసాల్ జోష్‌లో మునిగిపోగా.. శివకాంత్ కూడా బయటికి వెళ్లి ఆహార పదార్థాలు, ఇతర వస్తువులు తెచ్చుకుందామని రాత్రి 9.30గం.లకు ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లారు. రాత్రి 11.30 గం.లకు ఇంటికి వచ్చి చూడగా బీరువాలు తెరిచి ఉండటంతో అవాక్కయ్యారు. పరిశీలించగా బీరువాలో భద్రపరిచిన బంగారు నగలు చోరీకి గురయ్యాయని గుర్తించారు. దీంతో బాధితుడు శివకాంత్ నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సోమవారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో ఈనాడు

- రవీంద్రభారతిలో సాయంత్రం 5 గంటలకు 'పాటకు పట్టాభిషేకం' సంగీత విభావరి.
- నాంపల్లి తెలుగువర్సిటీలో 6 గంటలకు 'అరుణ్‌సాగర్' పేరిట ఉత్తమ పాత్రికేయ పురస్కారాల ప్రదానోత్సవం.
- బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 6 గంటలకు యశోద పెనుబాల రచించిన 'సగం తెగిన చంద్రుడు' పుస్తకావిష్కరణ.



ఈ పూటకు ఈ గోడపత్రికలు..

మూగజీవాలకు నగరంలో ఆహారం దొరకడం గగనమైపోతుండడంతో ఆకలితో తిరుగుతూ ప్లాస్టిక్ సహా కనిపించిన వాటిని తింటూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నాయి. సచివాలయం వద్ద గోడపత్రికలను తింటున్న ఆవు.



బంగారు పతకం సాధించిన విద్యార్థుల బృందం

జిల్లా స్థాయి క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులు

మారేడుపల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర నాల్గవ అంతర్‌జిల్లా రోలర్ అండ్ ఇన్‌లైన్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు ఉస్మానియా అంతర్జాతీయ సైక్లింగ్ స్టేడియంలో ఈనెల 27 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించారు. అండర్ 12 బాలుర విభాగం సబ్ జూనియర్ రోలర్ ఇన్‌లైన్ హాకీ క్రీడలో 16 మంది జట్టు సభ్యులు పాల్గొన్నారు. ఈ జట్టులో మహేంద్రహిల్స్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి 13 మంది విద్యార్థులు మెదక్ జిల్లా జట్టులో ఆడి విజయం సాధించారు. మహబూబ్‌నగర్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్, నిజామాబాద్ తదితర జిల్లా జట్లు క్రీడల్లో పోటీ పడ్డాయి. వీరిలో విజయం సాధించిన జట్టును రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తున్నట్లు కోచ్ శ్రీనివాస్‌యాదవ్ వివరించారు. జయదేవ్, శ్రీపత్, రిషబ్, మణిసిద్దార్థ్, శుభ్ ఠక్కర్, సాయిచంద్ర సబ్‌జూనియర్ బాలికల కేటగిరిలో రోజ, శ్రీనిధి, ఆరుషి, రిషిత, తనుశ్రీ తదితరులు విజయం సాధించిన వారిలో ఉన్నారు. ఈ 13 మందికి బంగారు పతకాలు, ఒకరికి రజత పతకం సాధించినట్లు పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందించారు.

TENTH
Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

అత్యున్నత ప్రమాణాలతో దశాబ్దాల కాలంగా నాణ్యమైన విద్యను అందిస్తూ వచ్చి ఇటీవలి కాలంలో నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఎగ్జిబిషన్ సొసైటీ ఆధీనంలోని 18 విద్యా సంస్థలను ప్రభుత్వం నడిపించేందుకు సిద్ధంగా ఉందని నుమాయిష్ ప్రారంభించిన తరవాత ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. ఇందుకు ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతిపాదనలతో ముందుకు రావాలని కోరారు. ఒకవేళ అలా సిద్ధపడకపోతే ఆయా కళాశాలల్లోని ఖాళీల వివరాలతో ప్రతిపాదనలు ఇవ్వాలని, వాటిని భర్తీ చేసేందుకు ప్రయత్నం చేస్తానని స్పష్టం చేశారు. ప్రతి ఏటా ఎగ్జిబిషన్ నిర్వహించడం ద్వారా వచ్చే ఆదాయంతో తెలంగాణలోని వెనుకబడ్డ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సొసైటీ చేసిన సేవల్ని ఆయన ప్రశంసించారు. పారిశ్రామిక ప్రదర్శన కేవలం దేశీయ ఉత్పత్తుల స్టాళ్లతో కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లోని ఉత్పత్తుల ప్రదర్శనకు వేదికగా నిలిచేందుకు కృషి చేయాలని ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధుల్ని కోరారు. ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ.. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన హైదరాబాద్ నుమాయిష్‌కు సరికొత్త హంగులు తీసుకువచ్చేందుకు తెలంగాణ సర్కారు అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షులు ఈటల రాజేందర్ మాట్లాడుతూ..ఎగ్జిబిషన్ నిర్వహిస్తోన్న ఈ ప్రదేశాన్ని గొప్ప పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దాలని సొసైటీ ప్రతినిధులకు సీఎం సూచించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షులు నరోత్తంరెడ్డి, కార్యదర్శి డాక్టర్ చార్యులు, ప్రతినిధులు డాక్టర్ టీఎన్ వంశ తిలక్, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మినీ ట్రైన్‌లో ప్రముఖులందరూ తిరుగుతూ ఎగ్జిబిషన్ అందాలను వీక్షించారు.



ఎగ్జిబిషన్‌లోని ఓ తినుబండారాల స్టాల్‌లో ఏర్పాటు చేసిన ధరల సూచీ

ధరలు చూస్తే గుండె గుబేలు

ఎగ్జిబిషన్‌లో తినాలంటే ఆలోచించాలి

అబిడ్స్: కొత్త సంవత్సరంతోపాటే నగరంలో నుమాయిష్ సందడి షురూ అయ్యింది. తొలి రోజున నుమాయిష్‌లోకి సరదాగా అడుగుపెట్టిన సందర్శకులకు తినుబండారాల స్టాళ్లలో కొలువుదీరిన ధరల పట్టీని చూడగానే గుండెలో దడ పుట్టేలా ఉన్నాయి. రెండు ఆలు సమోసాల ధర రూ.50. ప్లేటు మిర్చీ బజ్జీ (మూడు) ధర కూడా రూ.50. ఇలా ఒక్కటేమిటీ తినుబండారాల స్టాళ్లలో ధరలు ఎక్కువగా ఉన్నాయి. చాట్ బండార్‌లలోనైతే మూడు మిర్చి బజ్జీలు ఏకంగా రూ.70గా నిర్ణయించారు. ఎగ్జిబిషన్‌కు వచ్చే సందర్శకుల్లో ప్రతి ఒక్కరూ ఇక్కడి మిర్చి బజ్జీ రుచి చూడనిదే బయట కాలు పెట్టరు. దీన్ని ఆసరాగా తీసుకొని ప్లేటు ధర రూ.50 నుంచి రూ.70 చొప్పున విక్రయిస్తుండటంతో సందర్శకులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. గేటు బయట ఉన్నధరలకు ఎన్నో రెట్లు అధికంగా ధరలు ఉండటం తగదన్నారు. సందర్శకులకు అందుబాటులో ధరలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులను కోరుతున్నారు.

దొరికింది కొంత.. దొరకనిది ఎంత.?



- పోలీస్ నిఘాకు చిక్కుతున్న ముఠాలు కొన్నే..
- వెలుగులోకి రాని చీకటి కార్యకలాపాలెన్నో..
- ఎఫ్‌ఆర్‌ఆర్‌ఓ వైఫల్యంతో ఆఫ్రికన్ల దందా

ఈనాడు, హైదరాబాద్

విశ్వనగరంగా ఎదిగేందుకు తహతహలాడుతున్న భాగ్యనగరంలో మాదకద్రవ్యాల దందా చాప కింద నీరులా విస్తరిస్తోంది. విదేశాల నుంచి గుట్టుగా దిగుమతి అవుతున్న నిషేధిత డ్రగ్స్ ఇక్కడి యువత రక్తంలోకి మత్తుగా ప్రవహిస్తోంది. రెండు ముఠాలను పట్టుకోవడం ద్వారానే సుమారు 350 గ్రాముల మాదకద్రవ్యాలు చిక్కడాన్ని బట్టి ఇదే విశదమవుతోంది. కొత్త సంవత్సరం వేడుకల నేపథ్యంలో పోలీసులు నిఘా విస్తృతం చేయడంతో ఈ ముఠాల బండారం బహిర్గతమైంది. దొరికింది కొంతేనని.. దొరకనిది చాలా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత చదువులు, వ్యాపారం పేరుతో భాగ్యనగరానికి వచ్చి అక్రమంగా మకాం వేస్తున్న కొందరు ఆఫ్రికన్లు ఇదే దందాలో తలపండిపోతున్నారు.

స్థానిక మాండలికాలతో సంభాషణ

నగరంలో సాగుతున్న మాదకద్రవ్యాల సరఫరా వెనక కీలకంగా వ్యవహరించేది కొంతమంది ఆఫ్రికన్లే. కెల్విన్ తరహాలో కొన్ని ఆరితేరిన ముఠాలు మినహాయించి మిగిలినవన్నీ దాదాపు వారి కనుసన్నల్లోనే నడుస్తాయి. సాధారణంగా భారత్‌లో గంజాయి తరహా మాదకద్రవ్యాలు మాత్రమే పండించే అవకాశముంది. అందుకే ఇక్కడికి గంజాయిని ప్రస్తుతం విశాఖ, ఒడిశా ఏజెన్సీల నుంచి దిగుమతి చేస్తూ విక్రయిస్తున్నారు. ఇదంతా ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల కోసమే ఎక్కువగా సరఫరా అవుతోంది. వారి వద్ద పెద్దగా డబ్బులుండవు కాబట్టి కేవలం రూ.150కి ఒక పాకెట్ చొప్పున విక్రయిస్తూ ముఠాలు సొమ్ము చేసుకుంటున్నాయి. కొకైన్, హెరాయిన్, ఎండీఎంఏ, అల్ప్రాజోలం, ఎంపిటమైన్ లాంటి ఖరీదైన మాదకద్రవ్యాలను విదేశాల నుంచే దిగుమతి చేస్తున్నారు. వీటిని ఇక్కడికి తీసుకురావడంలో నైజీరియా, కెన్యా, సౌత్ సూడాన్ తదితర ఆఫ్రికా దేశాల పౌరులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా నైజీరియన్లే ఎక్కువగా ఈ అక్రమ దందాలకు పాల్పడుతున్నారు. మాదకద్రవ్యాలు విరివిగా దొరికే దక్షిణ అమెరికా దేశాల నుంచి వీటిని కొరియర్ సర్వీసుల ద్వారా ఇక్కడికి దిగుమతి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆఫ్రికన్ నేరగాళ్లు దేశవ్యాప్తంగా డ్రగ్స్ దందాకు సంబంధించి నెట్‌వర్క్‌ను సృష్టించినట్లు పోలీసుల దర్యాప్తు వెల్లడిస్తోంది. తాము జరిపే సంభాషణలను పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు వీరు సరికొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. సాధారణంగా పాత నేరస్థుల చరవాణుల సంభాషణలపై దర్యాప్తు సంస్థలు నిఘా ఉంచుతాయి కాబట్టి వ్యూహాలు పన్నుతున్నారు. ఆంగ్లంలో సంభాషణలు జరిపితే పోలీసులు పసిగడతారనే ఉద్దేశంతో ఆఫ్రికన్ భాషలోని మాండలికాలను వినియోగిస్తున్నారు.



సంప్రదింపులకు పబ్బులే అడ్డాలు

కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాలను కొనుగోలు చేయటం సంపన్న వర్గాల కుటుంబాల యువతకే సాధ్యం. వీరితో సంప్రదింపులు జరిపేందుకు పబ్బులే అడ్డాలుగా మారుతున్నాయి. ఆ వర్గాల యువకులు వారాంతాల్లో పబ్బులకు వస్తారు కాబట్టి అక్కడే వారికి గాలమేస్తున్నారు. నైజీరియన్లు తరచూ అక్కడికి వెళ్తూ పాత వినియోగదారుల మధ్యవర్తిత్వంతో కొత్త వారికి మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నారు. ఈ తరహా మాదకద్రవ్యాలు ఒక్కో గ్రాముకు రూ.3000 నుంచి రూ.20వేల వరకు ధర పలికే అవకాశముండటంతో వీటిని సంపన్న తరగతి వినియోగదారులకే సరఫరా చేస్తున్నారు. వీటిని కొరియర్ సర్వీసుల ద్వారా ఇక్కడికి దిగుమతి చేస్తున్నారు. ఈ క్రమంలో ఆఫ్రికన్ నేరగాళ్లు దేశవ్యాప్తంగా డ్రగ్స్ దందాకు సంబంధించి నెట్‌వర్క్‌ను సృష్టించినట్లు పోలీసుల దర్యాప్తు వెల్లడిస్తోంది. తాము జరిపే సంభాషణలను పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు వీరు సరికొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ఆంగ్లంలో సంభాషణలు జరిపితే పోలీసులు పసిగడతారనే ఉద్దేశంతో ఆఫ్రికన్ భాషలోని మాండలికాలను వినియోగిస్తున్నారు.

చీకట్లోనే కార్యకలాపాలు

కొత్త సంవత్సరం వేడుకల సమయంలోనో, మరో ఇతర ప్రత్యేక సందర్భంలోనో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అప్పుడు మాత్రమే ఆఫ్రికన్ ముఠాల భాగోతం బహిర్గతమవుతోంది. ఇటీవల కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీసులు రెండు నైజీరియన్ల ముఠాలను పట్టుకోవడంతో 350 గ్రాముల మాదకద్రవ్యాలు లభ్యమయ్యాయి. ఈ దందా నిత్యం చాప కింద విస్తరిస్తోందని పోలీసులే అంగీకరిస్తున్నారు. సాధారణంగా నైజీరియన్లు, సూడాన్లు, కాంగోలు వ్యాపారం, ఉన్నత చదువులు, పర్యాటకం పేరుతో ఇక్కడికి వస్తున్నారు. ఆ సమయంలో తీసుకుంటున్న వీసా గడువు ముగిసినా తిరిగి వెళ్లడం లేదు. ఇక్కడే అక్రమంగా తిష్ఠ వేస్తూ ఈ దందా సాగిస్తున్నారు. వీసా గడువు ముగిసిన వెంటనే వారిని గుర్తించి పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించాల్సిన విదేశీయుల ప్రాంతీయ నమోదు కేంద్రం(ఎఫ్‌ఆర్‌ఆర్‌వో) అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. విదేశీయులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్ని రోజులుంటారు..? ఎక్కడ ఉంటారు..? తదితర వివరాలను తప్పనిసరిగా ఈ కేంద్రంలో నమోదు చేస్తారు. ఆ గడువు ముగిసిన వెంటనే వారి గురించి స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే పట్టుకొని తిరిగి వెనక్కి పంపడం(డిపోర్టేషన్) సులభమవుతుంది. కానీ అది జరగడం లేదు. మరోవైపు విదేశీయుల్ని ఏదైనా కేసులో పట్టుకుంటే డిపోర్టేషన్ కేంద్రంలోనే బందీలుగా ఉంచాల్సి ఉంటుంది. ఆ కేంద్రం ఇక్కడ లేకపోవడం వీరిని పట్టుకోవడంలో పోలీసుల నిరుత్సాహానికి కారణమవుతోంది. ఈ తరహా ప్రతిబంధకాలను అధిగమించగలిగితే డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపేందుకు ఆస్కారముంటుంది. ఆ నియంత్రణ లేకపోవడంతో నైజీరియన్ల చీకటి కార్యకలాపాలు చీకట్లోనే యథేచ్ఛగా జరిగిపోతున్నాయి.


లాకర్ గదికి చేసిన కన్నం

బ్యాంకులో చోరీకి విఫల యత్నం

రాగన్నగూడ(తుర్కయాంజాల్): దుండగులు బ్యాంకులో చోరీకి యత్నించి విఫలమయ్యారు. బ్యాంకు స్ట్రాంగ్ రూం వెనకవైపున గోడకు కన్నం వేసి చోరీకి ప్రయత్నించిన సంఘటన ఆదిభట్ల ఠాణా పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం రాగన్నగూడ వద్ద ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంకుకు ఆదివారం అర్ధరాత్రి ముగ్గురు దుండగులు వచ్చి వాచ్‌మెన్ నాగయ్యను చంపుతామని బెదిరించారు. ఇద్దరు దుండగులు వాచ్‌మెన్‌ను భవనం పైకి తీసుకెళ్లగా.. మరో దుండగుడు బ్యాంకు లాకర్ గది (స్ట్రాంగ్ రూం) వెనకాల ఉన్న గోడను సుత్తి, గడ్డపారతో పగులగొట్టి కన్నం వేశాడు. లోనికి ప్రవేశించిన దుండగుడు లాకర్‌ను సుత్తితో కొట్టి తెరిచే ప్రయత్నం చేశాడు. లాకర్ తెరుచుకోకపోవడంతో అక్కడనుంచి వెళ్లిపోయారు. సోమవారం వాచ్‌మెన్ ఇచ్చిన సమాచారం మేరకు బ్యాంకు అధికారులు అక్కడకు చేరుకుని పోలీసులకు సమాచారమిచ్చారు. సీసీ కెమెరా పుటేజీలను పరిశీలించారు. దుండగుడు ఒక్కడే బ్యాంకులోకి వచ్చినట్లు గుర్తించిన పోలీసులు క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్ సాయంతో వివరాలు సేకరించారు. ముగ్గురు దుండగులు ముసుగులు ధరించి వచ్చినట్లు వాచ్‌మెన్ పోలీసులకు వివరించారు. బ్యాంకులో ఖాతాదారుల సొమ్ము క్షేమంగా ఉండడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. బ్యాంకు డివిజినల్ మేనేజర్ కరుణాకర్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ శ్రీరామ్ ఫిర్యాదు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సైస, సిబ్బందిపై రాళ్ల దాడి

కాచిగూడ, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉన్న ఎస్సై, పోలీస్ సిబ్బందిపై రాళ్ల దాడి జరిగిన సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం... నింబోలిఅడ్డలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థి రామార్జున్ (21) వసతిగృహంలోని గదికి అమ్మాయిని తీసుకొచ్చాడని సోమవారం తెల్లవారుజామున రెండు గంటలకు పోలీసులకు సమాచారం అందింది. ఎస్సై మధు, బ్లూకోల్ట్స్ పెట్రోలింగ్ సిబ్బందితో హాస్టల్‌కు వెళ్లాడు. అక్కడ విద్యార్థులు గొడవ పడుతున్నారు. వారించడానికి వెళ్లిన ఎస్సై మధును అక్కడి నుంచి వెళ్లిపోవాలంటూ రామార్జున్ దౌర్జన్యానికి పాల్పడ్డాడు. సిబ్బందితో కలిసి వాహనంలో వెళ్లడానికి ఉద్యుక్తులవుతుండగా వారిపై రాళ్లు, వాటర్ బాటిళ్లతో దాడికి దిగారు. దీంతో ఎస్సై మధు ఫిర్యాదు చేశారు. ఎస్సై ధర్మ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అంబర్‌పేట

గోల్నాకలో కూరగాయల ధరలు

తిలక్‌నగర్, న్యూస్‌టుడే: (సోమవారం నాటివి.. కిలో రూపాయలలో) ... టమాట-7, ఆలుగడ్డ-15, వంకాయ 30, క్యాబేజీ-30, బెండకాయ-35, దొండకాయ-25, కాకరకాయ-40, బీన్స్-35, దోసకాయ-25, సొరకాయ-15, బీరకాయ-35, క్యాప్సికం-30, చామగడ్డ-35, క్యారేట్ -40, పచ్చిమిర్చి- 30, ఉల్లిగడ్డ-35, వెల్లుల్లి-50, అల్లం-40.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రామ్మోహన్‌రావుతో పూర్వ విద్యార్థులు

కాచిగూడ, న్యూస్‌టుడే: కాచిగూడలో ఆదివారం రాత్రి వాసవి పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 1983 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక చోట కలుసుకున్నారు. పాఠశాలలో చదువుకునే రోజుల్లో వారు తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల అధ్యక్షుడు పెండేకంటి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ... తమ సంపాదనలో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ప్రిన్సిపల్ సుభాషిణి గోవింధక్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కేవీ సుభాశ్, ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాస్, కోశాధికారి పవన్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులకు మోక్షం లభించేనా..?

న్యూస్‌టుడే, కాచిగూడ

- నత్తనడకన అంబర్‌పేట పైవంతెన
- మెట్రో పనుల్లో జాప్యం..

అంబర్‌పేట నియోజకవర్గంలోని పెండింగ్ అభివృద్ధి పనులు ఈ సంవత్సరంలోనైనా పూర్తవుతాయని ప్రజలు ఆశాభావంతో ఉన్నారు. నియోజకవర్గం మీదుగా వెళుతున్న జాతీయ రహదారిపై నిర్మించతలపెట్టిన అంబర్‌పేట పైవంతెనకు మూడేళ్ల క్రితమే నిధులు మంజూరైనా పనులు ముందుకు సాగడం లేదు. ఫ్లైఓవర్‌కు అవసరమైన భూసేకరణలో తీవ్ర జాప్యం జరుగుతోంది. కాచిగూడ చౌరస్తా మీదుగా వెళుతున్న మెట్రో రైలు మార్గం పనులు కూడా నత్తనడకన జరుగుతుండటం వల్ల ట్రాఫిక్ సమస్య తప్పడం లేదు. దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చేపట్టిన పనులు కూడా అసంపూర్తిగా మిగిలిపోయాయి. పైవంతెన నిర్మాణం నేపథ్యంలో వాహనదారుల రాకపోకలకు మూసీనదికి సమాంతర రహదారి నిర్మాణ పనులను కొత్త ఏడాదిలో చేపట్టనున్నారు.


మెట్రో పిల్లర్లు

రూ. 100 కోట్లు మంజూరు

202 జాతీయ రహదారిపై అంబర్‌పేట పైవంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి దశాబ్దకాలంగా పోరాటం చేస్తున్నారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫ్లైఓవర్ నిర్మాణం విషయంపై కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి మూడేళ్ల క్రితం రూ. 100 కోట్లు మంజూరు చేయించారు. కానీ పైవంతెన నిర్మాణానికి అవసరమైన భూసేకరణ జాప్యం అవుతోంది. భూసేకరణ పూర్తయితే వంతెన నిర్మాణ పనులు జరిగే అవకాశం ఉంది. 2018 సంవత్సరంలోనైనా పనులు ప్రారంభమవుతాయని ప్రజలు భావిస్తున్నారు. కాచిగూడ చౌరస్తా మీదుగా జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్) నుంచి ఫలక్‌నుమా వరకు నిర్మిస్తున్న మెట్రో రైలు మార్గంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. సుల్తాన్‌బజార్ మార్కెట్ వైభవం కనుమరుగు కానున్న నేపథ్యంలో అలైన్‌మెంట్ మార్చాలనే డిమాండ్‌తో చేపట్టిన ఆందోళనతో పనుల్లో జాప్యం జరిగింది. ప్రస్తుతం పనులు నత్తనడకన సాగుతుండటం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. ఈ సంవత్సరంలోనైనా మెట్రో పనులు పూర్తవుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.

భూగర్భ డ్రైనేజీ ..

కాచిగూడ నింబోలిఅడ్డ నుంచి లిబర్టీ వరకు 5 కిలోమీటర్ల వరకు ఏడేళ్ల క్రితం భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణం చేపట్టారు. రూ. 70 కోట్లతో చేపట్టిన ఈ పనులు అసంపూర్తిగానే మిగిలి పోయాయి. జాతీయ రహదారిపై అంబర్‌పేట పైవంతెన నిర్మాణం నేపథ్యంలో వాహనాల రాకపోకలకు వీలుగా మూసీనదికి సమాంతరంగా ఉప్పల్, రామంతాపూర్ నుంచి అంబర్‌పేట మీదుగా అలీకేఫ్ చౌరస్తా వరకు నూతన రహదారి నిర్మాణాన్ని ప్రతిపాదించారు. ఈ పనులు నూతన సంవత్సరంలో చేపట్టి పూర్తి చేయడం వల్ల ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయి.


ప్రతిపాదిత మూసీనది సమాంతర రహదారి

పనులు పూర్తిచేయడానికి కృషి



నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయడానికి కృషి చేస్తా. అభివృద్ధి పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తా. పనుల్లో జరుగుతున్న జాప్యంపై, అధికారుల నిర్లక్ష్యాన్ని ఎండగడుతా. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయడానికి పాటుపడుతా.

–జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే, అంబర్‌పేట

సన్మానం..అభినందనలు


సంజీవచారిని సన్మానిస్తున్న సంఘం నేతలు

గోల్నాక, న్యూస్‌టుడే: అంబర్‌పేట విశ్వ బ్రాహ్మణ సమైక్య సంఘం ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సంజీవచారిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఆదివారం గోల్నాక గంగానగర్‌లోని కార్యాలయంలో విశ్వ బ్రాహ్మణ సమైక్య సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌చారి, ప్రధాన కార్యదర్శి శ్రీరామాచారి, కోశాధికారి రామకృష్ణచారి, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.జైన్‌కుమార్‌చారి, ఛైర్మన్ కంది పెంటాచారి, వైస్ ఛైర్మన్ ఆనంద్‌చారి, ఉపాధ్యక్షుడు కృష్ణాచారి, కృష్ణమూర్తిచారి ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు. విశ్వ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తన వంతు తోడ్పాటును అందిస్తానని సంజీవచారి అన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు సతీశ్‌కుమార్, నాగరాజు, కృష్ణ, రాజ్‌కుమార్, స్వామి, నారాయణ, రవీందర్, శ్రీకాంత్‌చారి, ప్రశాంత్‌చారి, రమేశ్‌చారి, బాబుచారి తదితరులు పాల్గొన్నారు.

సినీనటులు కృష్ణ దంపతులకు సత్కారం


కృష్ణకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న రాంబాబు

బర్కత్‌పుర, న్యూస్‌టుడే: మహా నగర పాలక సంస్థ మాజీ ఫ్లోర్ లీడర్, ఆలిండియా సూపర్ స్టార్ కృష్ణ, మహేశ్ బాబు అభిమాన సంఘం అధ్యక్షులు దిడ్డి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం సినీనటులు కృష్ణ, విజయనిర్మ దంపతులను వారి నివాసంలో ఘనంగా సత్కరించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కృష్ణ దంపతులకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అభిమాన సంఘం నేత మల్లేశ్‌బాబు పాల్గొన్నారు.

జైస్వాల్‌గార్డెన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాలకృష్ణయాదవ్

గోల్నాక, న్యూస్‌టుడే: గోల్నాక జైస్వాల్‌గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అడ్వకేట్ బాలకృష్ణ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జైస్వాల్ గార్డెన్ సామాజిక భవనంలో బాలకృష్ణయాదవ్ అభినందన, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కాలేరు పద్మ, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ కాలేరు వెంకటేశ్ ఆయనకు అభినందనలు తెలిపారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా వల్లభాయ్, జ్ఞానేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సత్యం గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా ఈశ్వరయ్య, రవీందర్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీనివాస్‌గుప్తా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో తెరాస నేతలు లింగంగౌడ్, ఆర్‌కే బాబు, నర్సింగ్‌యాదవ్, బుచ్చిరెడ్డి, శంకర్, గోపాల్, కాలనీ పెద్దలు రామాగౌడ్, ప్రసన్నాంజనేయులు, యాదవరెడ్డి, సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.


బాలకృష్ణయాదవ్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి

గాంధీనగర్, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే డా. కె.లక్ష్మణ్ సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మూత్రవిసర్జన చేయొద్దన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలన్నారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు చంద్రశేఖర్, రమేష్, సంజయ్, ఆనంద్, లింగం, నేతలు రత్నసాయి చంద్, గోపాల్,వీఎస్‌టీ రాజు, లక్ష్మణ్‌యాదవ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల అడ్డాల వద్ద సౌకర్యాలు కల్పించండి



గుర్తింపు కార్డులను చూపిస్తున్న కార్మికులు

నల్లకుంట, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల పేరిట సంస్థలు, యజమానుల నుంచి ప్రభుత్వం వసూలు చేసిన సెస్‌తో కార్మికుల అడ్డాల వద్ద కనీస సౌకర్యాల కలిించాలని సీఐటీయూ నగర నాయకురాలు అరుణజ్యోతి డిమాండ్ చేశారు. ఆ నిధులతో అడ్డాల వద్ద శాశ్వత షెడ్ల నిర్మాణం, చలివేంద్రం, మూత్రశాలలు వంటి వాటిని సమకూర్చాలని కోరారు. సోమవారం నల్లకుంట డివిజన్‌లోని వివిధ అడ్డాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మూడున్నరేళ్లుగా కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఖర్చు పెట్టింది చాలా తక్కువని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధం లేని ప్రదేశాలు, రైల్వేస్టేషన్లు తదితర ప్రాంతాల్లో ప్రచారాలు చేయడం సరికాదన్నారు. కార్మిక శాఖ నుంచి మంజూరైన గుర్తింపు కార్డులు, సీఐటీయూ రూపొందించిన నూతన సంవత్సర కార్డులను నేతలు కార్మికులకు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు డీఎల్. మోహన్, సోమయ్య, లక్ష్మణ్, సాయి, జంగయ్య, రవి, నర్సిరెడ్డి, రాములు, వెంకన్న, ప్రేమ్, సాయిలు, సత్యం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టులు సఫలీకృతం కావాలి

రాంనగర్, న్యూస్‌టుడే: మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు నూతన సంవత్సరంలో సఫలీకృతం కావాలని కోరుకుంటున్నట్లు బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ముఠాగోపాల్ తెలిపారు. సోమవారం రాంనగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన సర్వమత ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఠా జయసింహ, మోజస్, ఆలీ, ప్రభుదాస్, శ్రీధర్‌శర్మ, శ్రీనివాస్‌గుప్తా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

73 మందిపై కేసులు


వాహనదారును పరీక్షిస్తున్న పోలీసు

కాచిగూడ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మద్యం తాగి వాహనాలను నడిపడిన వారిపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్సైలు రమణ్, రాయప్ప సిబ్బందితో రామంతాపూర్ విశాల్ మార్కెట్, అంబర్‌పేట ఆరో నంబర్ చౌరస్తాలో బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలను నడుపుతున్న 60 మంది ద్విచక్ర వాహనదారులు, 2 ఆటోలు, 11 కార్ల యజమానులు కలిపి మొత్తం 73 మందిపై కేసులు నమోదు చేశారు.

అంబర్‌పేట

అయ్యప్పస్వాముల వన భోజనాలు

గోల్నాక: గోల్నాక వీరన్నగుట్ట శివాలయం ఆవరణలో అయ్యప్పస్వాముల వన భోజనాలు జరిగాయి. సోమవారం అయ్యప్పస్వాముల బృందం తమ కుటుంబ సభ్యులతో కలిసి వన భోజనాలు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు హన్స్‌రాజ్‌నాథ్, ఎం.సతీశ్‌ముదిరాజ్, వర్కాల కృష్ణ, బాలరాజు, ఎ.సతీశ్‌కుమార్, సాయి, శ్యామ్, శరత్, పవన్‌తేజ, నితిన్, అభిలాష్, ఆంజనేయులు, వెంకటేశ్ పాల్గొన్నారు.

అధ్వాన రోడ్లతో అవస్థలు

★ ఎగుడుదిగుడు మ్యాన్‌హోళ్లతో ప్రమాదాలు

న్యూస్‌టుడే, నల్లకుంట

అధ్వాన రోడ్లతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మ్యాన్‌హోళ్లు రోడ్డుకు సమాంతరంగా లేవు. కొన్నిచోట్ల మ్యాన్‌హోళ్లు రోడ్ల కంటే ఎత్తులో, మరికొన్ని భూమిలోకి కూరుకుపోయాయి. దీంతో వాటి వల్ల వాహనదారులు రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. రహదారులకు మరమ్మతులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.


డైమండ్ టవర్స్ వెళ్లే దారిలో..

ఎక్కడెక్కడ...

డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారాయి. పాదయాత్రల సమయంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు స్పందించడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్‌లోని తిలక్‌నగర్ పెద్దగణపతి లేన్, గోల్నాక మార్కెట్ రోడ్డు, శంకరమఠం కూరగాయల మార్కెట్, డైమండ్ టవర్స్, న్యూనల్లకుంట, తిలక్‌నగర్ రైల్వే బ్రిడ్జి తదితర ప్రాంతాల్లో రహదారులు ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్నిచోట్ల మ్యాన్‌హోళ్లు రోడ్డు కంటే ఎత్తులో, మరికొన్ని చోట్ల భూమిలోకి కుంగిపోయాయి. దీనికితోడు కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయినా జీహెచ్ఎంసీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ముందుగా మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


శంకరమఠం మార్కెట్ వద్ద గుంతగా మారిన రహదారి

తరచూ ప్రమాదాలు...

గుంతలు ఉన్న రహదారుల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోళ్ల వద్ద ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడి గాయపడుతున్నారు. తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టడం లేదు. ప్రమాద తీవ్రత పెరిగితేనే సమస్యను పరిష్కరిస్తారేమోనని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో కొత్త వ్యక్తులు ఆయా ప్రాంతాల్లోని గుంతలను గుర్తించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. శంకరమఠం రహదారిలో గుంత వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానిక మార్కెట్ వ్యాపారులు తెలిపారు.

రహదారుల మరమ్మతులకు చర్యలు

– ఉపేందర్, జీహెచ్ఎంసీ ఏఈ

రహదారుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నాం. నల్లకుంటలోని చాలా ప్రాంతాల్లో రోడ్లలకు మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. మరమ్మతుల కోసం రూ. 3.70 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో పనులు చేపడుతున్నాం. ప్రస్తుతం ఒకట్రెండు ప్రాంతాల్లో పనులు కొనసాగుతున్నాయి. మరికొన్ని చోట్ల రహదారుల మరమ్మతులకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం. వాటి పంపిన తర్వాత నిధులు మంజూరు కాగానే అన్ని ప్రాంతాల్లో రోడ్లకు మరమ్మతులు చేపడుతాం.

బాకారం మల్లనస్వామి మైలపోలు కార్యక్రమం నేడు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: బాకారం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో నిర్వహించనున్న బ్రహోత్సవాల సందర్భంగా ఈనెల 2న సాయంత్రం స్వామివారికి మైలపోలు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ రెనోవేషన్ కమిటీ సభ్యుడు నల్లవెల్లి అంజిరెడ్డి, ఈవో రఘు తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మైలపోలు కార్యక్రమం అనంతరం ఒగ్గుకథ ఉంటుందన్నారు. సమావేశంలో ఎల్లుబాయి, రవీందర్‌గౌడ్, సత్యనారాయణ, రాజు, రామానందరెడ్డి, ఉర్మిళాఅంజిరెడ్డి పాల్గొన్నారు.

సహపంక్తి భోజనాలు

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలి కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు జరిగాయి. నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పరసర్పం శుభాకాంక్షలు తెలుపుకుని మురిసిపోయారు. కాలనీలోని దాదాపు 500 కుంటుంబాలు గత నాలుగేళ్లుగా కొత్త సంవత్సరం రోజున సహపంక్తి భోజనాలను ఏర్పాటుచేస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుందర్ పటాలే, కార్యదర్శి ఆర్.ఆంజనేయులు మాట్లాడుతూ... కొన్నేళ్లుగా కాలనీ వాసులంతా కలిసి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పటాలే, సత్యం, కార్యనిర్వాహణ కార్యదర్శి కమల్‌కుమార్ శర్మ, ఎం.లావణ్య గౌడ్, ఉమా పటాలే, గుర్రం జయలక్ష్మి ఆర్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల మధ్య నూతన సంవత్సర వేడుకలు


తెరాస అంబర్‌పేట నియోజకవర్గం కార్యాలయంలో ..


నెహ్రూనగర్‌లో కేకు కోస్తున్న కాలేరు పద్మ


అలీకేఫ్ చౌరస్తాలో .. పులిజగన్

గోల్నాక, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. సోమవారం తెరాస అంబర్‌పేట నియోజకవర్గ అభివృద్ధి కార్యాలయంలో పార్టీ ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి కేకు కోశారు. కార్యక్రమంలో నేతలు అరుణ్‌కుమార్‌రెడ్డి, రామారావుయాదవ్, లింగంయాదవ్, గాజులగోపాల్, ప్రదీప్‌రావు, గండికోట సత్తయ్య, శంకర్, జనార్ధన్, రమేశ్, సాయిపూర్ణతేజ, దేవి, నాగమణి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

★ నెహ్రూనగర్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో గోల్నాక కార్పొరేటర్ కాలేరు పద్మ కేకు కోశారు. కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కాలేరు వెంకటేశ్, వార్డు సభ్యులు భరత్‌రాజ్, నరేశ్, పల్లవి, నేతలు ఆశన్న, వీరస్వామి, దేవేందర్, రామకృష్ణ, రాజు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

★ అంబర్‌పేట అలీకేఫ్ చౌరస్తాలో జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో కార్పొరేటర్ పులిజగన్ కేకు కోశారు. కార్యక్రమంలో సిబ్బంది ఆదిల్, శ్రీకాంత్, తారకరాజు, శ్రీధర్, నజీర్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

గోల్నాక: సోమవారం తెరాస అంబర్‌పేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు రవీందర్‌రావు, అరుణ్‌కుమార్‌రెడ్డి, లింగారావు తదితరులు పాల్గొన్నారు.

★ అంబర్‌పేట కార్పొరేటర్ పులిజగన్, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్ కాలేరు వెంకటేశ్ తదితరులు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఆయన నివాసంలో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు తొలుపునూరి కృష్ణాగౌడ్, భాస్కర్‌గౌడ్, విశేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

★ కాచిగూడ కార్పొరేటర్ ఎక్కాల చైతన్య రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు కన్నా, శేషు, మున్నాసింగ్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

★ భాజపా గోల్నాక, అంబర్‌పేట డివిజన్ అధ్యక్షులు ఎస్.నర్సింగ్‌రావు, నాగభూషణంచారి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు ఎక్కాల నందు, సల్లా నరేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

★ తెరాస కాచిగూడ డివిజన్ నాయకుడు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్‌ను ఆయన కార్యాలయంలో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు పాట్కూరి శ్రీనివాస్, సదానంద్, నర్సింగ్‌యాదవ్, మిర్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బర్కత్‌పుర : బర్కత్‌పురలోని ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్) ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కోశారు. కార్యక్రమంలో సహాయ పీఎఫ్ కమిషనర్ కె.సుబ్రహ్మణ్యం, అధికారులు జేవీఎస్ఎస్ కుమార్, కె.వెంకటేశ్వర్లు, శ్రీలక్ష్మి, తానయ్య, శివలింగం, పీఎఫ్ ఉద్యోగ సంఘ నేత టి.లక్ష్మయ్య గంగపుత్ర తదితరులు పాల్గొన్నారు.


మంత్రి తలసానిని సన్మానిస్తున్న కాలేరు వెంకటేశ్


మంత్రి నాయినికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైతన్య


ఎమ్మెల్యే కిషన్‌రెడ్డితో భాజపా నేతలు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ


వృద్ధురాలికి దుప్పటి అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీదేవి

నల్లకుంట, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా నల్లకుంట కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం డివిజన్‌లోని గోల్నాక మార్కెట్‌లో జరిగిన కార్యక్రమంలో డివిజన్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన వృద్ధులతో కలిసి కేక్ కోశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమకు ఉన్నంతలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ వార్డు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, దుస్తుల పంపిణీ

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: నగర శుభ్రతకు పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని పద్మకాలనీ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు వుప్పుల పుల్లయ్య అన్నారు. అడిక్‌మెట్ డివిజన్‌లోని పద్మకాలనీలో సోమవారం జీహెచ్ఎంసీ సర్కిల్-15కు చెందిన 17మంది పారిశుద్ధ్య కార్మికులకు నూతన సంవత్సర కానుకగా మహిళా కార్మికులకు చీరలు, పురుషులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ.. నగరం పరిశుభ్రంగా ఉందంటే అందుకు పారిశుద్ధ్య కార్మికులే ప్రధాన కారణమన్నారు. బస్తీలు, కాలనీలు, రోడ్లపై పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తొలగించి అందంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. కార్యక్రమంలో సాయిజగన్నాథం, నవీన్‌కుమార్, రంగయ్య, వనం శంకరయ్య, ప్రకాష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ

ముషీరాబాద్: భోలక్‌పూర్ దేవునితోటలోని భవాని శంకరాలయంలో సంగిశెట్టి శ్రావణ్‌కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో గురుబ్రహ్మ సతీషన్ నాయర్ గురుస్వామి నేతృత్వంలో సోమవారం అయ్యప్పస్వామి మహా పడిపూజ వైభవంగా జరిగింది. అయ్యప్పస్వామికి అభిషేకం, అర్చన, హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

బహదూర్‌పుర

జాంసింగ్ వేంకటేశ్వరాలయానికి భక్తుల తాకిడి

మెహిదీపట్నం: చారిత్రాత్మక గుడిమల్కాపూర్ జాంసింగ్ వేంకటేశ్వరాలయం సోమవారం భక్తులతో నిండిపోయింది. శ్రీవారి దర్శనం కోసం భక్తులు ఆలయంలో బారులు తీరారు. కొత్త ఆంగ్ల సంవత్సరంలో సమాజానికి మేలు జరగాలని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆకాంక్షించారు.

గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు


శుభాకాంక్షలు తెలుపుతున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ తోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సోమవారం గవర్నర్ దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.రాజ్ నారాయణ ముదిరాజ్, పర్యావరణ వేత్త అజ్మా అన్సారి, కవి రమేశ్ గైక్వాడ్, సహకార్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎ.అశోక్‌కుమార్, తెలంగాణ యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శివకుమార్, ఎస్ఎంఎస్ ఛారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు జూపల్లి మంజుల తదితరులు గవర్నర్ దంపతులను రాజ్‌భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానం చూరగొనాలని గవర్నర్ ఈ సందర్భంగా ఆయా సంస్థల ప్రతినిధులకు సూచించారు.

మహిళలకు గ్రీటింగ్ కార్డుల పంపిణీ


గ్రీటింగ్ కార్డులతో మహిళలు, ఐద్వా ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఐద్వా హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జంగమ్మెట్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాళ్లు మహిళలకు గ్రీటింగ్ కార్డులను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా సౌత్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, కార్యదర్శి ఎం.లక్ష్మమ్మ మాట్లాడుతూ.. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారత, రిజర్వేషన్ల కోసం ఐద్వా సాగిస్తున్న పోరాటంలో మహిళలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఐద్వా నాయకురాళ్లు శారద, వీరమ్మ, డీవైఎఫ్ఐ నాయకులు కృష్ణ, రాజేష్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పటిష్ఠానికి కృషి


రుద్రభాస్కర్

చార్మినార్, న్యూస్‌టుడే: పాతబస్తీ కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్, ఏఎస్సై మిర్జా హైదర్‌బేగ్‌లకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవాపతకాలను ప్రకటించింది. సోమవారం ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. చార్మినార్ సబ్‌డివిజన్‌లోని కాలాపత్తర్ పోలీసుస్టేషన్ పరిధిలో నేరాలను అదుపు చేయడానికి ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు. ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్, ఏఎస్సై మిర్జా హైదర్‌బేగ్‌లకు పోలీసు సేవాపతకాలు లభించడం అభినందనీయమని చార్మినార్ ఏసీపీ అంజయ్య పేర్కొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఎక్కడ చూసినా... పండుగ వాతావరణమే


కేకు కోస్తున్న కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్ తదితరులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: సోమవారం పాతనగరంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. కులమతాలకు అతీతంగా పిల్లలు, పెద్దలు, మహిళలు అనే తేడా లేకుండా అందరూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం అర్ధరాత్రి కాగానే యువకులు, పిల్లలు రోడ్ల మీదకు వచ్చి ఆనందంతో కేరింతలు కొడుతూ సందడి చేశారు. బాణసంచా కాల్చి, కేకులు కోసి పంచిపెట్టారు. బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఎంఎస్‌లు, వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్‌ల ద్వారా బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యువకులు బైకులపై తిరుగుతూ సందడి చేశారు. మహిళలు వాకిళ్లలో రకరకాల ముగ్గులు వేసి ఆకర్షణీయంగా రంగులు అద్దారు. రక్షాపురం కాలనీలోని బ్యూలా చర్చి, బాలాగంజ్‌లోని అన్నమ్మ చర్చి, అరుంధతీ కాలనీలోని బాప్టిస్టు చర్చి, ఫలక్‌నుమా అంబేడ్కర్‌నగర్‌లోని బాప్టిస్టు చర్చి, జహనుమా, కంచన్‌బాగ్, హషామాబాద్ తదితర ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళీ దేవాలయం, ఉప్పుగూడ కాళికామాత దేవాలయం, రక్షాపురం ఉమామహేశ్వర స్వామి దేవాలయం, ఛత్రినాక శ్రీ లక్ష్మణేశ్వరస్వామి దేవాలయం, ఉప్పుగూడ మహంకాళీ మందిరం, హరిబౌలి అక్కన్నమాదన్న దేవాలయం తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆయా ఆలయాలు కిక్కిరిసిపోయాయి. నూతన సంవత్సరం సందర్భంగా పాతనగరంలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణమే కనిపించింది. ఏ ఇద్దరు వ్యక్తులు కలిసినా నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకోవడం కనిపించింది. చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్ తదితర పర్యాటక ప్రాంతాలు సందర్శకులతో రద్దీగా కనిపించాయి. శాంతి భద్రతల పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్లపై న్యూసెన్స్ చేసే వారిని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేశారు.



కేకు తినిపించుకుంటున్న యువతులు

కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం..

పాతనగర ప్రజలు కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గత యేడాది జ్ఞాపకాలను, అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ నూతన సంవత్సరంలో లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. పాతబస్తీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు కొత్త సంవత్సరంలోనైనా పరిష్కారం లభిస్తుందని ఆశపడుతున్నారు. గత నాలుగేళ్లుగా నత్తనడకన సాగుతున్న ఉప్పుగూడ ఆర్‌యూబీ పనులు ఈ యేడాది అయినా పూర్తయి ఆర్‌యూబీ అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నారు. జంగమ్మెట్, ఎస్పీ నగర్ ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలని ఇళ్లు లేని పేదలు, లబ్ధిదారులు ఆశపడుతున్నారు. రోడ్ల విస్తరణ, చార్మినార్ బ్యూటిఫికేషన్ పనులు పూర్తికావాలని కోరుతున్నారు. కొత్త యేడాదిలో పాతబస్తీకి మెట్రోరైల్ సౌకర్యం సమకూరాలని ఇక్కడి ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు. కొత్త సంవత్సరంలో పాతనగర ప్రజల ఆకాంక్షలు ఏ మేరకు నెరవేరుతాయో చూడాలి.

రంగవల్లులతో కొత్త ఏడాదికి స్వాగతం

కేశవగిరి, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి పాతబస్తీ చాంద్రాయణగుట్ట వాసులు రంగవల్లులతో ఘనస్వాగతం పలికారు. ఇళ్ల ముందు అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు వివిధ రకాల డిజైన్లు, వర్ణాలతో ముగ్గులు వేసి కొత్త యేడాది మొదటి రోజు జనవరి 1కి తమదైన శైలిలో స్వాగతం పలికారు. జగన్నాథస్వామి దేవాలయం వీధిలో, చాంద్రాయణగుట్ట, కుమ్మరివాడిలో తదితర ప్రాంతాలలో ఇళ్ల ముంగిళ్లు రంగవల్లులతో కళకళలాడాయి.



చిన్నారికి కేకు తినిపిస్తున్న డీసీపీ సత్యనారాయణ

ఛత్రినాక పోలీసుల ఆధ్వర్యంలో..

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఛత్రినాక పోలీసులు సోమవారం ఛత్రినాకలోని రామస్వామి గంజ్ పోలీసు అవుట్ పోస్టులో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ కె.మనోజ్ కుమార్ సిబ్బందితో కలిసి కేకు కోశారు. సిబ్బంది పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ మనోజ్‌కుమార్‌తోపాటు ఎస్ఐలు వినయ్‌కుమార్, సాయి కుమార్, మోజిరాం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చార్మినార్: చార్మినార్ పరిసర బస్తీల్లో ఆదివారం రాత్రి నూతన ఏడాది సంబరాలు సందడిగా జరిగాయి. అలిజాకోట్లలోని ఆలెహబెల్ పాఠశాలలో నూతన ఏడాది ముషాయిరా కార్యక్రమం సాగింది. అర్ధరాత్రి దాటిన అనంతరం నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ.. టపాసుల మోత వినిపించింది. చారిత్రాత్మక చార్మినార్ వద్ద ఆదివారం అర్ధరాత్రి నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ పోలీసుల తరపున చార్మినార్ ఏసీపీ అంజయ్య, చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, హుస్సేనిఆలం ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సుందర్‌తో కలిసి కేక్ కోశారు. పాతనగర ప్రజలకు దక్షిణ మండలం డీసీపీ వి.సత్యనారాయణ నూతన ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతలు పటిష్ఠంగా కొనసాగడానికి పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటారన్నారు. పాతనగరంలోని బేకరీల్లో ఆదివారం నూతన ఏడాది కేక్‌ల విక్రయాలు జోరుగా సాగాయి. శాలిబండ, అలిజాకోట్ల, మూసాబౌలిలోని బేకరీలు కేక్‌లు ఖరీదు చేసే వారితో సందడిగా కనిపించాయి.



ఆకట్టుకున్న రంగవల్లులు



సిబ్బందితో కలిసి కేకు కోస్తున్న ఇన్‌స్పెక్టర్ మనోజ్‌కుమార్

ఎగ్జిబిషన్‌కు భారీ బందోబస్తు

అబిడ్స్, న్యూస్‌టుడే: నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో సోమవారం నుంచి ప్రారంభమైన అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు బేగంబజార్ సీఐ శ్రీనివాస్‌రావు తెలిపారు. 46 రోజుల పాటు కొనసాగే ఈ ప్రదర్శన కోసం ఎగ్జిబిషన్‌లో తాత్కాలిక పోలీసు ఔట్‌పోస్ట్‌ను నెలకొల్పినట్లు చెప్పారు. మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 11 గంటల వరకు ఎగ్జిబిషన్ బయట, లోపల బందోబస్తు పటిష్ఠంగా చేపట్టినట్లు తెలిపారు.

113 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు

68 బైకులు, 20 కార్లు స్వాధీనం

చాంద్రాయణగుట్ట: నూతన సంవత్సరం రోజున ఫలక్‌నుమా ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 113 మంది మందుబాబులపై కేసులు నమోదు చేశారు. ఆదివారం రాత్రి చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, లాల్‌దర్వాజామోడ్, డీఆర్‌డీఓ, రక్షాపురం తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారితో పాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 113 మందిపై కేసులు నమోదు చేశామని ఫలక్‌నుమా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.నరేందర్‌రావు తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో 68 ద్విచక్రవాహనాలు, 20 కార్లు, 3 లారీలతోపాటు 22 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కేసులు నమోదైన వారు కోర్టుక హాజరు కావాల్సి ఉంటుందని ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రావు వెల్లడించారు. ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

చాంద్రాయణగుట్ట

జాంసింగ్ వేంకటేశ్వరాలయానికి భక్తుల తాకిడి

మెహిదీపట్నం: చారిత్రాత్మక గుడిమల్కాపూర్ జాంసింగ్ వేంకటేశ్వరాలయం సోమవారం భక్తులతో నిండిపోయింది. శ్రీవారి దర్శనం కోసం భక్తులు ఆలయంలో బారులు తీరారు. కొత్త ఆంగ్ల సంవత్సరంలో సమాజానికి మేలు జరగాలని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆకాంక్షించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఎక్కడ చూసినా... పండుగ వాతావరణమే



చిన్నారికి కేకు తినిపిస్తున్న డీసీపీ సత్యనారాయణ



కేకు కోస్తున్న కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్ తదితరులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: సోమవారం పాతనగరంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. కులమతాలకు అతీతంగా పిల్లలు, పెద్దలు, మహిళలు అనే తేడా లేకుండా అందరూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం అర్ధరాత్రి కాగానే యువకులు, పిల్లలు రోడ్ల మీదకు వచ్చి ఆనందంతో కేరింతలు కొడుతూ సందడి చేశారు. బాణసంచా కాల్చి, కేకులు కోసి పంచిపెట్టారు. బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఎంఎస్‌లు, వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్‌ల ద్వారా బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యువకులు బైకులపై తిరుగుతూ సందడి చేశారు. మహిళలు వాకిళ్లలో రకరకాల ముగ్గులు వేసి ఆకర్షణీయంగా రంగులు అద్దారు. రక్షాపురం కాలనీలోని బ్యూలా చర్చి, బాలాగంజ్‌లోని అన్నమ్మ చర్చి, అరుంధతీ కాలనీలోని బాప్టిస్టు చర్చి, ఫలక్‌నుమా అంబేడ్కర్‌నగర్‌లోని బాప్టిస్టు చర్చి, జహనుమా, కంచన్‌బాగ్, హషామాబాద్ తదితర ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళీ దేవాలయం, ఉప్పుగూడ కాళికామాత దేవాలయం, రక్షాపురం ఉమామహేశ్వర స్వామి దేవాలయం, ఛత్రినాక శ్రీ లక్ష్మణేశ్వరస్వామి దేవాలయం, ఉప్పుగూడ మహంకాళీ మందిరం, హరిబౌలి అక్కన్నమాదన్న దేవాలయం తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆయా ఆలయాలు కిక్కిరిసిపోయాయి. నూతన సంవత్సరం సందర్భంగా పాతనగరంలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణమే కనిపించింది. ఏ ఇద్దరు వ్యక్తులు కలిసినా నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకోవడం కనిపించింది. చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్ తదితర పర్యాటక ప్రాంతాలు సందర్శకులతో రద్దీగా కనిపించాయి. శాంతి భద్రతల పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్లపై న్యూసెన్స్ చేసే వారిని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేశారు.

కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం..

పాతనగర ప్రజలు కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గత యేడాది జ్ఞాపకాలను, అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ నూతన సంవత్సరంలో లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. పాతబస్తీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు కొత్త సంవత్సరంలోనైనా పరిష్కారం లభిస్తుందని ఆశపడుతున్నారు. గత నాలుగేళ్లుగా నత్తనడకన సాగుతున్న ఉప్పుగూడ ఆర్‌యూబీ పనులు ఈ యేడాది అయినా పూర్తయి ఆర్‌యూబీ అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నారు. జంగమ్మెట్, ఎస్‌పీనగర్ ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలని ఇళ్లు లేని పేదలు, లబ్ధిదారులు ఆశపడుతున్నారు. రోడ్ల విస్తరణ, చార్మినార్ బ్యూటిఫికేషన్ పనులు పూర్తికావాలని కోరుతున్నారు. కొత్త యేడాదిలో పాతబస్తీకి మెట్రోరైల్ సౌకర్యం సమకూరాలని ఇక్కడి ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు. కొత్త సంవత్సరంలో పాతనగర ప్రజల ఆకాంక్షలు ఏ మేరకు నెరవేరుతాయో చూడాలి.



కేకు తినిపించుకుంటున్న యువతులు

రంగవల్లులతో కొత్త ఏడాదికి స్వాగతం

కేశవగిరి, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి పాతబస్తీ చాంద్రాయణగుట్ట వాసులు రంగవల్లులతో ఘనస్వాగతం పలికారు. ఇళ్ల ముందు అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు వివిధ రకాల డిజైన్లు, వర్ణాలతో ముగ్గులు వేసి కొత్త యేడాది మొదటి రోజు జనవరి 1కి తమదైన శైలిలో స్వాగతం పలికారు. జగన్నాథస్వామి దేవాలయం వీధిలో, చాంద్రాయణగుట్ట, కుమ్మరివాడిలో తదితర ప్రాంతాలలో ఇళ్ల ముంగిళ్లు రంగవల్లులతో కళకళలాడాయి.

ఛత్రినాక పోలీసుల ఆధ్వర్యంలో..

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఛత్రినాక పోలీసులు సోమవారం ఛత్రినాకలోని రామస్వామి గంజ్ పోలీసు అవుట్ పోస్టులో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ కె.మనోజ్ కుమార్ సిబ్బందితో కలిసి కేకు కోశారు. సిబ్బంది పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ మనోజ్‌కుమార్‌తోపాటు ఎస్ఐలు వినయ్‌కుమార్, సాయి కుమార్, మోజిరాం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చార్మినార్: చార్మినార్ పరిసర బస్తీల్లో ఆదివారం రాత్రి నూతన ఏడాది సంబరాలు సందడిగా జరిగాయి. అలిజాకోట్లలోని ఆలెహబెల్ పాఠశాలలో నూతన ఏడాది ముషాయిరా కార్యక్రమం సాగింది. అర్ధరాత్రి దాటిన అనంతరం నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ.. టపాసుల మోత వినిపించింది. చారిత్రాత్మక చార్మినార్ వద్ద ఆదివారం అర్ధరాత్రి నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ పోలీసుల తరపున చార్మినార్ ఏసీపీ అంజయ్య, చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, హుస్సేనిఆలం ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సుందర్‌తో కలిసి కేక్ కోశారు. పాతనగర ప్రజలకు దక్షిణ మండలం డీసీపీ వి.సత్యనారాయణ నూతన ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతలు పటిష్ఠంగా కొనసాగడానికి పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటారన్నారు. పాతనగరంలోని బేకరీల్లో ఆదివారం నూతన ఏడాది కేక్‌ల విక్రయాలు జోరుగా సాగాయి. శాలిబండ, అలిజాకోట్ల, మూసాబౌలిలోని బేకరీలు కేక్‌లు ఖరీదు చేసే వారితో సందడిగా కనిపించాయి.



ఆకట్టుకున్న రంగవల్లులు



సిబ్బందితో కలిసి కేకు కోస్తున్న ఇన్‌స్పెక్టర్ మనోజ్‌కుమార్

గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్‌తోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సోమవారం గవర్నర్ దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.రాజ్‌నారాయణ ముదిరాజ్, పర్యావరణ వేత్త అజ్మా అన్సారి, కవి రమేశ్ గైక్వాడ్, సహకార్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎ.అశోక్‌కుమార్, తెలంగాణ యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శివకుమార్, ఎస్ఎంఎస్ ఛారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు జూపల్లి మంజుల తదితరులు గవర్నర్ దంపతులను రాజ్‌భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానం చూరగొనాలని గవర్నర్ ఈ సందర్భంగా ఆయా సంస్థల ప్రతినిధులకు సూచించారు.

మహిళలకు గ్రీటింగ్ కార్డుల పంపిణీ



గ్రీటింగ్ కార్డులతో మహిళలు, ఐద్వా ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఐద్వా హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జంగమ్మెట్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాళ్లు మహిళలకు గ్రీటింగ్ కార్డులను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా సౌత్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, కార్యదర్శి ఎం.లక్ష్మమ్మ మాట్లాడుతూ.. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారత, రిజర్వేషన్ల కోసం ఐద్వా సాగిస్తున్న పోరాటంలో మహిళలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఐద్వా నాయకురాళ్లు శారద, వీరమ్మ, డీవైఎఫ్ఐ నాయకులు కృష్ణ, రాజేష్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పటిష్ఠానికి కృషి



రుద్రభాస్కర్

చార్మినార్, న్యూస్‌టుడే: పాతబస్తీ కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్, ఏఎస్సై మిర్జా హైదర్‌బేగ్‌లకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవాపతకాలను ప్రకటించింది. సోమవారం ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. చార్మినార్ సబ్‌డివిజన్‌లోని కాలాపత్తర్ పోలీసుస్టేషన్ పరిధిలో నేరాలను అదుపు చేయడానికి ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు. ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్, ఏఎస్సై మిర్జా హైదర్‌బేగ్‌లకు పోలీసు సేవాపతకాలు లభించడం అభినందనీయమని చార్మినార్ ఏసీపీ అంజయ్య పేర్కొన్నారు.

ఎగ్జిబిషన్‌కు భారీ బందోబస్తు

అబిడ్స్, న్యూస్‌టుడే: నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో సోమవారం నుంచి ప్రారంభమైన అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు బేగంబజార్ సీఐ శ్రీనివాస్‌రావు తెలిపారు. 46 రోజుల పాటు కొనసాగే ఈ ప్రదర్శన కోసం ఎగ్జిబిషన్‌లో తాత్కాలిక పోలీసు ఔట్‌పోస్ట్‌ను నెలకొల్పినట్లు చెప్పారు. మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 11 గంటల వరకు ఎగ్జిబిషన్ బయట, లోపల బందోబస్తు పటిష్ఠంగా చేపట్టినట్లు తెలిపారు.

113 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు

68 బైకులు, 20 కార్లు స్వాధీనం

చాంద్రాయణగుట్ట: నూతన సంవత్సరం రోజున ఫలక్‌నుమా ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 113 మంది మందుబాబులపై కేసులు నమోదు చేశారు. ఆదివారం రాత్రి చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, లాల్‌దర్వాజామోడ్, డీఆర్‌డీఓ, రక్షాపురం తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారితోపాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 113 మందిపై కేసులు నమోదు చేశామని ఫలక్‌నుమా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.నరేందర్‌రావు తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో 68 ద్విచక్రవాహనాలు, 20 కార్లు, 3 లారీలతోపాటు 22 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కేసులు నమోదైన వారు కోర్టుక హాజరు కావాల్సి ఉంటుందని ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రావు వెల్లడించారు. ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

చార్మినార్

జాంసింగ్ వేంకటేశ్వరాలయానికి భక్తుల తాకిడి

మెహిదీపట్నం: చారిత్రాత్మక గుడిమల్కాపూర్ జాంసింగ్ వేంకటేశ్వరాలయం సోమవారం భక్తులతో నిండిపోయింది. శ్రీవారి దర్శనం కోసం భక్తులు ఆలయంలో బారులు తీరారు. కొత్త ఆంగ్ల సంవత్సరంలో సమాజానికి మేలు జరగాలని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆకాంక్షించారు.

గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ తోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సోమవారం గవర్నర్ దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ ఎం.రాజ్ నారాయణ ముదిరాజ్, పర్యావరణ వేత్త అజ్మా అన్సారి, కవి రమేశ్ గైక్వాడ్, సహకార్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎ.అశోక్‌కుమార్, తెలంగాణ యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శివకుమార్, ఎస్ఎంఎస్ ఛారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షురాలు జూపల్లి మంజుల తదితరులు గవర్నర్ దంపతులను రాజ్‌భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానం చూరగొనాలని గవర్నర్ ఈ సందర్భంగా ఆయా సంస్థల ప్రతినిధులకు సూచించారు.

మహిళలకు గ్రీటింగ్ కార్డుల పంపిణీ



గ్రీటింగ్ కార్డులతో మహిళలు, ఐద్వా ప్రతినిధులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఐద్వా హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జంగమ్మెట్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాళ్లు మహిళలకు గ్రీటింగ్ కార్డులను అందజేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఐద్వా సౌత్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, కార్యదర్శి ఎం.లక్ష్మమ్మ మాట్లాడుతూ.. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా సాధికారత, రిజర్వేషన్ల కోసం ఐద్వా సాగిస్తున్న పోరాటంలో మహిళలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఐద్వా నాయకురాళ్లు శారద, వీరమ్మ, డీవైఎఫ్ఐ నాయకులు కృష్ణ, రాజేష్, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పటిష్ఠానికి కృషి



రుద్రభాస్కర్

చార్మినార్, న్యూస్‌టుడే: పాతబస్తీ కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్, ఏఎస్సై మిర్జా హైదర్‌బేగ్‌లకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవాపతకాలను ప్రకటించింది. సోమవారం ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. చార్మినార్ సబ్‌డివిజన్‌లోని కాలాపత్తర్ పోలీసుస్టేషన్ పరిధిలో నేరాలను అదుపు చేయడానికి ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు. ఇన్‌స్పెక్టర్ రుద్రభాస్కర్, ఏఎస్సై మిర్జా హైదర్‌బేగ్‌లకు పోలీసు సేవాపతకాలు లభించడం అభినందనీయమని చార్మినార్ ఏసీపీ అంజయ్య పేర్కొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఎక్కడ చూసినా... పండుగ వాతావరణమే



కేకు కోస్తున్న కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్ తదితరులు

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: సోమవారం పాతనగరంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. కులమతాలకు అతీతంగా పిల్లలు, పెద్దలు, మహిళలు అనే తేడా లేకుండా అందరూ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం అర్ధరాత్రి కాగానే యువకులు, పిల్లలు రోడ్ల మీదకు వచ్చి ఆనందంతో కేరింతలు కొడుతూ సందడి చేశారు. బాణసంచా కాల్చి, కేకులు కోసి పంచిపెట్టారు. బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఎంఎస్‌లు, వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్‌ల ద్వారా బంధుమిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. యువకులు బైకులపై తిరుగుతూ సందడి చేశారు. మహిళలు వాకిళ్లలో రకరకాల ముగ్గులు వేసి ఆకర్షణీయంగా రంగులు అద్దారు. రక్షాపురం కాలనీలోని బ్యూలా చర్చి, బాలాగంజ్‌లోని అన్నమ్మ చర్చి, అరుంధతీ కాలనీలోని బాప్టిస్టు చర్చి, ఫలక్‌నుమా అంబేడ్కర్‌నగర్‌లోని బాప్టిస్టు చర్చి, జహనుమా, కంచన్‌బాగ్, హషామాబాద్ తదితర ప్రాంతాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. లాల్‌దర్వాజా శ్రీ సింహవాహిని మహంకాళీ దేవాలయం, ఉప్పుగూడ కాళికామాత దేవాలయం, రక్షాపురం ఉమామహేశ్వర స్వామి దేవాలయం, ఛత్రినాక శ్రీ లక్ష్మణేశ్వరస్వామి దేవాలయం, ఉప్పుగూడ మహంకాళీ మందిరం, హరిబౌలి అక్కన్నమాదన్న దేవాలయం తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆయా ఆలయాలు కిక్కిరిసిపోయాయి. నూతన సంవత్సరం సందర్భంగా పాతనగరంలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణమే కనిపించింది. ఏ ఇద్దరు వ్యక్తులు కలిసినా నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకోవడం కనిపించింది. చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్ తదితర పర్యాటక ప్రాంతాలు సందర్శకులతో రద్దీగా కనిపించాయి. శాంతి భద్రతల పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్లపై న్యూసెన్స్ చేసే వారిని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేశారు.

కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం..

పాతనగర ప్రజలు కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. గత యేడాది జ్ఞాపకాలను, అభివృద్ధిని గుర్తు చేసుకుంటూ నూతన సంవత్సరంలో లక్ష్యాలను నిర్దేశించుకున్నారు. పాతబస్తీలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు కొత్త సంవత్సరంలోనైనా పరిష్కారం లభిస్తుందని ఆశపడుతున్నారు. గత నాలుగేళ్లుగా నత్తనడకన సాగుతున్న ఉప్పుగూడ ఆర్‌యూబీ పనులు ఈ యేడాది అయినా పూర్తయి ఆర్‌యూబీ అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నారు. జంగమ్మెట్, ఎస్‌పీ నగర్ ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలని ఇళ్లు లేని పేదలు, లబ్ధిదారులు ఆశపడుతున్నారు. రోడ్ల విస్తరణ, చార్మినార్ బ్యూటిఫికేషన్ పనులు పూర్తికావాలని కోరుతున్నారు. కొత్త యేడాదిలో పాతబస్తీకి మెట్రోరైల్ సౌకర్యం సమకూరాలని ఇక్కడి ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు. కొత్త సంవత్సరంలో పాతనగర ప్రజల ఆకాంక్షలు ఏ మేరకు నెరవేరుతాయో చూడాలి.



కేకు తినిపించుకుంటున్న యువతులు

రంగవల్లులతో కొత్త ఏడాదికి స్వాగతం

కేశవగిరి, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరానికి పాతబస్తీ చాంద్రాయణగుట్ట వాసులు రంగవల్లులతో ఘనస్వాగతం పలికారు. ఇళ్ల ముందు అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు వివిధ రకాల డిజైన్లు, వర్ణాలతో ముగ్గులు వేసి కొత్త యేడాది మొదటి రోజు జనవరి 1కి తమదైన శైలిలో స్వాగతం పలికారు. జగన్నాథస్వామి దేవాలయం వీధిలో, చాంద్రాయణగుట్ట, కుమ్మరివాడిలో తదితర ప్రాంతాలలో ఇళ్ల ముంగిళ్లు రంగవల్లులతో కళకళలాడాయి.



చిన్నారికి కేకు తినిపిస్తున్న డీసీపీ సత్యనారాయణ

ఛత్రినాక పోలీసుల ఆధ్వర్యంలో..

చాంద్రాయణగుట్ట, న్యూస్‌టుడే: ఛత్రినాక పోలీసులు సోమవారం ఛత్రినాకలోని రామస్వామి గంజ్ పోలీసు అవుట్ పోస్టులో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఛత్రినాక ఇన్‌స్పెక్టర్ కె.మనోజ్ కుమార్ సిబ్బందితో కలిసి కేకు కోశారు. సిబ్బంది పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ మనోజ్‌కుమార్‌తోపాటు ఎస్ఐలు వినయ్‌కుమార్, సాయి కుమార్, మోజిరాం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చార్మినార్: చార్మినార్ పరిసర బస్తీల్లో ఆదివారం రాత్రి నూతన ఏడాది సంబరాలు సందడిగా జరిగాయి. అలిజాకోట్లలోని ఆలెహబెల్ పాఠశాలలో నూతన ఏడాది ముషాయిరా కార్యక్రమం సాగింది. అర్ధరాత్రి దాటిన అనంతరం నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ.. టపాసుల మోత వినిపించింది. చారిత్రాత్మక చార్మినార్ వద్ద ఆదివారం అర్ధరాత్రి నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ పోలీసుల తరపున చార్మినార్ ఏసీపీ అంజయ్య, చార్మినార్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, హుస్సేనిఆలం ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌సుందర్‌తో కలిసి కేక్ కోశారు. పాతనగర ప్రజలకు దక్షిణ మండలం డీసీపీ వి.సత్యనారాయణ నూతన ఏడాది శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతిభద్రతలు పటిష్ఠంగా కొనసాగడానికి పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటారన్నారు. పాతనగరంలోని బేకరీల్లో ఆదివారం నూతన ఏడాది కేక్‌ల విక్రయాలు జోరుగా సాగాయి. శాలిబండ, అలిజాకోట్ల, మూసాబౌలిలోని బేకరీలు కేక్‌లు ఖరీదు చేసే వారితో సందడిగా కనిపించాయి.



ఆకట్టుకున్న రంగవల్లులు



సిబ్బందితో కలిసి కేకు కోస్తున్న ఇన్‌స్పెక్టర్ మనోజ్‌కుమార్

ఎగ్జిబిషన్‌కు భారీ బందోబస్తు

అబిడ్స్, న్యూస్‌టుడే: నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో సోమవారం నుంచి ప్రారంభమైన అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు బేగంబజార్ సీఐ శ్రీనివాస్‌రావు తెలిపారు. 46 రోజుల పాటు కొనసాగే ఈ ప్రదర్శన కోసం ఎగ్జిబిషన్‌లో తాత్కాలిక పోలీసు ఔట్‌పోస్ట్‌ను నెలకొల్పినట్లు చెప్పారు. మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 11 గంటల వరకు ఎగ్జిబిషన్ బయట, లోపల బందోబస్తు పటిష్ఠంగా చేపట్టినట్లు తెలిపారు.

113 మందిపై డ్రంకన్ డ్రైవ్ కేసులు

68 బైకులు, 20 కార్లు స్వాధీనం

చాంద్రాయణగుట్ట: నూతన సంవత్సరం రోజున ఫలక్‌నుమా ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 113 మంది మందుబాబులపై కేసులు నమోదు చేశారు. ఆదివారం రాత్రి చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా, లాల్‌దర్వాజామోడ్, డీఆర్‌డీఓ, రక్షాపురం తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారితో పాటు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 113 మందిపై కేసులు నమోదు చేశామని ఫలక్‌నుమా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.నరేందర్‌రావు తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో 68 ద్విచక్రవాహనాలు, 20 కార్లు, 3 లారీలతోపాటు 22 ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కేసులు నమోదైన వారు కోర్టుక హాజరు కావాల్సి ఉంటుందని ఇన్‌స్పెక్టర్ నరేందర్‌రావు వెల్లడించారు. ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

కంటోన్మెంట్

మోండా మార్కెట్‌లో కూరగాయల ధరలు

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: (సోమవారం నాటి ధరలు) టమాట 8, వంకాయ 20, బెండ 40, పచ్చిమిర్చి 30, క్యాలీఫ్లవర్ 30, క్యాబేజి 20, క్యారెట్ 40, దొండ 30, ఆలు 15, ఉల్లి 40, సొరకాయ 15, బీన్స్ 30, చిక్కుడు 40, దోస 20, బీర 40, కాకరకాయ 30, బీట్‌రూట్ 40, చామగడ్డ 40, కందగడ్డ 40, కీరా 20, క్యాప్సికం 40, మునగకాయ 15, ఉల్లిపోరక 40, నిమ్మకాయ 10, అల్లం 60, వెల్లుల్లి 80.

కంటోన్మెంట్, న్యూస్‌టుడే

★ **సమస్య:** ఆరో వార్డు పరిధిలోని మధుపలా ఎన్‌క్లేవ్‌లో పలువురు ఓటర్ల పేర్లు కొత్తగా రూపొందించిన ఓటరు జాబితాలో గల్లంతయ్యాయి.

- రవీందర్‌రెడ్డి, మధుపలా ఎన్‌క్లేవ్

☞ **సమాధానం:** మధుపలా ఎన్‌క్లేవ్‌కు సంబంధించిన ఓటరు జాబితాను పరిశీలించి, ఓటర్ల పేర్లు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకుంటాం.

- పరశురాం, కంటోన్మెంట్ ఎన్నికల విభాగం అధికారి

కళాశాలలో నీటి కొరత..!

- ఇబ్బందుల్లో విద్యార్థినులు
- తరగతి గదుల లేమితోనూ సమస్యలు



కళాశాల ఆవరణలో చదువుకుంటున్న విద్యార్థినులు



కళాశాల భవనం ఆవరణలో ట్యాంకు వద్ద నీరు పట్టుకొంటున్న విద్యార్థినులు

మారేడుపల్లి, న్యూస్‌టుడే

వెస్ట్‌మారేడుపల్లిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల. అక్కడి విద్యార్థినులు తాగునీటి కొరతతో అల్లాడుతున్నారు. సుమారు 1,200ల మంది విద్యార్థినులున్నారు. సరిపడ తరగతి గదుల లేక తప్పని పరిస్థితుల్లో కళాశాల ఆవరణలో కూర్చుని చదువులు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొంది. ఇలా తరగతి గదుల లేమి.. తాగునీటి ఇబ్బందులకు తోడు పురాతన భవనాల్లో చదువులు కొనసాగిస్తున్న విద్యార్థినులు, విద్యా బోధన చేస్తున్న అధ్యాపకులు నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ఆయా సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించినా ఫలితం లేకుండా పోయిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సుదూర ప్రాంతాల నుంచి..

సుమారు 40 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ కళాశాలలో ప్రస్తుతం 1,200 మంది పేద విద్యార్థినులు చదువుతున్నారు. అడ్డగుట్ట, మారేడుపల్లి, అల్వాల్, రసూల్‌పూరా, చింతల్, జగద్గిరిగుట్ట, బాలాజీనగర్ తదితర ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తున్న విద్యార్థినులు చదువులు కొనసాగిస్తున్నారు. కళాశాలలో మధ్యాహ్న భోజనం చేసి మరీ చదువుకుంటున్నారా విద్యార్థినులు. వారి తల్లిదండ్రులు కూలీ పనులు, చిన్నా చితక పనులు చేసి తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులను చేయాలని కళాశాలకు పంపుతున్నారు. అయితే కళాశాలలోని సమస్యల మధ్య చదువులు కొనసాగించాల్సి రావడంపై విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలోని మొత్తం ఎనిమిది తరగతి గదులు ఏ మాత్రం సరిపోవడంలేదు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు షిఫ్టుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. కళాశాలలో ప్రస్తుతం ఉన్న గదులు శిథిల స్థితిలో ఉన్నాయి. గతంలో వర్షాల వేళ ప్రిన్సిపల్ గది కప్పు కూలింది. గదుల్లో నీరు చేరుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

ఒకటే మంచినీటి డబ్బా..

కళాశాల మొత్తానికి ఒకే మంచినీటి డబ్బా ఉంది. సమీపంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిల్లల కోసం కంటోన్మెంట్ బోర్డు నుంచి రోజూ వచ్చే మంచి నీటి ట్యాంకర్‌లోని పావు వంతు నీటిని కళాశాలకు సరఫరా చేస్తున్నారు. దీంతో ఆ నీరు సరిపడక విద్యార్థినులు ఇళ్ల నుంచి సీసాల్లో నీటిని తెచ్చుకొని నెట్టుకు వస్తున్నారు. గతంలో మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ అందించిన నీటి శుద్ధి యంత్రం మరమ్మతులకు గురై మూలన పడింది. ఇటీవల కాలంలో ఎన్‌టీపీసీ అధికారులు కళాశాల మైదానంలో బోరుబావిని తవ్వించారు. త్వరలో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారని అధ్యాపకులు తెలిపారు.

రవికుమార్‌కు డాక్టరేట్ ప్రదానం



రవికుమార్

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: ఉస్మానియా విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో రవి కుమార్ డాక్టరేట్ సాధించారు. ప్రొ. మల్లికార్జున్‌రెడ్డి, డా. వి. శ్రీకాంత్ సంయుక్త పర్యవేక్షణలో 'కస్టమర్ సర్వీస్ ఎవాల్యుయేషన్ ఇన్ ఇండియన్ బ్యాంకింగ్ సెక్టార్' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని అధికారులు ఆయనకు పీహెచ్‌డీని ప్రదానం చేస్తున్నట్లు ప్రకటించారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన ఆయనను ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, సహ విద్యార్థులు అభినందించారు.

కాలమానిని ఆవిష్కరణ



కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జి.సాయన్న

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: కంటోన్మెంట్ ఐదో వార్డు పరిధి కాకాగూడ, గృహలక్ష్మి కాలనీలో ఎమ్మెల్యే జి.సాయన్న వాసవి సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2018 కాలమానినిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాయన్న సంఘం సభ్యులకు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయ కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, తెలుకుంట సతీష్‌కుమార్, శ్రీనివాస్, పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం



పోలీసు అధికారులతో డీసీపీ సుమతి

రెజిమెంటల్‌బజార్ : నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి ఉత్తర మండలం డీసీపీ సుమతి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్రవేశ ద్వారం వద్ద కేకు కోశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అందరికి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా ఉత్తర మండలం డీసీపీ సుమతి, అదనపు డీసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాట్లు చేపట్టారు. కార్యక్రమంలో గోపాలపురం ఏసీపీ శ్రీనివాసరావు, ఏసీపీ నర్సింగ్‌రావు, గోపాలపురం, చిలకలగూడ సీఐ శ్రీధర్, శ్రీనివాస్, ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

మద్యం మత్తుదించిన పోలీసులు



వాహనదారుడిని పరీక్షిస్తున్న మారేడుపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సర వేళ ప్రమాదాలు నివారించేందుకు నగర పోలీస్ కమిషనర్ ఆదేశాలతో ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీలలో పలువురు వాహనదారులు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. దీంతో వారి వాహనాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. డిసెంబరు 31 రాత్రి మహంకాళి, మారేడుపల్లి, గోపాలపురం, తిరుమలగిరి ట్రాఫిక్ పోలీసులు ఆయా ప్రాంతాల్లో సోమవారం తెల్లవారు జాము మూడు గంటల వరకు ఏసీపీ వెంకటరమణ నేతృత్వంలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. 189 మంది మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రాజు, ఇన్‌స్పెక్టర్లు మాజీద్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఆయా ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. పట్టుబడిన మందుబాబులకు బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ చేపట్టిన అనంతరం కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

వివిధ ఠాణాల పరిధిలో..

కంటోన్మెంట్: నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉత్తర మండలం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. బోయిన్‌పల్లి, కార్ఖానా, తిరుమలగిరి, మారేడుపల్లి తదితర ఠాణాల పరిధిలో తిరుమలగిరి, మారేడుపల్లి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ల పరిధిల్లోని ప్రధాన చౌరస్తాలలో పికెట్లు ఏర్పాటు చేశారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 77 మందిని గుర్తించి వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేశారు. ఈనెల 4న న్యాయస్థానంలో హాజరుపరుస్తామని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

ఏఐసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్‌ను కలిసిన నాయకులు



కొప్పుల రాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీగణేశ్

కంటోన్మెంట్, న్యూస్‌టుడే: ఏఐసీసీ ఎస్సీ సెల్ ఛైర్మన్ కొప్పుల రాజును సోమవారం దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో టీపీసీసీ కార్యదర్శి శ్రీగణేశ్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ నేతలు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొప్పుల రాజును సత్కరించారు.

జీఆర్పీ ఎస్సై నాగేశ్వర్‌రెడ్డికి పదోన్నతి



సి.నాగేశ్వరరెడ్డి

రెజిమెంటల్‌బజార్, న్యూస్‌టుడే: సికింద్రాబాద్ జీఆర్పీ ఎస్సైగా పనిచేస్తున్న సి.నాగేశ్వర్‌రెడ్డికి ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి లభించింది. ఆయనను అంబర్‌పేట్ పీటీసీ ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టనున్నారు. సికింద్రాబాద్ జీఆర్పీ ఠాణా ఎస్సైలు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. 2007లో పోలీస్‌శాఖలో చేరిన నాగేశ్వర్‌రెడ్డి సైబరాబాద్ పరిధిలోని మల్కాజ్‌గిరి, బాలానగర్, శంషాబాద్, మహబూబ్‌నగర్, సికింద్రాబాద్ జీఆర్పీ ఠాణాల్లో ఎస్సైగా పనిచేశారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

లాలాపేట: తార్నాక డివిజన్‌లోని లాలాపేటలో గురుస్వామి సదానందం ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్పస్వామి పడిపూజ నిర్వహించారు. పడిపూజలో పీసీసీ కార్యదర్శి బండ చంద్రారెడ్డి పాల్గొని పూజలు చేశారు.

ఎంఎస్ఎఫ్ గోడపత్రిక ఆవిష్కరణ

అడ్డగుట్ట: ఎస్సీ వర్గీకరణ విషయంలో భాజపా మోసపూరిత వైఖరిని అవలంబిస్తూ, మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చేస్తోందని ఎంఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌ఛార్జి కొంగరి శంకర్ మాదిగ ఆరోపించారు. సోమవారం అడ్డగుట్ట బాబు జగ్జీవన్‌రామ్ భవనంలో ఎంఎస్ఎఫ్ గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వర్గీకరణ లేకపోవటం వల్లే మాదిగ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. మెడిసిన్, ఇంజినీరింగ్ సీట్లలో తీవ్ర అన్యాయం జరుగుతోందని వివరించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేతలు యాదగిరి, జోగు దశరథ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి రాజకీయ శిక్షణ తరగతులు



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న విద్యార్థులు

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణలో మాదిగ విద్యార్థులకు రాజకీయ శిక్షణ తరగతులను ఈ నెల 6, 7 తేదీలలో నిర్వహించనున్నట్లు ఎంఎస్ఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త కొల్లూరి వెంకట్ అన్నారు. ఈ మేరకు శిక్షణ తరగతుల గోడపత్రికను సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఆత్మగౌరవం, అభివృద్ధి, అధికారం అనే నినాదాలతో కార్యకర్తలకు, విద్యార్థులకు రాజకీయ అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ తరగతులను నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్నట్లు వెంకట్ వివరించారు. కార్యక్రమంలో కొంగరి శంకర్, అలెగ్జాండర్, చందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్షుడిని కలిసిన తెదేపా నాయకులు

బౌద్ధనగర్, న్యూస్‌టుడే: తెదేపా జిల్లా అధ్యక్షుడు ఎం.ఎన్ శ్రీనివాస్‌ను సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఆయా డివిజన్లలోని పార్టీ పరిస్థితిని ఆయనకు వివరించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వల్లూరపు శ్రీనివాస్, తార్నాక డివిజన్ అధ్యక్షుడు గండికోట విజయ్‌కుమార్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

కంటోన్మెంట్

అల్వాల్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్: (సోమవారం నాటి ధరలు) : టమోట 9, వంకాయలు 13, బెండకాయలు 35, పచ్చిమిర్చి 31, కాలీఫ్లవర్ 31, క్యాబేజీ 15, క్యారెట్ 48, దొండకాయలు 23, ఆలు 13, ఉల్లి 38, సొరకాయ 15, పొట్లకాయ 11, బీన్స్ 25, గోరుచిక్కుడు 38, చిక్కుడు 38, దోసకాయ 18, బీరకాయ 38, కాకరకాయ 28, చామగడ్డ 40, కీర 13, క్యాప్సికం 28,



సంబురాలలో భాజపా నేతలు



శ్రీపాండురంగస్వామి ఆలయంలో చినజీయర్ స్వామి బృందం



గణపతి ఆలయ కాలమానినిలు ఆవిష్కరిస్తున్న వరేష్ తదితరులు



మంత్రి పద్మారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న బోర్డు సభ్యులు, నేతలు



మంచి కలలు ఆశ్రమంలో అనాథ పిల్లలతో గాంధీ ఆసుపత్రి వైద్యుల బృందం

అంబరాన్నంటిన సంబరాలు

కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రాంతాలలో ప్రజలు, పార్టీల నేతలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. కేకులు కోసి సంబరాలు జరుపారు. కాలమానినిలను ఆవిష్కరించారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దీంతో ఆలయాలు, చర్చిల వద్ద సందడి వాతావరణం దర్శనమిచ్చింది. నేతలు శ్రేణులతో కలిసి వేడుకలు నిర్వహించుకొని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.

– జోన్ బృందం



కాలమానినిలు ఆవిష్కరిస్తున్న సర్వే సత్యనారాయణ



కేకు కోస్తున్న ఎమ్మెల్యే సాయన్న తదితరులు



బోర్డు సభ్యులతో కలిసి కేకు కోస్తున్న రామకృష్ణ

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

జాంబాగ్, న్యూస్‌టుడే: 11 కె.వి. హిందీనగర్, గోషామహల్ రోడ్డు, ఫీల్‌కాన, మోజాంజాహి మార్కెట్, శివకుమార్‌లాల్ పోలీసు స్టేడియం తదితర విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల మధ్య విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవీ.. రజ్జాక్‌పుర, గోషామహల్ పోలీసు క్వార్టర్సు, మాలకుంట, హిందీనగర్, జలమండలి కార్యాలయం, చాక్నావాడీ, భారత్ మెటల్ వర్క్స్, ఫీల్‌ఖాన, అజీజ్ ప్లాజ, రంగాచారీ లేన్, సిద్దిఅంబర్ బజార్, ప్రేమ్ ప్లాజ, బీఎన్‌ఆర్ కాంప్లెక్సు, అజీజ్‌పుర, గోషామహల్ ఏసీపీ కార్యాలయం, గోషామహల్ రోడ్డు, బేగంబజార్ దూద్‌ఖాన, శ్మశాన వాటిక లేన్, దుర్గా కాంప్లెక్సు, మోజాంజాహి మార్కెట్, సీనా హోటల్, రిజిస్ట్రారు కార్యాలయం, సబా ఎస్టేట్, ఎస్‌ఎల్‌ఎన్ కాంప్లెక్సు, అమర్‌నాథ్ అపార్ట్‌మెంట్, స్రావన ఆసుపత్రి, వెంకటేశ్వర కాలనీ.

ఎగ్జిబిషన్‌కు భారీ బందోబస్తు: సీఐ

అబిడ్స్: నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానంలో సోమవారం నుంచి ప్రారంభమైన అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు బేగంబజార్ సీఐ శ్రీనివాస్‌రావు తెలిపారు. 46 రోజులపాటు కొనసాగే ఈ ప్రదర్శన కోసం ఎగ్జిబిషన్‌లో తాత్కాలిక పోలీసు ఔట్‌పోస్టును నెలకొల్పినట్లు చెప్పారు. మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 11 గంటల వరకు ఎగ్జిబిషన్ బయట, లోపల బందోబస్తు పటిష్ఠంగా చేపట్టినట్లు తెలిపారు. ఇద్దరు సీఐలు, పది మంది ఎస్సైలు, రెండు వందల మంది కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది ఎగ్జిబిషన్ బందోబస్తులో పాల్గొంటున్నారని వివరించారు. ముఖ్యంగా ఎగ్జిబిషన్ లోపలికి ప్రవేశించే అజంతా గేట్, గాంధీభవన్ గేట్, మాలకుంట గేట్‌తోపాటు వీఐపీల గేట్ల వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు నిర్వహించి లోపలికి పంపించడం జరుగుతుందన్నారు. జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో సందర్శకుల వాహనాలకు ఉచిత పార్కింగ్ వసతిని కల్పించడం జరిగిందని తెలిపారు. షీ బృందాలు, క్రైమ్ పార్టీ సిబ్బంది ఎగ్జిబిషన్‌లో ఉంటారని తెలిపారు. భరోసా స్టాల్ ద్వారా ఎగ్జిబిషన్ సందర్శకులకు అవగాహన కల్పించనున్నారు.

ట్రాఫిక్ పోలీసులకు చిక్కిన మందుబాబులు

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే: ఓ వైపు నూతన సంవత్సర వేడుకలు జోరుగా సాగుతుంటే... మరోవైపు మద్యం సేవించి వాహనాలు నడిపిన మందుబాబుల ఆట కట్టించారు ట్రాఫిక్ పోలీసులు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం మత్తులో రోడ్లపై ఎలాంటి గొడవలు, ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా జంట కమిషనరేట్‌ల పరిధిలో ప్రత్యేక డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తూర్పుమండలం పరిధిలోని సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో 127 మంది మందుబాబులు చిక్కారు. ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మునావర్‌అలీ నేతృత్వంలో ఎస్సైలు పాపయ్య, గోవిందు స్వామి సిబ్బందితో కలిసి రంగ్‌మహల్, కోఠి, బ్యాంక్‌స్ట్రీట్, రాంకోఠి, డీఎంహెచ్‌ఎస్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము వరకు డ్రైవ్‌ను కొనసాగించారు. ఆయా ప్రాంతాల్లో మొత్తం 127 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మునావర్ అలీ తెలిపారు.

అరుణారెడ్డికి సిబ్బంది వీడ్కోలు

అబిడ్స్, న్యూస్‌టుడే: అబిడ్స్ ఎంజే మార్కెట్‌లోని కెనరా బ్యాంకు శాఖలో అధికారిణిగా సేవలందిస్తూ వచ్చిన వై.అరుణారెడ్డి గ్రూప్-1 పరీక్షల్లో ఎంపీడీఓగా ఉద్యోగం సాధించారు. ఘట్‌కేసర్‌లో నియమితులయ్యారు. దీంతో కెనరా బ్యాంకు అధికారులు, సిబ్బంది సోమవారం ఆమెను బ్యాంకు ఆవరణలో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. బ్యాంకు సీనియర్ మేనేజరు నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఆమెను సత్కరించారు. ఇసాక్, కేవీ ప్రసాద్, కాంతకుమారి, పద్మావతీ, జి. ఇందిర, శేఖర, నారాయణ తదితరులు పాల్గొన్నారు. గ్రూప్-1 ఉద్యోగం సంపాదించి ఎంపీడీవోగా కొత్త ఉద్యోగ జీవతం ప్రారంభిస్తోన్న అరుణారెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బ్యాంకు ఉద్యోగులు ఆకాంక్షించారు.

తెలుగును పరిరక్షించుకోవాలి

నారాయణగూడ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని తెలుగు భాషా పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించడంపై పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ హర్షం ప్రకటించారు. తెలుగు భాషా సాహిత్యం, సంస్కృతి మరింత ఉజ్వలంగా పరిఢవిల్లడానికి తెలుగు వర్సిటీ సమున్నత వేదిక కావాలని ఆకాంక్షించారు.

మిన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

సుల్తాన్‌బజార్, న్యూస్‌టుడే:

సుల్తాన్‌బజార్ పరిసర ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు మిన్నంటాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని అందరూ సందడి చేశారు. సుల్తాన్‌బజార్, కోఠి, రాంకోఠి, కందస్వామిలేన్, హనుమాన్‌టేక్డీ, బొగ్గులకుంట, ఇసామియాబజార్, గుజరాతీగల్లి, చౌధరీబాగ్, కుత్బిగూడ, ట్రూప్‌బజార్, తుల్జాగూడ, గౌలిగూడ, బ్యాంక్‌స్ట్రీట్, గాడీఖానా తదితర ప్రాంతాలన్నీ నూతన సంవత్సర వేడుకలతో కళకళలాడాయి. ఆదివారం రాత్రి 12 గంటలు దాటాక ఒక్కసారిగా జనం వీధులు, రోడ్లపైకి చేరుకుని హ్యాపీ న్యూ ఇయర్ నినాదాల మధ్య కేకులు కోస్తూ సందడి చేశారు. పలు ప్రాంతాల్లోని వీధులు, భవనాలపై డీజేలు ఏర్పాటు చేసుకుని యువతీ, యువకులు డ్యాన్స్‌లు చేస్తూ హోరెత్తించారు. యువకులు ద్విచక్రవాహనాలపై తిరుగుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు, యువతులు తమ ఇళ్ల ముంగిళ్లను రంగు రంగుల రంగవళ్లులతో ముస్తాబు చేయడంతో వీధులన్నీ రంగులమయంగా మారాయి. పటిష్ఠమైన పోలీసు బందోబస్తు మధ్య వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి.



కేక్ కోస్తున్న జిగ్నేష్ జోషి తదితరులు

ప్రగతి మహావిద్యాలయంలో...

హనుమాన్ టేక్డీలోని ప్రగతి మహావిద్యాలయ డిగ్రీ, పీజీ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో జరిగిన వేడుకల్లో శ్రీగుజరాతీ ప్రగతి సమాజ్ గౌరవ కార్యదర్శి జిగ్నేష్ జోషి ముఖ్యఅతిథిగా హాజరై సమాజ్ ప్రతినిధులతో కలిసి కేక్ కోసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ గోపాల్ పటేల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. వై.కృష్ణమోహన్ నాయుడు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు, ఎన్‌సీసీ అధికారి లెఫ్ట్‌నెంట్ డా. టి.పి.సింగ్, సమాజ్ కోశాధికారి అంబాలాల్ పటేల్, సంయుక్త కార్యదర్శి అరవింద్ పటేల్, సభ్యులు ఘన్‌శ్యాం పటేల్, సరితా తివారీ, సుధాలత జైశ్వాల్, జ్యోత్స్న ఆస్తానాతోపాటు కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన ఆలయాలు...

నూతన సంవత్సర తొలి రోజు కావడంతో సోమవారం పరిసర ప్రాంతాల్లోని ప్రధాన దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కొత్త సంవత్సరం తొలి రోజు కుటుంబసమేతంగా ఆలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొనడంతో తెల్లవారుజాము నుంచే ఆలయాలన్నీ కళకళలాడాయి. రాంకోఠిలోని శ్రీశక్తిగణపతి, శ్రీసీతారామాంజనేయ మందిరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. కందస్వామిలేన్‌లోని శ్రీషిరిడీ సాయిబాబా దేవాలయం, ఇసామియాబజార్‌లోని శ్రీసంతోషిమాతా దేవాలయం, శ్రీలక్ష్మినర్సింహస్వామి దేవాలయం, బడీచౌడి సంతోషిమాతా ఆలయం, చాదర్‌ఘట్‌లోని దేవాలయాన్నీ ప్రత్యేక పూజలు, అభిషేకాలతో కిటకిటలాడాయి.

దళితులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కాలమానినిని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ముఖేష్‌సింగ్, లక్ష్మీనారాయణ

బేగంబజార్, న్యూస్‌టుడే: దళితుల అభ్యున్నతి కోసం తెలంగాణ సర్కారు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని గోషామహల్ కార్పొరేటర్ ముఖేష్‌సింగ్ పేర్కొన్నారు. దివంగత కొమ్ము సుకన్య జ్ఞాపకార్థం ఆమె తల్లిదండ్రులు కొమ్ము లక్ష్మీనారాయణ, నర్సుబాయి ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. సోమవారం ఉదయం జుమ్మెరాత్‌బజార్, అంబేడ్కర్ సేవా సంఘం సామాజిక భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖేష్‌సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దివంగత కొమ్ము సుకన్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేద మహిళలకు చీరలను ఉచితంగా పంపిణీ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ముద్రించిన 2018 కాలమానినిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలమానినిలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో బస్తీ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు అడ్డాకుల నర్సింగ్, యు.రాజేశ్, ప్రతినిధులు యు.వెంకటేశ్, జగ్దీశ్, ఎం.లక్ష్మీనారాయణ, సూరి, ఎస్. నర్సింగ్, ఎ.కిషన్, చుడీబజార్ హరిజన సేవక మండలి అధ్యక్ష, కార్యదర్శులు వి.జి.జ్ఞానేశ్వర్, ఎం.ధర్మేందర్, ఎం.యాదగిరి, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

పేద రోగులకు పండ్లు పంపిణీ

ఉస్మానియా ఆసుపత్రి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఉస్మానియా ఆసుపత్రిలోని పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, ఆర్‌ఎంఓ డాక్టర్ మొహ్మద్ రఫీ, జూనియర్ వైద్యులతో కలిసి సోమవారం ఆసుపత్రిలోని ఓపీ భవనం, కులీకుతుబ్‌షా, పాత భవనంలోని పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రోగులు సత్వరమే కోలుకుని ఇంటికి వెళ్లాలని, అందుకు అవసరమైన వాతావరణం కల్పించడంతోపాటు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఉస్మానియా ఆస్పత్రిని అభివృద్ధి చేసేందుకు ఉన్నతాధికారుల సహకారంతో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఉస్మానియా సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్, పక్కన ఆర్‌ఎంవో డాక్టర్ రఫీ

గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు



గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్న నరేందర్ యాదవ్, గౌతంజైన్

బేగంబజార్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని టీపీసీసీ కార్యదర్శి జి.నరేదందర్ యాదవ్ ఆధ్వర్యంలోని ఆ పార్టీ నేతల బృందం గవర్నర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం ఉదయం బేగంబజార్ ఛత్రి వద్ద నుంచి బృందంగా బయల్దేరి వెళ్లి రాజ్‌భవన్‌లో గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు ఎ.గౌతంజైన్, నేతలు సంతోష్ సింగ్, అభిషేక్ యాదవ్, అమాన్ యాదవ్, హనుమంతు యాదవ్, రమ్యకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గన్‌ఫౌండ్రి: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని జాతీయ ఓసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలోని బృందం రాష్ట్ర గవర్నర్ నరసింహన్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియచేసింది. ఈ సందర్భంగా గవర్నర్ దంపతులకు జ్ఞాపిక బహూకరించారు. నూతన సంవత్సరంలో తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో పయనించేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.



గవర్నర్ దంపతులకు జ్ఞాపిక అందచేస్తున్న కరుణాకర్‌రెడ్డి

ఎర్రగడ్డ రైతుబజారులో కూరగాయల ధరలు


అమీర్‌పేట: (ఇవి సోమవారం నాటి ధరలు) టమోటా 11, నల్ల వంకాయ 13, పొడుగు వంకాయ 15, బెండ 35, పచ్చిమిర్చి 29, బజ్జి మిర్చి 31, క్యాప్సికం 39, పచ్చకాకర 28, తెల్లకాకర 19, పందిరిబీర 31, బీర 19, క్యాబేజ 13, క్యారెట్ 50, దొండ 25, గుండుబీన్స్ 25, గింజ చిక్కుడు 38, చిక్కుడు 13, గోకరకాయ 31, కీరా 11, దోస 18, బీట్‌రూట్ 20, ఉల్లి 38, ఆలు 13, చామ 25, మొరంగడ్డ 20, కంద 19, గోబీ 31, సొర 15, పొట్లకాయ 8, అరటి.

జూబ్లీహిల్స్

ఫెహ్మీకేర్ ఆసుపత్రిలో రేపు ఉచిత వైద్య శిబిరం

యూసుఫ్‌గూడ: యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ తాహీర్‌విల్లా కాలనీలో గల ఫెహ్మీకేర్ ఆసుపత్రిలో బుధవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకురాలు డాక్టర్ ఎల్. ఫెహ్మీదాబాను తెలిపారు. బుధవారం ఉదయం 7గం. నుంచి వైద్యులు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కోలాహలంగా 'నూతన' వేడుకలు



ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సోమవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలను తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు నియోజకవర్గ నాయకులున్నారు.

షేక్‌పేట, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అర్ధరాత్రి దాటే వరకూ కోలాహలంగా, ఆటపాటతో సందడిగా సాగాయి. షేక్‌పేట బస్తీ పరిసర కాలనీల్లో యువకులు ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేసి నృత్యాలు, ఆటపాటల మధ్య నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సోమవారం ఏడాది తొలి రోజు కావడంతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. షేక్‌పేట శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయం, సాయిబాబా ఆలయం, ఓయూ కాలనీ వేంకటేశ్వరాలయం, రామాలయం, శివాలయం, ద్వారకానగర్ కాలనీలోని హనుమాన్ ఆలయాలను కాలనీ వాసులు దర్శించుకొని పూజలు చేశారు.



కార్యకర్తలకు కేకు తినిపిస్తున్న ఉపమేయర్



ఎమ్మెల్యేకు కేకు తినిపిస్తున్న కార్పొరేటర్ సంజయ్‌గౌడ్

జూబ్లిహిల్స్: జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గానికి చెందిన తెరాస నాయకులు, ప్రజలు సోమవారం ఆయన కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకొని ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాగంటి కేకును కోయగా యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ సంజయ్‌గౌడ్ కేక్‌ను ఎమ్మెల్యేకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

స్థానికులంతా ఒక్కటిగా చేరి..

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం వేడుకలను ఆదివారం రాత్రి స్థానికులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా అపార్ట్‌మెంట్స్‌లలో నివాసితులందరు ఒకచోటచేరి వేడుకలను జరిపారు. ఆదివారం రాత్రి వరకు హోటళ్లు, బేకరీలు, ఇతర వాణిజ్య సముదాయాల వద్ద సందడి కనిపించింది. యూసుఫ్‌గూడలోని మొదటిపటాలం ప్రాంగణంలో గల ఓపెన్ ఎయిర్ థియేటర్ ప్రాంగణంలో నివాసితులందరూ కలిసి వేడుకలను నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ వై. శ్రీనివాస్‌రావు కొత్త సంవత్సరం సందర్భంగా కేకును కోసి పంచిపెట్టారు. కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బెటాలియన్ ప్రాంగణంలో కేకును కోస్తున్న కమాండెంట్ శ్రీనివాస్‌రావు

నిమ్స్‌మేలో ఉల్లాసంగా.. ఉత్సాహంగా...



నిమ్స్‌మేలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

రహ్మత్‌నగర్: ప్రకృతి వనరుల సద్వినియోగంలో జలాలు, ఇంధన వనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని నిమ్స్‌మే డైరక్టర్ డా. సంజయ్ చతుర్వేది అన్నారు. యూసుఫ్‌గూడ చెక్‌పోస్టులోని జాతీయ సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల సంస్థ (నిమ్స్‌మే)లో నూతన సంవత్సరం-2018ని పురస్కరించుకొని 'సేవ్ వాటర్- సేవ్ ఎనర్జీ' పేరిట కార్యక్రమం నిర్వహించారు. చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. డైరక్టర్ సంజయ్ మాట్లాడుతూ.. నూతన లక్ష్యాలను నిర్దేశించుకొని ఈ ఏడాది చక్కటి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో సీఏఓ రోహిణి, బిపిన్ చౌదరి, సీనియర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



గోవర్ధన్‌రెడ్డి, కవితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

యూసుఫ్‌గూడ: ఆంగ్ల నూతన సంవత్సరం, తెరాస నాయకులు మన్నె గోవర్ధన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా వెంకటేశ్వకాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో శ్రీనగర్‌కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, న్యాయవాది ప్రసన్నకుమార్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

నేతలకు శ్రేణుల అభినందనలు..



మాజీఎంపీ అంజన్‌కుమార్‌యాదవ్‌తో కాంగ్రెస్ శ్రేణులు

రహ్మత్‌నగర్: క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎంపీ ఎం. అంజన్‌కుమార్ యాదవ్ కోరారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని మాజీ కార్పొరేటర్ బండపల్లి చంద్రమ్మ ఆధ్వర్యంలో డివిజన్ శ్రేణులు సోమవారం అంజన్‌కుమార్‌ను, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

గనామస్ బుద్ధిమాంద్యుల కేంద్రంలో...



కేకు కోస్తున్న బుద్ధిమాంద్య బాలలు

బోరబండ: నూతన సంవత్సర వేడుకలను బోరబండలోని గిఫ్ట్ ఎ నీడ్ అండ్ మేక్ ఎ స్మైల్ (గనామస్) బుద్ధిమాంద్యుల పునరావాస కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వినాయకరావునగర్‌లోని కేంద్రంలో జరిగిన వేడుకల్లో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి బుద్ధిమాంద్య బాలలు కేక్‌ను కోసి సందడి చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల సమాఖ్య ఖైరతాబాద్ మండల విభాగం అధ్యక్షుడు జాల నరేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. బుద్ధిమాంద్యులకు ఉచిత సేవలందిస్తున్న గనామస్ వంటి సంస్థలకు స్థలాన్ని కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంస్థ వ్యవస్థాపకురాలు మదినేని కల్యాణి మాట్లాడుతూ ఈ బాలలకు సమాజంలో సమాన గుర్తింపు ఉండాలని కోరారు. ఓపికతో నేర్పితే వీరు అన్నిపనులు చేయగలరని పేర్కొన్నారు. కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా బాలలకు పలువురి సౌజన్యంతో కేక్, చాక్లెట్లు, బిస్కెట్లతో పాటు పుస్తకాలు అందజేశారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, గనామస్ ప్రతినిధులు చీరాల రామకృష్ణ, టి. రవిచంద్ర పాల్గొన్నారు.

బస్తీల్లో సదుపాయాల కల్పనకు కృషి..



శ్రీరామ్‌నగర్‌లో కేకును కోస్తున్న కార్పొరేటర్ షఫి

రహ్మత్‌నగర్, న్యూస్‌టుడే : పేదల బస్తీల్లో సదుపాయాలను కల్పించడమే నూతన సంవత్సరం లక్ష్యంగా ముందుకుసాగుతామని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ ఎంఏ షఫి తెలిపారు. సోమవారం శ్రీరామ్‌నగర్‌లోని జరిగిన కార్యక్రమంలో వార్డు, ఏరియా సభ్యులతో కలిసి కేక్ కోశారు. డివిజన్‌లోని బస్తీల్లో కొత్తగా వరదకాలువల ఆధునికీకరణ చేపట్టనున్నట్లు వెల్లడించారు.

హెచ్‌ఎఫ్‌నగర్ ఫేజ్-2లో మెట్ల నిర్మాణం, క్వారీ స్థలాల్లో సామాజిక కల్యాణ మండపం, క్రీడాస్థలం, పాఠశాల నిర్మాణం చేపట్టేందుకు వీలుగా ప్రతిపాదనలు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస డివిజన్ అధ్యక్షుడు ఇక్బాల్, అడవయ్య, వార్డుసభ్యులు మేఘన పద్మ, ధనూజా, సమద్, అహ్మద్, ముఖీమ్, నాగరాజు, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

తెరాసలో పలువురు విద్యార్థుల చేరిక



తెరాసలో చేరిన విద్యార్థులతో ఎమ్మెల్యే మాగంటి

జూబ్లీహిల్స్: శ్రీనగర్‌కాలనీ డివిజన్‌కు చెందిన పలువురు విద్యార్థులు సోమవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో తెరాసలో చేరారు. దాదాపు వంద మంది విద్యార్థులు పార్టీలో చేరినట్లు విద్యార్థి విభాగం నాయకులు హర్షవర్ధన్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేస్తున్న అభివృద్ధి పనులు, నియోజకవర్గ ప్రజలతో ఆయనకున్న సత్సంబంధాల నేపథ్యంలో తామంతా పార్టీలో చేరుతున్నట్లు విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో తెరాస డివిజన్ అధ్యక్షులు జహీర్, జావిద్, మాధవి, శ్రీను, శ్రీనివాస్‌యాదవ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మనోహర్

విన్నర్స్ స్పోర్ట్స్ క్రీడా పోటీలు

వెంగళ్‌రావునగర్: వెంగళ్‌రావునగర్ డివిజన్ పరిధి కృష్ణకాంత్ పార్కులో విన్నర్స్ స్పోర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో సోమవారం పరుగు పందెం, లాంగ్‌జంప్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కిలారి మనోహర్ అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండాలంటే ఆటల్లో రాణించాలన్నారు. అండర్-10, అండర్-14, అండర్-18 విభాగాలకు చెందిన 70 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన వారికి కార్పొరేటర్ మనోహర్, అథ్లెట్ ఆఫ్ ఇండియా మాస్టర్ అనిల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అకాడమీ ప్రతినిధులు రమణగౌడ్, సాంబరాజు, విద్యానంద్ పాల్గొన్నారు.



కేకు కోస్తున్న చిన్నారులు

జూబ్లీహిల్స్

పెట్రోలు, డీజిల్‌ను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురావాలి



షేక్‌పేట నాలా చౌరస్తా వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం

షేక్‌పేట: పెట్రోలు, డీజిల్‌లను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురావాలని తెలంగాణ ఆటో రిక్షా డ్రైవర్స్, ట్రాలీ యూనియన్ నగర శాఖ అధ్యక్షుడు ఎ.భిక్షపతి యాదవ్ డిమాండ్ చేశారు. వాటిని జీఎస్‌టీ పరిధిలోకి తేవాలంటూ చేపట్టిన లక్ష సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన షేక్‌పేట నాలా చౌరస్తా వద్ద సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ విపణిలో ముడిచమురు ధరలు భారీగా తగ్గుతున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం రోజురోజుకూ ధరలు పెంచుతూ రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారి నడ్డివిరుస్తోందని ఆరోపించారు. కార్యదర్శి ఆర్.మల్లేష్ మాట్లాడుతూ జీఎస్‌టీ పరిధిలోకి తీసుకొస్తే ఇంధనాల ధరలేకాక నిత్యావసరాలు దిగి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. యూనియన్ షేక్‌పేట అధ్యక్షుడు మనోజ్‌కుమార్, నాయకులు పరమేశ్, మల్లేష్, నర్సింగ్‌రావు, చందు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి

బోరబండ: అభివృద్ధి పనులను జాప్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని ఉపమేయర్ ఎం.డి.బాబా ఫసియుద్దీన్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. బోరబండ ప్రధాన రహదారిపై చేపట్టిన నాలా విస్తరణ పనులను సోమవారం పరిశీలించిన ఆయన నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేలా చూడాలన్నారు. పనులు పూర్తయితే వర్షాకాలంలో రహదారిపై నీరు నిలిచి ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు.

కాలమానిని ఆవిష్కరించిన ఎంపీ కేకే

బంజారాహిల్స్: బంజారాహిల్స్ డివిజన్‌కు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన 2018 కాలమానిని కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రూపొందించారు. సోమవారం బంజారాహిల్స్‌లోని కార్పొరేటర్ నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ కె.కేశవరావు చేతులమీదుగా దీనిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాసనమండలి వైస్‌ఛైర్మన్ నేతి విద్యాసాగర్ పాల్గొన్నారు. కేకే మాట్లాడుతూ, బంజారాహిల్స్ డివిజన్ అభివృద్ధిలో తన సహకారం ఉంటుందన్నారు. నేతి విద్యాసాగర్ మాట్లాడుతూ కార్పొరేటర్ కృషిని ప్రశంసించారు. విజయలక్ష్మి మాట్లాడుతూ, కార్పొరేటర్‌గా ఎన్నికైన రెండేళ్లలో డివిజన్‌లో విరివిగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెరాస నేతలు శ్రీనివాసగౌడ్, విజయ్‌కుమార్, ముర్తుజా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బోరబండ - గండిమైసమ్మ మధ్య బస్సులు నడపాలి

బోరబండ, న్యూస్‌టుడే: బోరబండ ప్రాంతం నుంచి రోజూ ఎంతోమంది వివిధ పనుల నిమిత్తం గండిమైసమ్మ ప్రాంతానికి వెళ్లేందుకు చాలా అవస్థలె పడుతున్నారు. నేరుగా బస్సుసౌకర్యం లేనందున ఇబ్బందులు తప్పడంలేదని స్థానికులు వాపోతున్నారు. బోరబండ నుంచి గండిమైసమ్మకు వెళ్లేందుకు మూడు, నాలుగు బస్సులు మారాల్సి వస్తోందని, ఇన్ని బస్సుల్లో ప్రయాణించి కళాశాలకు నిర్ణీత సమయంలో చేరుకోలేకపోతున్నామని విద్యార్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కాలేజీ బస్సులో పిల్లలను పంపాలంటే వాటి ఛార్జీలు విపరీతంగా ఉంటున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బోరబండ నుంచి నేరుగా గండిమైసమ్మకు వరకు బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

కోల్‌కతాలో పరిశోధన గ్రంథం ఆవిష్కరణ

నారాయణగూడ: కోల్‌కతాలోని జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో జరిగిన 78వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ ముగింపు సమావేశంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్యులు పెద్దారపు చెన్నారెడ్డి రచించిన 'రెడ్డి స్మృతి-ఎక్స్‌ప్లోరింగ్ ది ఇండియన్ పాస్ట్' అనే పరిశోధన గ్రంథాన్ని చరిత్రకారులు, ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ పూర్వ అధ్యక్షులు ఆచార్య ఇర్ఫాన్ హబీబ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రొ.కె.ఎం.శ్రీమాలి, ప్రధాన కార్యదర్శి ఇష్రత్ అలీ తదితరులు హాజరై చెన్నారెడ్డి చేసిన ప్రయత్నాన్ని అభినందించారు.



PACKERS & MOVERS

Peacock Pac & Move Loc & All D2D. 24/7 DSNR: 24048555 KP: 9959789555 MADAPUR: 9000456555 AMPT: 64539555 'B' VJA, VSP, GNT, NEL, ONG, MUM, BNG, DEL

HOME TUTIONS

B.S.Home Tutions VI-XII. All C.B.S.E/ I.C.S.E. All Boards. Inter, IIT, J.E.E, NEET, Chemistry, Phy, Maths, ✆ 9912639222/ 9848591739

CVR Mathematics Provides All Subjects in Classes I-X, Inter, Eamcet, IIT B.Tech. Welcome Tutors ✆ 7842227986 / 7842527986

HEALTH CARE

వెంట్రుకలు ఊడిపోవడం, పేనుకొరుకుడు, చంద్రు, సోరియాసిస్, పేళ్ళు,ఈడిద, పొట్టిజుట్టు, బ్యూటి, చర్మ, ఒబిసిటి, కీళ్ళు,కండరాల, మనోవ్యాధులు, ఛైల్డ్ సైకాలజి క్లీనిక్ స్త్రీ/పు ✆ 9848447148

AYURVEDIC

స్వాస్థ్య ఆయుర్వేదిక్ సెంటర్ కేరళ పంచకర్మ ట్రీట్‌మెంట్ ట్రైనింగ్, కోర్స్ మరియు Govt Approved ✆ 9246173748/ 7799198851

PHYSIOTHERAPY

అనుభవజ్ఞులైన డా॥రఘు & డా॥ నీలురఘు గార్లచే పక్షవాతం, మూతివంకర, కీళ్ళనొప్పులు, TKR, CP, మొ॥ ప్రత్యేకమైన ఫిజియోథెరఫీ వైద్యం. మా వృద్ధాశ్రమంలో చేరినవారికి ఉచితముగా ఫిజియోథెరపి చేయబడును. Sahaya Physio & Oldage Home. ✆ 9010388844 / 9063124384

సాయి రన్యత ఫిజియో థెరపి క్లినిక్ డా॥ L.V. Siva Reddy గారిచే బ్యాక్, నెక్, భుజాల నొప్పులు, Paralysis, TKR & ACL మొ॥ Laser థెరపి కలదు. ✆ 9700719727/ 48526777, 20% సీనియర్ సిటిజన్స్.

PEST CONTROL

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

Reddorkins Pest Control: కాక్రోచ్‌జెల్ రూ. 499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్‌రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనేటీగలు, దోమలు . ✆ 9989956152

ASTROLOGY

Sri Agasthiyar Bhrigunadi & Astrology Beside Bata Nizampet(V) www.agasthiyarbhrigunadi.com ✆ 9652007674 / 8008994154

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

TAILORING

ప్రజ్ఞశ్రీ ఇన్సిట్యూట్ ఫ్యాషన్‌డిజైనింగ్ బోటిక్ మేనేజ్‌మెంట్ టైలరింగ్, కిడ్స్‌వేర్, మగ్గంవర్క్స్, పెయింటింగ్ నేర్పబడును. మెట్రో బ్యాక్‌సైడ్, మూసాపేట్ ✆ 7306465277

TV REPAIR

LCD, LED T.V మీఇంటివద్దనే రిపేరు Samsung, LG, Sony, V.Con, Philips, Sansui Spl: Pannel Repairs ✆ 7893501636 / 8801121373

OLD AGE HOME

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

అంజన్న హోంకేర్/ నర్సింగ్ & బేబీకేర్ సర్వీసెస్. వృద్ధులు, మంచానున్న వారికి 12/24 గం॥ మీ ఇంటివద్ద ఉండి సేవలు చేయుటకు ANM, GNM, B.Sc నర్సులు, ఆయమ్మలు, వార్డ్ బాయ్స్‌ను పంపగలము. కూకట్‌పల్లి. ✆ 9133833544/ 9000967963/ 9959933359/ 9704161063. www.anjannahomecare.in

డాక్టర్లతో with మెడిసిన్స్ "శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్ వారికి 24 గం॥ కేర్ హబ్సిగూడ, తార్నాక. సంప్ర: 9949362765.

బ్రాహ్మణ వృద్ధాశ్రమం మనవృద్ధులు ఏదోఒకచోట చేరడంవల్ల సంస్కృతి ఆచారాలకు నష్టం బ్రాహ్మణత్వానికి ప్రమాదం. బ్రాహ్మణాశ్రమంలో చేర్పించి జాతిగౌరవం కాపాడండి ✆ 9348393485

భగవాన్ ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9133702211/ 9133652211/ 9133762211/ 9133742211

రమ్య హోంకేర్: మంచాన ఉన్న పేషెంట్లకు, వృద్ధులకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి పనివారిని పంపగలం. ✆ 7093431444/ 7032747888

SOFA REPAIR

S.K. Sofa Repair at your Door Step all types of Sofa Italian, Malasian Rick Liners repair & low Cost Ph: 9912252987/8978782831

Famous: మీఇంటి వద్దనే అన్నిరకాల సోఫాలు, ఇటాలియన్ మలేషియన్ కుషన్స్ రిపేరు చేస్తాం. సిటిలో 12 బ్రాంచీలు ✆ 9652416732/ 9885062480

SECONDS SALE

హౌజ్, ఆఫీస్, హోటల్ ఫర్నిచర్ అల్యూమినియం, ఇత్తడి, ఐరన్, స్రాప్, A/C బ్యాటరీస్, గ్లాసెస్, అల్యూమినియం పార్టీషన్స్, ప్లైవుడ్ స్రాఫ్, అల్మారాలు కొంటాం. అసద్ 9618100927.

A/c, బ్యాటరీలు, UPS, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ ఉడెన్ హాస్టల్, హౌస్, హోటల్, గ్లాస్, పెఉడ్, ఐరన్ స్క్రాప్, ఐరన్ అలమార, డోర్స్, 8686271616

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కార్వాన్

జాంసింగ్ వేంకటేశ్వరాలయానికి భక్తుల తాకిడి

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా చారిత్రాత్మక గుడిమల్కాపూర్ జాంసింగ్ వేంకటేశ్వరాలయం భక్తులతో నిండిపోయింది. శ్రీవారి దర్శనం కోసం భక్తులు ఆలయంలో బారులు తీరారు. అర్చనలు అభిషేకాలు జరిపించారు. కొత్త ఆంగ్ల సంవత్సరంలో సమాజానికి మేలు జరగాలని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆకాంక్షించారు. ఆలయ ఈఓ మహేందర్‌రెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నూతన సంవత్సర పూజలతో ఆలయాలు కళకళ


దర్బార్ మైసమ్మ ఆలయంలో యోగిరాజ్‌సింగ్ పూజలు


నల్లపోచమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు


భక్తులతో కిటకిటలాడుతున్న రంగనాథస్వామి దేవాలయం

కార్వాన్, న్యూస్‌టుడే: 2018 నూతన సంవత్సరానికి కార్వాన్ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. కొత్త సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని సోమవారం కార్వాన్‌లోని చారిత్రాత్మక, ప్రసిద్ధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో ఆలయాలు కళకళలాడాయి. చారిత్రాత్మక దర్బార్ మైసమ్మ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఆలయ ఛైర్మన్ అమర్‌సింగ్‌తో పాటు కాంగ్రెస్ నాయకుడు యోగిరాజ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. సాయి బాబా మందిరంలో జరిగిన పూజల్లో ఆలయ ముఖ్య ప్రతినిధులు బుర్రావేణుగౌడ్, శ్రీధర్ గౌడ్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు. రాంసింగ్‌పురాలోని పురాతన నల్లపోచమ్మ ఆలయంలో జరిగిన పూజల్లో స్థానిక ప్రముఖులు ద్విజ్వర్‌సింగ్, కరణ్‌సింగ్, ఎం.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. కార్వాన్ మహంకాళి, తాళ్ల గడ్డ అన్నపూర్ణమ్మ, ఆంజనేయస్వామి, మల్లన్న, గిర్కపల్లి రాధాకృష్ణాలయం, జిర్రా సంకట విమోచనాంజనేయ, ఆర్యసమాజ్ ద్వాదశ జ్యోతిర్లింగం తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. టప్పాచబుత్ర అంబేడ్కర్‌నగర్‌లోని చర్చిల్లో శాంతిప్రార్థనలు జరిగాయి. ఉదయం నుంచే భక్తుల రద్దీ పెరిగింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మహిళలు లోగిళ్ల ముందు రంగు రంగుల ముగ్గులు వేశారు. అన్ని వర్గాల ప్రజలూ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకొంటూ సంతోషం పంచుకున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం అర్ధరాత్రి వరకూ వేచి ఉన్న యువకులు సరిగ్గా 12 గంటలకు కేక్‌లు కత్తిరించి టపాకాయలు కాలుస్తూ, మిఠాయిలు పంచుకొని కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. మరోవైపు ఎలాంటి అపశృతులు దొర్లకుండా టప్పాచబుత్ర పోలీసులు బందోబస్తు నిర్వహించారు.


జాంసింగ్ ఆలయంలో భక్తులు


న్యూగంగానగర్‌లో పూజలు అందుకుంటున్న జగన్మాత

శ్రీరంగనాథుడి సేవలో తరించిన భక్తజనం

జియాగూడ: 2018 నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో జియాగూడలోని చారిత్రాత్మక రంగనాథస్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. నూతన సంవత్సర వేళ పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామివారి సేవలో తరించారు. స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకూ ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా దేవస్థానంలో ఈనెల 2వ తేదీన నమ్మాళ్వార్ పరమపద ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపక ట్రస్టీలు ఎస్.టి.చారి, శృంగారం శేషాచార్యులు, అర్చకులు రాజగోపాలాచార్యులు, బద్రీచార్యులు తెలిపారు.


కేక్ కోస్తున్న జగ్నేష్ జోషి తదితరులు


అంబేడ్కర్‌నగర్ చర్చిలో ఏసు ప్రార్థనలు


సాయిబాబా మందిరంలో నూతన సంవత్సర పూజలు


జాఫర్‌గూడలో ముగ్గులు వేస్తున్న మహిళలు

సంక్షేమ సంఘాల కృషి అభినందనీయం


కాలమానిని ఆవిష్కరిస్తున్న అమర్‌సింగ్, రామ్మోహన్

కార్వాన్, న్యూస్‌టుడే: స్థానిక సమస్యల పరిష్కారంతోపాటు అనేక కార్యక్రమాల్లో సంక్షేమ సంఘాల కృషి అభినందనీయమని దర్బార్ మైసమ్మ ఆలయ ఛైర్మన్ టి.అమర్‌సింగ్ అన్నారు. కార్వాన్‌లోని హనుమాన్‌స్ట్రీట్ సంక్షేమ సంఘం వారి 2018 కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అమర్‌సింగ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, సంస్కృతీసంప్రదాయాల పరిరక్షణతోపాటు విద్య, వైద్య తదితర అనేక సేవా కార్యక్రమాల్లో సంక్షేమ సంఘం చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు సంక్షేమ సంఘాలతోపాటు అందరి సహకారం కావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు యోగిరాజ్‌సింగ్, హనుమాన్‌స్ట్రీట్ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ప్రమోద్‌కుమార్, ముత్యాల భాస్కర్‌తోపాటు ప్రేమాచారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెరాస ఆధ్వర్యంలో సంబురాలు


కోస్తున్న కార్పొరేటర్ మిత్రకృష్ణ తదితరులు

జియాగూడ, న్యూస్‌టుడే: జియాగూడలోని వార్డు అభివృద్ధి కార్యాలయంలో సోమవారం కార్పొరేటర్ మిత్రకృష్ణ నేతృత్వంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కార్పొరేటర్ మిత్రకృష్ణ నూతన సంవత్సర కేక్ కోసి పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో జియాగూడ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ నూతన యేడాదిలో జియాగూడను అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెరాస వార్డు కమిటీ ప్రతినిధి పి.ముకుంద్‌రావు, సాయికన్నా, రాఖేష్, మనోజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి స్కూల్‌లో వేడుకలు

జియాగూడ, న్యూస్‌టుడే: జియాగూడలోని కృష్ణవేణి ట్యాలెంట్ హైస్కూల్‌లో సోమవారం 2018 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ప్రిన్సిపల్ బి.వెంకట్‌రెడ్డి, భాజపా జియాగూడ డివిజన్ అధ్యక్షులు బి.శివకుమార్‌యాదవ్ నూతన సంవత్సర కేక్ కోసి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 2018 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపల్స్ అమిత, వికాస్‌చంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కేక్ కోస్తున్న ప్రిన్సిపల్ బి.వెంకట్‌రెడ్డి, విద్యార్థులు

అయ్యప్పస్వామి అంబారీ ఊరేగింపు


అంబారీపై అయ్యప్పస్వామి ఊరేగింపు

జియాగూడ: భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం జియాగూడలో అంబారీపై అయ్యప్పస్వామి ఊరేగింపును కనుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప సేవా సమితి ఛైర్మన్ జమాల్‌పూర్ మహేష్‌జీ గురుస్వామి, మారుతీరాజ్ గురుస్వాముల నేతృత్వంలో ఏర్పాటు చేసిన అంబారీ ఊరేగింపు సబ్జిమండిలోని చారిత్రాత్మక గంగాపరమేశ్వరి దేవాలయం వద్ద ప్రారంభమై జియాగూడ పుర వీధుల్లో కొనసాగింది. 2జె బస్టాండ్, జోషివాడి, న్యూగంగానగర్, నవోదయనగర్, కుల్సుంపురా, కేశవస్వామినగర్, బల్దియా కాలనీ, సంజయ్‌నగర్, డోర్‌బస్తీ, ఇందిరానగర్, దుర్గానగర్, వెంకటేశ్వరనగర్, భీమ్‌నగర్, లక్ష్మీనర్సింహనగర్, నీల్‌కంఠ్‌నగర్, రంగనాథ్‌నగర్ తదితర ప్రాంతాల మీదుగా సాగిన ఊరేగింపునకు వాడవాడలా భక్తులు ఘనస్వాగతం పలుకుతూ నీరాజనాలు పలికారు. కేరళ సాంప్రదాయ వాయిద్యాలు.. మాలధారులైన అయ్యప్పస్వాముల నృత్యాలు.. కాగడాల ప్రదర్శన, దేవతామూర్తుల వేషధారణలతో ఈ ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం అయ్యప్పస్వామి మహా పడిపూజ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో జియాగూడ కార్పొరేటర్ మిత్రకృష్ణ, తెరాస జియాగూడ ఇన్‌ఛార్జి డి.వి.ఎస్.రాజు, వార్డు కమిటీ ప్రతినిధి పి.ముకుంద్‌రావు పాల్గొన్నారు.

దాడి కేసులో రౌడీషీటర్, అనుచరులు అరెస్టు

పరారీలో మరో ఇద్దరు


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ అశోక చక్రవర్తి

మెహిదీపట్నం, న్యూస్‌టుడే: దాడి కేసులో రౌడీషీటర్, అతని అనుచరులను లంగర్‌హౌస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడిలో పాల్గొన్న మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. లంగర్‌హౌస్ ఠాణాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసిఫ్‌నగర్ ఏసీపీ అశోక చక్రవర్తి, ఇన్‌స్పెక్టర్ అంజయ్య వివరాలు వెల్లడించారు. లంగర్‌హౌస్, డిఫెన్స్‌నగర్‌కు చెందిన సయ్యద్ జమీన్ అలియాస్ అమ్మూ(56)పై 1993 నుంచి లంగర్‌హౌస్ ఠాణాలో రౌడీషీట్ నమోదై ఉంది. డిఫెన్స్ కాలనీకి చెందిన అబ్దుల్ హకీం ఖాన్ వద్ద అమ్మూ రూ.20 వేలు అప్పుగా తీసుకున్నాడు. అప్పు తిరిగి చెల్లింపు విషయంలో ఇద్దరి మధ్య గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో డిసెంబరు 28న రౌడీషీటర్ అమ్మూ అతని అనుచరులు, బంధువులు సయ్యద్ ఇమ్రాన్(24), మహ్మద్ గౌస్(31), మహ్మద్ కరీం(19), జాహెద్ ఖాన్ అలియాస్ ఇలియాస్(19), మహ్మద్ అబ్దుల్ కరీం అలియాస్ జునేద్, షేక్ అల్తాఫ్‌తో కలిసి అబ్దుల్ హకీం ఇంటిపై దాడి చేశాడు. హాకీ స్టిక్స్, రాడ్స్, కర్రలతో ఇంట్లోకి చొరబడి బీభత్సం సృష్టించారు. ఇంట్లోని ఫర్నీచర్, గృహోపకరణాలు ధ్వంసం చేశారు. సీసీ కెమెరాలను పగులగొట్టారు. బీరువాలో దాచిపెట్టిన రూ.80 వేల నగదు, బంగారు ఆభరణాలు తస్కరించి పరారయ్యారు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రధాన నిందితుడు అమ్మూ, అతని అనుచరులు సయ్యద్ ఇమ్రాన్, మహ్మద్ గౌస్, మహ్మద్ కరీం, జాహెద్‌ఖాన్‌ను అరెస్టు చేశారు. దాడికి ఉపయోగించిన హాకీస్టిక్స్, రాడ్స్, కర్రలు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులు మహ్మద్ అబ్దుల్ కరీం, షేక్ అల్తాఫ్‌లు పరారీలో ఉన్నారు.

కూకట్‌పల్లి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నసమారాధన

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రగతి వారి ఆధ్వర్యంలో సోమవారం కూకట్‌పల్లి బాలాజీనగర్‌లోని ఆలంబన పేద, అనాథ పిల్లల పాఠశాలలో అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు సత్యవోలు రాంబాబు, రాజశేఖర్‌రెడ్డి, ధరణేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ప్రసాద్, పాఠశాల నిర్వాహకురాలు డి.శిరీష తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణంలో.. మరో అడుగు ముందుకు!



బాలానగర్ ప్రధాన రహదారిలో పారిశ్రామికవాడ గేటు ముందు విస్తరించిన భాగం



మరోవైపు విస్తరించిన భాగంవద్ద ఏర్పాటుచేసిన బారికేడింగ్, బోర్డు

- రహదారి విస్తరణకు శ్రీకారం
- మొదటివిడతలో 150మీటర్ల మేర పనులు
- బాలానగర్ రోడ్డు మొదలైన కసరత్తు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే

వంతెన నిర్మాణంపై జరుగుతున్న ప్రచారానికి అధికారులు తెర దించారు. శంకుస్థాపన నుంచి మొన్నటివరకు అసలు పనులు మొదలవుతాయా.. లేదా? అన్నదానిపై అనేక అనుమానాలు తలెత్తాయి. వంతెన నిర్మాణాన్ని కూడా కుదించాలన్న డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో తర్జనభర్జన జరుగుతోందన్న ప్రచారం వినిపించింది. ఈ తరుణంలో.. రోడ్డు విస్తరణ ఎంత జరుగుతుందన్నది ప్రస్తుతానికి పక్కనపెడితే పనులను వెంటనే ప్రారంభించాలన్న ఆలోచనతో అధికారులు ముందుకొచ్చారు. అవకాశం ఉన్న ప్రాంతంలో ముందుగా రహదారిని విస్తరించి పనులు మొదలుపెట్టి ప్రజల్లో అపోహలు, అనుమానాలను తొలగించాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగా ఇప్పటికే రోడ్డు విస్తరణకు శ్రీకారం జరిగింది. మొదటిదశలో కొంతమేర భవనాలను కూల్చకుండానే విస్తరించే అవకాశం ఉండటంతో అందులో ఈ పనులు చేపట్టారు. మొత్తంగా బాలానగర్ వంతెన నిర్మాణంలో భాగంగా అధికారులు మరో అడుగు ముందుకేశారని చెప్పాలి.

బాలానగర్ ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్య దృష్ట్యా వంతెన నిర్మాణానికి ప్రభుత్వం ముందుకొచ్చిన విషయం తెలిసిందే. గతేడు మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ఆర్భాటంగా శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పరిణామాలు వంతెన నిర్మాణంపై అనుమానాలను రేకెత్తించాయి. నిధులు లేవని ఒకసారి.. పనులు మొదలయ్యేది అనుమానమని మరోసారి.. డిజైన్ మార్పు జరుగుతుందని.. ఇలా పలు రకాలుగా ప్రచారం జరుగుతూ వచ్చింది. వీటిపై అధికారులు కూడా పెద్దగా స్పందించకపోవడంతో ప్రజల్లో అనుమానాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో రోడ్డు విస్తరణకు ఇప్పటికే 200అడుగులకు మార్కింగ్ చేయగా.. దాన్ని 150కి కుదించాలన్న డిమాండ్ మరింతగా పెరిగింది. దీనిపై సమాలోచన జరుగుతుందని, పనులకు దీనికి సంబంధంలేదని వెంటనే నిర్మాణ పనులు మొదలుపెట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొద్దిరోజుల కిందట జరిగిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో అధికారులను ఆదేశించారు.

రంగంలోకి దిగిన అధికారులు

వెను వెంటనే అధికారులు మొదటి దశ పనులకు శ్రీకారం చుట్టారు. వాస్తవంగా వంతెన నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే ప్రధాన రహదారిపై భూసామర్థ్య పరీక్షలు పూర్తిచేశారు. పిల్లర్ల నిర్మాణానికి భూమిలో ఎలాంటి అంతరాయాలు తలెత్తే అవకాశం లేదని తేలిపోయింది. భూసామర్థ్యం కూడా అధికారులు తెలుసుకున్నారు. ఆ ప్రకారం పిల్లర్ల నిర్మాణంలో డిజైన్ మార్పు, చేర్పులు ఉంటాయని తెలిపారు. ఇప్పటికే రహదారి విస్తరణకు ఇరువైపులా భవనాలు, దుకాణాలకు కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్ల అధికారులు మార్కింగ్‌చేశారు. ఎంతమేర వారు స్థలాలను కోల్పోవాల్సి వస్తుందో స్పష్టంగా గోడలపైరాశారు. పనుల ప్రారంభంపై అనుమానాలను నివృత్తి చేయడంతో పాటు సకాలంలో పనులు పూర్తిచేయాలని ఎమ్మెల్యే వత్తిడి కూడా ఉండడంతో అధికారులు తాజాగా మొదటి విడతలో పనులకు శ్రీకారం చుట్టేందుకు మరో అడుగు ముందుకేశారు.

విస్తరణ పూర్తికాగానే బారికేడింగ్

మొదటి దశలో ప్రధాన రహదారిలోని పారిశ్రామికవాడ గేటు నుంచి నర్సాపూర్ చౌరస్తావరకు విస్తరించనున్నారు. ఇరువైపులా ఈ 150మీటర్ల పొడవులో కావాల్సినంత స్థలం కూడా అందుబాటులో ఉంది. గుంతలు, రాళ్లు, రప్పలు, మట్టితో నిండిపోయి ఉండటంతో దాన్ని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కసరత్తు ప్రారంభించారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న రోడ్డును తవ్వి అందులో కంకర, వెట్‌మిక్స్ వేసేందుకు ఏర్పాట్లుచేశారు. ఈ విస్తరణతో రహదారిలో ఒక్కోవైపు దాదాపు 25అడుగుల మేర రోడ్డు అందుబాటులోకి రానుంది. విస్తరణ పూర్తిచేయగానే బారికేడింగ్ వేస్తామని హుడా అధికారులు తెలిపారు. డివైడర్ మధ్యలో రెండువైపులా 9మీటర్ల మేర బారిరేడింగ్ ఏర్పాటు కానుంది. ఈ సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఉండేందుకు విస్తరణ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బారికేడింగ్ ఏర్పాటుకుగాను పోలీసు అనుమతికి లేఖ కూడా రాసినట్లు ఈఈ హుస్సేన్ తెలిపారు. విస్తరణ పూర్తయ్యేలోగా అనుమతి కూడా వస్తుందని, వెంటనే బారికేడింగ్ వేసి పిల్లర్ల నిర్మాణం ప్రారంభిస్తామని పేర్కొన్నారు. మొదటి విడతలో నర్సాపూర్ చౌరస్తావరకు ఐదు పిల్లర్ల నిర్మాణం జరగనుందని ఆయన చెప్పారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



పూజ నిర్వహిస్తున్న స్వాములు

మూసాపేట, న్యూస్‌టుడే: మూసాపేట మారుతీనగర్‌లో అయ్యప్ప స్వామి పడిపూజోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మకరజ్యోతి సెట్టింగ్‌లో స్వామివారిని ప్రతిష్ఠించిన నమూనా అందరినీ ఆకట్టుకుంది. శబరిగిరీష భక్తమండలి ఆలపించిన పాటలకు పలువురు భక్తులు పారవశ్యంతో నృత్యాలు చేశారు. స్వామివారి ఉత్సవమూర్తుల ఊరేగింపు, కనకాభిషేక ఘట్టాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు సి.విఠల్, కార్పొరేటర్లు తూము శ్రావణ్, పండాల సతీష్‌గౌడ్, పి.కావ్యారెడ్డి, తెరాస నేత పి.హరీష్‌రెడ్డి తదితరుల హాజరయ్యారు. పరిసర ప్రాంతాలనుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడిగా రాజు



రాజుకు నియామకపత్రం అందజేస్తున్న సర్వే

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షుడిగా గంధంరాజు ఎన్నికయ్యారు. ఆయనకు మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ సోమవారం నియామకపత్రం అందజేశారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి, నేతలు బాలాజీ, వెంగళరావు, కరుణాకర్‌నాయుడు, ప్రభాకర్, చున్నుపాషా, కృష్ణ, సంతోష్ పాల్గొన్నారు.

తెరాస కార్యాలయం ప్రారంభం

మూసాపేట, న్యూస్‌టుడే: మూసాపేట చిత్తారమ్మ ఆలయ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన తెరాస పార్టీ కార్యాలయాన్ని కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎ.మల్లేష్ యాదవ్, పి.హరీష్‌రెడ్డి, గోపాల్, పెంటయ్య, ప్రభాకర్‌గౌడ్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ ఐకాస నేత జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి: జేఎన్‌టీయూ ఐకాస ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. కేక్ కోసి పంచి పెట్టారు. కార్యక్రమంలో ఐకాస నేతలు అనిల్‌రాజ్, తరుణ్, నూతన్, ప్రేమ్‌చంద్, వినిల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఫతేనగర్ టీమాస్ కార్యవర్గం ఎంపిక

ఫతేనగర్, న్యూస్‌టుడే: ఫతేనగర్ టీమాస్ నూతన కార్యవర్గ ఎంపిక సమావేశం సోమవారం జరిగింది. ఇక్కడి ఆల్విన్‌సొసైటీ భగత్‌సింగ్ పార్కులో జరిగిన కార్యక్రమంలో టీమాస్ మేడ్చల్ జిల్లా కన్వీనర్ చింతల యాదయ్య, ఎం.శంకర్, గ్యార శ్రీనివాస్, చంద్రశేఖర్, కృష్ణనాయక్, రాజశేఖర్, బాలాపీర్, నర్సింహ, రాజులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఫతేనగర్ కమిటీ కన్వీనర్‌గా కె.శ్రీనివాసాచారి, కో-కన్వీనర్‌గా జి.యాదగిరి, సలహాదారుడిగా చెన్నకేశవ్, సభ్యులుగా సుధాకర్, శ్రీను, ఆంజనేయులు, బృందావన్, రజియాబేగం, అహ్మద్, శ్యామల, మీనా, రాములు, అనిల్‌కుమార్, సుబ్బరాయుడు, నర్సయ్య, హరిదాస్ ఎంపికయ్యారు.

సంస్థ అభివృద్ధికి కృషి అవసరం



ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఈడీ జితిన్‌సుందర్

బాలానగర్, న్యూస్‌టుడే: సంస్థ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని భెల్(ఆర్ అండ్ డీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.వి.ఎన్.జితిన్‌సుందర్ పేర్కొన్నారు. సోమవారం భెల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలానగర్‌లోని సంస్థ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా కష్టపడి పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా సంస్థ పతాకాన్ని ఆవిష్కరించారు. క్రమశిక్షణతో పనిచేస్తామని ఉద్యోగులు, అధికారులు, కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

చెట్ల రక్షణ వదిలేశారు..!



మలేసియన్ టౌన్‌షిప్ ప్రహరీ పక్కన చెట్టు నరికివేత

కేపీహెచ్‌బీకాలనీ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ-మలేసియన్ టౌన్‌షిప్ మార్గంలో వంతెన పనుల నేపథ్యంలో ఇటీవల ఈ మార్గంలో ఉన్న చెట్లను రీలోకేషన్ పేరుతో అధికారులు వివిధ ప్రాంతాల్లో నాటించారు. ఇప్పుడు ఆ అధికారులే వంతెన పక్కన సర్వీస్‌రోడ్డు కోసం పలు చెట్ల రక్షణను గాలికి వదిలేస్తున్నారు. వంతెన పనుల నిమిత్తం రాజీవ్‌సర్కిల్ నుంచి మలేసియన్ టౌన్‌షిప్ వరకున్న చెట్లను వేర్లతో తొలగించి ఇటీవలే జీహెచ్‌ఎంసీ ప్రాజెక్ట్, ఉద్యానవన అధికారులు వాకా ఫౌండేషన్ సహకారంతో కైతలాపూర్, మణికొండ, రెడ్డిల్యాబ్స్ ప్రాంతాల్లో నాటించారు. ఇప్పుడు సర్వీస్‌రోడ్డు కోసం మలేసియన్ టౌన్‌షిప్ ప్రహరీ పక్కన ఉన్న చెట్లను నరికివేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే ఒక భారీ వృక్షాన్ని నేలమట్టం చేశారు. పక్కన ఉన్న దాదాపు అయిదు చెట్లను కూడా నేలమట్టం చేయనున్నారు. ఈ పనులను పర్యవేక్షిస్తున్న ప్రాజెక్ట్ ఏఈ సంతోష్‌ని వివరణ కోరగా.. చెట్ల నరికివేతకు గతంలోనే అనుమతులు తీసుకున్నామని, చెట్లుఉన్న ప్రాంతం ఎత్తుగా ఉండటం, అవి ఎండిపోవడంతో రీలోకేషన్ చేయడంలేదని తెలిపారు. సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తికాగానే కొత్త మొక్కలు నాటుతామని చెప్పారు.

ఫోకస్

తుదిదశలో నిలిచింది!



నిర్మాణంలో ఉన్న సామాజిక భవనం

వెంగళ్‌రావునగర్ (అల్లాపూర్), న్యూస్‌టుడే: అల్లాపూర్ డివిజన్ ఆర్‌కే సొసైటీలో సామాజిక భవనం నిర్మాణ పనులు తుదిదశలో నిలిచిపోయాయి. రెండున్నర దశబ్దాలవుతున్నా కాలనీవాసులకి సామాజిక భవనం లేకపోవడంతో సమావేశాలు, ఉత్సవాలు జరుపుకోవాలన్నా ఇబ్బందిగా మారింది. సామాజిక భవనం కోసం ఆర్‌కే సొసైటీ అసోసియేషన్ ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే , కార్పొరేటర్‌లకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే కృష్ణారావు తన నిధులనుంచి సుమారు రూ.19లక్షలు మంజూరుచేయించారు. గత ఏడాదిలో ప్రారంభమైన సామాజిక భవనం పనులు ఆగుతూ.. సాగుతూ వచ్చాయి. తుదిదశలో ఆగిపోయాయి. సకాలంలో సామాజిక భవనం అందుబాటులోకి రాకపోవడంపై కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అధికారులు స్పందించి తొందరగా పనులు పూర్తిచేయించేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయంపై జీహెచ్‌ఎంసీ ఏఈ సంతోష్ స్పందిస్తూ.. తొలివిడత మంజూరైన నిధుల వరకు పనులు పూర్తిచేశామని, రెండోవిడత నిధులు ఒకటి రెండు రోజుల్లో విడుదల కాగానే పనులన్నీ పూర్తిచేయించి కాలనీవాసులకు సామాజికభవనం అప్పగిస్తామని చెప్పారు.

కూకట్‌పల్లి


వసంత్‌నగర్‌లో సీతారామలక్ష్మణులు..


కూకట్‌పల్లిలో సాయిబాబాకు అలంకరణ

కొత్త ఏడాది సంబరం

ఘనంగా వేడుకలు.. ఆధ్యాత్మిక శోభ



కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో కొత్త ఏడాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఆదివారం అర్ధరాత్రి దాటేవరకు ఎటుచూసినా సందడి వాతావరణం కనిపించింది. సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ సందర్భంగా ప్రజలు కేకులు కోసి కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. యువత, పిల్లలు, పెద్దలు సందడి చేశారు. కొత్త ఏడాది మొదటిరోజైన సోమవారం దేవాలయాలకు తరలివెళ్లారు. అంతా మంచి జరగాలని కోరుకుంటూ స్వామివార్లను వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాలు ప్రత్యేక శోభతో కనిపించాయి. వసంత్‌నగర్‌లోని రామాలయం, శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కూకట్‌పల్లి, బాలానగర్, ఫతేనగర్, ఫిరోజ్‌గూడ, ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లోని దేవాలయాలు రద్దీగా మారాయి. ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ తెరాస నేతలు ఎంపీ మల్లారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కూకట్‌పల్లిలోని సాయిబాబా దేవాలయంలో సాయిబాబా విగ్రహాన్ని పండ్లు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. కేపీహెచ్‌బీకాలనీ టెంపుల్ బస్టాపులో కొత్త ఏడాది సందర్భంగా కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి, నేత హరీష్‌రెడ్డి కేక్ కోసి పంచారు. ఐడీఎల్ బతుకమ్మకుంటవద్ద తెరాస నియోజకవర్గ మహిళా కమిటీ ఆధ్వర్యంలో కొత్త ఏడాది వేడుకలు నిర్వహించారు. ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్, బాలానగర్‌కు చెందిన తెరాసనేతలు కిరణ్‌కుమార్, చంద్రశేఖర్ తదితరులు సీఎం కేసీఆర్‌ను కలిసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు.


కేక్ కోస్తున్న కార్పొరేటర్ కావ్యారెడ్డి, ఇతర నేతలు

కేపీహెచ్‌బీకాలనీ: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని కేపీహెచ్‌బీలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన సంబరాలు అంబరాన్నంటాయి. 2017కి వీడ్కోలు చెబుతూ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుంటూ 2018కి స్వాగతం పలికారు. సోమవారం ఉదయం కాలనీపరిధిలో ఆలయాల్లో భక్తులతో సందడి నెలకొంది. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు తొమ్మిదో ఫేజ్‌లోని ఆయన నివాసంలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకు కోసి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళ నేతలు కార్పొరేటర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలను తెలియజేశారు. మణి, లత, భారతి, ఇందిర, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. నాలుగోఫేజ్‌లో మహిళ మండలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెరాస నేత జె.సురేశ్‌రెడ్డి పాల్గొని కేకు కోశారు. ఈ సందర్భంగా అందరూ మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.


సంబరాల్లో తెరాస మహిళా విభాగం నేతలు


తొమ్మిదోఫేజ్‌లో వేడుక..


నాలుగోఫేజ్‌లో..

'కలిసి పనిచేస్తేనే బంగారు తెలంగాణ'

వెంగళ్‌రావునగర్(అల్లాపూర్), న్యూస్‌టుడే: హిందు, ముస్లిం, క్రైస్తవ తేడా లేకుండా అంతా కలిసి పనిచేస్తే బంగారు తెలంగాణ సాధించవచ్చని కార్పొరేటర్ సబిహాబేగం పేర్కొన్నారు. అల్లాపూర్ డివిజన్ వివేకానందనగర్ చర్చిలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో కార్పొరేటర్ సబిహాబేగం అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకుకోసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాదిలో చేపట్టనున్న అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో పాస్టర్ అనిల్‌కుమార్, నేతలు దస్తగిరి, మల్లేష్, ఇస్మాయిల్, సుదర్శన్‌గుప్త, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అల్లాపూర్ డివిజన్ తెరాస నేతలు, వార్డు, ఏరియాకమిటీ సభ్యులు సోమవారం వార్డు కార్యాలయానికి చేరుకొని కార్పొరేటర్ సబిహాబేగంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


కార్పొరేటర్‌ను సత్కరిస్తున్న డివిజన్‌వాసులు

కాలమానిని ఆవిష్కరణ

మూసాపేట: మూసాపేట సగర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని సోమవారం వెంకటేశ్వర్‌నగర్‌లోని కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేపీ.రాములుసాగర్, జి.సత్యనారాయణ, ఆంజనేయులు, ఎ.సీతారామయ్య, శ్రీనివాస్, జానకీరాం తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: కొత్త ఏడాది కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఫతేనగర్ కాంగ్రెస్ నాయకుడు వినయ్ ఆధ్వర్యంలో ముద్రించిన కాలమానిని మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ విడుదల చేశారు. పార్టీ నేతలు సతీష్‌రెడ్డి, వెంగళరావు, రమేష్, రాజుముదిరాజ్, సూరజ్, చన్నుపాషా పాల్గొన్నారు.


కాలమానిని ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

ఎల్.బి.నగర్

సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

బాలాపూర్, న్యూస్‌టుడే: సోమవారం నాటి కూరగాయల ధరలు, కిలో రూ.టమోటా (11), వంకాయ (15), బెండకాయ (35), పచ్చిమిర్చి (29), కాకరకాయ (28), బీరకాయ (31), క్యాబేజీ (13), బీన్స్ (25), క్యారెట్ (50), గోబీ (31), దొండకాయ (25), చిక్కుడుకాయ (38), గోకరకాయ (31), బీట్‌రూట్ (20), క్యాప్సికం (39), ఆలుగడ్డ (13), కీర (11), దోసకాయ (13) సొరకాయ (15), పొట్లకాయ (8), చామగడ్డ (25), కంద (19), ఉల్లిగడ్డ (35).

కాలమానినిల ఆవిష్కరణ



భూలక్ష్మీనగర్ కాలమానిని ఆవిష్కరిస్తున్న కాలనీప్రతినిధులు

వనస్థలిపురం, న్యూస్‌టుడే: హయత్‌నగర్ డివిజన్‌లోని భూలక్ష్మీనగర్ సంక్షేమ సంఘం కాలమానినిని వనస్థలిపురం ఎస్సై విజయ్ కాలనీ ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. వనస్థలిపురంలో కాలనీలన్నీ స్మార్ట్ కాలనీలుగా, నేర రహిత కాలనీలు కావాలని ఆకాంక్షించారు. కాలమానిని ఆవిష్కరించిన వారిలో కాలనీ ప్రతినిధులు కాశీపతి, మాధవరెడ్డి, వెంకటయ్య, దేవేందర్, శేఖర్, రవీందర్‌రెడ్డి, శ్రీరాములు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



జీఎస్ఐఈఎస్ ఆధ్వర్యంలో..

బండ్లగూడ: బండ్లగూడలోని జీఎస్ఐ సంస్థకు చెందిన ఉద్యోగ సంఘమైన జీఎస్ఐ ఎంప్లాయీస్ సంఘ్(జీఎస్ఐఈఎస్)ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సంస్థ అదనపు డైరెక్టర్ జనరల్ ఎం.శ్రీధర్, డీడీజీలు ప్రేంచంద్, గడెకర్, చోరెలు హాజరై కెకు కట్ చేశారు. అనంతరం శ్రీధర్ చేతుల మీదుగా జీఎస్ఐఈఎస్ క్యాలండర్, జీఎస్ఐ కో-ఆపరేటివ్ సొసైటీ టెబుల్ కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ అజయ్‌కుమార్, జీఎస్ఐఈఎస్ ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్‌రావు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



ఇవాంజిలికల్ చర్చిలో..

మన్సూరాబాద్: మన్సూరాబాద్ డివిజన్ చండీశ్వర కాలనీలోని ఇమ్మాన్యుయేల్ ఇవాంజిలికల్ చర్చిలో సోమవారం కాలమానిని ఆవిష్కరించారు. మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వార్డుకమిటీ సభ్యులు కన్నామహేష్, పాస్టర్ దయానంద్ తదితరులున్నారు.

ప్రతిపాఠశాలలో పీఈటీల నియామకానికి కృషి



కాలమానినిని ఆవిష్కరిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

హయత్‌నగర్, న్యూస్‌టుడే: చదువుతోపాటు క్రీడలు ముఖ్యమేనని, ప్రతి పాఠశాలలో పీఈటీలను నియమించేలా కృషిచేస్తామని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ(ఎస్ఏటీ) ఛైర్మన్ ఎ.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. పీఈటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని ఆయన ఎల్.బి.స్టేడియంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఈటీలు, పీడీల కొరత కారణంగా పాఠశాల స్థాయిలో విద్యార్థులు క్రీడల్లో రాణించలేకపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సోమేశ్వర్‌రావు, రాఘవరెడ్డి, పీఈటీ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన వసంతం.. నెరవేరాలి శుభ సంకల్పం



ఆటోనగర్ లారీల అడ్డా వద్ద వేడుకల్లో కార్పొరేటర్లు



వనస్థలిపురం లిటిల్ ల్యాంబ్ చర్చిలో ప్రార్థనలు



లిటిల్ ల్యాంబ్ చర్చిలో జరిగిన వేడుకల్లో క్రైస్తవ సోదరులు





దిల్‌సుఖ్‌నగర్ సాయి సంస్థాన్‌లో బారులు తీరిన భక్తులు, దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: ఎల్బీనగర్, హయత్‌నగర్, సరూర్‌నగర్ సర్కిళ్ల పరిధిలోని 13 డివిజన్లలోని అన్ని ప్రాంతాల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచి నూతన సంవత్సర వేడుకలు ఆరంభమయ్యాయి. ప్రతి ఇంటి ముందు మహిళలు రంగవల్లులు తీర్చిదిద్ది నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఉదయం నుంచి ప్రతి ఆలయంలో భక్తుల కోలాహలం కనిపించింది.

దిల్‌సుఖ్‌నగర్: ఆంగ్ల నూతన సంవత్సరం పురస్కరించుకుని సోమవారం దిల్‌సుఖ్‌నగర్ సాయి సంస్థాన్‌లో బాబా దర్శనానికి భక్తులు పోటెత్తారు. బంగారు సింహాసనంతోపాటు బంగారు కిరీటదారుడై బాబా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం వరకు 60వేల మంది భక్తులు సాయిబాబాను దర్శించుకున్నట్లు సంస్థాన్ ప్రతినిధులు తెలిపారు. రద్దీ దృష్ట్యా సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ మన్‌మోహన్ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

వనస్థలిపురం: నూతన సంవత్సరంలో నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని హయత్‌నగర్ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి అన్నారు.

సోమవారం ఆటోనగర్‌లోని ద్వారకామయినగర్‌లోని లారీల అడ్డా వద్ద చెత్త డంపింగ్ డబ్బాల వద్ద పారిశుద్ధ్య కార్మికులు ముగ్గు వేసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. అతిథిగా కార్పొరేటర్ పద్మానాయక్ పాల్గొన్నారు.

✡ వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ సమీపంలోని లిటిల్ ల్యాంబ్ చర్చిలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చర్చి ప్రాంగణంలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. గెస్ట్ పాస్టర్‌గా పాల్గొన్న రెవరెండ్ కె.వి.పాల్ బైబిలు సందేశాన్ని వినిపించారు. అనంతరం ప్రత్యేక గీతాలతోపాటు ప్రార్థన జరిగింది. చర్చి ప్రతినిధులతో కలిసి కేకు కోసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు.

బండ్లగూడ: యంగ్ డెమోక్రాట్స్ ఆర్గనైజేషన్(వైడీవో) అనే స్వచ్ఛంద సంస్థకు చెందిన యువకులు అనాథ శరణాలయంలోని విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకొన్నారు. సోమవారం బండ్లగూడ ఆనంద్‌నగర్ సమీపంలోని కరుణజ్యోతి ట్రస్టులోని విద్యార్థులకు వారు దుస్తులు, తినుబండారాలు, వివిధ ఆట వస్తువులు, పుస్తకాలను ముఖ్య అతిథిగా హాజరైన నరేందర్‌గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ✡ బండ్లగూడ శ్రీఇంద్రప్రస్థకాలనీలోని పార్కులో స్థానిక సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు.

కర్మన్‌ఘాట్: నందనవనంలో హస్తినాపురం కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ నివాసంలో మహిళా సమాఖ్య ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన సంవత్సర కేకు కోశారు.



ఆదిత్యానగర్ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



కరుణజ్యోతి ట్రస్టు విద్యార్థులతో యంగ్ డెమోక్రాట్స్



కేక్‌కోసి మహిళా సమాఖ్య సభ్యులతో కలసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ పద్మానాయక్

రాజ్యాధికారం సాధించి తీరాలి

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: సామాజిక సంఘాలు ఐక్యతతో ఉంటూ అంబేడ్కర్, పూలే బాటలో నడుస్తూ రాజ్యాధికారం సాధించుకుందామని తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీమాస్) ప్రతినిధులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. టీమాస్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కమిటీ సమన్వయ సమావేశం మన్సూరాబాద్ ఎస్కేగార్డెన్స్‌లో సోమవారం జరిగింది. సమావేశానికి ఫోరమ్ ప్రతినిధి ఎ.ఎల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రతినిధులు చంద్రమోహన్, ఆడాల రమేష్, మామిడి రాంచందర్, జీడి నర్సింహ, బి.సుధాకర్ తదితరులు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ప్రజా సమస్యలపై మిత్రపక్షాలు సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి, సమస్యలపై ప్రశ్నిస్తే వెంటనే ప్రభుత్వం దిగొచ్చి సమస్యలు తీర్చేదన్నారు. కానీ ప్రస్తుతం దొరలపాలన కొనసాగుతోందని, గొంతులు నొక్కేస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తెరాస ప్రభుత్వం నెరవేర్చడం లేదని ప్రశ్నిస్తే లాఠీలు ఝుళిపించడం పరిపాటైందని ఆరోపించారు. కార్యక్రమంలో రుక్కమ్మ, వెంకన్న, మనోహర్ తదితరులున్నారు.

మద్యం మత్తులో వీరంగం

నలుగురి యువకుల అరెస్టు

దిల్‌సుఖ్‌నగర్, న్యూస్‌టుడే: అర్ధరాత్రి మద్యం మత్తులో యువకులు మహిళల వసతిగృహంపై రాళ్లతో దాడిచేసి అద్దాలు ధ్వంసం చేసిన సంఘటన సరూర్‌నగర్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై జయరాం కథనం ప్రకారం చైతన్యపురి కమలానగర్‌లోని మైత్రి ప్రైవేటు వసతిగృహంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతులు ఉన్నారు. అదే ప్రాంతంలో మరో ప్రైవేటు వసతిగృహంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులు ఉన్నారు. ఆదివారం అర్ధరాత్రి ఆ వసతి గృహానికి చెందిన బ్రహ్మం(26), జోసఫ్(30), భాస్కర్(22), గోవింద్(22) పీకలదాక మద్యం తాగి మత్తులో మహిళా వసతిగృహంపై రాళ్లు రువ్వి అద్దాలు ధ్వంసం చేశారు. సంఘటనతో వసతిగృహంలోని మహిళలు ఒక్కసారిగా భయభ్రాంతులకు లోనయ్యారు. వసతిగృహ నిర్వాహకులు భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నలుగురు యువకులను అరెస్టు చేశారు.

ఎల్.బి.నగర్

126 మంది వాహనదారులపై కేసులు

సైదాబాద్, న్యూస్‌టుడే: కొత్త ఏడాది వేడుకల్లో భాగంగా మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 126 మంది గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి దిల్‌సుఖ్‌నగర్ ఎంఆర్‌ఆర్ బార్ వద్ద, మూసారాంబాగ్‌లోని ఆర్టీఏ కార్యాలయం సమీపంలో, గడ్డిఅన్నారం రహదారిపై తాడి కంపౌండ్ వద్ద మూడు బృందాలు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. బుధవారం మందుబాబులకు కౌన్సిలింగ్ ఇచ్చి న్యాయస్థానం ముందు హాజరుపర్చనున్నామని ఇన్‌స్పెక్టర్ వివరించారు.

నియామకం

కర్మన్‌ఘాట్: హస్తినాపురం డివిజన్ టీకేఆర్ రోడ్డులోని నందనవనం కాలనీ యువజన సంఘం అధ్యక్షులుగా కె.విజయ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని కాలనీ అధ్యక్షులు జువ్వగాని రాజుగౌడ్‌తోపాటు ఇతర కార్యవర్గ ప్రతినిధులు జనార్దన్, పర్వతాలు, శ్రీశైలం తదితరులు అందజేశారు.

బీసీ యువజన సంఘం కార్యదర్శిగా..

వనస్థలిపురం: తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వనస్థలిపురానికి చెందిన ఎం.రాజు యాదవ్‌ను నియమించినట్లు సంఘం అధ్యక్షులు సతీష్‌గౌడ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎన్‌రెడ్డినగర్‌లోని సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు.


నియామకపత్రం అందిస్తున్న సతీష్‌గౌడ్

రాచకొండలో ఒకే ఒక్కడు

ఎల్బీనగర్ ఎస్సై అవినాష్‌బాబును వరించిన ముఖ్యమంత్రి శౌర్యపతకం



నాగోలు, న్యూస్‌టుడే: ప్రజల ఆస్తులను కొల్లగొడుతున్న దుండగులను పట్టుకునేందుకు ప్రాణాలకు తెగించి పోరాడిన ఫలితంగా ఎల్బీనగర్ క్రైం ఎస్సై టి.అవినాష్‌బాబును ముఖ్యమంత్రి శౌర్య పతకం వరించింది. విధినిర్వహణలో సాహసోపేతంగా వ్యవహరించినందుకు తెలంగాణ వ్యాప్తంగా 11 మందికి రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం శౌర్యపతకాలు ప్రకటించగా... దేశంలోనే అతిపెద్దదైన రాచకొండ కమిషనరేట్‌లో ఒకే ఒక్కరికి పతకం వచ్చింది. నిజామాబాద్ డిచ్‌పల్లికి చెందిన అవినాష్‌బాబు తండ్రి మ్యాథ్యూస్ సైతం ఎస్సైగా పనిచేసి పదవీ విరమణ పొందారు. చిన్నప్పటి నుంచి పోలీసుశాఖను చూస్తూ పెరిగిన ఆయనకు తండ్రి అంకితభావం తోడుకావడంతో పోలీస్ వృత్తి ఇష్టంగా మారింది. ఈ క్రమంలో 2012 బ్యాచ్ ఎస్సైగా పోలీసుశాఖలో ఎంపికై 2014 జనవరిలో అప్పటి సైబరాబాద్.. నేటి రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఎల్బీనగర్ ఠాణాలో బాధ్యతలు స్వీకరించారు. నాటి నుంచి శాంతిభద్రతలే కాకుండా క్రైం విభాగంలోనూ అత్యుత్తమ సేవలందించారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో ఆయన ముచ్చటించారు.

❐ గొలుసు చోరులు ఎక్కువగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్ రాష్ట్రాల నుంచి రైలులో నగరానికి చేరుకుంటారు. ద్విచక్ర వాహనాలపై మన వీధుల్లో సంచరిస్తూ ఒంటరి మహిళల మెడలోని గొలుసులు తస్కరిస్తూ.. వారిని భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా పలుచోట్ల వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వీరు ఎక్కడినుంచి వస్తున్నారో.. పరిశోధించి.. ఆధారాలు సేకరించి.. ఆ కరడుగట్టిన నేరస్థులను వాళ్ల ప్రాంతాలనుంచి పట్టుకురావడమంటే కఠినమైన విషయం. ఈ ఇరానీగ్యాంగ్‌ను మొట్టమొదటిసారిగా అరెస్టుచేసింది మాత్రం ఎల్బీనగర్ పోలీసులే. అందులో ఎస్సై అవినాష్‌బాబు కీలకంగా వ్యవహరించారు.

❐ ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమ్రోహ జిల్లాలోని చూచేలాకలాన్, చాంద్ గ్రామాల్లోని ముఠాలు నగరానికి వచ్చి బెంగళూరు, చెన్నై, నెల్లూరుకు వెళ్లే బస్సుల్లో ప్రయాణిస్తూ తెల్లవారుజాము సమయంలో అంతా నిద్రించాక ప్రయాణికుల లగేజీలోంచి నగలు, నగదు దొంగిలిస్తుంటారు. ఇలా నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు ఓ బస్సులో వచ్చిన నగల వ్యాపారికి చెందిన మూడున్నర కిలోల బంగారాన్ని ఈ ముఠా సభ్యులు చోరీచేశారు. రిజర్వేషన్ టికెట్ల ఆధారంగా వారి పేర్లు, ఫోను నంబర్ల సహాయంతో ఓ ఏడాది కాలంపాటు దర్యాప్తు జరిపి.. ఆరుసార్లు ఉత్తర్‌ప్రదేశ్‌కు ప్రయాణించి సీక్రెట్ ఆపరేషన్ నిర్వహించి.. ముగ్గురు నిందితులను గుర్తించి ఎస్సై అవినాష్‌బాబు ఆధ్వర్యంలో అరెస్టుచేశారు.

❐ బ్యాంకుల వద్ద దృష్టిమరల్చి చోరీలకు పాల్పడే చెన్నైకి చెందిన విల్లివాకమ్ ముఠాలోని ఐదుగురిని పట్టుకొచ్చిన కేసులోనూ ఆయన కీలకంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సదరు నిందితుల వద్ద రూ.12లక్షలు నగదు స్వాధీనం చేసుకుని 20కేసులు పరిష్కరించారు. దీంతో మళ్లీ ఆ ముఠా సభ్యులు చోరీకోసం ఇటువైపు రాలేదు.

❐ నాలుగేళ్లకాలంలో ఎస్సై అవినాష్‌బాబు పరిష్కరించిన కేసుల్లో ఇవి మచ్చుకు కొన్ని. వీటితోపాటు హత్యలు, అపహరణలు, భూకబ్జాలు, ద్విచక్రవాహనాలు, తాళంవేసిన ఇళ్లచోరీల్లో నిందితులను పట్టుకోవడంలో ఆయన ప్రదర్శించిన చిత్తశుద్ధిని గుర్తించి సీపీ మహేష్‌భగవత్ ఆయన పేరును శౌర్యపతకానికి రాచకొండ కమిషనరేట్ నుంచి ప్రతిపాదించారు. అందుకు ఎస్సై అవినాష్‌బాబు పోలీస్ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శౌర్యపతకం తనకు ప్రకటించడం సంతోషం కలిగిస్తోందనీ.. తనలాంటి ఎస్సైలకు స్ఫూర్తిని ఇస్తుందని ఆయన అన్నారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మలక్‌పేట

సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

బాలాపూర్, న్యూస్‌టుడే: సోమవారం నాటి కూరగాయల ధరలు, కిలో రూ. టమోటా (11), వంకాయ (15), బెండకాయ (35), పచ్చిమిర్చి (29), కాకరకాయ (28), బీరకాయ (31), క్యాబేజీ (13), బీన్స్ (25), క్యారెట్ (50), గోబీ (31), దొండకాయ (25), చిక్కుడుకాయ (38), గోకరకాయ (31), బీట్‌రూట్ (20), క్యాప్సికం (39), ఆలుగడ్డ (13), కీర (11), దోసకాయ (13) సొరకాయ (15), పొట్లకాయ (8), చామగడ్డ (25), కంద (19), ఉల్లిగడ్డ (35).

వైభవం.. నూతన సంవత్సర సంబరం

అక్బర్‌బాగ్, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలు నియోజకవర్గంలో అంబరాన్నంటాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కొత్త సంవత్సర వేడుకలు సందడిగా సాగాయి. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం తెలుపుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఉదయం వాకిళ్లలో రంగు, రంగుల ముగ్గులు వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. చాదర్‌ఘాట్ చమన్ వద్ద నిర్వహించిన వేడుకల్లో సుల్తాన్‌బజార్ ఏసీపీ చక్రవర్తి కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సత్తయ్య, ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. సోమవారం ఉదయం అక్బర్‌బాగ్‌లోని హరిహర క్షేత్రం దేవాలయం, ఓల్డ్‌మలక్‌పేటలోని సాయిబాబాదేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజలు, అర్చనల్లో భక్తులు పాల్గొన్నారు.



సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏసీపీ చక్రవర్తి



ఠాణాలో కేకు కోస్తున్న పోలీసులు, టీజేఎస్ ప్రతినిధులు



హరిహర దేవాయంలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మలక్‌పేట ఠాణాలో సంబురాలు

సైదాబాద్: మలక్‌పేట పోలీస్ ఠాణా ఉద్యానంలో సోమవారం కొత్త సంవత్సరం సంబురాలు అట్టహాసంగా జరిగాయి. తెలంగాణ జనసేవా సమితి (టీజేఎస్) ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. మలక్‌పేట, సైదాబాద్ ఠాణాల ఇన్‌స్పెక్టర్లు అల్లూరి గంగారెడ్డి, కాట్న సత్తయ్యలతోపాటు తెరాస నేతలు, టీజేఎస్ తెలంగాణ అధ్యక్షుడు బీఎన్ రాజు, ఉపాధ్యక్షుడు అబ్దుల్ సమద్ కేకును కోశారు. గతేడాదిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సహకారం అందించిన నియోజకవర్గ ప్రజలు ఈ ఏడాది కూడా తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్లు కోరారు. కార్యక్రమంలో పోలీసులతోపాటు టీజేఎస్ నాయకులు కార్తీక్, సైఫ్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

బేతేలు ఆరాధన మందిరంలో

సైదాబాద్: సైదాబాద్ డివిజన్ సైదాబాద్ కాలనీలోని బేతేలు ఆరాధన మందిరంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సరం వేడుకలు ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగాయి. సోమవారం తెల్లవారుజాము వరకు ప్రత్యేక ఆరాధనలు కొనసాగాయి. అర్ధరాత్రి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. బైబిల్ గ్రంథంలోని పలు పుణ్యవచనాలను బేతేలు ఆరాధన మందిరం అధ్యక్షుడు డాక్టర్ కేఆర్ పద్మారావు చదివి వినిపించారు. మతపెద్దలు ధార్మిక ప్రసంగాలు చేశారు. కార్యక్రమంలో బేతేలు ఆరాధన మందిరం కార్యదర్శి విద్యాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

సైదాబాద్, న్యూస్‌టుడే: ఆస్మాన్‌గఢ్ విద్యుత్తు డివిజన్ (సిటీ-8) మలక్‌పేట బీ-బ్లాక్ 33/11కేవీ ఉప-కేంద్రం పరిధిలోని సమత కళాశాల, సీ-క్వార్టర్స్ 11కేవీ ఫీడర్లలో మరమ్మతుల దృష్ట్యా మంగళవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని సీబీడీ/ఏడీఈ ఓ ప్రకటనలో తెలిపారు.

● ఉదయం 10 నుంచి సాయంత్రం 2 గంటల వరకు.. అంజనాద్రి టవర్, సాయి సదన్, వెంకటాద్రి నగర్, గౌతం మోడల్ స్కూల్, యోగా సెంటర్, ఎస్బీహెచ్ కాలనీ, యమున టవర్, రెవెన్యూబోర్డ్ కాలనీ, ఆంధ్రాబ్యాంక్ కాలనీ, టైకూన్ అపార్ట్‌మెంట్స్, తిరుమల అపార్ట్‌మెంట్స్ పరిసర ప్రాంతాల్లో.,

● మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు. . సీ-క్వార్టర్స్, బీ-బ్లాక్, ఎంసీ కాలనీ, మలక్‌పేట పోలీస్ ఠాణా, ఆస్మాన్‌గఢ్ జలమండలి కార్యాలయం, టీవీ స్టేషన్ వెనుక భాగం, సమత డిగ్రీ కళాశాల, కేఎన్‌ఆర్ అపార్ట్‌మెంట్స్, ఎంసీ క్వార్టర్స్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుంది.

మూగ, చెవిటి విద్యార్థులకు చేయూత



వస్తువులు అందజేస్తున్న దాతలు

సైదాబాద్, న్యూస్‌టుడే: సైదాబాద్‌కు చెందిన జీబీఆర్‌ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో మలక్‌పేటలోనున్న మూగ, చెవిటి విద్యార్థుల ఆశ్రమానికి రూ.25 వేల విలువ చేసే వినియోగ వస్తువులు వితరణ కార్యక్రమం సోమవారం జరిగింది. వంద మంది విద్యార్థులు ఉంటున్న ఆశ్రమంలో సరిపడే వంట పాత్రలు, నిత్యవసర వస్తువులను పలువురు దాతలు అందజేశారు. ఎస్బీహెచ్‌జీఏ-2 కాలనీకి చెందిన దరహాస కుమారి, చైతన్యపురికి చెందిన సాంబశివరావు, మరికొందరు వస్తువుల కొనుగోలుకు ఆర్థిక సాయం అందించారని జీబీఆర్‌ఎం ట్రస్ట్ నిర్వాహకుడు జి.రామరాజు తెలిపారు. కార్యక్రమంలో దాతలు డాక్టర్ కోమలాంబ, డీఎస్సార్కే నెహ్రూ, సాంబ్రాజ్యమ్మ, ఎ.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

126 మంది వాహనదారులపై కేసులు

సైదాబాద్, న్యూస్‌టుడే: కొత్త ఏడాది వేడుకల్లో భాగంగా మోతాదుకు మించి మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 126 మంది గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. మలక్‌పేట ట్రాఫిక్ పోలీసులు ఆదివారం అర్ధరాత్రి దిల్‌సుఖ్‌నగర్ ఎంఆర్‌ఆర్ బార్ వద్ద, మూసారాంబాగ్‌లోని ఆర్టీఏ కార్యాలయం సమీపంలో, గడ్డిఅన్నారం రహదారిపై తాడి కంపౌండ్ వద్ద మూడు బృందాలు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఇన్‌స్పెక్టర్ కడారి వెంకట్‌రెడ్డి పర్యవేక్షణలో పెద్దఎత్తున ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారుల కదలికలపై దృష్టిసారించారు. ఈ మేరకు 112 మంది ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు 11, ఆటోలు 2, ఇతర వాహనం 1 చొప్పున స్వాధీనం చేసుకుని వాహనదారులపై కేసులు నమోదు చేశారు. బుధవారం మందుబాబులకు కౌన్సిలింగ్ ఇచ్చి న్యాయస్థానం ముందు హాజరుపర్చనున్నామని ఇన్‌స్పెక్టర్ వివరించారు.

ఆధ్యాత్మిక జీవితానికి రచనలు దోహదం



పుస్తక ఆవిష్కరణలో పద్మారావుతో వెంకయ్య

సైదాబాద్, న్యూస్‌టుడే: దేవుని సమీపించేందుకు ఆరాధనలు ఎంతో దోహదం చేస్తాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ వెంకయ్య అన్నారు. పరిశుద్ధతతో ఆరాధనలు చేసే అంశాలు పొందుపరిచి పుస్తక రూపాన్ని కల్పించిన రచయిత, డాక్టర్ కేఆర్ పద్మారావు కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. డివిజన్ పరిధి సైదాబాద్ కాలనీలోని బేతేలు ఆరాధన మందిరంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'ఆధ్యాత్మిక జీవితానికి సహాయపడే సత్యాలు' పుస్తకాన్ని కేఆర్ పద్మారావుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం పద్మారావు మాట్లాడుతూ తన సహధర్మ చారిణి సౌభాగ్యం జ్ఞాపకార్థం తాను రచించిన పుస్తకాన్ని అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో బేతేలు ఆరాధన మందిరం కార్యదర్శి వి.విద్యాసాగర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం సాధించి తీరాలి

ఎల్బీనగర్, న్యూస్‌టుడే: సామాజిక సంఘాలు ఐక్యతతో ఉంటూ అంబేడ్కర్, పూలే బాటలో నడుస్తూ రాజ్యాధికారం సాధించుకుందామని తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక (టీమాస్) ప్రతినిధులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. టీమాస్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కమిటీ సమన్వయ సమావేశం మన్సూరాబాద్ ఎస్‌కేగార్డెన్స్‌లో సోమవారం జరిగింది. సమావేశానికి ఫోరమ్ ప్రతినిధి ఎ.ఎల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రతినిధులు చంద్రమోహన్, ఆడాల రమేష్, మామిడి రాంచందర్, జీడి నర్సింహ, బి.సుధాకర్ తదితరులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తెరాస ప్రభుత్వం నెరవేర్చడం లేదని ప్రశ్నిస్తే లాఠీలు ఝుళిపించడం పరిపాటైందని ఆరోపించారు.

ఛావుని బస్తీల్లో పైపులైన్ల నిర్మాణం

చంచల్‌గూడ, న్యూస్‌టుడే: ఛావుని చంచల్‌గూడ ప్రధాన రహదారిపై మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఉదయం ఈ రహదారిపై వాహనదారులు, ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండడంతో ఇబ్బందులు ఎదురుకావడంతో రాత్రిపూట మాత్రమే పైపులైన్ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు ఛావుని కార్పొరేటర్ ముర్తుజా ఆలీ తెలిపారు. డబీర్‌పురా బాల్‌షెట్టి ఖేత్‌లో నిర్మిస్తున్న రెండు జలాశయాలకు మంచినీటిని ప్రస్తుతమున్న ఛావుని చంచల్‌గూడ జలాశయాల నుంచి పంపుచేసి నీటిని నిల్వచేసేందుకు రెండున్నర కిలోమీటర్ల మేర జలమండలి చేపట్టిన పైపులైన్ పనులు జోరందుకున్నాయి. జలమండలి ప్రాజెక్టు ఆధ్వర్యంలో రూ.4కోట్లతో జలభాండాగారాలు, మరో నాలుగు కోట్ల రూపాయలతో పైపులైన్ పనులను చేపడుతున్నారు. 2018 జనవరి లోనే జలాశయలను ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇందు కోసం పైపులైన్ల నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నారు. ఇప్పటికే పైపులైన్ పనుల నిర్మాణాలు సగానికి సగం పూర్తయినట్లు జలమండలి అధికారులు పేర్కొంటున్నారు.



పనులను పర్యవేక్షిస్తున్న ముర్తుజా ఆలీ

రైళ్లపై రాళ్లు విసరకుండా అవగాహన

మాదన్నపేట, న్యూస్‌టుడే: పాతనగరం గుండా వెళుతున్న రైళ్లపై పోకిరీలు రాళ్లు రువ్వడంతో పలువురు ప్రయాణికులు తీవ్ర గాయాలతో ఇక్కట్లకు గురవుతున్నారు. నడుస్తున్న రైళ్లపై రాళ్లు విసరకుండా చెక్ పెట్టేందుకు రైల్వే పోలీసులు ఆయా రైల్వేస్టేషన్‌ల ప్రాంతాల్లో స్థానిక యువకులకు, చిన్నారులకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో యాఖుత్‌పురా రైల్వేస్టేషన్ వద్ద తలాబ్ చంచల్ కార్పొరేటర్ నస్రీన్ సుల్తానా, ఇతర స్థానిక నాయకులతో కలిసి రైల్వేపోలీసులు స్థానిక యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కాచిగూడ, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ల నుంచి ఫలక్‌నుమా, మహబూబ్‌నగర్ వైపు వెళ్లే రైళ్లపై పాతనగరంలోని యాఖుత్‌పురా, డబీర్‌పురా, ఉప్పుగూడ, ఫలక్‌నుమా రైల్వేస్టేషన్‌ల ప్రాంతాల్లో పోకిరీలు రాళ్లు రువ్వుతుండటంతో ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటనలున్నాయి. గతంలో పలు ప్రాంతాల్లో రైల్వేపోలీసులు పోకిరీలను అదుపులోకి తీసుకుని హెచ్చరించి వదిలేశారు. అయితే సమస్య తీవ్రతను బట్టి ఆయా రైల్వేస్టేషన్‌ల ప్రాంతాల్లో యువకులకు కౌన్సిలింగ్ ఇస్తూనే సున్నితంగా హెచ్చరికలు జారీ చేశారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు, కార్పొరేటర్ నస్రీన్ సుల్తానా

మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

కర్మన్‌ఘాట్, న్యూస్‌టుడే: మహిళలు సాధికారత సాధించినప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని హస్తినాపురం కార్పొరేటర్ రమావత్ పద్మానాయక్ అన్నారు. డివిజన్ పరిధి టీకేఆర్ రోడ్డులోని నందనవనం మహిళా సమాఖ్య ప్రతినిధుల సమావేశాన్ని కార్పొరేటర్ నివాసం వద్ద సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళా సంఘం సభ్యురాలుగా చేరి ప్రభుత్వం మంజూరు చేస్తున్న రుణాలను పొందాలని సూచించారు. బ్యాంకుల నుంచి ఒక్కొక్కరిగా కాకుండా ఒక ప్రాజెక్టు పద్ధతిలో పెద్ద మొత్తంలో రుణం తీసుకుని సంఘంలోని మహిళలందరూ సంయుక్తంగా ఏదైనా కేంద్రాన్ని ప్రారంభించి లాభాలు గడించాలని సూచించారు. కార్యక్రమంలో సమాఖ్య అధ్యక్షులు బోయ ఆదిలక్ష్మీ, సునిత, మహేశ్వరి, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

● స్వచ్ఛ హస్తినాపురానికి అందరం కృషి చేద్దామని కార్పొరేటర్ పద్మానాయక్ అన్నారు. డివిజన్‌పరిధి డైమండ్ కాలనీలో స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మలక్‌పేట

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు సహకరించాలి

బాలాపూర్, న్యూస్‌టుడే: బడంగ్‌పేట నగర పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని చేపట్టామని ఇందుకు ప్రజలందరూ సహకరించాలని ఛైర్మన్ సామ నర్సింహగౌడ్, వైస్ ఛైర్మన్ చిగురింత నర్సింహారెడ్డిలు తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని 14, 17, 18, 19, 20వ వార్డులలో సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేందుకు బాలాపూర్, మల్లాపూర్ ప్రాంతాల్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇళ్లల్లోని తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. దీని వలన చెత్త నిర్వహణ సులభం అవుతుందని వివరించారు. పరిసరాల్లో చెత్తను వేయవద్దని, బహిరంగ మలమూత్ర విసర్జన చేయకూడదని తెలిపారు. స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ చేసుకుని సమస్యలను అందులో పొందుపరిచి పరిష్కరించుకోవాలని తెలిపారు. కమిషనర్ జి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 సంవత్సరానికి గాను రాష్ట్రంలో ఉన్న మున్సిపాలిటీల్లో నగర పంచాయతీని కూడా ఎంపిక చేశారని, దీనిని మొదటి స్థానంలో నిలుపాలంటే ప్రజలందరి భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. కౌన్సిలర్లు మహేశ్వరి జైహింద్, ఇబ్రాం శేఖర్, ప్రభాకర్‌రెడ్డి, మేనేజర్ వెంకటేషం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వి.యాదగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లా నీరా.. చూసి తాగండి

మలక్‌పేట, న్యూస్‌టుడే:

నాచు, తోక పురుగులు

నలుపు, ఎరుపులో సరఫరా

నల్లా నీరు తాగుతున్నారా.. కాస్త చూసి తాగండి..! ఈ మధ్య కాలంలో అధికారులు పట్టించుకోకపోవడం.. . ఏళ్ల నాటి పైపులైన్లు కావడం.. శుభ్రపరచకపోవడంతో నలుపు, ఎరుపు నీరే కాదూ.. అప్పుడప్పుడు నాచు, తోక పురుగులు కూడా వస్తున్నాయి. ఏ మాత్రం ఆద మరిచి తాగినా... ఆసుపత్రి పాలవ్వక తప్పదు. రెండు నెలలుగా శ్రీపురం కాలనీ, తీగలగూడ, మూసారాంబాగ్ బస్తీల్లో కలుషిత సమస్య ఉండడంతో కొంత మంది నీటిని వాడడమే మానేసినట్లు తెలుస్తోంది. ఇక నిరుపేదలు మాత్రం అవే నీటిని కాచి వడబోసుకుని తాగుతున్నారు. తక్షణమే చేపట్టాల్సిన జలమండలి అధికారులు ఇప్పటి వరకు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు ఫోన్ ద్వారా, కార్యాలయానికి నేరుగా వెళ్లి ఫిర్యాదు చేసినా రాకపోవడంపై జలమండలి తీరుపై మండిపడుతున్నారు.

దశాబ్దం క్రితం ఏర్పాటు చేసిన మురుగునీటి పైపులైన్లు కావడంతో అక్కడక్కడ పగుళ్లు ఏర్పడ్డాయి. దాంతోనే మురుగునీరు కలుషితమై నల్లగా వస్తుంది. దీన్ని ఏనాడు కూడా అధికారులు పట్టించుకోకపోవడం... శుభ్రపరచడంలో నిర్లక్ష్యం వహించడంతోనే నీరు కలుషితంగా మారుతుందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. కొత్త పైపులైన్లు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా నిధుల కొరత ఉందని చెప్తున్నట్లు కాలనీవాసులు పేర్కొంటున్నారు.



తీగలగూడ కాలనీలో ఎరుపు రంగులో తాగునీరు



మురుగునీటిని చూపిస్తున్న శ్రీపురం కాలనీవాసులు

నీటికే వందల రూపాయలు

మధ్యతరగతి వాసులు రెండు నెలల నుంచి నీటి డబ్బాలను కొనుగోలు చేస్తున్నారు. అంతేకాకుండా అక్కడ కాలనీలో వాడకపు నీరు కూడా నల్లాపైన ఆధారపడడంతో ట్యాంకర్ నీటిని మూడు రోజుల కొకసారి కొనుగోలు చేస్తున్నట్లు వివరిస్తున్నారు. పదుల సంఖ్యలో ఉన్న అపార్టుమెంట్ల వాసుల సమస్య ఇక వర్ణనాతీతం. కిరాయిదారులు స్నానాలు, దుస్తులు ఉతక్కునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నిరుపేదలైతే అవే నీటిని కాచుకుని, వడబోసుకుని తాగుతున్నారు. కనీస మానవత్వం లేకుండా వ్యవహరించడంతో అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మద్యం మత్తులో వీరంగం

దిల్‌సుఖ్‌నగర్, న్యూస్‌టుడే: అర్ధరాత్రి మద్యం మత్తులో యువకులు మహిళల వసతిగృహంపై రాళ్లతో దాడిచేసి అద్దాలు ధ్వంసం చేసిన సంఘటన సరూర్‌నగర్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై జయరాం కథనం ప్రకారం చైతన్యపురి కమలానగర్‌లోని మైత్రి ప్రైవేటు వసతిగృహంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతులు ఉన్నారు. అదే ప్రాంతంలో మరో ప్రైవేటు వసతిగృహంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువకులు ఉన్నారు. ఆదివారం అర్ధరాత్రి ఆ వసతి గృహానికి చెందిన బ్రహ్మం(26), జోసఫ్(30), భాస్కర్(22), గోవింద్(22) పీకలదాక మద్యం తాగి మత్తులో మహిళా వసతిగృహంపై రాళ్లు రువ్వి అద్దాలు ధ్వంసం చేశారు. సంఘటనతో వసతిగృహంలోని మహిళలు ఒక్కసారిగా భయభ్రాంతులకు లోనయ్యారు. వసతిగృహ నిర్వాహకులు భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నలుగురు యువకులను అరెస్టు చేశారు.

మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

మలక్‌పేట, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీని మలక్‌పేట ఆజంపురాలోని ఆయన నివాసంలో సోమవారం తెలంగాణ బహుజన ఉద్యోగుల సంఘం మర్యాద పూర్వకంగా కలిసింది. సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ శంకర్, కార్యదర్శి మహ్మద్ ఆరోఫ్ హుస్సేన్‌లు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బీసీ, ఎస్సీ, ఎస్టీల ఉద్యోగుల సమస్యలను వివరించారు. పదోన్నతుల్లో మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మల్కాజిగిరి

ఏఎస్‌రావునగర్ డివిజన్‌కు నేడు మంత్రి మహేందర్‌రెడ్డి రాక

కుషాయిగూడ: ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో పూర్తయిన పనుల ప్రాంభోత్స వానికి సోమవారం ఉదయం 10.30 గంటలకు మంత్రి మహేందర్‌రెడ్డి రానున్నట్లు డివిజన్ కార్పొరేటర్ పావనిరెడ్డి తెలిపారు. జమ్మిగడ్డలో రూ.40 లక్షల నిధులతో పూర్తిచేసిన సీసీరోడ్డును ప్రారంభించి ఏఎస్‌రావుగనర్‌లో రూ.44 లక్షలతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తారన్నారు.

పూసల కులస్థులకు నిధులు కేటాయించండి

ఏఎస్‌రావునగర్: పూసల కులస్థులకు 100 కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర పూసల సంఘ సంయుక్త కార్యదర్శి పి.సురేందర్ ఆధ్వర్యంలో నాయకులు సోమవారం ఎంబీసీ రాష్ట్ర చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బీసీ సంక్షేమ అదనపు డైరెక్టర్ అశోక్‌కుమార్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో తిరుగుతూ పూసలు అమ్ముకుంటూ పొట్టపోసుకుంటున్న తమకు రుణాలందించి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.


ఇళ్ల ముందు అలంకరించిన రంగవల్లిక


నూతన సంవత్సర వేడుకల్లో పాఠశాల చిన్నారులు


కొత్త సంవత్సరం వేడుకల్లో రోజరి పాఠశాల విద్యార్థులు


సీఎంను కలిసిన గౌతంనగర్ వాసి

నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఎమ్మెల్యే నివాసానికి పెద్ద సంఖ్యలో జనం వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. కార్పొరేటర్లు శిరీషారెడ్డి, జగదీష్‌గౌడ్, నర్సింగ్‌రావు నివాసం వద్ద కాలనీ వాసులు, పార్టీనేతలు, అభిమానులు వెళ్లి శుభాకాంక్షలు చెప్పారు. దేవాలయాలల్లో భక్తులు పెద్దఎత్తున పూజలు చేశారు. ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులు ఆకట్టుకున్నాయి. సోలార్ ఎనర్జీ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్‌కుమార్‌గౌడ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి మద్యం తాగి వాహనాలు నడుతున్న 37 మందిపై కేసులు నమోదు అయ్యాయి. మౌలాలి జడ్‌టీఎస్, నేరేడ్‌మెట్ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించినట్లు సీఐ వెంకటయ్య తెలిపారు. నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ కె.శ్రీదేవి నివాసానికి పలు కాలనీ సంక్షేమ సంఘాల నేతలు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టెంపుల్ అల్వాల్ భక్తులతో కిటికిటలాడింది. వివిధ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భూదేవినగర్ ప్రార్థన మందిరంలో చిన్నారులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్పొరేటర్ సబితాకిశోర్, తెరాస డివిజన్ అధ్యక్షుడు అనిల కిశోర్ తదితరులు పాల్గొన్నారు. మౌలాలి డివిజన్‌లోని సికింద్రాబాద్ మైనార్టీ పాఠశాలలో సోమవారం పాఠశాల విద్యార్థినిలు, ఉపాధ్యాయులు కలిసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ శంకరయ్య, మైనార్టీ విద్యాసంస్థల కార్యదర్శి షఫీయుల్లా, ఉపాధ్యాయినులు.. నస్రీన్, భాను, సమీనా అస్మన్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే బృందం


మాజీ ఎమ్మెల్యేను కలిసి కాలనీ వాసులు


ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెపుతున్న అభిమానులు

విద్యుత్తు సరఫరాలో అంతరాయమా?

మీ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం జరిగిందా? మీ వీధిలో విద్యుత్తు తీగలు ప్రమాదభరితంగా ఉన్నాయా? అయితే వెంటనే ఈక్రింది నెంబర్లుకు ఫోన్ చేయండి.

మౌలాలి సబ్‌స్టేషన్	–	9490153527
ఆనంద్‌బాగ్ సబ్‌స్టేషన్	–	9490153537
గౌతంనగర్ సబ్‌స్టేషన్	–	9490153539
వాజ్‌పేయినగర్ సబ్‌స్టేషన్	–	9490153541/42
వసంతపురికాలనీ	–	9090153543/44
వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్	–	9490153545

- నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే

స్వామియే శరణం అయ్యప్ప

నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే: ఓల్డ్ నేరేడ్‌మెట్‌లోని ప్రాచీన మూడుగుళ్ల దేవాలయం సోమవారం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. దేవాలయంలో గొట్ల వెంకటేష్‌యాదవ్, అశోక్‌యాదవ్ గురుస్వాముల నేతృత్వంలో అయ్యప్ప పడి పూజ ఘనంగా జరిగింది. అయ్యప్ప సుబ్రహ్మణస్వామి గణపతి దేవుళ్ల విగ్రహాలను పువ్వులు, పండ్లతో అందంగా అలంకరించారు. ఈసందర్భంగా జరిగిన ధర్మశాస్త్రా పూజ విశేషంగా భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం పడి వెలిగించి కార్యక్రమాన్ని ముగించారు. ఈసందర్భంగా స్వాములు ఆలపించిన భక్తిగీతాలు విశేషంగా అకట్టుకున్నాయి.



ఇలా చెత్త వేస్తే నష్టం మనకే



సఫిల్‌గూడ ఎల్బీనగర్ కాలనీలో ఉన్న నియంత్రిక వద్ద కొన్ని నెలలుగా కొందరు నిత్యం చెత్తను వేస్తున్నారు. అంతేకాకుండా వాటికి నిప్పు పెడుతున్నారు. దీంతో నియంత్రికకు మంటలంటుకునే ప్రమాదం ఉంది. చెత్తను రోడ్డు పక్కన కాకుండా రిక్షాలో వేస్తే బాగుంటుంది కదా!

– నేరేడ్‌మెట్, న్యూస్‌టుడే

అవయవ దానంపై అవగాహన పెంచుకోవాలి

కుషాయిగూడ, న్యూస్‌టుడే: అవయవ దానంపై ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ప్రముఖ మానవ వనరుల నిపుణులు కె.సత్యనారాయణ పేర్కొన్నారు. మోహన్ ఫౌండేషన్, డాక్టర్ ఏఎస్‌రావు విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కమలానగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో అవయవ దానంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అవయవదానంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. అవయవదాన కార్డులను అందజేశారు. కార్యక్రమంలో మోహన్ ఫౌండేషన్ ప్రతినిధి పవన్‌రెడ్డి, ప్రతినిధులు పీబీచారి, సోమయ్యాచారి, జి.యాదగిరిరావు, గిరిజన యూత్ అధ్యక్షులు కోట్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.


కార్డులను అందజేస్తున్న సత్యనారాయణ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

అల్వాల్: (సోమవారంనాటివి.. కిలో రూ.లలో) టమాటా 9, వంకాయలు 13, బెండకాయలు 35, పచ్చిమిర్చి 31, కాలీఫ్లవర్ 31, క్యాబేజీ 15, క్యారెట్ 48, దొండకాయలు 23, ఆలు 13, ఉల్లి 38, సొరకాయ 15, పొట్లకాయ 11, బీన్స్ 25, గోరుచిక్కుడు 38, చిక్కుడు 38, దోసకాయ 18, బీరకాయ 38, కాకరకాయ 28, చామగడ్డ 40, కీర 13, క్యాప్సికం 28, బీట్‌రూట్ 23, కందగడ్డ 23.

రామకృష్ణాపురం రైతు బజారులో..

డిఫెన్స్‌కాలనీ: టమాట 11, వంకాయలు 13, బెండకాయ 35, పచ్చిమిర్చి 29, కాకరకాయ 28, బీరకాయ 31, క్యాబేజీ 13, బీన్స్ 25, క్యారెట్ 50, క్యాలీఫ్లవర్ 31, దొండకాయ 25, చిక్కుడు 38, గోకరకాయ 31, బీట్‌రూట్ 20, క్యాప్సికం 39, ఆలుగడ్డ 13, కీర 11, దోసకాయ 13, సొరకాయ 15.

మేకల్ని మాయం చేసిందెవరో!

న్యాయం కోసం 2 నెలలుగా ఓ సామాన్యుడి ఎదురుచూపులు

మల్కాజిగిరి, న్యూస్‌టుడే: నాలుగు డబ్బులు సంపాదించుకుందామనే ఆశతో మేకల పెంపకం మొదలుపెట్టిన ఓ సామాన్యుడి ఆశ నేరవేరలేదు. అతన్ని ఆదుకోవాల్సిన పోలీసులు న్యాయం జరిగేందుకు చొరవ తీసుకోవటం లేదు. భారీ చోరీల సంఘటనల్లో నిందితుల్ని పట్టుకునేందుకు ఎంతో ప్రతిభను చాటుకునే పోలీసులు.. ఈ ఘటనలో సరైన శ్రద్ధ చూపడం లేదని తెలుస్తోంది. అతని పూర్వాపరాలివీ.. మల్కాజిగిరిలో ఆనంద్‌బాగ్ ప్రదాన రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. అలాంటి రహదారి పక్కన చిరు వ్యాపారాలను చేసుకుంటున్న ఎల్లయ్య జీవితంలో ఎంత కష్టపడినా ఎదగలేకపోయాడు. తమలపాకుల వ్యాపారం కలిసి రాలేదు. చెరుకు రసం అమ్ముకుంటే అతని ఒంట్లో శక్తి అంతా రసంలా కారిపోయింది. వినాయక చవితికి గణపయ్య బొమ్మలు అమ్ముకున్నా ఆ దేవుడూ కరుణించలేదు. దసరా బొమ్మల కొలువుకు అవసరమైన బొమ్మలు, దీపావళి ప్రమిదలు తక్కువ ధరలకే విక్రయించినా ఏ దేవతా అతడ్ని కరుణించలేదు. దీంతో గత అక్టోబరులో 6 మేకల్ని తెచ్చుకుని పెంచటం మొదలుపెట్టాడు. ఇందుకోసం రూ.40 వేలు ఖర్చు చేశాడు. వీటి కోసం తాను వ్యాపారం చేసుకునే ప్రాంతంలో షెడ్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. అయితే నవంబరు 7న వాటిని దొంగలు ఎత్తుకెళ్లిపోయారు. ఈ ఘటనపై పోలీసులకు బాధితుడు అదేరోజు ఫిర్యాదు చేశాడు. ఇప్పటి వరకూ ఆచూకీ తెలియలేదు. దీంతో తన భవిష్యత్తు ఏంటని పోలీస్‌స్టేషన్ చుట్టూ తిరుగుతున్నాడు. షెడ్డుకు సమీపంలోనే సీసీ కెమెరాలున్నా వాటి ద్వారా దొంగలను గుర్తించి పోలీసులు తనకు న్యాయం చేస్తారనే నమ్మకంతో కాలం వెళ్లదీస్తున్నాడు.





మల్కాజిగిరి

మంచినీరు మట్టిపాలు



నేరేడ్‌మెట్ కూడలి నుంచి మాల్కాజిగిరికి వెళ్లే ప్రధాన మార్గంలో గ్యాలన్ల కొద్దీ మంచినీరు మట్టిపాలవుతోంది. మంచినీటి పైపులైను లీకేజీతో మూడు రోజులుగా నడిరోడ్డు మీద పారుతున్న జలమండలి సిబ్బంది సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదు – డిఫెన్స్‌కాలనీ, న్యూస్‌టుడే

ఈ ఫౌంటెయిన్ ఇక ఇంతేనా?



మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని 6 డివిజన్ల పరిధిలోని సమస్యలనే కాదు సర్కిల్ కార్యాలయం ఆవరణలోని ప్రధాన సమస్యను గుర్తించటంలో కూడా అధికారులు విఫలమవుతున్నారు. కార్యాలయానికి అందం, ఆకర్షణ కోసం ఏర్పాటు చేసిన ఈ ఫౌంటెయిన్ మూలన పడి ఏడాది దాటుతోంది. ప్రస్తుతం అలంకారప్రాయంగా ఉంది. ఇందులోని నీళ్లు పాకుడు పట్టాయి. దీంతో దుర్వాసన వస్తోంది. – మల్కాజిగిరి, న్యూస్‌టుడే

యువకుడు ఆత్మహత్య

నాచారం, న్యూస్‌టుడే: మద్యానికి బానిసగా మారిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. నాచారం ఎస్సై వెంకటరెడ్డి కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన ఇండ్ల కొండయ్య (25) మల్లాపూర్ సుభాష్‌నగర్‌లో ఉంటున్నాడు. మేస్త్రీ పని చేస్తాడు. భర్త నిత్యం మద్యం తాగుతుండటంతో విసిగిపోయిన భార్య కొండమ్మ గత శుక్రవారం కందుకూరులోని పుట్టింటికి వెళ్లింది. సోమవారం ఉదయం పనికి తీసుకెళ్లడానికి వచ్చిన అతని అన్న హరిబాబు.. లోపల గడి ఉండడంతో స్థానికుల సహాయంతో తలుపు పగులగొట్టి చూడగా ఉరేసుకుని కనిపించాడు. దీంతో పోలీసులకు పిర్యాదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లను అందజేస్తున్న యోగా బృందం సభ్యులు

అల్వాల్, న్యూస్‌టుడే: టెంపుల్ అల్వాల్‌లోని శ్రీవెంకటేశ్వర పార్కు యోగా బృందం పేదప్రజలకు సోమవారం ఉదయం దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతిరోజూ వేకువజామునే రోడ్లు శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులతోపాటు, స్థానికంగా నివసిస్తున్న నిరాశ్రయులకు ఈ దుప్పట్లను అందజేశారు.



PACKERS & MOVERS

Jai Hanuman Packers & Movers Local & All Over India DSNR: 9391072529, KP: 9394428929, Sec: 9032028929, Vij, Vzg, Chennai, Bng, Puna.

Vijaya Packers & Movers. Local & all over India. DSNR: 9550879563, KP: 9491631356, ECIL: 9866689436, Uppl: 9951499356, Vjy, Vizag.

Peacock Pac & Move Loc & All D2D. 24/7 DSNR: 24048555 TARNAKA 9959789555 ECIL: 9000456555 SEC. 64539555 'B' VJA, VSP, GNT, NEL, BNG, CHE, DEL

WEBSITES

Website @ 499/- Mobile App, SEO@Low Price Call V&V (Training & Development) DSNR. Call ✆ 040 - 66639001/ 9052389001.

COMPUTERS

Computer Laptop Service at Your Door Step A.S.Rao Nagar, ECIL, Sainikpuri, Moulali, Malkajgiri. Contact: 8008000212

SPOKEN ENGLISH

Maharshi Spoken English with Guarantee Results Business, All working people, Housewives, Students T/M, E/M. On sundays. 2-3hrs classes. ✆ 7993131239.

HOME TUTIONS

B.S.Home Tutions VI-XII. All C.B.S.E/ I.C.S.E. All Boards. Inter, IIT, J.E.E, NEET, Chemistry, Phy, Maths, ✆ 9912639222/ 9848591739



Nissi Home Tuitions I to X All Sub & Boards Inter(MPC), BE/B.Tech, Phy, Chem, Maths, Tutors Welcome No Reg. ✆ 8247393244.

Nlight Academy, New Batch starting Short Term-Inter MPC, Bi.PC, MEC& JEE-Mains'18, NEET-2018, 5-10th all sub. Tarnaka.✆ 9705539249.

HAND WRITING COURSE

పరీక్షల్లో మంచిమార్కులు రావడానికి, హ్యాండ్‌రైటింగ్ ముత్యాల్లా& వేగంగా వ్రాయాలి దానికి ఇంగ్లీష్, తెలుగు, లుసిడా, క్యాలిగ్రఫీలో 100%ట్రైనింగ్ గ్యారంటీ. ప్రతి ఆదివారం హోంట్యూషన్.✆ 7993131239.

AYURVEDIC

సంతాన లేమి, చర్మరోగములు, నడుము నొప్పి, క్యాన్సర్, మధుమేహము, అధికబరువు, ఆస్తమా, కామెర్లు, BP, HIV, మూర్ఛ మొ॥ దీర్ఘవ్యాధులకు 40 సం.గా ఆయుర్వేదానుభవమున్న ప్రొఫెసర్, డా॥ ఉప్పలపాటి సుధాకరరావు. MD (Ay); Ph.D, రిటైర్డ్ ప్రిన్స్‌పాల్ గారి ప్రత్యేక వైద్యముకై సంప్ర. ✆ 9866190200.

YOGA & MEDITATION

వ్యాధి వచ్చాకకాదు, రాకముందే వ్యాధి మూలాన్ని నిర్మూలించండి. అందుకు తగిన రోగనిరోధకశక్తిని యోగా ద్వారా పొందండి మీఇంటి వద్దనే పతంజలియోగా నేర్పించబడును. ✆ 9394028619.

MOSQUITO SCREENS

Mosquito Mesh: MESH Windows & Doors, UPVC Windows, Welltech Cloth Hangers. ✆ 7569610019, www.welltechsystems.com

PEST CONTROL

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

OMKSR Pest Control white ants woodborers Treatment Guarantee Only Kitchen Cockroaches, Spray Gel: 499/-. ✆ 9550446581/ 9666566081.

ప్రభుత్వ గుర్తింపుగల ప్రీమియర్ పెస్ట్ మేనేజ్‌మెంట్ చెదలు, 2 BHK-2000, 3 BHK-2500, 10 సం॥ గ్యారంటీ. నల్లులు, బొద్దింకలు, వాసనలేని జెల్ స్ప్రే 499/- ✆ 9666240511/ 33

వి.శారద పెస్ట్‌కంట్రోల్‌చే చెదలు, 2 BHK- 2000/-, 3 BHK- 2500/- 10 సం॥ల గ్యారెంటీ. బొద్దింకలు & బల్లులు వాసనలేని కెమికల్స్‌తో నివారణ. ✆ 7396112639, 8340980649.

Reddorkins Pest Control : కాక్రోచ్‌జెల్ రూ. 499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్ రాలుట, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనేటీగలు, దోమలు ✆ 9989956152

Biochem Pest కంట్రోల్ చెదలు, బొద్దింకలు, శాశ్వత నివారణ. వాసనరాని కెమికల్స్, ఫ్రీ ఇన్స్‌ఫెక్షన్ & ఎస్టిమేషన్ కొరకు సంప్ర॥ ✆ 9866773345

ASTROLOGY

త్రిముఖ దుర్గాజ్యోతిష్యం - సమ్మక్కపూజారి: ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, వ్యాపారం, కుటుంబం, కోర్టు సమస్యలు పరిష్కారం చేయును. సికింద్రాబాద్ స్వాతి హోటల్ ప్రక్క వీధిలో. Ph: 9542025298

అదృష్టం తలుపుతట్టేకాలం కలిసివచ్చేవారే నన్ను కలుసుకుంటారు. పరిష్కారంలేని సమస్యలు ఉండవు. సరియైన టైంలో సరియైన వ్యక్తుల్ని పూర్తినమ్మకంతో కలిసి వారిచ్చే పరిహారం పొందాలి. మీ జీవితం మీ నిర్ణయంపైనే ఉంటుంది. ముఖ్యమైన 50 వివరాలతో మీజాతకం కేవలం 500/-రూ॥లకే వ్రాసి ఇవ్వబడును. వారికి లైఫ్‌టైం ఫ్రీగా జాతకం చెప్పబడును. ఆర్థిక, ఆరోగ్య, వివాహ, దాంపత్య, విడాకులు, సంతాన, ఉద్యోగ, వ్యాపారం, చదువు, ఆస్తి, సినిమా, కోర్టు, విదేశీయానం వగైరా సమస్యలు పరిష్కరించబడును. 70సం॥ల వయస్సు, 50సం॥ అనుభవం కలిగి జంటనగరాలలో 1999నుండి సేవలందిస్తూ "భవిష్యశాస్త్ర విశారద, జాతక గ్రహదోష నివారణ రత్న, ప్రజాదరణ జ్యోతిష్య సామ్రాట్" బిరుదులు పొందిన కాకినాడ M.S.R.మూర్తి సిద్ధాంతి గారిని ఉ.9-సా 6వరకు సౌత్‌ఎండ్‌పార్క్ కాలని, L.B.నగర్, ఫోన్ చేసిరండి✆: 9391060189/ 7799496998

అందరికీ కొత్త సంవత్సర శుభాకాంక్షలు. దయచేసి పత్రాలు సరిగాలేని బండ్లు నడుపవద్దు. కండీషన్‌లేని బండ్లు నడుపవద్దు. ముఖ్యంగా హెల్మెట్ లేని బండ్లు నడుపవద్దు. పండిట్: రామకృష్ణ గురూజీ, (ECIL) చక్రసిద్ధి శ్రీహనుమాన్ జ్యోతిష్కులు (Most Popular Astrologer) ఎటువంటి ప్రశ్నలకైనా సమాధానం ఇస్తారు. మీ "రెండు" హస్తరేఖలు, ముఖ కవళికలు మనిషిలేని యెడల, ఫొటో, జన్మ తేదీ, జాతకచక్రం చూసి మీ సంపూర్ణ భవిష్యవాణి వెంటనే చెప్పగలరు. (గమనిక:) ఉద్యోగం, ప్రేమ వివాహం, శత్రుభయం, కోర్టు కేసులు, ఆస్తి తగాదాలు, మానసిక ఆందోళన, రియల్ ఎస్టేట్, ముఖ్యంగా (Deprotion)లో ఉన్న వాళ్ళు తప్పకుండా కలవండి. మరియు, వ్యక్తిగత స్త్రీ/పురుషుల ఎటువంటి మొండి సమస్యలకైె ఖచ్చితంగా, పరిష్కార మార్గము చూపగలరు. సం॥ భవాణి ప్లాజా F.No. 10, ECIL బస్టాండ్ ఎదురుగా, ECIL, Hyd. ✆ 9849601384/ 9849604719

LADIES HOSTEL

P Cube డీలక్స్ లేడీస్‌హాస్టల్: హోమ్‌లీ ఫుడ్ &అకామిడేషన్, స్టూడెంట్స్ &వర్కింగ్ ఉమెన్స్, HDFC బ్యాంక్‌పైన ఈస్ట్ మారేడ్‌పల్లి. ✆ 9949500463/ 040-40074169.

GUEST HOUSE

సుహలేఖ గెస్ట్‌హౌజ్ :అతిథుల కొరకు, ఫంక్షన్స్ కొరకు ఇవ్వబడును. టీచర్స్ కాలనీ, ఈస్ట్ మారేడ్‌పల్లి - సికింద్రాబాద్. సంప్ర: 8008206482/ 040-48520182.

OLD AGE HOME

సుబ్బయ్య ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9603159955/ 9603369955/ 9603429955/ 9603829955

నాగబాబు ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9010368855/ 9010418855/ 9010478855/ 9133138855

శ్రీదేవి ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9640297766/ 9640017766/ 9603857766/ 9640327766

శ్రీధర్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9505197788/ 9505317788/ 9553407788/ 9553287788.

అంజన్న హోంకేర్/ నర్సింగ్ & బేబీకేర్ సర్వీసెస్. వృద్ధులు, మంచానున్న వారికి 12/24 గం॥ మీ ఇంటివద్ద ఉండి సేవలు చేయుటకు ANM, GNM, B.Sc నర్సులు, ఆయమ్మలు, వార్డ్ బాయ్స్‌ను పంపగలము. కూకట్‌పల్లి. ✆ 9133833544/ 9000967963/ 9959933359/ 9704161063. www.anjannahomecare.in

డాక్టర్లతో with మెడిసిన్స్ "శ్రీసాయి అమృత ఓల్డేజ్ హోం & Rehabilitation Centre" ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్ స్ట్రోక్ వారికి 24 గం॥ కేర్ హబ్సిగూడ, తార్నాక. సంప్ర: 9949362765.

హిమాలయ ఓల్డేజ్‌హోం వృద్ధాప్యం, పక్షవాతం, దీర్ఘకాలిక వ్యాధులతో మంచానున్నవారికి ఆశ్రమంలో 24గం॥ ఆయా, నర్సు, డాక్టర్ సేవలు, L.B.నగర్. వనస్థలిపురం ✆ 8885355134

బ్రాహ్మణ వృద్ధాశ్రమం మనవృద్ధులు ఏదోఒకచోట చేరడంవల్ల సంస్కృతి ఆచారాలకు నష్టం బ్రాహ్మణత్వానికి ప్రమాదం. బ్రాహ్మణాశ్రమంలో చేర్పించి జాతిగౌరవం కాపాడండి ✆ 9348393485

భగవాన్ ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, మంచానున్న వారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవం గల ఆయా/అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9133702211/ 9133652211/ 9133762211/ 9133742211

రమ్య హోంకేర్: మంచాన ఉన్న పేషెంట్లకు, వృద్ధులకు సేవచేయడానికి, వంటచేయడానికి, పిల్లలను చూసుకోవడానికి పనివారిని పంపగలం. ✆ 7093431444/ 7032747888

TV REPAIR

SAMSUNG, LG, SONY, PANASONIC అన్ని కంపెనీల కలర్ టీవిలు, LCD, LED మీ ఇంటి వద్దనే రిపేర్ చేయబడును. 25సం॥ Exp. 9849694705.

SOFA REPAIR

Anmol Sofa Works. We undertake all types of Repairs & Manufacturing at your door steps. ✆ 9989937482, 7386599759.

Sofa Lining Works, Repairing All Cushions Door Service Taken Up One Branch in DSNR Area. 9032587371, 9642573668

SECONDS SALE

హౌజ్, ఆఫీస్, హోటల్ ఫర్నిచర్ అల్యూమినియం, ఇత్తడి, ఐరన్, స్రాప్, A/C బ్యాటరీస్, గ్లాసెస్, అల్యూమినియం పార్టీషన్స్, ప్లైవుడ్ స్రాఫ్, అల్మారాలు కొంటాం. అసద్ 9618100927.

A/c, బ్యాటరీలు, UPS, కంప్యూటర్ ఎలక్ట్రానిక్స్ ఉడెన్ హాస్టల్, హౌస్, హోటల్, గ్లాస్, పెఉడ్, ఐరన్ స్క్రాప్, ఐరన్ అలమార, డోర్స్, 8686271616

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ముషీరాబాద్

అయ్యప్పస్వాముల వన భోజనాలు

గోల్నాక, న్యూస్‌టుడే: గోల్నాక వీరన్నగుట్ట శివాలయం ఆవరణలో అయ్యప్పస్వాముల వన భోజనాలు జరిగాయి. సోమవారం అయ్యప్పస్వాముల బృందం తమ కుటుంబ సభ్యులతో కలిసి వన భోజనాలు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు హన్స్‌రాజ్‌నాథ్, ఎం.సతీశ్‌ముదిరాజ్, వర్కాల కృష్ణ, బాలరాజు, ఎ.సతీశ్‌కుమార్, సాయి, శ్యామ్, శరత్, పవన్‌తేజ, నితిన్, అభిలాష్, ఆంజనేయులు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర సందడి



జెమినీ కాలనీలో అపార్టుమెంటు ముందు వేసిన ముగ్గు

ముషీరాబాద్, న్యూస్‌టుడే

నూతన సంవత్సర వేడుకలను ముషీరాబాద్ ప్రజలు ఆదివారం అర్ధరాత్రి దాటాక సంతోషంగా జరుపుకున్నారు. కొత్త ఏడాదిని పురస్కరించుకుని సోమవారం ప్రజలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ముషీరాబాద్, భోలక్‌పూర్, అడిక్‌మెట్, రాంనగర్, బాగ్‌లింగంపల్లి, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

నియోజకవరగంలోని అన్ని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, వాచ్‌నైట్ సర్వీసులు చేశారు. గాంధీనగర్, గోల్కొండ క్రాస్ రోడ్స్, రాంనగర్, అడిక్‌మెట్ చర్చిలలో క్రైస్తవులు ప్రార్థనలు చేశారు. గాంధీనగర్ హెబ్రోన్ చర్చిలో సొసైటీ ఛైర్మన్ బ్రదర్ బి.తిమోతి, దైవ సేవకుడు బ్రదర్ పి.జోసఫ్ కురియన్, కమిటీ సభ్యుడు రాగి వీరాచారి ఆధ్వర్యంలో వాచ్‌నైట్ సర్వీసు జరిగింది. కడపకు చెందిన దైవసేవకుడు బ్రదర్ జయరాజ్ వాక్యోపదేశం చేశారు. ముషీరాబాద్‌లోని వెస్లీ చర్చిలో రెవరెండ్ కృపా విక్టర్‌పాల్ వాచ్‌నైట్ సర్వీసులో భాగంగా కొత్త సంవత్సర సందేశాన్ని వినిపించారు.

ముషీరాబాద్, చిక్కడపల్లి, గాంధీనగర్ ఠాణాల పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

రోడ్లపై సందడి

ఆదివారం అర్ధరాత్రి తర్వాత యువకులు రోడ్లపై సందడి చేశారు. కాలనీలు, బస్తీల్లో ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేశారు. పలు చోట్ల కేక్‌లను కోశారు. యువకులు ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ శుభాకాంక్షలు చెప్పారు. మాంసం, మద్యం దుకాణాలు, మిఠాయి దుకాణాలు కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. విద్యుత్తు దీపాల అలంకరణతో వ్యాపార సంస్థలు తళుక్కుమన్నాయి.

కవాడిగూడ: నూతన సంవత్సరంలో ప్రజలంతా ప్రశాంతంగా జీవించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం ఇందిరాపార్కు చౌరస్తాలో తెరాస నగర నాయకుడు కల్వగోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేక్‌ను కోశారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు ఫారూఖ్ హుస్సేన్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.శ్రీనివాస్‌రెడ్డి, కవాడిగూడ డివిజన్ తెరాస అధ్యక్షుడు బండ జగన్, ప్రధాన కార్యదర్శి బల్లెకారి రమేశ్, కాటారం దినేశ్, రాములు తదితరులు పాల్గొన్నారు.


హెబ్రోన్ చర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు


మిఠాయి దుకాణం వద్ద...

రాంనగర్: తెలంగాణ రాజకీయ ఐకాస ఛైర్మన్ ప్రొ.కోదండరాంను ముషీరాబాద్ నియోజకవర్గ తెలంగాణ ఐకాస ఛైర్మన్ ఎం.నర్సయ్య సోమవారం ప్రొ.కోదండరాంను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

రాంనగర్: రాంగనర్‌లో ఆదివారం అర్ధరాత్రి దాటి తర్వాత నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాలనీల్లో, ఆపార్టుమెంట్ల వద్ద విద్యుత్తు కాంతుల నడుమ ఆడిపాడారు. రాంనగర్‌లో ముక్తార్ హుస్సేన్ కేక్ కోశారు. పిల్లలు, యువతీ, యువకులు సందడి చేశారు. బాణసంచా కాల్చి, కేక్ కోసి పంచిపెట్టారు. పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ముషీరాబాద్: భోలక్‌పూర్‌కు చెందిన తెదేపా మైనార్టీ సెల్ నగర కార్యనిర్వహక కార్యదర్శి అక్లక్ హుస్సేన్ గవర్నర్


ఇందిరాపార్కు చౌరస్తాలో కేక్ కోస్తున్న నాయిని

సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముషీరాబాద్ ఎమ్మెల్యే డా.కె.లక్ష్మణ్‌ను ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మహ్మద్ ఉమర్, షఫియుద్దీన్, ఇర్ఫాన్, జాహెద్ అలీ తదితరులు పాల్గొన్నారు.


రాంనగర్‌లో కేక్ కోస్తున్న ముక్తార్ హుస్సేన్


రాంనగర్‌లో...

రెండుచోట్ల రోడ్డు ప్రమాదాలు


గాయపడ్డ బాలుడు

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం మొదటి రోజున రెండు చోట్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వివరాలు ఇలా.. సోమవారం ఉదయం బాగ్‌లింగంపల్లిలోని అంబేడ్కర్ కళాశాల ఎదురుగా ఉన్న ప్రధాన రోడ్డు పక్క నుంచి మహిళ తన కుమారుడితో కలిసి సమీపంలోని హనుమాన్ ఆలయంలోకి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం బాలుడిని ఢీకొట్టింది. దీంతో బాలుడి ముక్కుకు గాయమైంది. స్థానికుల సూచన మేరకు వాహనదారుడు బాలుడిని ఆసుపత్రికి తీసుకు వెళ్లారు.

● హిమాయత్‌నగర్ ఏఐటీయూసీ భవన్ ఎదురు రోడ్డులో సోమవారం రాత్రి మరో రోడ్డు ప్రమాదం ప్రమాదం జరిగింది. యువకుడు తన తల్లితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి మార్గంలో మరో వాహనం ఢీకొట్టింది. దీంతో యువకుడి చేతికి తీవ్ర గాయమైంది. వెనుక కూర్చున్న మహిళ ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడిపోయింది.

సీఎం కార్మికులు, ఉద్యోగుల పక్షపాతి


మాట్లాడుతున్న జి.రాంబాబుయాదవ్

బాగ్‌లింగంపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులు, ఉద్యోగుల పక్షపాతి అని తెరాస కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ అన్నారు. సోమవారం తెరాస కార్మిక విభాగం ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి ఆయన సీఎం కేసీఆర్‌ను ప్రగతిభవన్‌లో కలిశారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలోని తెరాస కార్మిక విభాగం రాష్ట్ర కార్యాలయంలో కార్మిక సంఘాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త సంవత్సరంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పని చేస్తున్న రీసోర్స్‌పర్సన్స్, వైద్య, ఆరోగ్యశాఖలో పని చేస్తున్న రెండో ఏఎన్ఎంలకు వేతనాల పెంపునకు సీఎం చర్యలు తీసుకున్నారని చెప్పారు.

సహపంక్తి భోజనాలు


కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ప్రతినిధులు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: భోలక్‌పూర్ డివిజన్ పద్మశాలి కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు జరిగాయి. నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పరసర్పం శుభాకాంక్షలు తెలుపుకుని మురిసిపోయారు. కాలనీలోని దాదాపు 500 కుంటుంబాలు గత నాలుగేళ్లుగా కొత్త సంవత్సరం రోజున సహపంక్తి భోజనాలను ఏర్పాటుచేస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుందర్ పటాలే, కార్యదర్శి ఆర్.ఆంజనేయులు మాట్లాడుతూ... కొన్నేళ్లుగా కాలనీ వాసులంతా కలిసి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ పటాలే, సత్యం, కార్యనిర్వాహణ కార్యదర్శి కమల్‌కుమార్ శర్మ, ఎం.లావణ్య గౌడ్, ఉమాపటాలే, గుర్రం జయలక్ష్మి ఆర్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి


సమస్యలను అడిగితెలుసుకుంటున్న డా.లక్ష్మణ్

గాంధీనగర్, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే డా.కె.లక్ష్మణ్ సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మూత్రవిసర్జన చేయొద్దన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు చంద్రశేఖర్, రమేష్, సంజయ్, ఆనంద్, లింగం, నేతలు రత్నసాయిచంద్, గోపాల్,వీఎస్‌టీ రాజు, లక్ష్మణ్‌యాదవ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, దుస్తుల పంపిణీ

బాగ్‌లింగంపల్లి: నగర శుభ్రతకు పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని పద్మకాలనీ సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు వుప్పుల పుల్లయ్య అన్నారు. అడిక్‌మెట్ డివిజన్‌లోని పద్మకాలనీలో సోమవారం జీహెచ్ఎంసీ సర్కిల్-15కు చెందిన 17మంది పారిశుద్ధ్య కార్మికులకు నూతన సంవత్సర కానుకగా మహిళా కార్మికులకు చీరలు, పురుషులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ.. నగరం పరిశుభ్రంగా ఉందంటే అందుకు పారిశుద్ధ్య కార్మికులే ప్రధాన కారణమన్నారు. బస్తీలు, కాలనీలు, రోడ్లపై పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తొలగించి అందంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. కార్యక్రమంలో సాయిజగన్నాథం, నవీన్‌కుమార్, రంగయ్య, వనం శంకరయ్య, ప్రకాష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


కార్మికులతో పుల్లయ్య తదితరులు

ప్రాజెక్టులు సఫలీకృతం కావాలి


సర్వమత పెద్దలతో ముఠాగోపాల్

రాంనగర్, న్యూస్‌టుడే: మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు నూతన సంవత్సరంలో సఫలీకృతం కావాలని కోరుకుంటున్నట్లు బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ముషీరాబాద్ నియోజకవర్గం ఇన్‌ఛార్జి ముఠాగోపాల్ తెలిపారు. సోమవారం రాంనగర్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన సర్వమత ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఠా జయసింహ, మోజస్, ఆలీ, ప్రభుదాస్, శ్రీధర్‌శర్మ, శ్రీనివాస్‌గుప్తా, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్



వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



పూజలో కృష్ణయాదవ్, హరిబాబుయాదవ్

ముషీరాబాద్, న్యూస్‌టుడే: భోలక్‌పూర్ దేవునితోటలోని భవాని శంకరాలయంలో సంగిశెట్టి శ్రావణ్‌కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో గురుబ్రహ్మ సతీషన్ నాయర్ గురుస్వామి నేతృత్వంలో సోమవారం అయ్యప్పస్వామి మహా పడిపూజ వైభవంగా జరిగింది. అయ్యప్పస్వామికి అభిషేకం, అర్చన, హారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, తెరాస రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్, తెరాస భోలక్‌పూర్ ఇన్‌ఛార్జి రెబ్బ రామారావు, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, ఆలయ ఈవో అన్నపూర్ణ, నేతలు ఎం.శ్రీహరిరావు, ఆర్.శ్రీను, లక్ష్మణ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బాయ్స్ హాస్టల్ ప్రారంభం



వసతిగృహాన్ని ప్రారంభిస్తున్న నాయిని తదితరులు

కవాడిగూడ, న్యూస్‌టుడే: దోమలగూడలో ఏర్పాటు చేసిన బాయ్స్ హాస్టల్‌ను రాష్ట్ర హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నిర్వాహకుడు ఖాజా హుస్సేన్‌తో పాటు శాసనమండలి సభ్యుడు ఫారూఖ్‌హుస్సేన్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటి సభ్యుడు వి.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాకారం మల్లన్నస్వామి మైలపోలు కార్యక్రమం నేడు

ముషీరాబాద్, న్యూస్‌టుడే: బాకారం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 2న సాయంత్రం స్వామివారికి మైలపోలు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ రెనోవేషన్ కమిటీ సభ్యుడు నల్లవెల్లి అంజిరెడ్డి, ఈవో రఘు తెలిపారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మైలపోలు కార్యక్రమం అనంతరం ఒగ్గుకథ ఉంటుందన్నారు. సమావేశంలో ఎల్లుబాయి, రవీందర్‌గౌడ్, సత్యనారాయణ, రాజు, రామానందరెడ్డి, ఉర్మిళాఅంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విలంబ్ సంగీత విభావరి

నార్సింగి: కొత్త సంవత్సరం సందర్భంగా గండిపేట సీబీఐటీ కళాశాల ప్రాంగణంలో సహజయోగ మెడిటేషన్ కేంద్రం వారి సహకారంతో ఏర్పాటు చేసిన విలంబ్ సంగీత విభావరి సోమవారం సాయంత్రం శ్రోతలను ఆకట్టుకుంది. సంగీతం ద్వారా సంతోషాన్ని అందించే ఉద్దేశంతో నూతన సంవత్సరం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విదేశీ సంగీత కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. జంటనగరాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరయిన ప్రేక్షకులు సంగీత కార్యక్రమాన్ని ఆస్వాదించారు. సీబీఐటీ బోర్డు సభ్యురాలు సంధ్యాశ్రీ మాట్లాడుతూ సంగీతం మనసును ఒత్తిడి నుంచి తేలికపరుస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు మెడిటేషన్ చాలా అవసరమన్నారు. సహజయోగ సెంటర్ తెలంగాణ ఇన్‌ఛార్జి మల్లారెడ్డి, సీబీఐటీ అధ్యాపకులు శ్యాంమోహన్‌రెడ్డి, జీఎన్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంగీత కార్యక్రమంలో ఫిన్‌బార్ అన్‌స్లో, ఎలిజబెత్ అన్‌స్లో, గ్వెన్‌డొలిన్ అన్‌స్లో, క్లొండియో మెరికొ, సిల్వెయా బర్నెట్టి, లూకా తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.

నిలిచిన ఆసరా ప్రక్రియ

- మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు

న్యూస్‌టుడే, బాగ్‌లింగంపల్లి: కొన్ని నెలల క్రితం బండ్లగూడ మండల కార్యాలయంలో ఆసరా పింఛన్లలో భారీ కుంభకోణం జరిగింది. ఈ నేపథ్యంలో సీఐడీ పోలీసులు పింఛన్ల కుంభకోణంపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. దీంతో కొత్త ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియ నిలిచిపోయింది.

ఇప్పటికే హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితారాణా నగరంలోని 16 మండల కార్యాలయాల్లో ఆసరా బోగస్ పింఛన్లపై ప్రత్యేక విచారణ జరిపిస్తున్నారు. ముందుగా ఎనిమిది మండలాలు ఆ తర్వాత మరో ఎనిమిది మండలాల చొప్పున పింఛన్లపై విచారణను వీఆర్వోలు చేపట్టారు. ఈ నేపథ్యంలో హిమాయత్‌నగర్ మండల కార్యాలయం మొదటి విడత సర్వే జాబితాలో లేకున్నా. ముందస్తు జాగ్రత్తలతో ఇక్కడి అధికారులు, వీఆర్వోలు కలిసి ఇంటింటా విచారణ చేపట్టారు. ఎంత మంది బోగస్, ఎంత మంది అర్హులున్నారో ఇప్పటి వరకు తేల్చలేదు.



తహసీల్దార్ కార్యాలయం

మూడు నెలలలుగా..

మూడు నెలలుగా ఆసరా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు ఆందోళనకు గురవుతున్నారు. అసలు పింఛన్లు మంజూరు చేస్తారో.? చేయరోనని భయం వారిలో నెలకొంది. నిత్యం మండల కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. మండల కార్యాలయం నుంచి కొంత మందిని అర్హులుగా ఎంపిక చేసి, జాబితాను కలెక్టర్ కార్యాలయానికి పంపినట్లు తెలిసింది. కానీ మంజూరు ప్రక్రియ నిలిచిందని పలువురు దరఖాస్తున్న వారు ఆవేదన వ్యక్తం చేశారు.



కార్యాలయం వద్ద దరఖాస్తుదారులు

తహసీల్దార్ కార్యాలయం పరిధిలో ..

ఇక్కడి తహసీల్దార్ కార్యాలయం పరిధిలో గత నవంబరు నాటికి వృద్ధాప్య- 2197, వితంతు- 3,015, దివ్యాంగులు 996, ఒంటరి మహిళలు 252 మంది పింఛన్లు పొందుతున్నారు. మండలంలో ప్రతి నెల నెలకు 20 నుంచి 30 వరకు ఆసరా దరఖాస్తులు వస్తున్నాయి. దరఖాస్తు చేసుకున నవారు పింఛన్ల కోసం నిరీక్షిస్తున్నారు. ఈ విషయమై 'న్యూస్‌టుడే' వివరణ కోసం తహసీల్దార్ సుజాతను చరవాణి ద్వారా సంప్రదించగా ఆమె అందుబాటులోకి రాలేరు.

కొత్తవి మంజూరు చేయాలి

ప్రభుత్వం పేదల కోసం ఆసరా పింఛన్ల పథకం ప్రవేశపెట్టింది. బోగస్ పేరిట అర్హుల ఎంపిక, మంజూరులో జాప్యం చేస్తోంది. దీంతో దరఖాస్తుదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అర్హులకు పింఛన్లు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన 73 మందిపై కేసులు



వాహనదారుడిని పరీక్షిస్తున్న పోలీసు

కాచిగూడ, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా మద్యం తాగి వాహనాలను నడిపడిన వారిపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్సైలు రమణ్, రాయప్ప సిబ్బందితో రామంతాపూర్ విశాల్ మార్కెట్, అంబర్‌పేట ఆరో నంబర్ చౌరస్తాలో బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలను నడుపుతున్న 60 మంది ద్విచక్ర వాహనదారులు, 2 ఆటోలు, 11 కార్ల యజమానులు కలిపి మొత్తం 73 మందిపై కేసులు నమోదు చేశారు.

జైస్వాల్‌గార్డెన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాలకృష్ణయాదవ్



బాలకృష్ణయాదవ్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు

గోల్నాక: గోల్నాక జైస్వాల్‌గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా అడ్వకేట్ బాలకృష్ణయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జైస్వాల్‌గార్డెన్ సామాజిక భవనంలో బాలకృష్ణయాదవ్ అభినందన, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కాలేరు పద్మ, జీహెచ్ఎంసీ మాజీ ఫ్లోర్ లీడర్ కాలేరు వెంకటేశ్ ఆయనకు అభినందనలు తెలిపారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా వల్లభాయ్, జ్ఞానేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సత్యం గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా ఈశ్వరయ్య, రవీందర్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీనివాస్‌గుప్తా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో తెరాస నేతలు లింగంగౌడ్, ఆర్‌కేబాబు, నర్సింగ్ యాదవ్, బుచ్చిరెడ్డి, శంకర్, గోపాల్, కాలనీ పెద్దలు రామాగౌడ్, ప్రసన్నాంజనేయులు, యాదవరెడ్డి, సురేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బాలకృష్ణయాదవ్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కాచిగూడ: కాచిగూడలో ఆదివారం రాత్రి వాసవి పబ్లిక్ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 1983 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఒక చోట కలుసుకున్నారు. పాఠశాలలో చదువుకునే రోజుల్లో వారు తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల అధ్యక్షుడు పెండేకంటి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ... తమ సంపాదనలో కొంత భాగాన్ని సామాజిక సేవా కార్యక్రమాల కోసం ఖర్చు చేయాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, సుభాషిణి గోవింధక్, కేవీ సుభాశ్, డి.శ్రీనివాస్, పవన్ పాల్గొన్నారు.

గోల్నాకలో కూరగాయల ధరలు

తిలక్‌నగర్, న్యూస్‌టుడే: (సోమవారం నాటివి.. కిలో రూపాయలలో) ... టమాట-7, ఆలుగడ్డ-15, వంకాయ 30, క్యాబేజీ-30, బెండకాయ-35, దొండకాయ-25, కాకరకాయ-40, బీన్స్-35, దోసకాయ-25, సొరకాయ-15, బీరకాయ-35, క్యాప్సికం-30, చామగడ్డ-35, క్యారేట్ -40, పచ్చిమిర్చి- 30, ఉల్లిగడ్డ-35, వెల్లులి-50, అల్లం-40.

ఆలయంలో కేంద్ర మాజీ మంత్రి పూజలు



వృద్ధురాలికి మిఠాయి ఇస్తున్న దత్తాత్రేయ

రాంనగర్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరంలో ప్రజలందరూ మంచిగా ఉండాలని దేవున్ని కోరుకున్నట్లు కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. సోమవారం ఉదయం అడిక్‌మెట్ డివిజన్ రామాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... అందరికి విద్య, వైద్యం, ఉపాధి కలగాలని భగవంతున్ని వేడుకున్నట్లు చెప్పారు. అనంతరం ఆలయం బయట వృద్ధులకు మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో భాజపా నాయకులు నేతి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పార్కింగ్‌తో పాట్లు

బాగ్‌లింగంపల్లి నుంచి నల్లకుంటకు వెళ్లే దారిలో పలు దుకాణాలకు పార్కింగ్ సదుపాయం లేదు. ఆయా దుకాణాలకు వచ్చే వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపై నిలుపుతున్నారు. దీంతో రాకపోకలకు వాహనదారులు, పాదచారుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అయినా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

బాగ్‌లింగంపలి, న్యూస్‌టుడ్లే

సన్మానం..అభినందనలు

గోల్నాక, న్యూస్‌టుడే: అంబర్‌పేట విశ్వ బ్రాహ్మణ సమైక్య సంఘం ఆధ్వర్యంలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సంజీవచారిని సన్మానించి అభినందనలు తెలిపారు. ఆదివారం గోల్నాక గంగానగర్‌లోని కార్యాలయంలో విశ్వ బ్రాహ్మణ సమైక్య సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌చారి, ప్రధాన కార్యదర్శి శ్రీరామాచారి, కోశాధికారి రామకృష్ణచారి, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎ.జైన్‌కుమార్‌చారి, ఛైర్మన్ కంది పెంటాచారి, వైస్ ఛైర్మన్ ఆనంద్‌చారి, ఉపాధ్యక్షుడు కృష్ణాచారి, కృష్ణమూర్తిచారి ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు. విశ్వ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి తన వంతు తోడ్పాటును అందిస్తానని సంజీవచారి అన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు సతీశ్‌కుమార్, నాగరాజు, కృష్ణ, రాజ్‌కుమార్, స్వామి, నారాయణ, రవీందర్, శ్రీకాంత్‌చారి, ప్రశాంత్‌చారి, రమేశ్‌చారి, బాబుచారి తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్

జీడిమెట్ల ట్రాఫిక్ సీఐగా సత్యనారాయణ

జీడిమెట్ల, న్యూస్‌టుడే: జీడిమెట్ల ట్రాఫిక్ సీఐగా కె.సత్యనారాయణ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీఐ అశోక్‌కుమార్ బాలానగర్ ట్రాఫిక్‌కి బదిలీ కాగా ఆయన స్థానంలో డీజీపీ కార్యాలయంలో పనిచేసిన సత్యనారాయణను ఇక్కడి బదిలీ చేశారు.

పంపకాల జాతర... నాణ్యతకు పాతర!

- ★ అధికారుల ఉదాసీనత.. గుత్తేదారుల ఇష్టారాజ్యం
- ★ అష్టవంకరలు తిరిగిన భూగర్భ డ్రెయినేజీ
- ★ అనతి కాలంలోనే బయటపడిన నాణ్యతాలోపాలు



లక్ష్మీనగర్‌కాలనీ వద్ద రోడ్డుపై పారుతున్న మురుగు

న్యూస్‌టుడే, జీడిమెట్ల

అక్కడ భూగర్భ డ్రెయినేజీ నిర్మాణంలో పంపకాల జాతర జరిగింది. అధికారులు కళ్లు మూసుకోవడంతో గుత్తేదారు నాణ్యతకు పాతరేశాడు. భూగర్భ డ్రెయినేజీని అష్టవంకరలు తిప్పాడు. ప్రణాళిక, పర్యవేక్షణ లోపాల నేపథ్యంలో మూడు నెలల్లోనే పనుల్లో నాణ్యతా లోపాలు బయటపడ్డాయి. మురుగు రోడ్డెక్కుతోంది. దీంతో స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

గాజుల రామారం సర్కిల్ సూరారం అయప్ప కాలనీలో భూగర్భ డ్రైనేజీ లేకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికే ఇక్కడ పెద్దపెద్ద అపార్టుమెంట్లు వెలిశాయి. సంవత్సరాల తరబడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోలేదు. కానీ ఒక్కసారిగా ఇక్కడి అపార్టుమెంటు వాసులపై అధికారుల చూపు పడింది. వెంటనే నిధులు మంజూరు చేశారు. సుమారు రూ.30 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన భూగర్భ డ్రైనేజీ పనులపైనే ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చూస్తే ఆశ్చర్యపోయే విధంగా భూగర్భ డ్రైనేజీని అనేక మలుపులు తిప్పారు. ఏకంగా పది అడుగులకు పైగా లోతులో భూగర్భ డ్రైనేజీ పైపులు వేశారు. సులభంగా అనుకూలంగా పనిచేసే అవకాశం ఉన్నా ఇలా అధికారులు కొందరి ఒత్తిడికి తలొగ్గి చేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అయప్ప కాలనీలో ప్రభుత్వ సొమ్ముతో భూగర్భ డ్రైనేజీ వేసినా ఇందు కోసం ప్రతి అపార్టుమెంటు వాసుల దగ్గర డబ్బుల వసూలు చేశారని బహిరంగానే చెప్పుకొంటున్నారు. అందుకోసమే భూగర్భ డ్రైనేజీ అనేక మలుపులు తిరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

నాణ్యతకు తిలోదకాలు

భూగర్భ డ్రైనేజీ నిర్మాణం ఎవరి లబ్ధి కోసం చేశారో పక్కన పెడితే జరిగిన పనుల్లో గుత్తేదారు నాణ్యతకు పాతరేశాడు. నిర్మించి మూడు నెలలు కాకముందే లోపాలు బయటపడుతున్నాయి. పైపులైన్లు పగిలిపోయి సూరారం లక్ష్మీనగర్ నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డుపై లక్ష్మీనగర్ వద్ద మురుగు ఏరులై పారుతోంది. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇష్టానుసారం పనులు ఎందుకు చేయాల్సి వచ్చింది. గుత్తేదారు సక్రమంగా పనిచేయకపోయినా ఎందుకు పట్టించుకోవడంలేదనేది అధికారులే చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంజినీరింగ్ అధికారులు వెంటనే స్పందించి నిర్మాణంలో తలెత్తిన నాణ్యతా లోపాలను సవరించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇలా చేసి ఉండాల్సింది

ఇంజినీరింగ్ అధికారులు ఒత్తిళ్లకు మామూళ్లకు తలొగ్గడంతోపాటు తమ ఇష్టానుసారం పనులు చేస్తున్నారనడానికి



మ్యాన్‌హోల్ వద్ద బయటకు వస్తున్న మురుగునీరు

అయప్పకాలనీలో జరిగిన పనులే నిదర్శనం. వాస్తవానికి ఇక్కడ సూరారం కాలనీ, మల్లారెడ్డి కళాశాలలు, లక్ష్మీనగర్ కాలనీ నుంచి వచ్చే భూగర్భ మురుగు జలాలు వెళ్లడానికి మార్గం లేదు. ఖాళీ ప్రదేశంలోకి వదులుతుండడంతో దుర్వాసన, దోమలతో లక్ష్మీనగర్, హనుమాన్‌నగర్, వెంకట్రామ్‌నగర్‌వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు మరో కాలనీ అవుట్‌లెట్‌ను తెచ్చి, లక్ష్మీనగర్‌కాలనీ వాసులు ఏర్పాటు చేసుకున్న పైపులైనులో కలిపారు. కొత్తగా వేసినవి పెద్ద పైపులైను కావడం. . అప్పటికే ఉన్నది చిన్నవి కావడంతో సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఇలా అసలు సమస్యను వదిలి కొసరు సమస్యను పరిష్కరించడంపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నాణ్యతాలోపం సరిదిద్ది గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్యను పరిష్కరిస్తాం: మహేశ్వర్‌రెడ్డి, ఈఈ

అయ్యప్ప కాలనీ నుంచి తెచ్చి కలిపిన పైపులైను చిన్నది కావడం వల్ల సమస్య వచ్చింది. పైపులైను పెద్దది చేయడానికి ప్రతిపాదనలు పంపాం. నెలరోజుల్లో సమస్య పరిష్కరిస్తాం. ప్రైవేటు భూమిఉండటం వల్ల పైపులైను మలుపులు తిప్పాల్సి వచ్చింది. సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.3.50 కోట్లు అవసరమవుతాయి. దీనికోసం సర్వే చేపట్టాం.



పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ సమీపంలో చెట్ల మధ్యలో పారబోస్తున్న వ్యర్థాలు

జాతీయ రహదారిపై గ్రీనరీకి ఎసరు

పేట్‌బషీరాబాద్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా హరితహారం చేపడుతుండగా మరో వైపు ఉన్న చెట్లకు కొందరు ఎసరు పెడుతున్నా అధికారులు పట్టించుకోవటం లేదు. ఫలితంగా హరితహారం లక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. ఇటీవల సుచిత్రా కూడలి నుంచి కొంపల్లికి వెళ్లే జాతీయ రహదారిపై వ్యాపార, వాణిజ్య సంస్థలు బాగా వెలుస్తున్నాయి. వారి వ్యాపారలాభాల కోసం దుకాణాలకు ఎదురుగా సర్వీస్‌రోడ్డుపై ఉన్న మొక్కలను రాత్రికి రాత్రే తొలగిస్తున్నారు. జాతీయ రహదారిపై దశాబ్దంన్నర కిందట రోడ్డు నిర్మాణ సమయంలో హెచ్ఎండీఏ హుడా మార్గం పేరుతో మొక్కల నిర్మాణం చేపట్టింది. జాతీయరహదారి మధ్య, అలాగే సర్వీస్‌రోడ్డు ఇరువైపులా మొక్కల నాటింది. ఆ మొక్కలు నేడు పెరిగి పెద్దవుతున్నాయి. వాణిజ్య సముదాయాల్లో ఉండే దుకాణదారులు ఏదో సాకుతో చెట్ల తొలగింపునకు పాల్పడుతున్నాడు. పేట్‌బషీరాబాద్ ఠాణా సమీపంలో ఓ కార్పొరేట్ విద్యాసంస్థ ఉంది. ఇటీవల దాని ముందు భాగం కూల్చివేసి భవన నిర్మాణ వ్యర్థాలు నేరుగా తీసుకొచ్చి పోలీస్‌స్టేషన్ సమీపంలోనే చెట్ల మధ్య భాగంలో పడేస్తున్నారు. చెట్ల మొదళ్లలో భవననిర్మాణ వ్యర్థ పదార్థాలు వేయటం వల్ల చెట్ల వేళ్లకు నీరు సరిగా పోక చెట్లు ఎండిపోయే ప్రమాదం ఉంది. అధికారులు ఇలాంటి వాటిపై దృష్టిపెట్టాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



చెక్కును సర్పంచి లక్ష్మి దంపతులకు అందజేస్తున్న గోవిందారెడ్డి

దూలపల్లి(దుండిగల్): దూలపల్లిలో అయ్యప్పస్వామి దేవాలయం నిర్మాణానికి స్థానికుడు గోవిందారెడ్డి రూ.1.50 లక్షల చెక్కును విరాళంగా అందజేశారు. గ్రామంలోని గంగాస్థాన్‌లోని తన నివాసంలో సోమవారం సర్పంచి లక్ష్మి, దేవేందర్ దంపతులకు ఈ చెక్కును అందజేశారు.

కాలమానిని ఆవిష్కరణ

గ్రామంలోని శ్రీవెంకటేశ్వర కేబుల్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో రూపొందించిన కాలమానిని సోమవారం సర్పంచి సీహెచ్ లక్ష్మి ఆవిష్కరించారు. వార్డు సభ్యులు యాదగిరి, మధుసూదన్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికతో సాగండి

షాపూర్‌నగర్: దుండిగల్ గండిమైసమ్మ మండలం డి.పి.పల్లి గ్రామ పంచాయతీ సర్పంచి రాముగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కాలమానిని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం చేపట్టాల్సిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని సాయిబాబానగర్‌లో సోమవారం అయ్యప్పస్వామి మహా పడి పూజ ఘనంగా జరిగింది. అయ్యప్ప భక్తుడు విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక నేతలు అట్లూరి రాజేష్, చంద్రశేఖర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి క్రీడల్లో రాణించిన వారికి అభినందన



బ్యాడ్మింటన్ పోటీలలో రాణించిన వారిని అభినందిస్తున్న లక్ష్మణ్‌రెడ్డి, కోచ్ భాస్కర్‌బాబు

దుండిగల్, న్యూస్‌టుడే: విశ్వమాన్య బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ వేదికగా గతనెల 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించిన జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో దుండిగల్ ఎంఎల్ఆర్ స్పోర్ట్స్ అకాడమీకి చెందిన క్రీడాకారులు రాణించారు. అండర్-13, అండర్-15 విభాగంలో ఏడుగురు విజేతలుగా నిలవగా నలుగురు ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలను సోమవారం దుండిగల్‌లోని స్పోర్ట్స్ అకాడమీలో వెటరన్ క్రీడాకారుడు, ఎంఎల్ఆర్ గ్రూపు విద్యాసంస్థల ఛైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. కోచ్ భాస్కర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంకిస్తే పైకొస్తా.. ఉపేక్షిస్తే పడిపోతా!



గుట్ట జలమండలి వద్ద పూడుకుపోయిన ఇంకుడుగుంత

అమూల్యమైన జలరాశిని సురక్షితంగా భవిష్యత్తరాలకు అందించేందుకు దోహదపడేవి ఇంకుడుగుంతలు. ఎంతో ముందు చూపుతో జంట సర్కిళ్ల పరిధిలో అటు హెచ్ఎండబ్ల్యూఎస్, ఇటు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వేలాదిగా ఇంకుడు గుంతలు తవ్వించారు. వాటి నిర్వహణ మాత్రం మరిచారు. జగద్గిరిగుట్ట జలమండలి కార్యాలయం ముందు ఉన్న ఇంకుడుగుంత నిర్వహణే మరిస్తే ఇక దూరప్రాంతాల్లో ఉన్న వాటి సంగతేంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ ఇంకుడు గుంతకు సమీపంలోనే నీటి ట్యాంకర్లను నింపుతుంటారు. ట్యాంకర్లు నిండినప్పుడు వృథాగాపోయే నీరు గుంతలో చేరేలా మార్గం ఏర్పాటు చేశారు. ఉద్దేశం మంచిదైనా నిర్వహణ మరవడంతో ఇంకిస్తే ఉబికొచ్చి నీరందిస్తా... ఉపేక్షిస్తే కిందకు పడిపోతా అని గుంత ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లుంది అక్కడి పరిస్థితి.

- న్యూస్‌టుడే, జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్

నియోజకవర్గాన్ని ప్రగతి పథాన నిలుపుతా: ఎమ్మెల్యే



ఎమ్మెల్యే వివేకానంద్‌కి కేక్ తినిపిస్తున్న అభిమానులు

కుత్బుల్లాపూర్, న్యూస్‌టుడే: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకిచ్చిన హామీ మేరకు గత ఏడాది ప్రతిపాదించిన రూ.కోట్ల విలువచేసే పనులతోపాటు ఈ ఏడాది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో చేపట్టబోయే పనులను సకాలంలో పూర్తిచేయించి నియోజకవర్గాన్ని ప్రగతి పథాన నిలుపుతానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతగా 'స్వచ్ఛ సర్వేక్షణ్' కార్యక్రమంలో పాలుపంచుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టడానికి వీలు కలుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య సోమవారం తన నివాసంలో కేక్ కోసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళా సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన నాయకులు

శంభీపూర్(దుండిగల్): శంభీపూర్‌లోని తెరాస కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును సోమవారం పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ జగన్, ఎంపీటీసీ సభ్యులు మేకల వెంకటేశం, నాయకులు లక్ష్మారెడ్డి, మక్సూద్, విజయరాంరెడ్డి, శ్రీధర్ తదితరులు ఆయన్ను కలిసిన వారిలో ఉన్నారు.

జీడిమెట్ల: జీడిమెట్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అర్ధరాత్రి ఘనంగా జరిగాయి. యువత కోటి ఆశల మధ్య నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికింది. సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దేవాలయాలు కిటకిటలాడాయి. సూరారం కట్టమైసమ్మ దేవాలయం వద్ద భక్తులు బారులు తీరారు. శివాలయనగర్‌లోని ఉమామహేశ్వర దేవాలయం, వెంకట్రామ్‌నగర్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, సుభాష్‌నగర్‌లోని శివాలయాలు భక్తులతో రద్దీగా కన్పించాయి.



సూరారం కట్టమైసమ్మ దేవాలయం వద్ద భక్తుల సందడి

పత్రికల హాకర్స్ ఆధ్వర్యంలో..

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట చివరి బస్‌స్టాపులో దినపత్రికల హాకర్లు నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఉదయం ఘనంగా జరుపుకొన్నారు. కేకు కోసి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. ఎ.కార్తీక్‌యాదవ్, సంధ్యపేట రాము, బాల్‌రాజ్, అంజిరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాల మధ్య స్వాగత వేడుకలు

పేట్‌బషీరాబాద్: 2018 నూతన సంవత్సర వేడుకలు ఆదివారం అత్యంత ఆనందోత్సవాల మధ్య జరుపుకొన్నారు. టపాకాయలు కాల్చుతూ ఆనందంలో మునిగితేలారు. రోడ్లపై యువత ఉత్సాహంగా వాహనాల ర్యాలీలు నిర్వహించారు. సోమవారం ఉదయమే నూతన వస్త్రాలు ధరించి ఇష్ట దైవాలను దర్శించుకొన్నారు. దీంతో ఆయా దేవుళ్ల ఆలయాల వద్ద భక్తులు బారులు తీరి కన్పించారు. ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌కు పలువురు నేతలు వారి ఇళ్లకు వెళ్లి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పేట్‌బషీరాబాద్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏసీపీ అందె శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సీఐ ఎస్.రవిచంద్ర ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు అర్ధరాత్రి వరకు సీఐ రాములు ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 62 మందిని గుర్తించి వాహనాలు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు.

షాపూర్‌నగర్: కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ముందస్తు ప్రణాళికతో అందరూ అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం వేడుకలను శ్రీశైలంగౌడ్ నివాసంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో కార్యకర్తలు, బస్తీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, ప్రైవేటు పాఠశాల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు.



నూతన సంవత్సర వేడుకల్లో శ్రీశైలంగౌడ్

ప్రజాశ్రేయస్సు కాంక్షించే నాయకుడికి చిరకాల గుర్తింపు: ఎమ్మెల్సీ



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కార్పొరేటర్ సత్యనారాయణ

షాపూర్‌నగర్, న్యూస్‌టుడే: ప్రజల కోసం పని చేసే నాయకుణ్ని ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు అన్నారు. సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ 52వ జన్మదిన వేడుకలు సోమవారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్సీతోపాటు డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు శ్రేయోభిలాషులు పెద్దసంఖ్యలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా 100 మంది పారిశుద్ధ్య కార్మికులు, డివిజన్ పరిధిలోని పేద మహిళలకు ఎమ్మెల్సీ చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. కార్పొరేటర్లు రావుల శేషగిరి, జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, జీడిమెట్ల సీఐ శంకర్‌రెడ్డి, తెరాస నేతలు ఇంద్రసేనగుప్తా, మండల తెరాస అధ్యక్షుడు నాగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.